ప్రతి 1-8 రూ. అ.

ప్రియదర్శికానాటిక, శ్రీహర్షకృతి, తెనుఁగు టీక, సంస్కృత టిప్పణము, గద్యపద్యములుగా ఆంధ్రీకరణము సయితము	1	0
శబ్దమంజరీ సమాసకుసుమావళీ తిఙంతమంజరులు, తెనుఁగున వివరణము సయితము 0-8-0. పాతప్రతి	0	4

ఆంధ్రగ్రంథములు.

ఆముక్తమాల్యద, సంజీవనీవ్యాఖ్య	12	0
శృంగారనైషధము, సర్వంకషావ్యాఖ్య	(అచ్చగుచున్నది)	
విజయవిలాసము, టీకాసహితము పునర్ముద్రితము	3	0
సారంగధర చరిత్రము ,, అచ్చగుచున్నది.	2	8
జ్ఞానవాసిష్ఠరామాయణము మడికి సింగనకవి	1	8
ఆంధ్రబిల్హణీయము, నిర్దోషము, మూలముమాత్రము	0	8
పారిజాతాపహరణము	0	8
సారంగధర చరిత్ర, ద్విపద, కవి విశ్వకర్మ మతస్థుడు	0	8
హరిశ్చంద్ర ద్విపద, గౌరనమంత్రి ప్రణీతము	1	0

నాటకములు

ప్రతాపరుద్రీయనాటకము సటిప్పణము	2	0
బొబ్బిలియుద్ధనాటకము	1	4
ఉషానాటకము	1	4
శాకుంతలనాటకము, కాళిదాసీయమునకు తెనుగు	1	0
విక్రమోర్వశీయము ,, INTER TEXT	2	0
మాళవికాగ్నిమిత్రనాటకము ,,	0	12
నాగానంద నాటకము శ్రీహర్షకృతికి తెనుఁగు	1	0
రత్నావళీనాటిక ,,	1	4
ప్రియదర్శికానాటిక ,,	0	8
ఉత్తరరామచరిత్ర నాటకము, విపులమగు పీఠికతో	1	8
శ్రీకృష్ణరాయవిజయనాటకము.	0	8

వచన గ్రంథములు.

హితోపదేశకథలు, నీతిబోధకములు వెలువడ నున్నవి

భోజకాళిదాస కథలు, రసభరితములు వెలువడనున్నవి.

బేతాళపంచవింశతిక, ప్రజ్ఞకలిగించునవి	0	12
విక్రమార్కుని యద్భుతకథలు, గుణము కలిగించునవి	0	12
కథాసరిత్సాగరము, అద్భుత నీతి వ్యవహార కథలు 6 భాగ॥	12	0
దశకుమారచరిత్రము, అత్యద్భుత ప్రజ్ఞాప్రయోగముల కథలు	1	0

లక్షణగ్రంథములు.

ఆంధ్రసాహిత్యదర్పణము, విశ్వనాథకవిరాజకృత సంస్కృత గ్రంథమునకు సరియగు నాంధ్రానువాదము, మూలము నందలి ఉదాహరణశ్లోకముతో చేర్చి ముద్రించితిమి. ఇందు నాటకలక్షణము సంపూర్ణముగా కలదు.	5	0.
కావ్యాలంకారచూడామణి, వెనుకటివలెగాక ఇందు తొమ్మిది ఉల్లాసములును పూర్తిగా ముద్రించినారము.	1	4
అలంకారసారసంగ్రహము, చంద్రాలోకాద్యనేక గ్రంథముల సారాంశము. ఉన్నతపాఠశాలావిద్యార్థుల కుపయోగకరము టీకావివరణములు గలవు.	0	12
ఛందస్సు, విద్యార్థుల కుపయోగకరము, సంగ్రహము	0	4
కుమారదేవపండితీయము, ప్రౌఢవ్యాకరణమునకు శ్రీ తాఝ్యూరి ఆప్పగముపిళ్లగారు రచించిన వ్యాఖ్య	2	8
శ్రీ టి. ఎమ్. శేషగిరిశాస్త్రులవారి ఆంధ్రశబ్దతత్త్వము 2 భాగ॥	3	0
,, అర్థానుస్వార తత్త్వము	0	12
పద్యకథాలహరి Comprehension Test	0	12

శారదాకాంచికలు—విమర్శలు—ఉపన్యాసములు

జక్కన విక్రమార్కచరిత్ర ముద్రణవిమర్శనము	1 కింకిణి	(అచ్చు)
ఆంధ్రప్రసన్న రాఘవ నాటక విమర్శనము	2 కింకిణి	,,

		రూ.	అ.
	ప్రతి 1-8	రూ.	అ.
గ్రామ్యభాషాప్రయోగనిబంధనము, (పాత్రోచిత భాషను గుఱించినది)	4 కింకిణి	0	12
మోచాకుసుమామోదవిచారము	5 కింకిణి	(అచ్చు)	
ఆంధ్ర వ్యాకరణ సర్వస్వవిమర్శనము	6 కింకిణి	„	
విమర్శవినోదము, సంస్కృతాంధ్ర కావ్యనాటకాది విషయకము		0	12
తిక్కన సోమయాజి విజయము 0-8-0	పాతప్రతి	0	4
విసంధివివేకము		0	2
భారతాభారతరూపక మర్యాదలు, (నాట్యకళాచరిత్రము)		0	6
ఆంధ్ర గ్రంథవిమర్శన ప్రకార లేశము, తెనుఁగుపుస్తకముల నెట్లు విమర్శింపవలయుననుటను గూర్చినది		0	6
గ్రామ్యాదేశనిరసనము, గ్రామ్యగ్రాంథికవాదమును గుఱించినది ఈవ్యాసములో శాస్త్రులవారు ఆంధ్రదేశమందలి అన్ని జిల్లాల గ్రామ్యములను వర్ణించియున్నారు. కడుపుబ్బ నవ్వించువిమర్శ		0	6
స్త్రీపునర్వివాహగ్రంథము		1	0
ఆంధ్రహితోపదేశచంపువు, గద్యపద్యాత్మకము		1	4
ఆంధ్రభాషాసర్వస్వార్ణనియమకతిపయములు(నిఘంటురచనావిధి)		0	4
వేదము వేంకటరాయశాస్త్రులవారి జీవితచరిత్రసంగ్రహము— 25 ప్రకరణములు, సులువైనశైలి, శాస్త్రులవారి హాస్యము, విమర్శలు, విద్యావినోదములు, సుఖదుఃఖములు, సమకాలిక పండితవిమర్శలు మొదలైన యనేకవిశేషములుగలవు. కర్త- శాస్త్రిమనుమఁడు. శ్రీ డాక్టరు, సర్. కట్టమంచి రామలింగారెడ్డిగారి 'గురుపూజ' యను నుపన్యాసముతో నలంకృతము		1	8
వ్రతకల్పవల్లి (ముఖ్యమైన ఆఱువ్రతములు)		0	12

A HAND-BOOK OF CLASSICAL SAMSKRIT LITERATURE for College Students, by Sri U. Venkata Krishna Rao, M. A, WITH QUESTIONS. Rs. 2 0

శ్రీ


బాలబోధసుధాపరనామ

కుమారదేవపండితీయము

అను

ప్రౌఢవ్యాకరణ వివరణము.

విద్వాన్ తాళ్ళూరు ఆర్ముగంపిళ్లగారిచే విరచితము.



వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్

4 మల్లికేశ్వరగుడిసందు, లింగిసెట్టివీథి,

జార్జిటౌను, మదరాసు.

[వెల 2-8-0

విజ్ఞప్తి.

'వర్తమానశతాబ్దినన్నయాచార్యులవారు' (మా. ఆముక్త. సంజీవని) రచియించిన యీ ప్రౌఢవ్యాకరణమునకు నేటికి ఈవ్యాఖ్య వెలువడగలుగుట చాలశుభము. శ్రీ ఆచార్యులవారు గతించియే నేటికి ఏబదియారుసంవత్సరములు (1891-1947). ఈ వ్యాఖ్యాకర్తలైన శ్రీ తాళ్లూరు ఆర్ముగముపిళ్లగారు చిత్తూరుమండలవాసులు. పిళ్ల శబ్దముచే వీరు ద్రవిడులని పలువురు భ్రమించుచున్నారు. వీరిపూర్వులు తొలుత దాక్షిణాత్యులేయైనను ఏనాడో ద్రవిడమండలమును వీడి ఆంధ్రదేశమునకు వచ్చి శ్రీకరణాధికారమునే నిర్వర్తించుచు ప్రభువుల యాస్థానములయందుండి క్రమముగా నేటి చిత్తూరుమండలమందలి నారగంటిపాళెము జమీనునకుచేరిన వేల్కూరు ప్రవేశించి ఆపాళెగార్లతో సమానప్రతిపత్తి నందియుండిరి. దాదాపు మూడుశతాబ్దములనుండియు వీరికుటుంబమువారీదేశమున నున్నట్లు తెలియుచున్నది. వీరి పితామహులైన శ్రీ గోపాలపిళ్లగారు సంస్కృతాంధ్రములయందు చక్కని ప్రవేశముగలవారై, యోగాభ్యాసనిరతులై, ఎనుబదియేండ్లు జీవించి బ్రహ్మరంధ్రమున ప్రాణత్యాగ మొనరించిరట. వీరు తరిగొండ వేంగమాంబగారి సమకాలికులుగానుండి ఆయమ రచించిన గ్రంథములకు పెక్కింటికి స్వయముగా ప్రతులు రచియించి యుంచుకొనియున్నారు.

ఇట్లే వీరికి మాతామహుల వరుసవారైన కొండపప్పము ఆరుముగస్వాములవారును పెదతండ్రిగారైన శ్రీ కాశిపిళ్లగారును సంస్కృతాంధ్రములయందు ప్రవేశము గలవారేగాక సంగీతాదికములలో ప్రసిద్ధులైయుండిరి. ఇందు శ్రీ కాశిపిళ్లగారు శ్రీ త్యాగరాయస్వాములవారిశిష్యులతో సాంగత్యము నందియుండి సభార్యులై సన్న్యసించి దేశసంచారము గావించి తరించిరి.

ఇట్టి సద్వంశమున జనించిన శ్రీ ఆర్ముగము పిళ్లగారు పెద్దల యాంధ్రాభిమానమును వీడక దాదాపు ఇరువదిసంవత్సరములుగా నాంధ్రాధ్యాపకులై తత్ఫలితముగా నీవ్యాఖ్యను రచించి మా కొసంగినందులకు వారికి మా ధన్యవాదములు.

మే. 1947 ప్రకాశకులు:

శ్రీః

బాలబోధసుధాపరనామ

కుమారదేవపండితీయము

అను

ప్రౌఢవ్యాకరణవివరణము



వ్యాఖ్యాతృప్రోద్ఘాతము.

ఈ 'త్రిలిఙ్గలక్షణశేషము'నకు ప్రౌఢవ్యాకరణమని సర్వజన వ్యవహారసిద్ధంబగు నామాంతరముగలదు. కాని ఈ నామము కృతికర్త కల్పితము కానట్లు తోఁచుచున్నది. దీనిని రచించినవారు శ్రీమాన్ బహుజనపల్లి సీతారామాచార్యులవారు. వీరు గడచిన శతాబ్దియం దుండినవారే కావున వీరిం గూర్చి యిప్పటి విద్వల్లోకమునకుం దెలియనివియు, ఇప్పుడు క్రొత్తగాఁ దవ్వి చెప్పవలసినవియు నగు విషయము లెక్కువలేవు. ఏతద్ వ్యాకరణప్రసక్తిని తాము రచించిన గ్రంథాంతరములను స్వీయపీఠికలో ఆచార్యులవారే సెలవిచ్చియున్నారు. కాఁబట్టి అందుం గూర్చిన పెంపకమును ఇట అక్కఱలేదు.

శ్రీ పరవస్తు చిన్నయసూరిగారి బాలవ్యాకరణమునకు లొంగని కవి ప్రయోగములను సాధించుటకునై ఈప్రౌఢవ్యాకరణము ఉత్పన్నమైనది. చింతామణిలోని విషయములను సామాన్యముగా బాలవ్యాకరణము సంగ్రహించినది; మిగిలిన కొన్నింటి నిది పూరించినది. బాల

వ్యాకరణమున సర్వనామముల రూపసాధన ప్రక్రియ లేదు; చింతామణిలో సంక్షిప్తముగ నున్నది. చింతామణియందు కొఱవడిన దానిని మాత్రమే 'త్రిలింగలక్షణశేషము' సాధించినది. కావున నియ్యది కొన్ని యెడల బాలవ్యాకరణమునకును, గొన్నియెడలఁ జింతామణికిని శేషమని చెప్పఁదగియున్నది. అయినను బాలవ్యాకరణ మనుదానికి ప్రతిభటముగ ప్రౌఢ వ్యాకరణమన్న వ్యవహార మీపొత్తమునకు మెండగుటచేఁ జాలవఱకు నిది బాలవ్యాకరణ శేషమనియే చెప్ప నొప్పును. 'శేష' సంజ్ఞితమైనంత మాత్రంబుననే ఇందుఁ జెప్పఁబడిన విషయములెల్ల నపూర్వములని భ్రమింపరాదు. వానం బెక్కులు ప్రాచీన వ్యాకరణములలో నొకదానఁగాకున్న నింకొకదాననైన నున్నట్టివే యనుట పునరుక్తము. 'బాలము' ని 'ప్రౌఢము' పూరించువిధము ప్రాయికముగ నెట్లుండుననఁగా, అందు అనింద్యగ్రామ్యములుగఁ జెప్పఁబడినవి ఇందు అగ్రామ్యములుగ కొనఁబడుచుండును. అందు నింద్యగ్రామ్యములుగఁ జూపఁబడినవి ఇందు అనింద్య గ్రామ్యములుగా నేర్పడుచుండును. ఇట్లగుటకెల్ల అర్వాచీన కవుల ప్రయోగములును శిష్టజన వ్యవహారములును ప్రమాణీకరింపఁ బడుచుండును. సూత్రించిన విషయములకెల్లఁ బ్రయోగములఁ జూపు నిందలి పద్ధతిమాత్రము కరము శ్లాఘ్యమనక తప్పదు.

తా. ఆర్ముగం పిళ్ళ.

వ్యాకరణోపోద్ఘాతము.



పండితోత్తముండును సజ్జనాగ్రేసరుండు నగు మజ్జనకుండు నాయెడ స్వామి భావంబును దాసభావంబును నెఱపి మిత్రభావంబు నెఱపం బ్రారంభించుతఱి నాకు యథోచితంబుగఁ గవితాధార యొకింతగలుగ, తోడనే నాకు బాలవయోవస్థాకాల వాసస్థానంబైయున్న నాగపట్టణం బను దివ్యదేశంబున దివ్యమంగళవిగ్రహంబుతో నన్వర్థాభిధానుండై వేంచేసియుండెడు శ్రీ సౌందర్యరాజస్వామినిఁ బద్యరూపంబునం బ్రస్తుతింప మతివొడమి, ఏను దన్నామాంకితంబుగ నాంతము శబ్దాలంకారసహితంబై యుండ నొక్క శతకంబు గావించితి. తదనంతరము విద్యావిచార తత్పరుండనై కొన్ని వాయనంబులు కడపి యంత నాంధ్రశబ్దరత్నాకరం బను నకారాది నిఘంటు వొకటి వ్రాయు నుద్దేశముతో గ్రంథశోధనము సేయ దొరంకొని తడవిఘ్న నిరసనార్థంబు తదధిదేవతా స్తవం బొనరింపం దలంచి తదంకితంబుగ నాంతము నర్థాలంకార సహితంబై యుండ నొక్క శతకంబు రచియించితి. అంత నా నిఘంటువు వ్రాయ నుద్యమించి వ్రాయుచు వ్రాయుచుఁ దన్మూలంబున విద్యార్థి జనసహాయంబుగ ప్రకృత దీపిక, సంస్కృతాంధ్ర ద్రవిడ హూణభాషాసహితం బగుపదార్థ నామకోశము, బాల చంద్రోదయము, అలఘుకౌముది, త్రివిధంబగు నీతిమాల యను నీ పుస్తకంబులను క్రమంబుగ విరచించి ముద్రించి పిమ్మట భారతాది గ్రంథములయందు సంగ్రహించి యుంచిన నీతిపద్యములను గొని స్త్రీజనసామాన్య పఠనయోగ్యంబగు సతీధర్మసంగ్రహం బను నొకపుస్తక మేర్పఱిచి యచ్చువేయించి, అట్లు మిగులఁ బూనికతోఁ బ్రారంభించి వ్రాయుచుండిన యా గొప్పనిఘంటువును వ్రాసి పరిసమాప్తిఁ బొందించితిని. ఇంతకు ముందు నా షష్టిపూర్తి సమయంబునఁ బ్రసన్న పారిజాత మను నొక ప్రశస్తిగ్రంథము నలువది పద్యములు గలదానిగా నొకటి సంతరించి ముద్రింపించితిని. ఇదె యిప్పుడు తద్భారతాదిగ్రంథ పరిశోధనంబుచే దొరకిన విశేషలక్షణ ప్రయోగముల జేర్చి కూర్చి త్రిలింగలక్షణశేషం బను నొక యపూర్వవ్యాకరణమును దీని వ్రాసితిని. ఇందలి లక్షణము లసాధారణము లనియు నియ్యది విద్యార్థుల కత్యంతోపకారి యనియు నెంచి మనసుతోఁ బరికించువారి కెల్లఁ బక్కాగాఁ దెల్లము కాఁగలదు.

తాన శక్తిమంతులు యథాశక్తిని దీనిని విద్యార్థుల యుపయోగమునకుఁ దేవల యుంచని రేను మిక్కిలి కోరికగలవాఁడనై యున్నాఁడను.

బ. సీతారామాచార్యులు.

సంకేతాక్షర వివరణము.

అని.	అనిరుద్ధచరిత్రము.
ఆము.	ఆముక్తమాల్యద.
ఉ-రా.	ఉత్తరరామాయణము.
ఉ-హరి.	ఉత్తర హరివంశము.
కవిక.	కవికర్ణరసాయనము.
కళా.	కళాపూర్ణోదయము.
కాశీ.	కాశీఖండము.
చంద్ర.	చంద్రభానుచరిత్రము.
చంద్రా.	చంద్రాంగద చరిత్రము.
జై.	జైమినిభారతము.
నిర్వ.	నిర్వచనోత్తరరామాయణము.
నై.	నైషధము.
పర.	పరమయోగి విలాసము.
పాండు.	పాండురంగమాహాత్మ్యము.
పారి.	పారిజాతాపహరణము.
ప్రభా.	ప్రభావతీప్రద్యుమ్నము.
భర్తృ.	భర్తృహరి.
భల్లా.	భల్లాణచరిత్రము.
భాగ.	భాగవతము.
భార.	భారతము.
భీమ.	భీమఖండము.
భోజ.	భోజరాజీయము.

మార్కం.	మార్కండేయపురాణము.
య.	యయాతిచరిత్రము.
రా.	రామాయణము.
రాఘ.	రాఘవపాండవీయము.
రామా.	రామాభ్యుదయము.
రుక్మాం.	రుక్మాంగదచరిత్రము.
లక్ష్మీ.	లక్ష్మీనృసింహావతారము.
వసు.	వసుచరిత్రము.
వి-పు.	విష్ణుపురాణము.
విక్ర.	విక్రమార్కచరిత్రము.
విజ.	విజయవిలాసము
విజ్ఞా.	విజ్ఞానేశ్వరీయము.
వీర.	వీరభద్రవిజయము.
వేం-పంచ.	వేంకటనాథుని పంచతంత్రము.
శశాం.	శశాంకవిజయము.
శివ.	శివయోగసారము.
శుక.	శుకసప్తతి.
శైవ.	శైవధర్మము.
సత్య.	సత్యభామాసాంత్వనము.
సా.	సారంగధరచరిత్రము.
స్వా.	స్వారోచిషమనుసంభవము
హరి.	హరివంశము.
హరిశ్చ.	హరిశ్చంద్రోపాఖ్యానము.

శ్రీ హయగ్రీవాయ నమః.

బాలబోధసుధాపరనామ

కుమారదేవపండితీయము

త్రిలింగలక్షణశేషము

సంజ్ఞాపరిచ్ఛేదము

అవతారిక. భగవానుఁడు సత్యస్వరూపుఁడు గావున నిట గ్రంథాదిని భగవత్ప్రశంసగా సత్యప్రశంసఁ జేయుచున్నాఁడు—

క. సత్యము శ్రేయము జనులకు,
సత్యము దక్కొండు లేదు సద్ధర్మ, మదే
యత్యలఘు తపః ఫల మిడు,
నిత్యతఁ బాటిల్లు దాన నిఖి లార్థంబుల్.

వ్యాఖ్య. జనులకున్, సత్యము, శ్రేయము = మేలైనది, సత్యము, తక్క=తప్ప, ఒండు=వేఱొకటి, సత్ధర్మము = శ్రేష్ఠమగు ధర్మువు, లేదు, అదే = ఆసత్యమే, అతి అలఘు తపఃఫలము = మిక్కిలి తీవ్రమగు తపస్సువలనఁ గలుగు ఫలమును, ఇడున్ = ఇచ్చును. దానన్ = ఆసత్యముచేత, నిఖిల అర్థంబుల్ = అన్ని ప్రయోజనములును, నిత్యతన్ = శాశ్వతత్వముతో, పాటిల్లున్ = వెలయును.

సూ. ౧. ఆంధ్రభాషకు వర్ణంబు లేఁబదియైదు.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఎ ఏ ఐ ఒ ఓ ఔ అఁ అం అః;
క ఖ గ ఘ ఙ, చ ౘ ఛ జ ౙ ఝ ఞ, ట ఠ డ ఢ ణ, త థ ద ధ న,
ప ఫ బ భ మ, య ర ల వ, శ ష స హ, ళ.

ౡకారప్రమాణము సంస్కృత ప్రాకృత భాషా వ్యాకరణజ్ఞుల సమ్మతము. అయ్యాది మంత్రశాస్త్రప్రసిద్ధము, యవలలవలె రేఫంబును ప్రయత్నభేదంబుచే ద్వివిధంబు గాన శబ్దశాసనాదులచేత నలఘురేఫము వర్ణాంతరముగా గ్రహింపఁబడదయ్యె. ఱకారము సంస్కృతవ్యాకరణ

సంజ్ఞాపరిచ్ఛేదము.

ములయందును నిఘంటువులయందును పొంత పదమధ్యమునందుఁ బఠింపఁబడుటంజేసి యది వర్ణాంతరము గాదు, సంయుక్తాక్షర మని తెలియవలయుం.

వ్యా. ఇది బాలవ్యాకరణమందలి మొదటి నాలుగుసూత్రములకును బూరకము. సూరిగారు బాలవ్యాకరణమున నాంధ్రభాషకు సంస్కృత ప్రాకృతభాషలతోఁ నుండు సంబంధము నెఱుఁగుటచే నాయాభాషల వర్ణముల 1, 2 సూత్రములచే విశదపఱిచిరి. అనంతరము తత్సమేతరమగు నాంధ్రంబునకు ముప్పదియాఱు వర్ణము లని 3 వ సూత్రంబునను, ఋకారాదివర్ణములు పందొమ్మిదియుం దత్సమంబులం గూడి యాంధ్రంబునం జొచ్చునని 4 వ సూత్రంబునను దెలిపిరి. ఉక్త ఋకారాదివర్ణములలోఁ గొన్ని తత్సమంబులం గూడియేకాక యన్యదేశ్యంబులం గూడియుఁ నాంధ్రమున వ్యవహరింపఁబడుచుండుటంజేసి తత్సమ తద్భవ దేశ్యపదములం దగపడు నక్షరములన్నింటి నాంధ్రభాషకుఁ జెందినవానింగా భావించుటయే మెఱుఁగనియెంచి ఆచార్యులవారు సూత్రించుచున్నారు "ఆంధ్రభాష" కిత్యాది. అచ్చతెనుఁగు వర్ణములు ముప్పదియాఱింటితోఁ సంస్కృత సమాన్యదేశ్యాదులంగూడి వ్యవహరింపఁబడు ఋకారాది వర్ణములు పందొమ్మిదియుం జేరఁగా వర్ణములు మొత్తము నేఁబదియై దగునని యర్థము. నేఁబదియైదింటిని బరిగణించుచున్నాఁడు. 'అ ఆ' ఇత్యాది. శాకారగ్రహణంబునకుఁ బ్రమాణముం జెప్పుచున్నాఁడు: 'సంస్కృత ప్రాకృత భాషావ్యాకరణజ్ఞుల సమ్మతము......నుంత్ర శాస్త్రప్రసిద్ధము' అని. అలఘు రేఫము వర్ణాంతరము గామికి శబ్దశాసనాదుల యభ్యుపగతిం దెలుపుచున్నాఁడు 'యవలలవల' నిత్యాది. ఱకారము వర్ణాంతరముగాఁ గ్రహింపఁబడమికి నుపపత్తి నుపన్యసించుచున్నాఁడు: "సంస్కృతవ్యాకరణములయందును" ఇత్యాదిగా. ఇఁకను సంస్కృతాది మిశ్రమగు మనభాష నే నన్నయాదులు తెలుఁగు తెనుఁగు వికృత్యాంధ్రనామముల వ్యవహరించియుండఁగా శుద్ధజాతీయ పదజాలము తెనుఁగనియు, సంస్కృత ప్రాకృత సంకలిత మాంధ్రమనియును భ్రమ ఈ 'ప్రౌఢ ప్రథమ' సూత్రమువలనఁ గలుగుచున్నదని దూసివ్యాఖ్యాత లనిరి. అట్టిభ్రమ గలవారి కది యుండుఁగాక, అందులకు హేతువు ఈ సూత్రమనుటకు ఆస్పదము చాలదు.

అవ. అకారాదులు కకారాదులు అని వర్ణములం గారప్రత్యయాంతములుగను 'రేఫ'మని రవర్ణము నిఫప్రత్యయాంతముగను నిర్దేశించుట బాలవ్యాకరణమున నున్నను

తత్సాధకవిధియందు లేదు. కావున సూత్రించుచున్నాడు, పౌఢవ్యాకర్త.

సూ. ౨. నిర్దేశ విధానోచ్చారణంబులం దఱచుగ అవర్ణాదులు కారప్రత్యయాంతములును రవర్ణ మిఫప్రత్యయాంతము నగు.

ఉ. అకారమునకు ఉకారము వచ్చును, కకారమునకు గకారము వచ్చును, లకారమునకు రేఫము వచ్చును, మొ; అకారము, ఇకారము, అకారము, రేఫము మొ. తఱచుగ ననుటచేఁ గేవల వర్ణోచ్చారణమునం దీవిధి నిత్యముకాదని తెలియునది.

వ్యా. అవర్ణాదులు కారప్రత్యయ మంతమందుఁ గలవియు, రవర్ణ మిఫప్రత్యయ మంతమందుఁ గలదియుం నగునన్నాఁడు. ఎప్పు డనఁగా 'నిర్దేశ విధానోచ్చారణములం' దనుచున్నాఁడు. నిర్దేశమనం బేర్కొనుట, విధాన మన వర్ణముల నొండొకదానికి ఆగమముగనో ఆదేశముగనో విధించుట. ఉచ్చారణ యనం బలుకుట. లక్షణచే ఉచ్చారణాసౌకర్య మర్థము. ఉదాహరించుచున్నాఁడు 'అకారమునకు' ఇత్యాదిగా. ఉదాహరణములు మూఁడేల యన్న-సూత్రమం దవర్ణాదు లనుటచే అచ్చులును హల్లులును ఉభయమును గ్రహింపవలె నని వ్యాకర్తహృదయము. అచ్చులకుఁ గారప్రత్యయము చేర్పఁదగినందుల కుదాహరణము 'అకారమునకు ఉకారము వచ్చును'. అని; కారప్రత్యయమును హల్లులకుం జేర్పఁదగినందులకు 'కకారమునకు గకారము వచ్చును' అని. రవర్ణముతో నద్దానికిం బ్రత్యేకముగా విధింపఁబడిన యిఫ ప్రత్యయముం జేర్చి చూపను మూఁడవ యుదాహరణము 'లకారమునకు రేఫము వచ్చును' అని. 'అకారమునకు కకారమునకు లకారమునకు'—ఇవి నిర్దేశమునకును, 'ఉకారమువచ్చును, గకారము వచ్చును, రేఫము వచ్చును'—ఇవి విధానమునకును ఉదాహరణములు. ఉచ్చారణాసౌకర్యమాత్రమునకై కారప్రత్యయముం జేర్చుటకు నుదాహరణములు 'అకారము, ఇకారము' మొ. అవర్ణాదు లనుటలోని యాది శబ్దబోధ్య వర్ణములలోఁ జేరినదగుట రవర్ణమునకును కారప్రత్యయ మగుననుట కుదాహరణముగా నాప్రత్యయమును రకారాలఘురూపమునకుఁ జేర్చి చూపుచున్నాఁడు—'అకారము' అని. ఇఫ ప్రత్యయమన్ననో రవర్ణమునకే యనుటకు 'రేఫము'. సూత్రమునం 'దఱచుగ' నన్నందులకుఁ బ్రయోజనముం జెప్పుచున్నాఁడు. 'తఱచుగ ననుటచే' నిత్యాది. ఈ విధి నిత్యము కానందున కారేఫ ప్రత్యయములు రానప్పుడు నిర్దేశవిధానము లెట్లున్నఁ జెప్పుచున్నాఁడు:

సూ. 3. ఒకచో హ్రస్వంబు దీర్ఘంబగు.

నిర్దేశవిధానములం గారేఫ ప్రత్యయములు రానియెడ హ్రస్వము నకు దీర్ఘము వచ్చునని యర్థము. ఉ. అకు ఆ వచ్చును, గాకు గా వచ్చును, లాకు రా వచ్చును.

వ్యా. కారేఫ ప్రత్యయములు తఱచుగ నగు ననుటచే నవి రానియెడల అరుదు అని సూచితము. దానినే స్పష్టార్థము మఱల నూఁదుచున్నాఁడు 'ఒకచో' నని. ముందఱి సూత్రమున 'నిర్దేశ విధానోచ్చారణంబులం' దనుట నుండి 'నిర్దేశ విధానంబులం' దనుటను అనువృత్తి చేసికొని 'ఒకచో' ననుటను వ్యాఖ్యానించుచున్నాఁడు— 'నిర్దేశ విధానంబులం గారేఫ ప్రత్యయములు రానియెడ' నని. 'హ్రస్వంబు దీర్ఘంబగు' ననుటను వివరించుచున్నాఁడు— "హ్రస్వమునకు దీర్ఘము వచ్చు" నని "షష్ఠీ స్థానే యోగా" [౧-౧-౪౯] అను వ్యాకరణ పరిభాష ననుసరించి హ్రస్వమునకను షష్ఠికి హ్రస్వస్థానమం దని యర్థము. ఉదాహరణముల నిచ్చుచున్నాఁడు మూఁటిని. మూఁడేల యన్నఁ గార ప్రత్యయము వర్ణముల కన్నింటికి విహితము, రవర్ణమునకు మాత్రము కార ప్రత్యయమును ఇఫ ప్రత్యయమును రెండును విహితములు. కారేఫ ప్రత్యయములు నిత్యములు గామి, కార ప్రత్యయముం దొలంగి నిర్దేశ విధానంబులం దీర్ఘత నందు ననుటకు అచ్చులకు నుదాహరణము 'అకు ఆ వచ్చును'; హల్లులకు: 'గాకు గా వచ్చును'. వర్ణము లన్నిటితోఁబాటు తనకగు కార ప్రత్యయమును తనకుఁ బ్రత్యేకముగఁ జెప్పఁబడిన యిఫ ప్రత్యయమును రెంటిం దొలంగి రవర్ణమును నిర్దేశవిధానంబులం దీర్ఘత నందు ననుటకు నుదాహరణము 'లాకు రా వచ్చును.'

అవ. నిర్దేశ విధానంబులందు హ్రస్వమే దీర్ఘమగునని చెప్పుటచే నా దీర్ఘముచే హ్రస్వమే బోధ్య మగునుగదా! మఱి నిర్దేశవిధాన విధాన విషయములైన వర్ణములు దీర్ఘములే యగునేని యవి యెట్లన్న సూత్రించుచున్నాఁడు—

సూ. ౪. దీర్ఘంబు దీర్ఘంబగు.

నిర్దేశ విధాన విషయములైన వర్ణములు దీర్ఘము లయ్యెనేని అవి యట్లే యుండునని యర్థము. ఉ. ఐ కి ఔ వచ్చును ఇం॥

సూ. ౫. ఒకానొకచో జకారం బుభయం బగు.

శ్లేషయందు జకార మొక్కటియే యొక యర్థమున దంత్యమును వేఱొకయర్థమునఁ దాలవ్యమును అయ్యెడు నని యర్థము.

ఉ. 'అకట పాండురాజ యశ మెన్నవైతి' రాఘ. ౧. ఆ. (ఇట జకారము భారతార్థమునందు దంత్యము; రామాయణార్థమునందుఁ దాలవ్యము నని యెఱుంగవలయును).

వ్యా. సంస్కృతమున 'ఇచు యశానాంతాలూ' యను శిక్షావాక్యముచే చ ఛ జ ఝ ఞ లకు తాలుస్థానత్వము సిద్ధమగుచున్నది. కాని తెలుఁగుభాషలో నీ చ జ లకుఁ గొన్నిచోట్ల దంతస్థానతయుం నుచ్చారణమున నగపడుచున్నది. దీని కనుగుణముగనే బాలవ్యాకరణమున సంజ్ఞా. 8, 9 సూత్రములు రచింపఁబడియె 'ఇ ఈ ఎ ఏ లం గూడిన చ జ లు తాలవ్యంబులు.' 'అ ఆ ఉ ఊ ఒ ఓ ఔ లం గూడిన చ జ లు దంత్యములు' అని. ఇంక తత్సమపదమ్ములం దన్ననో ఇకారాంతములైన తాలవ్య చ జ లకు బహువచనము పరం బగునపుడు దన్త్యత్వ ముచ్చారణములో నగపడుచుండుటచే దీని కనుగుణముగ బాల. సంజ్ఞా. సూ 10. రచింపఁబడినది. కాఁగా రాజుశబ్దము ఇకారాంతముగాకున్నను బహువచనము పరమందు లేకున్నను దంత్యముగ నుచ్చారణములో నగపడుచుండుటచే 'మఱియు రాజు శబ్దం బొక్కటి దంత్యయుక్తంబు గానంబడియెడి నని సూరి వ్రాసినాఁడు. శ్లేషస్థలముల నుభయసిద్ధికై ఈసూత్రమును వ్రాయుచున్నాఁడు ప్రౌఢవ్యాకర్త. కాని యిది సుప్తార్థప్రకాశికాకారులచే ఖండితం బయ్యె. 'అకట పాండురాజ' యను రాఘవపాండవీయ ప్రయోగమున రాజ యనునది రాజన్ శబ్దము నుండి వచ్చినది కాదనియు, 'రాజృదీప్తౌ' యను ధాతువునుండి వచ్చినదనియు, భిన్న స్థానికవర్ణములు సకృదుచ్చారణముచే నుభయార్థ నీయఁజాలదనియు వారి యాశయము. సూరకవి యిట నప్రసిద్ధపదమును ప్రయోగించెననుట యంతగా సమంజసము గాదు. కాన నీ సందర్భమునఁ బ్రౌఢవ్యాకరణమత మే యుక్తము గానున్నది.

సూ. ౬. రాజు వైకృతం బని కొందఱందురు.

(అప్పుడు తత్సమంబునందలి చ జ లు దంత్యములు కావని యూహించునది.)

ఉ. 'తే. రాజు చూడంగఁ జెప్పంగ రానికడిమి, నీటియలఁ
గ్రమ్మి నొంచిరి లేటి మగల' య. ౯ ఆ. మొ.

వ్యా. రాజు శబ్దసిద్ధికై తత్సమంబుల చ-జ లు బహువచనము పరమందు లేకున్నను దంత్యములుగ నంగీకరింపవలసిన యావశ్యకత లేదు. ప్రౌఢకారుఁ డిట్ల అనువదించుచున్నది కూచిమంచి తిమ్మకవి మతమయినట్లు కానంబడుచున్నది. మఱియు నియ్యది వైకృత మగుటచేతనే యచ్చతెనుఁగు గ్రంథములందుఁగూడఁ బ్రయోగింపఁబడి యుండునే కాని, లేనిచో నచ్చతెనుఁగు పదముల మధ్య దీనికిఁ బ్రవేశ మెట్లుండును ? కావున రాజు శబ్దము వైకృత మనక తప్పదు.

సూ. ౭. నకారం బసాధారణంబు ద్రుతంబు.

ప్రత్యయాగమావ్యయాత్మకమై యుత్వ విశిష్టమయిన నకారంబు ద్రుత సంజ్ఞకం బని యర్థము. ద్రుత మనఁగా నొక్కనియెడ మఱఁగిపోవునది యనుట.

ఉ. ప్రత్యయాత్మకమైన నకారమునకు—తాను, నేను, ధనమును, వనమును, చదువుచున్నాను, చదువఁగలను, మొ.; ఆగమాత్మకమైన నకారమునకు—నన్నును, నాచేతను, చదువుచును, చదువుడును మొ.; అవ్యయాత్మకమగున నకారమునకు—అన్నయును, తమ్ముండును, మఱియును, ఏసియును, మొ.; వలయుచో నీ ద్రుతంబునందలి యుకారంబునకు లోపం బగు. ఉన్నాను ఇత్యాదులయందు ద్రుతంబునందలి యుత్వంబునకు లోపంబు గలుగదు. శబ్దశాసనుఁడు 'ద్రుతాఖ్యో నః' అని కేవల నకార గ్రహణము చేయుట ద్రుతమునకు స్థిరత్వసిద్ధికై యని తెలియవలయును.

వ్యా. నకార మాత్రమును ద్రుతము అని చెప్పినచోఁ బ్రకృతి సిద్ధమగు 'చేను' మున్నగువానియం దతివ్యాప్తి వచ్చును. ఉత్వ విశిష్టమన్నచోఁ 'బల్లన' మున్నగువానిలో నవ్యాప్తి గల్గును. 'వారని' యనుచో నున్న యికారము ఉకారస్థానికమే గావున నచ్చట 'ని' యనుదానికి ద్రుతత్వభంగము లేదు. చింతామణికర్తయుఁ గూడ నుత్వవిశిష్ట మగు నకారమే ద్రుత మనుట సమ్మత మనియెను ;'ద్రుతాఖ్యో వః'

అనునది 'స్థిరా ఇతరే' యను వ్యంజనములకు స్థిరాదిసంజ్ఞలను విధించు ప్రకరణముం దుండుటచే నుత్వవిశిష్ట నకారమును గ్రహించినచో స్థిరసంజ్ఞ కూడ నుత్వ విశిష్ట నకారమునకే చెంది పొల్లునకుఁ జెందక పోవుంగాన సామాన్యముగ 'న' యని వ్యంజనమాత్రమును గ్రహించియున్నాఁడు. చిన్నయసూరి కట్టి ప్రకరణ నిర్బంధము లేకున్నను నుత్వవిశిష్ట మని విశేషించి చెప్పక చింతామణ్యనుసారముగ నకారమాత్రమే ద్రుత మని యాతఁడు చెప్పుట సమంజసము కాదు. ప్రౌఢకారుఁడన్ననో నకారం బసాధారణంబు ద్రుతం బని సూత్రించి అసాధారణ పదమునకు ప్రత్యయాగమావ్యయాత్మక మని వివరించి యాగమాత్మక నకారమునకు నన్నను అని యుదహరించుచున్నాఁడు. ఇచ్చట 'ను' ఆగమ మెట్లయ్యెనో విచారింపవలసియున్నది. మఱియు చదువుచును చదువుచున్ను అను నుదాహరణములు కూడ సాగమాత్మక నకారముల కిచ్చెను. ఈ నకారములైనను సూరిగారి మతమున ఆగమము లనుటకు వీలులేదు. కారణ మేమనఁగా 'చు వర్ణకంబు ద్రుతాంతంబు శత్రర్థమునం దగు', 'ఆనంతర్యమున దువర్ణకంబు ద్రుతాంతం బగు' ననుసూత్రములచే నకారాంతములైన చున్ దున్ అనునవి విహితంబులై యుండెను. ఈ రెండింటి యందలి నకారమును ప్రత్యయావయవ మగునే కాని యాగమ మనుటకు వీలులేదు కదా! చింతామణికారుఁడు శత్రర్థమునఁ గేవల చువర్ణకము విధించి యిచ్చటినిక నుగాగమును విధించుకొనుటచే నతని మతప్రకారము అచ్చటి నకార మాగమాత్మకము గావచ్చును. శబ్దశాసనుఁ డుత్వవిశిష్ట నకారము ద్రుతమని చెప్పి కేవల నకారము ద్రుత మని చెప్పమిటెందులకు అని ప్రశ్నించుకొని స్థిరత్వ[illegible] సమాధానము వ్రాయుచున్నాఁడు. స్థిరత్వముచేతనే 'వచ్చెఁ' 'నలినాక్షుఁడు' ఇత్యాది రూపములు గల్గునని యెఱుంగవలయును. 'చక్కంబెట్టు' 'కష్టగదేస' ఇత్యాదులందలి నకారమునకుఁ జింతామణి బాలవ్యాకరణములవలన ద్రుతత్వము సిద్ధింపదు. అట్టివి మున్ముం దీగ్రంథమున సాధింపంబడును.

ఆ. వె. తన్ను నిన్ను నన్ను మిన్ను మన్నును విన్ను
చన్ను వెన్ను కన్ను శబ్దములకు
జడ్డ లుండుఁ బోవుఁ జర్చింప నివి ద్రుత
ప్రకృతికములు గావు భక్తసులభ.

అని యప్పకవి తన్నాన్నాదుల ప్రకృతి సిద్ధనకారము ద్రుతము గాదని చెప్పియుండఁగా గుప్తార్థప్రకాశికాకారు లాశబ్దములు ద్రుతప్రకృతికములే కావని యప్పకవి చెప్పినట్లును అట్లనుట కవి రభసహేతువనియుఁ జర్చించుట సరి కాదు.

సూ. ౮. అకప్రత్యయాంతావ్యయంబు కళయు.

వ్యతిరేకార్థక భూతకాలికాసమాపకక్రియ ద్రుతప్రకృతికము కాదని యర్థము.

ఉ. 'ఉ. కాదన కిట్టి పాటి యుపకారముఁ దక్కఁ దేక విప్రసం, బోధనఁ జేసి చేసె.' భార. ఆది. ౧ ఆ. 'హర్ష మద మాన విషాద ములం జొరంగ నీక తొలఁగఁ ద్రోవు' భార. శాంతి. ౨ ఆ. 'ప్రాణవ్యపాయంబు లేక తగక౯' హరి. ఉ. ౩ ఆ. మొ. (ప్రయోగము లిట్లుండ 'క. అనఘ యిది యేటి తప మే, మనుపమ దుఃఖితుల మగుట నాధారము లేకను సంతానోచ్ఛేదంబున ప్రేతెద మధమ లోకముల తెరువు సనక౯' భార. ఆది. ౨ ఆ. ఇందు 'లేకను' అని ద్రుతాంతముగా నుండుటవలనం గొంద ఱయ్యది ద్రుతప్రకృతిక మని భ్రమించెదరు.) (చూ. శబ్దపరిచ్ఛేదము. ౧౧౬ సూత్రము.)

వ్యా. వ్యతిరేక క్త్వార్థకము ద్రుతప్రకృతిక మని బాలసరస్వతీయమునఁ జెప్పఁబడియున్నది. 'రాక౯ మానవు వానివృద్ధులు' ఇత్యాది ప్రయోగములుం గలవు. 'రాక౯'—దీనిని వచ్చుధాతువుయొక్క కృదంతరూపముగఁ గొనఁదగును. కొట్టక తిట్ట కిత్యాదులం గళలలోనే చిన్నయసూరి పఠించియున్నాఁడు. ప్రౌఢవ్యాకర్త యిదే విషయమును మఱల సూత్రించుట స్పష్టార్థమని తలంచుట యొప్పును.

సూ. తద్భవములందును నలఘురేఫము గలదు.

ఉ. కఱకంఠుండు, కాఱియ, గఱి, గొఱపము, గొఱ్ఱె, గొఱజము, జీలకఱ్ఱ, చిఱికి, వెఱి, మోఱడు, నాఁగ మొ—కఱకంఠుఁడు—గరళకంఠశబ్దభవము, కాఱియ—కారికాశబ్దభవము, గఱి—గరుచ్ఛబ్దభవము, గొఱపము—ఖురపశబ్దభవము, గొఱ్ఱె—ఖురరీశబ్దభవము, జీలకఱ్ఱ—

జీరకశబ్దభవము, పిఱికి—భీరుశబ్దభవము, పెలు—పరిశబ్దభవము, మోఱకు—మూర్ఖశబ్దభవము, లాంగ—లంకాశబ్దభవము, ఇను. (చూ. ప్రయోగములు ఆంధ్రశబ్దరత్నాకరము.)

వ్యా. తద్భవములలో శకటరేఫము లేదని బాలవ్యాకరణ సూత్రము. అయ్యది యుండవచ్చునని 'కఱకంఠుఁడు' మున్నగు శబ్దములబట్టి యీసూత్రము సిద్ధయించుచున్నది. కఱకంఠుఁ డనునది గరళకంఠశబ్దభవ మనుటకంటె గరకంఠశబ్దభవ మని చెప్పుట సమంజసము. సంస్కృతమున గర, గరళ—శబ్దములు పర్యాయపదములై యున్నవి. గరము=విషము, 'ఆ కనికర గరాస్త్రం...' ఇత్యాది ప్రయోగములు గలవు చిన్నయసూరి సామాజిక గ్రామ్యతోగల పదములు నుదాహరించియుండుటచే దీని నుదాహరించుకొనియుండుటచే నతఁడు దీనిని గరకంఠశబ్దభవ మని తలంచియుండఁడు. నల్లని కంఠము గలవాఁ డను నర్థముగల మిశ్రబహువ్రీహి యని తలంచియుండును. మిశ్రబహువ్రీహి కాదనుటకే యీ సూత్రమునం దిది యుదాహరింపఁబడియున్నది. సమా 27 వ సూత్రమున నీ విషయము విచారింపఁబడియున్నది. గుణ్యప్రకాశికాకారులు 'ప్రాణగొడ్డ' శబ్దమువలెనే కఱకంఠశబ్దమును దుష్టసమాసమనుట 'మిశ్రబహువ్రీహి' కారుని మత మైనట్లు వ్రాసిరి. అది యసంగతము. 'మిశ్రబహువ్రీహి' యని వేఱుగా చెప్పుట యని నుడివి యిద్దాని సామాసిక గ్రామ్యతను వారించినను, ... గ్రామ్యత తదవస్థితమైయే యున్నదనక తప్పదు. మిశ్రబహువ్రీహి... కఱకంఠశబ్దము గరకంఠశబ్దభవ మని వ్రాసెనేకాని యది గ్రామ్యమని వ్రాసియుండలేదు. శబ్దరత్నాకరమునను నియ్యది యనింద్యగ్రామ్య మనియే వ్రాసియున్నాఁడు.

సూ. ౧౦. కారము క్షారశబ్దభవము.

ఇందు సారూప్యము గనఁబడుచు. క్షారశబ్దము లవణశబ్దపర్యాయము నగు. 'త్రిరాత్ర ముభయో రధ శ్శయనీయం బ్రహ్మచర్యమ్, క్షారలవణ వర్జనం చ' అని ఆపస్తంబసూత్ర వాక్యము.

వ్యా. బాలవ్యాకరణమున (సం. 19 సూత్ర) లవణశబ్దభవము కారమని నిరూ...ంపఁబడియె. తద్విరుద్ధముగ నిందు క్షారశబ్దభవ మనుటకు క్షారమనుటకు కారమను ...ర్థము 'క్షార లవణవర్జనం చ' యను నాపస్తంబసూత్రమున గన్పట్టుచుండెనని వ్రాయుచున్నాఁడు.

సూ. ౧౩. కపిల శబ్దభవము కవిలశబ్దం బొందు గానంబడెడి.

ఉ. 'అక్రూర. అవసరజ్ఞుండయి వ్యాసుఁ డేతెంచె నంత నత్తపసి.
కవిల గడ్డంబును గవిల జడలును గవిల కన్నులును, దవిన యన్నవ నల్ల
నైన దీర్ఘపుఁ దనువునుఁజూచి, యుంచిన కన్నుంగవ మొగిచి తెలవక
యుండె భయమున' భార. ఆది. ౪ ఆ.

వ్యా. సూరి 'కపిలగడ్డము' మున్నగునవి యనింద్యగ్రామ్యము లని చెప్పఁగా నవి నింద్యగ్రామ్యములే యని నిరూపించుట కీసూత్ర మారంభింపఁబడినది. కపిల గడ్డము మున్నగువానియందు సామాసిక గ్రామ్యత గలదనియు నీసూత్రములో నుదాహరింపఁబడిన యక్రూరలోఁదప్ప మఱెచ్చటను దీని ప్రయోజన మగపడదనియు, నీపద్యమున నున్న వకారప్రాసము తద్భవత్వమును స్థాపించుచున్నదనియు, ప్రౌఢవ్యాకరణకర్తయొక్క యభిప్రాయము. 'కపిల గడ్డము కపిల కన్నులు కపిల జడలు' అను మూఁటిని వరుసగాఁ సూరి యుదాహరించుటంబట్టి యీ యక్రూరనే యాతఁ డాధారముగాఁ జేసికొని యుండెననియు ప్రాసభంగమును గుర్తింపనందున వకార ఘటిత తద్భవరూపమును గ్రహింపలేదనియుఁ గావుననే వాని ననింద్యగ్రామ్యములని తలంచెననియు నీతని మతము. కాని సూరి ప్రాసవిషయమును గుర్తించియే 'పవ' ప్రాసమును సంగీకరించి వీని నుదాహరించి యుండునని తోఁచుచున్నది. ఇచ్చట పవప్రాసాంగీకారమే కవిహృదయము మును ప్రాచీనసమ్మతము గానట్లు స్ఫురించుచున్నది. 'కవ దోసలు గాంఢీవము, నవల నిడుఁబయపు ముంప అరదము దిగు మేను విడవ డిగిచిన శుభకర, మగు నిర్విధమిట్లు సేయు మనుడు నతండుఁ' [భార. శల్య.] మొదలగు భారతప్రయోగములు పవప్రాసమును స్థిరపఱచుచున్నవి. ప్రాచీన తాళపత్ర గ్రంథములయందును ప్రాచీన ముద్రణమందును పై భారతాక్రూరపద్యము పవప్రాసముతోడనే యగపడుచున్నది. పై పద్యమున మూఁడవపాదము తాళపత్ర గ్రంథములయందు 'తపసి యన్నవ నల్లని' యని వ్రాయఁబడియున్నది. ఈ పాఠమే యర్థసంపత్తియు నన్వయసంపత్తియుఁ గలిగి యున్నది. అన్నవ యను పదమునకు స్త్రీయనునర్థ మాంధ్రపదసాహిత్యజాతములో నున్నను శబ్దరత్నాకరాదులు దీని నంగీకరింప లేదు. మఱియుఁ గమిచ్చిన కన్నులనడుమ కర్తృపద ప్రయోగము సహజము కాదు. పునరుక్తిదోషము వచ్చును. తపసి రూపు భయంకరముగ నుండెనని నిర్ణయించుట కీసందర్భమున కావశ్యక మగుటచే నన్నవ శబ్దమున కల్ప

త్వార్థము సరిపడదు. వ్యాకరణములు ప్రయోగైక శరణము లగుటచేఁ గవి ప్రయోగ ములకు ఆ గ్రామ్యత వచ్చునట్లు సూత్రించుట యుక్తము గాని తొలుత గ్రామ్యతను సూత్రించి పిమ్మట ననింద్యత నంగీకరించుట సమంజసము గాదు.

సూ. ౧౪. గ్రామ్యంబు తత్ తజ్జాతి వర్ణనంబునం బ్రయోగార్హం బగు.

ఉ. 'మొక్కేము సామి' రామా. ౭. ఆ. 'ఎ. గీ. ఇతని, సూసి నా మేలు బాగెము సేసినాము.' య. ౧. ఆ. మొ.

వ్యా. ఇయ్యది 'గ్రామ్యం తత్ త ద్విధా౽సాధుః' అను ద్వితీయాచార్యుని కారికకు అనువాదము.

సూ. ౧౫. ఒకానొకచో ననుకరణ విరహితంబుగ సంస్కృతవాక్యంబు గానంబడియెడి.

ఉ. "తే. అంటిలి నమశ్శివాయ పాపాత్మురాల" జై. ౪. ఆ.

వ్యా. "న పదా న్యవ్యయ సుప్ తిఙ్ త్వాతుమూనా, మనుకృతేఽ స్తి వాక్యన్తు." అని చింతామణిలో ననుకరణ విరహితముగ సంస్కృతపదము ప్రయోగింప రాదని చెప్పఁబడియె. కాని యట్టి ప్రయోగము క్వాచిత్కముగ నుండుటంబట్టి యథర్వణుఁడు "వినా౽నుకరణం కేచిదార్య శబ్దం ప్రయుంజతే" అని సవరించెను. ఆకారిక నిట ప్రౌఢకర్త యనువదించినాఁడు.

సూ. ౧౬. జయపదం బనుకరణ విరహితంబ తఱచుగ నగు.

ఉ. 'తరువోజ. జయ పూతనాఘాత జయ దైత్యదమన, దయ నిమ్ము జీవిత దానమ్ము నాకు.' హరి. పూ ౭. ఆ. 'మ. జయ నారాయణ పుండరీకనయనా శార్ఙ్గీ జగన్నాయకా.' ఉ. హరి. ౬. ఆ. తఱచుగ ననుటచే ఒకానొకచో ననుకరణ సహితంబు నగు నని యెఱుంగవలయు.

వ్యా. ఇందలి కరువోజ పాదములో నేకాక్షర యతి పాటింపఁబడిన ట్లగపడదు. అట్లు పాటింపమి సులక్షణసారమునకు సమ్మతమైనను నప్పకవీయాదులకు విరుద్ధము.

బాలబోధసుధాపరనామ కుమారదేవపండితీయ వివరణ

సమేతం బగు త్రిలింగలక్షణశేషంబునం దిది

సంజ్ఞాపరిచ్ఛేదము.

సంధిపరిచ్ఛేదము

సూ. ౧. శ్రేష్ఠతావాచకంబు లగు నార్యాంబాద్యర్థక శబ్దంబులు పరంబులగుచో నన్నియచ్చులకు సంధి నిత్యము.

ఉ. రామయ్య, సామయ్య, సీతమ్మ, లక్ష్మమ్మ. మొ. ఆదిశబ్దము అన్న అక్క అప్పలను దెలిపెడు.

వ్యా. అత్తునకు సంధి బహుళమను బాలవ్యాకరణసంధి. 4 వ సూత్రంబున కిది పూరకము. దీనిచే బాలవ్యాకరణమునఁ గుదరని కొన్ని రూపములకు గతి గల్గినది. ఉ. అమ్మాయి, అబ్బాయి — ఈ స్థలములందలి 'య, యి' యనునది వాత్సల్యద్యోతకావ్యయము. ఇట్టివే తపసి కన్నాకు, పొన్నాకు, అరటాకు, తాటాకు మొ. "తాటాకులలోన వ్రాసిరి" శశాం. 'అమ్మఁజియమ్మ' ఇత్యాదులలో సంధిఁ గానము.

సూ. ౨. ఇ ప్రత్యయాంతావ్యయంబునకు సంధియుఁ జూపట్టెడి.

భూతకాలికాసమాపకక్రియయొక్క యికారమునకు బ్రామాణిక ప్రయోగములయందును గొన్నియెడల సంధి గనఁబడుచున్న దని యర్థము.

ఉ. 'చాపము నాకందిమ్మనుడు' భార. విరా. ౪. ఆ. 'వెలిఁ చిట్లంబుధినాథనందనులు దోర్వీర్యంబు సాలించియుం, దఱు పొంటంగ' నిర్వ. ౫ ఆ. 'ఎఱింగెఱింగి నావలు విదియేల కట్టుకొని వచ్చును దానలి' భాగ. ౯ స్కం. 'శా. నేఁ డేతెంచు ప్రయత్నమున్న నకటా నీచేతఁ జెప్పంపఁడే' ప్రభా. ౪ ఆ. మొ.

వ్యా. 'క్త్వార్థంబైనయిత్తునకు సంధి లేదు' అను సూరిసూత్రమున కిది సవరణము. ఉదాహృతములను క్త్వార్థకేకారసంధులుగఁ గొనుట కవిసంశయవిచ్ఛేదకారుని మతము. 'ఎఱిఁగిం చిపుడే' యనునది 'ఎఱిఁగించితగఁ' అని ముద్రితప్రతులలో నగపడుచున్నది. 'అందిమ్మను' నది శబ్దపల్లవమనుట న్యాయము గాన [illegible]

ప్రబలప్రమాణము కానేఱదని కొందఱమతము. (చూ. బా. క్రి 118). 'క్త్వార్థేతో న భవేత్సదా' యను నాథర్వణమునకును 'న సదాభవతి, కదాచిత్ భవతి' 'ఎల్లప్పుడుం గల్గదు, ఎప్పుడేని గల్గు' నని యర్థము చెప్పుకొనవలెను.

సూ. 3. కొన్నియెడలఁ బ్రామాణికప్రయోగంబులం ద్రుతంబున కచ్చు పరంబగుచో ద్విత్వంబు చూపట్టెడి.

ఉ. 'మ. ఘనచక్రాయుధ నిష్ఠురక్షతగళద్ రక్తాస్య సర్వాంగుని, న్ననుభూతా ప్రతిమ ప్రగల్భపరివాదాంతర్థితో ద్విక్రముక్' ఉ. హరి. ౬ ఆ. 'సర్వము న్నతని దివ్యకళామయ మంచు విష్ణునం దుల్లముసేర్చి' భాగ. ౭ స్కం. 'మ. తరుణీశాత కటాక్షవీక్షల కొనల్ దార్కొన్నచోట్లం బలె, న్నురుశోభా విభవాకరంబు లగుచుఁ రోమాంకురస్థానముల్, పరఁగుఁ' కళా. ౭ ఆ. (నన్నయభట్టారకుఁడు 'అన్నిష్ట సఖు నూఁది యున్నదాని' యని ప్రయోగించి 'లక్సం శ్లేషా నాచి ద్రుతస్య' అని సంశ్లేషమును నిషేధించుట ప్రయోగ వైరళ్య సూచనార్థం బని యెఱుంగునది)

వ్యా. బాలవ్యాకరణమునఁ గొన్నియెడల ద్రుతంబుమీఁద నకారంబు గానంబడియెడి నని నిమిత్త మేమియు నుడువకయే సూత్రించెం గాన నచ్చు పరమగుచున్నను హల్లు పరమగుచున్నను నకారద్వయము ముండవచ్చు నని తేలుచున్నది. కనుక నీసూత్రము బాల, సూత్రముచే గతార్థమే 'ద్రుతాత్ ద్రుతః క్వచి చ్ఛాత్ర దృశ్యతే కవి భాషితే' అని యథర్వణుండును చెప్పియున్నాఁడు. ద్రుతము మీఁది ద్రుతమునకు ఆదేశసరళములకు ముఁదుండు ద్రుతమునకు విహితములగు కార్యము లన్నియుం గల్గు నని తలంపరాదు 'అదియుంనుఁగాక, అదియునునుగాక' మున్నగు రూపములు సాధువులు కాఁజాలవు. మఱియు సంస్కృతమున 'జమోహ్రస్వాదచి జము ణ్నిత్యమ్' (8-3-32) అను పాణినీయముంబట్టి ద్రుతమున కచ్చుపర మగునపుడు ద్విత్వమువచ్చి 'స న్నచ్యుతః' 'పచ న్నయమ్' అని యైనట్లే తెనుఁగునందును ద్రుతమునకుఁ బిదప నచ్చుండెనేని ద్విత్వము చేయవచ్చును. కాన నీసూత్రము లేకున్నను దోషము లేదు. 'అనుక్తమన్యతో గ్రాహ్య'మ్మను నాథర్వణకారికచే సంస్కృతమర్యాదను కావ్యచిత్కముగ నిందు

గ్రహింపవచ్చును. ఇట నన్నిష్టసఖు నూది యున్నదాని నను నన్నయప్రయోగము నుదాహరించుకొనుటమాత్ర మసంగతము. ఏల యన నిది ద్రుతప్రకరణము ; 'అను' లోని నకార మీతనిమతమున ద్రుతము కాదు. దానిం బెన్వాదులలో 9వ సూత్రమునఁ జేర్చుచున్నాఁడు. ప్రకృత సూత్రోదాహృతలక్ష్యములలోఁ దొలి దాని యతి సరిపడ లేదు. చరమలక్ష్యమున నఖండయతి యగపడుచున్నది.

సూ. ౮. చిట్టడవిఁ జిట్టి. ఇయ్యది తదితరంబులకును ఉపలక్షణం బని యెఱుంగునది.

ఉ. చిట్టడవి, చిట్టాముదము, చిట్టీఁదు, చిట్టుడుకు, చిట్టెలుక, చిట్టేలకి ఇత్యాదులందుఁ బూర్వపదంబు చిట్టి శబ్దమని యర్థము. ఇవి సంజ్ఞావాచకములు గాన సంధి నిత్యము. హల్లు పరం బగుచో ద్విత్వంబు నకు లోపంబు వైకల్పికంబు. చిట్టిచాఁప, చిటిచాఁప, చిట్టితాళము, చిటితాళము. మొ॥

వ్యా. బాల. సంధి. 12 సూ. 'కుఱు చిఱు కడు నడు నిడు శబ్దముల ఱడల కచ్చు పరం బగునప్పుడు ద్విరుక్త టకారం బగు' నను దాని కిది సవరణము. చిఱు శబ్ద పర్యాయము చిట్టి శబ్ద మొకటి భాషలో చిట్టిశాస్త్రి చిట్టిపంతులు మున్నగు తావుల నుండుటచే చిట్టి + ఎలుక = చిట్టెలుక అని యైనదని చెప్పుటయే సమంజసము. సూరి కైనను హల్పరకస్థలములఁ జిఱు శబ్ద పర్యాయ మగుఁ జిట్టిశబ్దము వేఱొకటి యున్నదని యంగీకరింపవలసియే యుండును. అచ్పరకస్థలములఁ జిఱు శబ్దమనియు హల్పరక స్థలములఁ జిట్టి శబ్దమనియు ద్వైవిధ్యము నంగీకరించినచోఁ బ్రక్రియాగౌరవము స్పష్ట మగుచున్నది. కావున నీస్థలమునఁ బ్రౌఢకారుని సూత్రరచనయే యుక్తమని తోఁచెడిని. ఈవిధముగఁ జిట్టి శబ్దమునే యంగీకరించినచో నేన్వాదులలో నిది చేర వలసియుండును. కాని సంజ్ఞావాచక మగుటచే సంజ్ఞాత్వమునకు భంగము నాపాదించెడి వైకల్పికసంధి యిటఁ బ్రవర్తింపదు. చిన్నయసూరి తాను సంజ్ఞావాచకములకు నిత్య సంధి చెప్పియుండనందునఁ 'జిట్టెలుక' యిత్యాదిరూపములు సిద్ధించుననియే చిట్టిశబ్దమును బూర్వపదముగా గ్రహింపలేదేమో!

సూ. ౫. కొన్నియెడలఁ దెనుఁగులమీఁది సాంస్కృతిక కతపలకు గదవలు గానంబడియెడి.

కొన్నియెడల ననఁగాఁ బ్రాసంబులం దని యర్థము.

ఉ. వీరల్ గోపించిన నంతకుండుఁ జెను మీరాయోర్చువారు'
ఉ. హరి. ౪ ఆ. 'ఇట్లు దపంబు సేయుచుండుదు' నిర్వ. ౫ ఆ. 'వేదణ ములు' విజ్ఞా. ప్రా. కాం. మొ.

వ్యా. తెనుఁగులమీఁది సాంస్కృతిక పరుషములకు గసడదవలు రా వను బాల. సంధి. 14వ సూత్రమున కిది సవరణము. సూరి తొలుఁత ప్రథమమీఁది కచటతప-లకు గసడదవ-లు బహుళముగ నగునని సూత్రించెను. ఇత్యాది సమాసములలోఁ బ్రవర్తిం పదు, అనఁగా సరసపువలుకు మున్నగు తావుల గసడదవాదేశము రాదని యర్థము. చింతామణికారుఁడు 'గసడదవా స్స్యుః ప్రథమా మాత్రాత్' అని సూత్రించెను. వ్యాఖ్యాత లిత్యాది నిత్యశాస్త్ర మనియుం నిష్పటి ప్రథమాపదము కళాత్వోప లక్షక మనియుం నర్థము చేసి రారు+కదా మున్నగుస్థలముల రారుగదా యను సరళయంత రూపములనే సాధించిరి. కావున వారిమతమున రారుకదా యను రూపము కుదుర నేరదు. సూరిగారు ఈ రూపద్వయమును గ్రంథములం దగపడుటంజేసి యేత దుభయ సిద్ధికై గసడద వాదేశమును బహుళముగ విధించిరి. బహుళ మనుటకన్న వైకల్పిక మన రాదా యని శంకింపఁగూడదు. అట్లు వికల్ప మన్నచో 'లెస్సగాను న్యాయ్యముగాను' మున్నగు స్థలములందుఁగూడ నీ వైకల్పికవిధి ప్రవర్తింపవలసివచ్చును. మొత్తముమీఁద సర్వవిధిప్రయోగ సంగ్రహార్థమై సూత్రమున బహుళగ్రహణ ముండి తీరవలయును. ఈ బాహుళకమువలననే వాఁడు+కంసారి మున్నగు తెలుఁగులమీఁది సాంస్కృతిక పరుషము లున్నస్థలముల నీవిధికి అప్రవృత్తి చెప్పినచో బాల. సంధి. సూ. 14 అక్కఱలేనిదై యుండును. చింతామణి తద్వివరణములమార్గమున నన్ననో గసడదవాదేశ నిషేధసూత్రము చరితార్థ మగుచున్నది. పాపము సూరిగారు పై విషయము నంతయుం విమర్శింపక ప్రథమా మాత్రాత్ అను సూత్రమునుమాత్రము పాలోచించి యనంతర సూత్రమును సమాలోచనాదృష్టి నుపయోగింపకయే తెనిఁగించిరి. కాని యిట్లు సూత్రించుట సరిగాదు. ఎలయనఁగా 'వీరల్ గోపించిన' మొదలగుస్థల

ములఁ దెలుఁగులమీఁద సాంస్కృతికపరుషములకు గసడదవాదేశము వచ్చియుండుట చేతను నియ్యది ప్రాసస్థానమున నుండుటంజేసి మార్పరానిదై యుండుటచేతను సూత్రమఱియొక్క యసార్వత్రికత్వము స్పష్టమగుచున్నది. ఏతత్ప్రయోగసంసిద్ధికై యీయైదవసూత్రమును ప్రౌఢకారుఁ డారంభించినాఁడు. ఈ గసడదవాదేశ సందర్భమున నథర్వణోద్ధృత శృంగారభూషణము సకలప్రయోగ సమంజసమైయున్నట్లు తోఁచెడిని—

పరుషా వా స్వరూపేణ ప్రథమాస్తూపరి స్థితాః
క్వాకో సంబోధనే చాపి హ్యత్యయే కర్మధారయే
అచేతనార్థకే శబ్ద ఇతి శృంగార భూషణః

ఈ కారిక యందలి హికారము ప్రయోగప్రసిద్ధిని సూచించుచున్నది, అనఁగా నీ నియమము శృంగారభూషణ కల్పితము గా దని భావము.

సూ. ౬. కొన్నియెడల ద్వంద్వంబునం బదంబుమీఁది చతప-లకు సదవ-లు గానంబడవు.

ఉ. 'అందచందములు' అని. ౫ ఆ. 'అప్పాచెల్లెండ్రు' నిర్వ. 3 ఆ 'కండతుండెములు' రామాయణ, 'రాకపోకలు' భాగ. ౧౦ స్కం. మొ.

వ్యా. 'ద్వంద్వంబునం బదంబు పయి పరుషములకు గసడదవ లగు' నను బాల. సంధి. 15 వ సూత్రమున కిది సవరణము. ఉక్త బాల. సూత్రమును 'తఱచుగా' వనుటచే పూరింపవచ్చును. గసడదవలు తఱచుగ నగుననిన నవి క్వాచిత్కముగ రాకయుండుననుటకు సూచనగల్గును. అప్పుడు ప్రకృతప్రౌఢసూత్రమునకుఁ బ్రసక్తి యుండదు.

సూ. ౭. సర్వపర్యాయం బయిన యెల్లశబ్దమునకు సప్తమియు, అసమాసంబున విశేష్యమునకు ముందు ప్రయోగమునుం జూపట్టెడు.

ఉ. 'తే. ఎటఁగె సకలశాస్త్రంబుల నెల్లయందు, నధికసాత్త్వికుఁ డన్తికుఁ డనఁగ జనులు.' భార. ఆది. ౫ ఆ. 'తే. ఎల్లయందును దా వసి

యించు టెల్ల, యదియుఁ దనయందు వసియించు టగుచు వాసు, దేవుఁ
డను పేరి కర్థంబు." ఉద్యో. ౨ఆ. 'నే నొకండనే భిక్షానకుఁడ వత్తునో
యెల్లక శిష్యులఁగొంచువత్తునో' భీమ. ౨ ఆ.

వ్యా. బాలవ్యాకరణమున సూరి 'ఎల్ల' శబ్దము సమాసమందె విశేష్యమునకు ముం దుండునని చెప్పెను. అసమాసంబునఁగూడ నట్లుండ వచ్చునని ఈసూత్రము చెప్పు చున్నది. మఱియు 'సర్వపర్యాయంబైన యెల్లశబ్దంబు ద్రుతాంతం బగును యవ్యయం' బనియుఁ సూరి చెప్పియున్నాఁడు. అవ్యయం బన లింగవిభక్తి వచనశూన్యముకదా. ఎల్లశబ్దము సప్తమీఘటితమై యుండు మహాకవిప్రయోగములఁ జూపుచు నిందుఁ బౌధ కారుఁ డట్లది యొకానొకప్పు డవ్యయము కాకయు నుండునని స్తోత్రగఁ దెల్పు చున్నాఁడు. 'ఎలక + అందు = ఎల్లయందు' అని యెట్లగును? బాలవ్యాకరణముచే నీరూపము గుదరదు. అయినను అథర్వణుని మతముచే నియ్యది కుదురును. 'అచాం సన్ధౌ ద్రుతోఽదృశ్య స్థితౌ లోపోఽపి చ భవేత్సదా' యను కారికచే ద్రుతలోపమును వెలయాల్వాదులలోవలె యడాగమంబును గల్గెనని యెఱుంగునది.

సూ. ౮. తామరకాకు పరంబగునపుడు పుగాగమంబగు.

ఉ. 'ఉ. తామరపాకు నీరువలెఁ దల్లడమందిరి పౌరులందఱుక'

ఉ. హరి. 3 ఆ

వ్యా. 'తామర'—ఇది తామరసశబ్దభవము. దీనికి 'ఆకు' పరమైనప్పుడు అత్సంధి సూత్రము ప్రవర్తింపవలసియుండఁగా, తామరపాకను పుగాగమయుతవిశేషరూపము కొండొకప్రయోగములఁ గానవచ్చుటంజేసి దానిని సాధింప నీసూత్రమును రచియింపఁగ వలయును. సూత్ర మున్నతీఱున తామరపాకను రూప మొక్కటి సాధువని తోఁచుం గాని తామరాకుకూడ సాధువే. పుగాగమము నిత్యముకాదా యనిన ఆగమశాస్త్రమే యనిత్య మని వైయాకరణుల పరిభాష. అదియ ఇట శరణ్యము కాఁదగును.

సూ. ౯. తెలుఁగు కర్మధారయ సమాసంబునం
బెళ్వాదుల కడహల్లున కచ్చుపరంబగునపుడు
ద్విత్వంబు గానంబడియెడి.

ఉ. 'పెన్నదరులు' రా. యం. కాం. 'పెన్నరదము.' రుక్మాం. ౩ ఆ. 'పెన్నద్ది' పాండు. ౩ ఆ. "పెన్నూఁత" శివ. ౭. ఆ. 'పెన్నొడలు-' భోజ. ౬ ఆ. 'కన్నారు' (కను + ఆరు) భార. భీష్మ. ౧ ఆ. 'పల్లఱపు' (పలు + అఱపు) హరిశ్చం. ౪ ఆ. మొ. తఱచుగ వనుటచే 'అన్నిష్ట సఖీ నూఁదియున్నదాని.' (అను + ఇష్టసఖి) భార. ఆది. ౩ ఆ. 'అన్నుర్వీశుఁడు' నిర్వ. ౫ ఆ. 'పెన్నురము' రా. యం. కాం. ఇత్యాదులు గ్రాహ్యంబులు. (పెను పెనుపు శబ్దము లుపశ్లేషము.)

వ్యా. పెనుపు + అదరులు - అను చోట పువర్ణకమునకు నిత్యలోపము కాఁగా 'కవి భల్లటైః క్రియాణాం సామ్నాం చోల్లోప ఇష్యతే' అను చింతామణ్యుక్తిచే నుకారలోపమును జేయఁగ పెన్ + అదరులు అని యగును. పిదప 'నోవా ద్విత్వం క్వచిద్దృష్టం పరప్రాణేన సంగతేః' అను నాథర్వణముచే ద్విత్వము రాఁగా పెన్నదరులు పెన్నద్ది మున్నగునవి సిద్ధించును. 'అను' అనునది ధాతుజన్యవిశేషణ మగుటచే నియ్యది పెనాద్యన్తర్గతము గాదు. కావున నిచ్చటఁగూడ ద్విత్వము సిద్ధించుటకై తఱచు శబ్దమును శరణముగఁ జెప్పుచున్నాఁడు. దీనినే ముందటి సూత్రము క్రిందను ఉదాహరించుకొని యున్నాఁడు. ఏకరూపసిద్ధికి సూత్రద్వయమును సాధనముగొనుట పరమం కాదు. ఇది బాలోక్త టుగాగమశాస్త్రమునకుఁ బూరకము

సూ. ౧౦. కొన్నిచోట్ల షష్ఠీసమాసంబునం దుకారంబున
కచ్చు పరంబగునపుడు నుగాగమంబునకు లోపంబునగు.

ఉ. 'గోవుల మిల్లిలు వప్పుతుంట లక్ష్మీపతి గ్రుమ్మరుచు గడియ సేపున రేపున.' హరి. పూ. ౫ ఆ. సీ. 'దినవెచ్చమునకుస్త తన మేనఁగల సొమ్ము కొదుకక బచ్చింటఁ గుదవపెట్టు.' పాండు. ౩ ఆ. 'శిరసంపంబరయన్' కళా. ౭ ఆ. మొ.

వ్యా. 'షష్ఠ్యా ఉతో౽చి నుమ్నేహ' అను సూత్రముచే షష్ఠీ సమాసములలో నుదన్తముల కచ్చు పరమగునపుడు నుగాగమమును చింతామణి విధించెను. ఇచట యకారము ఋకారోపలక్షకము. ఋకారమునకుండు దేశములు నరి యకారమునకుగలవు గదా! దీనినే సూరి 'షష్ఠీసమాసమునం దుకార ఋకారముల కచ్చు పరమగునపుడు

నుగాగమంబగునని తెలిగించెను. ఉక్త నుగాగమము రాని ప్రయోగములం గొండొకచో గాంచి తాదృగ్రూపసిద్ధికై ప్రౌఢవ్యాకర్త ప్రకృతసూత్రమును వ్రాసెను. 'గోకుల మిల్లిలు' అనుచోటమాత్రము షష్ఠీసమాసముగనే కొనవలసిన యక్కఱలేదు. 'గోకుల' మును దానిని సప్తమ్యర్థమున వచ్చిన ప్రథమగాఁ గొనఁదగును. అప్పుడు నుగాగమము నకుఁ బ్రాప్తియే యుండదు. సప్తమ్యర్థమునఁ బ్రథమవచ్చుట బాలవ్యాకరణకారున కుంగూడ నభిమతమే. మిగిలిన ప్రయోగములన్నియు నాగమశాస్త్రముయొక్క యనిత్యత్వమును సూచించుచున్నది. ఆగమశాస్త్రమనిత్యమనుట ఆద్యవ్యాకరణకారభాషా ప్రసిద్ధమే కావున న్వాగమాభావరూపముల సాధింపఁ బృథక్సూత్రకరణము అక్కఱ లేదు.

సూ. ౧౧ పూ పూవు.

అసమాసంబునం బూ శబ్దము పూవు శబ్దముయొక్క పర్యాయ ము గాఁ గానంబడియెడినని యర్థము.

ఉ. 'ఎ, గీ. కాలకంఠుని శిరసు పూ గగనగంగ' కాశీ. ౧. ౬౫.

వ్యా. బాలవ్యాకరణకారుఁడు [సంధి. సూ. ౩౬] సమాసంబునం బ్రాఁతాదుల తొలి యచ్చుమీఁది వర్ణంబులకెల్ల లోపంబు బహుళంబుగ విధించి యుదాహరణంబు లలో పూరెమ్మ యని కూర్చినాఁడు. దీనింబట్టి 'పూ' అనునది పూవు శబ్దముయొక్క లుప్తశేషమే అనియుం సమాసపూర్వావయవముగనే అయ్యది యుండఁదగుననియు వ్యస్త ముగఁ గాని సమాసోత్తరావయవముగఁగాని అట్టి రూప ముండదనియుఁ బాలప్రపృత్తికి భ్రాన్తి వొడమవచ్చునని యాశంకించి తదపనయనార్థము ప్రౌఢకర్త ఈసూత్రమును వ్రాసినాఁడని తెలియవలయు. 'కాలకంఠుని శిరసు పూ గగనగంగ' ఇత్యాది స్థలముల పూ శబ్దము ప్రాఁతాదిసూత్ర గోచరము కానందున నద్దాని పూవుశబ్ద పర్యాయంబునుగాఁ గొనవలెనని సూత్రార్థము.

సూ. ౧౨. సమాసమునందుం దత్సమంబు పరంబగునపుడును నుమాగమాదులు గానంబడియెడి.

ఉ. ముంగోపము, వింజామరము మొ. (వెల్ల+చామరము) సంధి యందు వర్ణవికారము (చూ. సమాసపరిచ్ఛేదము. ౭ సూ.)

వ్యా. సూరి ప్రాంతాది సమాసములలో నుత్తరపదముల నన్నింటం దత్సమేతరంబులుగనే యుదాహరించెను. దానిం బట్టి ప్రాంతాదులకుం దత్సమంబులతో సమాసము ఘటిల్లదను భ్రాంతి వొడమఁదగియున్నందున ప్రౌఢవ్యాకర్త యట్టి భ్రాంతిం దొలంపనున్నాఁడు. సమా. సూ. ౭ చేత 'క్రొత్తాదులు లుప్తశేషంబులు దేశ్యంబులతోడం బోలెఁ దత్సమంబులతోడం గొన్నియెడలఁ గర్మధారయ మగును' అని. అట్టి సమాసంబులం గూడ నుమాగమాదుల నీసూత్రముచే విధించుచున్నాఁడు.

సూ. ౧౩ అచుఁగాను నగు ధాతుజ విశేషణముల యంత్యోకారమునకు హల్లు పరంబగునపుడు లోపంబు వైకల్పికంబు.

ఉ. 'గిరివ్రజ మన్నపురంబు' భార. సభా. ౧, ఆ. 'జడిగొన్ కోర్కుల నింతి తాను మగవేషం బూని.' సత్య. 3 ఆ. 'తోడువింటి వాఁడు చక్రీవఁ బోక' అను. ౬. ఆ.

వ్యా. పదాంతంబులయి యసంయుక్తంబులయిన నులుఁరు-ల యంత్యాంబునకు లోపంబు బహుళంబుగా నగునని బాలవ్యాకరణమున సూత్రితము (ప్ర.16). నను స్వరమధ్యగతములైనప్పు 'డను కొన్న్వా'దులకుం బ్రయోగంబులం గానవచ్చు నంత్యోక్త్వ లోపము అవ్వానికి పదాంతతలేమి నుక్తబాలసూత్రమునకు లోఁగదు కాన దానిని సాధింప నీ పృథక్సూత్రారంభమని గ్రాహ్యము. ఇచ్చటి లుప్తాచ్కమగు నకారంబునకుఁ బరుషముల స్థానమున సరళాదేశము రామి యానకారము ద్రుతసంజ్ఞకము కామికి సూచకము.

సూ. ౧౪. నెన్నడాదులకు నెఱిదగు

నెన్నడ, నెన్నడుము ఇత్యాదులయందు నెఱి శబ్దము పూర్వపదంబుగా నుండుట యుక్తమగునని యర్థము. నెఱి పూర్ణార్థకము; నెఱి రమ్యార్థకము.

వ్యా. బాలవ్యాకరణమున క్రొత్తాది సూత్రోదాహృతములలో నెఱి + నడుము అనియున్నది. నెఱి పూర్ణార్థకము గావున "నెఱి + నడుము = నెన్నడుము" అన్న

స్థూలమగు నడుము అను నర్థ మేర్పడును. ఆయ్యర్థ మనుచితము, ఇట్టి సమాసంబులం బూర్వపదంబు 'నెఱి' యగుట తగునని ప్రకృత సూత్రార్థము. నెఱి రమ్యార్థకము. నెఱి+నడుము=అందమైన (సన్నని) నడుమని గ్రహించుట యొప్పును. ఆదిశబ్దముచే నెమ్మోము నెమ్మేను మున్నగునవి గ్రాహ్యంబులు

సూ. ౧౫ కొన్ని యెడల నవర్ణంబు
పరంబగునపుడు పూర్వ పదాంత్య
డకారంబు నకారంబగు

ఉ. రెన్నాళ్లు, క. పది దినము లైదుప్రొద్దులు, పసపడి రెన్నాళ్ల నొక్క పగలుఁ రేయుఁ' భార. ఆది. ౧, ఆ. మూన్నాళ్లు, 'ఎ. గీ. చెఱఁగుమాసిన మూన్నాళ్ల సిగ్గుతోడఁ, బతివిలోకన మార్గంబు పరిహరించి' కాశీ. ౭. ఆ. వేన్నీళ్లు 'తే. ఏళ్ల నీటుల నొంటఁ వేన్నీళ్ల నొండెఁ, గడువఁ జౌతఁ దోమిన నొండెఁ గలుగు శుద్ధి.' కుర్క. ౩ ఆ.

వ్యా. మూఁడు+నాళ్లు, రెండు+నాళ్లు, వేఁడి+నీళ్లు—అను తావుల బిందుపూర్వక ఉకారమునకు ణకార సజాతీయత యుండుటచేతను, న, ణ - లకుఁ బరస్పర సామ్యముండుటచేతను నకార ద్విత్వముగల్గుట యనుభవసిద్ధముగానున్నది. డకారమాత్రమునకు నకారరూప స్థిరవర్ణాదేశంబును విధించినందువలన డువర్ణమునకుఁ బూర్వమందుండు బిందువు నాన్నాడిత్యాదులలోవలె స్వయముగ లోపించునని యీతఁడు తలంచి యుండును. కాని యీ ప్రక్రియ వర్ణవిపరిణామ స్వరూపమున కంతగా సంబంధించి యుండలేదు. అనునాసిక్య మావంతయు లేని కేవల డకారము నకారమగుట స్వాభావికము గాదు. కాన నిట బిందుపూర్వక డకారమునకే నకారము విధించుచు నిట్టి వీలున్న స్థలములందైన విపరిణామ స్వభావమును బోధించుట యావశ్యకము. మూన్నాళ్లు వేన్నీళ్లిత్యాది దీర్ఘపూర్వక ద్విరుక్తయుత రూపములంబట్టి "ద్విరుక్తంబగు హల్లు పరంబగునపుడు ఆచ్ఛికంబగు దీర్ఘంబునకు హ్రస్వంబగు' నను బాల. సమా. 13 వ సూత్రము ప్రాయోవాదమని ఎంచవలసియున్నది.

సూ. ౧౬. హలవసానంబులు పరంబు లగునపుడు ఏమిశబ్దముయొక్క యికారమునకు లోపంబు వైకల్పికంబు.

ఉ. 'నీకే బ్రాఁతియె వెన్నలుం బాలున్;' హరి, పూ. ౫ ఆ. 'శవము క్రియనుండెడిదే.'' భాగ. ౯ స్కం, పూ.

వ్యా. ఉదాహృతములలో లోపించినది 'మి' వర్ణమంతయుం నే కాని తద్గతమయి నట్టి యికారమాత్రము కాదు. కావున 'మి' లోపించునని సూత్రించుట శ్రేయము. లేక — ఇకారమాత్రమునకే లోపమని సమ్మతించుపక్షంబున నీకేమ్ బ్రాఁతియే యని సిద్ధింప, నమలకుంగల యానునాసిక్య సాధర్మ్యముంబట్టి సిద్ధసరళములకు ముందు ద్రుతమునకుం జెప్పఁబడియుండు లోపమునే ఇచట మకారమునకు ప్రసక్తింపఁజేసి 'నీకే బ్రాఁతియే' యని సిద్ధించినదని తలంపవచ్చును. అవసానమున లోపము నిల్లే.

సూ. ౧౭. షష్ఠీ సమాసమందలి నిలలమీఁది యచ్చులకు హల్లు పరంబగుచోఁ గొన్నియెడల లోపంబు గానంబడియెడి.

ఉ. 'శా. ప్రతిన్ గారిల నశ్వినీ సుతులుం రాఁ బెంపొందు నింద్రున్ వలెన్' ఉ. రా. ౨, ఆ. ''తూలె రజనీచర భాస్కర బింబముల్ రుచుల్'' రామా. ౫. ఆ. ''అబ్జాసనాంకముల్ పెంపు'' చంద్రా. ౧. ఆ.

వ్యా. 'ఇంద్రునివలెన్' 'బింబముల రుచుల్' అని యుండఁ బ్రకృత సూత్రముచే 'ఇ' కార లోపముచేయఁగా 'ఇంద్రున్ వలెన్' 'బింబముల్ రుచుల్' అను రూపములు సిద్ధించినవి. ఇట్టి స్థలముల స్వరలోపము గావించుటంజేసి వివక్షిత షష్ఠ్యేక వచన బహువచనార్థ ప్రతీతికి భంగము సంభవించుటయగాక ద్వితీయైకవచన ప్రథమా బహువచనార్థ సుఘ్నత్తిగ్గి ప్రాకరిణికార్థ ప్రతీతి కాటంకమును కలుగుచున్నది. బహుత్వార్థప్రతీతికి భంగమువచ్చుననియే చిన్నయసూరిగారు 'సమాసంబున విభక్తికి లోపబగు, లట్టునకుఁగాదు'' అని లడాగమమునకు లోపమును నిషేధించిరి. మఱియు 'తామరసనేత్రల + ఇండ్లు' మున్నగు స్థలములసంధిని సమ్మతింపకయుం నుండిరి. కా

'తామరసనేత్ర లిండ్లు' న్నిత్యాదిప్రయోగములు గొన్నిగలవు. అట్టివానిని సంరక్షింప నథర్వణులు. 'వినాలవర్ణం నోసంధిః' యను కారికచే క్వాచిత్కసంధి ననుగ్రహించిరి. దీనికే మఱియొక యుదాహరణము—'రాకాచంద్రుఁ రాకొట్టు' (విజ) రాకాచంద్రపదసంబంధమగు 'రా' యను నక్షరమును కొట్టుఁ=ఖండించును తప్పించు నని యర్థము. కాఁగా 'కాచంద్రుఁ' అని యగును. 'కుత్సితచంద్రునిగాఁ జేయుఁ' నని గూఢార్థము. ఇట 'రాకాచంద్రునియొక్క రా (అను దానిని) కొట్టు' యన్నప్పుడు 'యొక్క'కు లోపము చేసినపిదప నివర్ణేకారమునకు ఇద్దానిచే లోపము రాఁగా 'రాకాచంద్రు'న్నని ఏర్పడినదని తెలియవలెను.

సూ. ౧౮. మధ్యమ పురుష మువర్ణంబున కచ్చుపరంబగు
నపుడును గొన్నియెడల లోపంబు చూపట్టెడి.

ఉ. 'ఆడితె నీవుపంతెము' కళా. ౬ ఆ. 'భవచ్ఛిప్పితం బె
చెప్పనినఁ' మార్క. ౨ ఆ.

వ్యా. 'మధ్యమ పురుష మువర్ణకమునకు హల వస్థానంబులు పరంబులగు నపుడు లోపము విభాషనగు' నను బాల. సంధి. సూ. 47 కు ఇది సవరణము. ఉదాహృతములు లేఖక ముద్రాపకాదులచేతఁ గల్గిన పొరలేగాని కవిప్రయుక్త లోపములు కానోపవనియు, 'ఆడితె నీవుపంతెము' 'భవచ్ఛిప్పితం బే దోలి' యనినఁ" అని దిద్దుకొనుటయే శ్రేయమనియుఁ దోఁచెడిని.

సూ. ౧౯. ధ్వన్యనుకరణశబ్దముల కనుధాతువు పరంబగుచోఁ
గొన్నియెడల ముగాగమంబగు.

ఉ. "కనకన మను" రామా. ౬. ఆ. "సలసల మను" పాంచా.

గి. ఆ. మొ.

వ్యా. ధ్వని ననుకరించు శబ్దములు ధ్వన్యనుకరణ శబ్దములు—అట్టివి ద్విరుక్తములే యైయుండునని వెంటనే సూత్రింపనున్నాఁడు—వానికి 'అను' ధాతువు పరాది దగునప్పుడు ఆ ద్విరుక్తశబ్దంబునకు 'ము' వర్ణము అంతాగమమగును. కనకన + ము + అను సలసల + ము + అను=కనకన మను సలసల మను—అని సిద్ధించును. ఇట్టి ముగా

గమయంత రూపముల వైరళ్యముం దలంపించుచున్నాఁడు 'కొన్నియెడల' ననిన. 'గళగళనిచెప్పె' (పర. ౫ ఆ) మున్నగు ముగాగమము రాని ప్రయోగములే బహుళము లనుట.

సూ. ౨౦. ధ్వన్యనుకరణ శబ్దంబులు ద్విరుక్తంబుల యగు

ఉ. గడగడ, వడవడ, తళతళ, పెళపెళ.

వ్యా. ధ్వని ననుకరించుశబ్దములు అనుకృత్యధ్వని శ్రోతలకు స్పష్టపడుటకై, ఇరుమారు అవ్యవహితములుగ బ్రయుక్తము లగుచుండునని ఈ సూత్రార్థము. గడ, వడ, తళ, పెళ,— ఇ ట్లేకైకరూపములు ధ్వన్యనుకరణసమర్థకములు కాజాలవనుట.

సూ. ౨౧. ఇయ్యవి క్రియావ్యవహితంబులు నగు.

ఉ. 'వడవడ జమదగ్ని సూతివడఁకెన్' రా. సూ. ౪ ఆ.

వ్యా. ఇయ్యవి యనఁగా పూర్వ పూర్వతర సూత్రోక్తధ్వన్యనుకరణ శబ్దములు. అవి తమను వీ క్రియతో నన్వయమో ఆ క్రియతో వ్యవధానము గల్గియుండునని సూత్రార్థము. ఉదాహరణమున వడవడ యను ధ్వన్యనుకరణ శబ్దమునకును, 'వడఁకెన్' అను క్రియకును 'జమదగ్నిసూతి' యను దానివలన వ్యవధానము గల్గియున్నది. సూత్రమందలి సముచ్చయార్థకము చే వ్యవధానములేకయు నుండుననుట గ్రాహ్యము. ఉ. "క. అ, వ్వరూధినిం దాఁకె ధరణి వడవడ వడఁకన్" భార. శల్య. ౧ ఆ. మొ.

సూ. ౨౨. ప్రాసంబున మకారంబు పరంబగుచో ద్రుతంబునకు మకారాదేశం బగు.

ఉ. 'కవ్వుని లతాంతములకు మ్మొనసి' భార. ఆది. ౫ ఆ. 'మత్తవృష్టిఁ జేసె మ్మహానది దీర్ఘికా సరసీ జలంబులు నిండఁగాన్' అర. ౩ ఆ.

వ్యా. ఈ రెండు భారత ప్రయోగము లందును ప్రాసము సరిపెట్టుటకై యీ మకారాదేశము విధింపఁబడినది. ఈవిధి ప్రయోజనాంతర రహితము. ద్రుతమునకు బిందువును విధించి మకారద్విత్వము బిందుపూర్వక మకారములోఁ బ్రాసముగఁ జెల్లునని యెంచ నయ్యది యను నాసిక ప్రాసమని యొకఁ డప్పకవి స్పష్టపఱచియున్నాఁడు గాన నీ ప్రాసములఁ గుదుర్చుటకై మకారాదేశవిధి యనావశ్యక మనఁదగును.

సూ. ౨౩. ఆమ్రేడితంబు పరంబగునపుడు కృతహ్రస్వంబునకు దీర్ఘంబగు.

ఉ. లే లెమ్ము, పో పొమ్ము. మొ.

వ్యా. కృతహ్రస్వం బనఁగా వ్యాకరణసూత్రప్రాప్త హ్రస్వతగలది. అట్టిది ఆ హ్రస్వతనువీడి దీర్ఘంబగును. ఎప్పుడనఁగా 'ఆమ్రేడితంబు పరంబగునపు' డను చున్నాఁడు. దీర్ఘత్వప్రాప్తికి ఆమ్రేడితంబు పరంబగుట హేతువని సూత్రకారుని యభిప్రాయముగాఁ దోఁచుచున్నది. కాని కృతహ్రస్వముయొక్క హ్రస్వతాప్రాప్తి కేది హేతువో అది లోపించుటయే ఆ హ్రస్వత వీడుటకును హేతువనియుంచుట యొప్పును. ఎట్లనఁగా— 'లేచు నకు ముజ్జు పరంబగునపుడు చు లోపంబగు'— లేము— 'పోవునకు దుమ్ముట్టులు ముజ్జుం బరంబులగునపుడు వు లోపంబుం బొదకములును విభాషనగు'— పోము— 'ముజ్జు పరంబగునపుడు దీర్ఘంబునకు హ్రస్వంబును ముపర్ణకంబునకు మాము డియు నగు'— లెమ్ము పొమ్ము— ఆమ్రేడితంబు పరంబుకాఁగా— లెమ్ము + లెమ్ము, పొమ్ము + పొమ్ము— మధ్యమ ముపర్ణకమునకు హ ల వ సానంబులు పరంబులగునపుడు లోపము విభాషనగు— లె + లెమ్ము, పొ + పొమ్ము— 'మ్ము' అనునది లోపింపఁగా తత్సన్నియోగశిష్ట మగు హ్రస్వముగూడ దానితోడనే లోపించి స్వతస్సిద్ధమగు దీర్ఘము నిలువఁగల్గు చున్నది.— లే లెమ్ము, పో పొమ్ము— 'సన్నియోగశిష్టానాం సహ ప్రవృత్తిః' అను సంస్కృత వ్యాకరణ పరిభాషను 'అనుక్త మన్యతో గ్రాహ్య' మనుటంబట్టి తెనుంగు నందును గ్రహింపవచ్చునుగదా.

ఇది బాలబోధసుధాపరనామ కుమారదేవపండితీయ మను

ప్రౌఢవ్యాకరణ వివరణంబునందు

సంధిపరిచ్ఛేదము.

శబ్దపరిచ్ఛేదము

నామప్రకరణము

సూ. ౧. శబ్దములు విశేష్యములు విశేషణము లని ద్వివిధంబులు.

ఉ. అయ్య, అన్న, అమ్మ, అక్క మొదలగునవి విశేష్యములు; తక్కినవి విశేషణములు.

వ్యా. శబ్దములు రెండువిధములు. వానిం బేర్కొనుచున్నాఁడు : 'విశేష్యములు విశేషణములు' అని. విశేష్య విశేషణములం బర్యాప్తిసూత్రమున మూలకారుఁడు స్వయముగ వివరింపనున్నాఁడు. ఉదహరించుచున్నాఁడు 'అయ్యా'దులు విశేష్యము లని తక్కినవి విశేషణములని.

సూ. ౨. విశేష్యము నా విశేషణముచేఁ దెలుపఁబడు విశేషము గలది; విశేషణము నా జాత్యాది విశేషములను దెలుపునది.

వ్యా. విశేష్య మనఁగా విశేషము గలది. విశేష మనఁగా భేదము. భేదముగలది భేద్యము. కావుననే విశేష్యమునకు భేద్య మని నామాంతరము గలదు. ఉదా., రాముఁడు—ఈ వ్యక్తియందు రామత్వ మను విశేషము గలదు. ఇయ్యది లక్ష్మణాదులందు లేమిం జేసి తద్విశేషము (భేదము) ఇందుఁ గలదు. కాఁగా రాముఁడు విశేష్యమనియు భేద్యమనియుఁ జెప్పఁదగు. ఈ రామాది పదార్థనిష్ఠ రామత్వాది విశేషమును బోధించు పదములకు విశేషణము లని పేరు, విశేషం వక్తీతి విశేషణమ్. విశేష్యనిష్ఠ విశేష (భేద) బోధకము. దీనికి భేదకమనియు నామాంతరము. విశేష్య విశేషణ సంబంధమునకు సమవాయ సంబంధ మని పేరు. ఈసమవాయము నిత్యము.

సూ. ౩. విశేషణము జాత్యాదిభేదంబుచే షడ్విధంబు.

అవి—జాతిప్రయుక్తవిశేషణము, క్రియాప్రయుక్త విశేషణము, గుణప్రయుక్త విశేషణము, ద్రవ్యప్రయుక్త విశేషణము, సంఖ్యాప్రయుక్త విశేషణము, సంజ్ఞాప్రయుక్త విశేషణము.

ఉ. ౧. జాతిప్రయుక్త విశేషణమునకు —బ్రాహ్మణుఁడు.
౨. క్రియాప్రయుక్త విశేషణమునకు—పోవువాఁడు.
౩. గుణప్రయుక్త విశేషణమునకు —నల్లనివాఁడు.
౪. ద్రవ్యప్రయుక్త విశేషణమునకు —ధనవంతుఁడు.
౫. సంఖ్యాప్రయుక్త విశేషణమునకు—ఒక్కఁడు.
౬. సంజ్ఞాప్రయుక్త విశేషణమునకు —దేవదత్తుఁడు. మొ

వ్యా. విశేషణము షడ్విధం బనుచున్నాఁడు: అనఁగా ఆరుభేదములు గలది. అట్లది యాఱువిధంబు లగుటకుం గారణము 'జాత్యాదిభేదం' బనుచున్నాఁడు. జాత్యాదులు ఆరు. అవి ఏవి యనఁగా జాతి క్రియా గుణ ద్రవ్య సంఖ్యాసంజ్ఞలు. ఉక్తభేదంబుచే షడ్విధంబులైన విశేషణముల నోలి పేర్కొనుచున్నాఁడు. 'జాతిప్రయుక్త విశేషణము' ఇత్యాదిగా. జాతి యనఁగా సజాతీయ వస్తుధర్మము. నిఖిల బ్రాహ్మణులయందు బ్రాహ్మణత్వము జాతి నాఁబడు. బ్రాహ్మణుఁడు బ్రాహ్మణత్వ రూపజాత్యాశ్రయుఁడు. క్రియ యనఁ బని. వ్యాపారమును నిరూపకముగఁ జెప్పుట-పోవువాఁడు. గుణ మన వర్ణాది నిరూపకము. ఉదా. నల్లనివాఁడు. నల్లాదులు గుణవచనంబు లని బాలవ్యాకరణమునను. ద్రవ్యంబు నా ధనము మొ॥ ధనాదుల కలిమిలేముల నిరూపకములుగఁ జెప్పునవి ద్రవ్యప్రయుక్త విశేషణములు. ఉదా. ధనవంతుఁడు సంఖ్య యనఁగా లెక్క. ఉదా. ఒక్కఁడు. సంజ్ఞయన గుర్తు, పేరు, సజాతీయములలో నొక్కొక్కదానిం బ్రత్యేకించి తెలియ నుపయోగపడునట్టిది. ఉదా. దేవదత్తుఁడు.

సూ. ౮. సంఖ్యాప్రయుక్త విశేషణ మేకాంతంబై యమహద్విశేష్యక మయ్యు, తదంశాంతంబయి మహదమహద్విశేష్యకమయ్యు, సమస్తంబు వ్యస్తంబునగుచో విశేష్యంబు క్రమంబుగ నుత్తరపదంబు నేకవచనాంతంబును పూర్వపదంబు బహువచనాంతంబు నగు.

తదంశము = ఆయొకటియొక్క భాగము. అనఁగా బాలిక లోనగునది.

ఉ. డెబ్బదియొక్క రథము, రథములు డెబ్బదియొక్కటి; రెండున్నర మానిసి, మానిసులు రెండున్నర; రెండున్నరరూపాయి, రూపాయలు రెండున్నర మొ॥

వ్యా. స్త్రీ తిర్యగ్ జడ భిన్నంబులును వాని విశేషణంబులును మహత్తు లనంబడు నని బాల. తత్స. సూ. ౧౭. మహద్భిన్నంబు లనంగా స్త్రీ తిర్యగ్ జడవాచకంబులును వాని విశేషణంబులును అమహత్తులు. అందు స్త్రీవాచకవిశేషణములకు మహతీవాచకము లని వ్యవహారము. సంఖ్యాప్రయుక్త విశేషణమనంగా సంఖ్యను నిరూపకముగఁ జేయు విశేషణము. ఏకాంతం బనంగా ఒకటిం దెలుపు పదముతో ముగియునది. ఏకాంతంబు లగు సంఖ్యాప్రయుక్త విశేషణములు పదునొక్క, ఇరువదియొక్క, ముప్పదియొక్క, మొ॥. ఏకాంతంబగు సంఖ్యాప్రయుక్త విశేషణము అమహద్వాచకము విశేష్యముగాఁ గలదేని అప్పు డది యమహద్విశేష్యక మగును. ఆ యేకాంతం బగు సంఖ్యాప్రయుక్త విశేషణము అమహద్విశేష్యముతో సమసించునప్పుడు తాఁ బూర్వపదంబుగనే యుండును. ఆ విశేష్య ముత్తరపదమై ఏకవచనాంతమై యుండును. ఉదా. డెబ్బదియొక్క రథము. అవి సమసింపక వ్యస్తములుగ నుండు నేని విశేష్యము పూర్వపదంబయి బహువచనాంతమగును. ఉదా. రథములు డెబ్బదియొక్కటి. 'తదంశ మనంగా ఆ యొకటి యొక్క భాగము. అనంగాఁ బాతిక లోనగునది' యని మూలకారునిదే వివరణము. బాతిక లోనగువానిం దెలుపుపదముతో ముగియు సంఖ్యాప్రయుక్తవిశేషణము 'తదంశాంత సంఖ్యాప్రయుక్తవిశేషణము.' ఉదా. రెండున్నర, రెండుంబాతిక మొ॥ దానికి విశేష్యము మహద్వాచకమేని యది మహద్విశేష్యకమును, అమహద్వాచకమేని యది యమహద్విశేష్యకము నగును. ఆ విశేషణ మా విశేష్యముతో సమసించునేని విశేష్యము ఉత్తరపదమై ఏకవచనాంతమయి యుండును. ఉదా. మహద్విశేష్యక మైనప్పుడు—రెండున్నర మానిసి; అమహద్విశేష్యక మైనప్పుడు—రెండున్నర రూపాయి; ఉక్తవిశేష్య విశేషణములు సమసింపక వ్యస్తంబులుగ నున్న, విశేష్యము పూర్వపదంబయి బహువచనాంతం బగు. ఉదా. మహద్విశేష్యక మైనప్పుడు—మానిసులు రెండున్నర; అమహద్విశేష్యక మైనప్పుడు—రూపాయలు రెండున్నర.

సూ. ౫. అయ్యది యేకాంతంబు మహాద్విశేష్యకంబు సమస్తంబు కాదు. వ్యస్తంబగుచో బహువచనాంతంబ యగు.

ఉ. పదునొక్కండ్రు రుద్రులు మొ. (చూ. సమాసపరిచ్ఛేదము.)

వ్యా. ఒకటిం దెలుపు పదముతో ముగియు సంఖ్యాప్రయోగము స్త్రీ విశేషణమునను విశేష్యము మహద్వాచకమైన యెడ న వ్విశేషణంబునకా విశేష్యముతో సమాసము కుదురదు. ఆ విశేషణము వ్యస్తముగనే యుండవలెను. అప్పుడది యేకవచనాంతముగ నుండరాదు. బహువచనాంతమై యుండవలెను. పదునొక్క రుద్రులను సమాసమును రుద్రులు పదునొక్కం డను నేకవచనాంత వ్యస్తరూపమును అసాధువులు. పదునొక్కండ్రని బహువచనాంతముగనే యుండవలెను. ఇకారాంతాదులతో 'ఒక' శబ్ద సమాసంబుల యువర్ణ వ్యవధానంబును గలదని 'పదియు నొక్కఁడు' ప్రత్యయరూపంబుల సమా. ౨౬ వ సూత్రమున మూలకారుఁడు సాధింపనున్నాఁడు. అట్లనే చెప్పుచున్నాఁడు:—'చూ. సమాసపరిచ్ఛేదము ౨౬ సూ.' అని.

సూ. ౬. విశేష్యంబు ప్రధానం బితరం బప్రధానంబు

వ్యా. ప్రధానం బనఁగా ముఖ్యము. అప్రధానంబు నా నముఖ్యము. విశేష్యవిశేషణంబులలో ప్రాధాన్యము విశేష్యమునకే. ఇతరం బనఁగా విశేషణము.

సూ. ౭. ప్రధానంబు పశ్చాద్ వాచ్యం బగు.

అన్వయక్రమమునందు విశేషణములను ముందు చెప్పి పిదపఁ విశేష్యమును జెప్పవలె ననుట.

వ్యా. ప్రాధాన్యము దేని కున్న దేమియు నన్నం జెప్పుచున్నాఁడు. 'ప్రధానంబు పశ్చాద్ వాచ్యం బగు' నని. ప్రధాన మేదో అది వెనుక జెప్పఁదగిన దగు నని యర్థము. విశేష్యము ప్రధానము గాన దానిని వెనుకఁ జెప్పవలె ననియు అప్రధానములు గాన విశేషణముల ముందు చెప్పవలెననియు నర్థము. ఎప్పుడనఁగా 'అన్వయక్రమమునం' దనుచున్నాఁడు. అర్థము వివరించుపట్టున ననుట. పేరిప్పుడట్టి క్రమ మపేక్షితముకాదు 'ఏకవాక్యంబునం దొకానొక్కండు తక్క సర్వపదంబులు క్రమనిరపేక్షంబునం బ్రయోగింపంజను' నని బాల. కార. ౩౭ సూ.

సూ. ౮. ఒక్కచో విశేషణంబులును విశేష్యంబు లగు.

ఉ. 'నారదుం డిట్లనియె' మొ॥

వ్యా. 3 వ సూ. ప్రకారము నారదుఁడు సంజ్ఞాప్రయుక్త విశేషణం బగును అది యిట నభిధావృత్తిచే విశేష్యంబు నై యున్నది.

సూ. ౯. ఒకానొకచో విశేష్య విశేషణంబులు వ్యత్యస్తంబులు నగు

ఉ. క. నీమాఁబు పల్లి త్రిభువన, భామారత్నంబు గంధవతి పై

హరి. పూ. ౨ ఆ.

వ్యా. త్రిభువనభామారత్నంబైన నీ మాఁబుపల్లి యని యన్వయక్రమము.

సూ. ౧౦. తెనుఁగునం గొన్ని శబ్దంబులు విశేష్య విశేషణంబు లుభయంబులు నగు.

కొన్ని యనఁగాఁ గీడు ప్రభృతులును నల్లాదులును.

వ్యా. కీడు ప్రభృతులును నల్లాదులును కొన్నియెడల విశేష్యంబులుగను గొన్నియెడల విశేషణంబులుగను ప్రయోగింపఁబడుచుండునని సూత్రార్థము. "తరువోజ. మీఁదు పరికింపకున్నఁ గీడు వాటిల్లకున్న" భార. స్త్రీ. ౨ ఆ; 'గీ. కృష్ణకృష్ణ యనం దయే కీడు లేదు, నీరజాక్ష' లక్ష్మి. ౪ ఆ. 'గీ. తామ్ర మాదిగఁగల యట్టి ధాతుచయము, కాలిమి నిడి యూఁదఁ గీడెల్లఁ దొలయునట్లు' మార్క. 3 ఆ. 'క. అది పాపము దానికి నాయము సెప్పెదా వగతు విమలమానస యుక్తిం, దు దొలంగునట్లుగా' భార. ఆశ్ర. ౧ ఆ—మున్నగు తావులం గీడు శబ్దము విశేష్యముగను 'నీచేమిట నష్టమై ధ్వరంబు గీడ వంటిది' భార. అశ్వ. ౪ ఆ. 'కీడె కురువంశమున కతని రాక' భార. ఉద్యో. 3 ఆ; 'వారల తలంపులు కీడు' భార. ఉద్యో. 3. ఆ;—మున్నగుచోట్ల నదేశబ్దము విశేషణముగను ప్రయోగింపఁబడెను ము లక్షణశేషరత్నాకరమునం దెలిపి యున్నారు. నల్లాదులకును చూ. శ. ర.

సూ. ౧౧. విశేషణంబులు కొన్ని వ్యవహితంబులు నగు.

ఉ. 'క. ఈలోకంబున వదరిరి, మే ల్లెఱుఁగాని వరుని.' నిర్వ. 3. ఆ.

వ్యా. మే లను విశేషణంబునకును వరుని యను విశేష్యంబునకును 'ఎల్లెఱుఁగా' ను పదంబులవలని వ్యవధానంబు గల్గియున్నది.

సూ. ౧౨. విశేషణంబులు గొన్నియెడ విశేష్యలక్షకంబు లగు.

ఉ. 'క. దేవతల కప్రియంబులు, గావించి మనుష్యు లధములగుచు లగుదు రిలన్, గావున వారికి నిష్టము, గావింపుము సన్నుఁ బ్రీతిఁ గావుము తరుణీ! [అప్రియంబులు=అప్రియకార్యములను, ఇష్టము=ఇష్ట కార్యములు.] భార. అర. ౨, ఆ. 'చ. పనుపఁబ్రతీకిఁ సభఁ దపస్వినిఁ బాండవ ధర్మపత్ని ధ, ర్మరత నయోనిజన్ బ్రకృతిమానవభామినిగాఁ దలంచి దు, ష్కరములు పల్కఁగాఁ దగునె.' (దుష్కరములు=దుష్కరపు మాటలను.) భార. సభా. 3 ఆ. 'వ. బెట్టిదంబులఁ గాని చక్కఁబడఁడు' (బెట్టిదంబులన్ = బెట్టిదపు మాటలచేత) భార. అర. ౬. ఆ. మొ.

వ్యా. 8 వ సూత్రమున విశేషణ మభిధావృత్తిచే విశేష్య మగు నని చెప్పఁబడెను. ఇచ్చట లక్షణావృత్తిచే విశేష్య బోధక మగునని యర్థము చేయవలసియుండుటచేఁ బౌనరుక్త్యదోషము లేదు.

సూ. ౧౩. ఓ శబ్దం బొకచో సంబోధ్యవాచకంబునకు ముం దితర శబ్దవ్యవహితం బయి కానంబడియెడి.

ఒక్కచో ననఁగా సంబోధ్యవాచకము క్రియాజన్య విశేషణ పూర్వకం బగునపు డనియుఁ, ఇతర శబ్దం బనఁగా ఆక్రియాజన్య విశేషణమునకు సంబంధించిన పదమనియు నర్థము. ఉ. 'ఓ వినువీథి నున్న ఖచరోత్తములార' వీర. ౨. ఆ. 'ఓ తోయజనేత్రుఁ గాంచిన వసుధామణీ' విజ. 3 ఆ

వ్యా. 'ఓయీ మంత్రణంబునం దగు'ననియు 'ఇవి సంబోధ్యవాచకంబునకు ముందే ప్రయోగింపంబడును' అనియుం బాల. తత్స. సూ. ౧౮. 'ముందే' యను నవధారణముచే వెనుకఁ బ్రయోగింపఁబడదనియే కాక ముంగను అవ్యవహితమై ప్రయోగింపఁబడు నను నర్థమును స్ఫురించుచున్నది. అట్లు ఓ శబ్దంబు సంబోధ్యవాచకంబునకు ముందు అవ్యవహితమయ్యే బహుళ ప్రయోగములం గానవగుచున్నను వ్యవధానము గల్గు నెడలుం గలవనుచున్నాఁడు. తాదృక్ప్రయోగముల కాచిత్కృతం దలఁపించుచున్నాఁడు 'ఒకచో' నని. 'ఒకచో' ననుటను వ్యాఖ్యానించుచున్నాఁడు 'సంబోధ్యవాచకము ప్రయోజ్య విశేషణపూర్వకం బగు నపు'డని. 'ఇతరశబ్దం బనుటను వివరించుచున్నాఁడు ఆ 'విశేషణమునకు సంబంధించిన పద'మని.

సూ. ౧౯ రో శబ్దం బొండు సంబోధనంబున స్త్రీవాచకంబునకుఁ బరంబుగ నగు. అయ్యది ప్రాప్యాంతంబును నయ్యెడి.

ఉ. 'చ. కమలదళాక్షిరో వినవుగాఁ గల యొక్కటి గంటి వేఁడుకన్.' ప్రభా. ౧. ఆ. 'చ. రమణిరో భృత్యులందు నపరాధము గల్గిన నాయకుల్ స్వపక్షము దలపోసి యుగ్రతరశాసనముం దెగి చేయరు.' భాగ. ౮, స్కం. మొ. (ఒకానొక యాధునిక గ్రంథము నందు 'అన్నరో, ఏనుంగురో.' అని ప్రయోగములు కానంబడుచున్నవి. వానికిఁ బ్రామాణిక ప్రయోగములు కానంబడవు).

వ్యా. సంబోధనంబున 'ఓ' శబ్దమే గాక రో శబ్దంబు నొండు గలదు. వీరు చెప్పు దీనివిశేషము లేవన నిది స్త్రీసంబోధనంబులందే ప్రయుక్తంబగు ననుటయుం, సంబోధ్యవాచకంబునకుం బరముగఁ బ్రయోగింపబడుననుటయుం. కాని రో శబ్దప్రయోగ మట్లు వ్యవస్థితము గాదు. అయ్యది స్త్రీ సంబోధనస్థలములందే గాక తదితర స్థలములందును ప్రయోగములం గానవచ్చుచుంటంబట్టి అథర్వణాచార్యులవారు 'అన్యత్రాపి క్వచిద్ రోస్యాద్ రూఢదేశ్య ప్రయోగతః' అని లక్షించిరి. ఆధునిక గ్రంథమని మూలకారుఁడిట నిరసించినది కూచిమంచి తిమ్మకవీంద్రుని యచ్చతెనుఁగురామాయణమని స్పష్టమే. అరణ్యకాండము 25, 90 పద్యములలో నివి యగపడుచున్నవి. వీరికి శబ్ద. సూ. ౮౭లో 'ఏడేరేదేని శబ్దంబు లర్థవిశేషణంబున ఏకారాంతంబు లగు' నంటకు 'ఏఁడీ నాబలుమూని

కంబుల కోటూరు' అను నచ్చు. రామాయణ ప్రయోగము ప్రామాణిక మగుట ఎట్లో 'అన్నరో వినుండురో' అనుట కదే గ్రంథము ప్రామాణికము కానపోవుట ఎట్లో దురూహ్యము. ఇవియు నిట్టి ప్రయోగములును రంగనాథుని రామాయణమునం గలవు. [చూ. యుద్ధ. కాం.] రంగనాథుని వీరు 'లాక్షణికుఁడైన దొడ్డకవి' యని శ. ర. పీఠికలోఁ బ్రశంసించియున్నారు.

సూ. ౧౪. దేశ్యంబులం గొన్నిగొడుకల స్త్రీవాచక స్త్రీసమంబు లగు సంబోధ్యవాచక శబ్దంబులమీఁద నేకవచనంబునఁ గాన శబ్దం బొందును, అల యను నవ్యయం బొందును గానంబడియెడి. అల దీర్ఘాంతంబు నగు.

ఉ. 'ఎ. గీ. భవ్యరతి దేవతాచార సరసపుణ్య. భర్త్సనీమనర కుందుమీ తల్లి కాన.' సై. ౭. ఆ. 'మ సామి గాన,' సా. ౧. ఆ. (రెండు) కవి 'పాపజాతి కాన' అని ప్రయోగించినాఁడు అది విచార్యము. 'సీ. అక్కల కన్యకాత్వ మిటు లాఱడివోవ నకటా పసి, దక్క సి మాటలు వచ్చె' నిర్వ. ౫. ఆ. 'చ. తోడఁబడ నమ్మలక్క యని తూలుచు సీమక దోయి లొగ్గుచున్.' ఆము. ౨. ఆ. 'క. ప్రియము వలదింక నిగుడఁ దూలఁగఁ దలయూఁచు దొప్పదొప్పన సోదం, గేల సడిసి కాను వల వుల, లాలలు దొరఁగంగ నన్నరాయని యొఱలుచు' రా. పాం. ౪ ఆ.

వ్యా. సంబోధనంబులం గానవచ్చుచున్నవని యుదాహరించఁబడిన 'గాన' 'అల'లు రెంటిలో 'కాన'కు అథర్వణాచార్యుల అభ్యుపగతి గలదు. 'క్వచి దామన్త్రితే కానో వైకృతాత్ పరతో మతః' అని వారి కారిక సూత్రముల దేశ్యమునకు సంబంధం బని చెప్పియుండిన మేలు. విలయునఁగా 'సామి' ప్రకృతి యగుచుండగాని దేశ్యము గాదు. 'అక్క+అల' 'అమ్మ+అల+అక్క+అల' అను లాఘువుల స్త్రీవాచకంబులకు సంధిగల్గుట బాలవ్యాకరణమునందలి అత్సంధిసూత్రమునకు విరుద్ధము.

సూ. ౧౬. హ్రస్వసావంబులు పరంబులగునపుడు ఉఱు వర్ణకంబుల యుత్వంబునకు లోపంబు వైకల్పికంబుగ నగు

ఉ. 'మ. వితతోల్కాశని పుంజ మొక్కొ యనఁగా వియద్వీథి నిక్షిప్త పక్షతి వాతాహతిఁ దూలి తూల శకలాకారంబులై వారిద ప్రతతుల్ సొల్పడి నల్గడం జెదరఁగాఁ బాఱె న్మనోవేగుఁడై, పత గేంద్రుం డమృతాంతికంబునకుఁ దత్పాలురున్ భయం బందఁగన్.' భార. ఆది. ౨. ఆ. ఇట్లు 'భూసురోత్తముల్, భూపాలుర్.' మొ.

వ్యా. 'పదాంతంబులై యసంయుక్తంబు లయిన ముఁబురుల యంత్యంబునకు లోపంబు బహుళంబుగ నగు' నని సూరిగారు. ప్రకీ. సూ. ౧౬ లోఁ దెలిపియున్నారు. ప్రకృత ప్రాణిసూత్రోదాహృతము లగు 'ప్రతతుల్' 'పాలుర్' మున్నగునవియు నా 'బాల' సూత్రగోచరము లగుంగాన నీసూత్ర మక్కఱలేదు.

సూ. ౧౭ మహాత్సమూహార్థకశబ్దం బమహత్కార్థయుక్తంబయ్యుఁ దద్విశేషణక్రియలు మహత్కార్థయోగ్యంబులు విభాషనగు.

ఉ. 'ఎ. గీ. మునినికాయ మెల్ల, వివిధ పుణ్యకథలు విను వేడ్కఁ నతనిఁ బూజించిరి.' భార. ఆది. ౧ ఆ. 'క. గీర్వాణప్రభుఁ డాదిగ, గీర్వాణగణంబు కాలకేయులతోడన్, గర్వించి రణము చేసిర, సర్వ పరాక్రములు కడిమిఁగను నాసల్లై.' భార. ఆర. 3 ఆ. 'అయ్యిరు దెగలు పగలుగారే తమలోన్' నిర్వ. 3 ఆ. 'పడసడతురు గన్న నిన్నుఁ బ్రమథగణంబుల్.' నిర్వ. ౪ ఆ. మొ. విభాష ననుటచే 'క. నిషధర నుండి నసంఖ్యము, నిషాదగణముండి ధారుణీప్రజకుఁ గడుఁగ్, విషమమును జేయువారి సొమ్మునను భక్షించి చనుమమిత్ర విఘాతీ.' భార. ఆసి. ౨ ఆ. 'సీ. నెత్తమ్ములే కొండ నెత్తమ్ములం దాడు విద్యాధరీకోటి విటులతోడ.' స్వా. ౪. ఆ. ఇత్యాదు లూహ్యంబులు.

వ్యా. మునినికాయ మనఁగా మునుల సమూహ మని యర్థము. ఈ సమూహము పురుషనిష్ఠమగుటం జేసి పుంవాచకములకు రావలసిన విశేషణములును క్రియలును వచ్చెను. రాఁగా 'మునినికాయము......పూజించిరి.' ఇట్లే 'ఇరుతెగలు పగలుగారే.' 'ప్రమథగణంబుల్ పడసడతురు' మొ. సూత్రము విభాషను గ్రహించుటచే నట్టి పట్టుల క్రియలును విశేషణములును అమహదంత్య యుక్తంబు లయ్యె నందునని

గ్రహింపవలెను. అందుల కుదాహరణములు 'నెత్తమ్ముకాఁడు' నిషాదగణము...... చేయుంగ్' మొ.

సూ. ౧౭. జడపదంబుమీఁది తోడకు మెయి మైలు వికల్పంబుగ నగు

ఉ. 'అందఱుఁగూడి మోసలకు నర్థి మెయిం జనుదెంచి.' నిర్వ. ౫. ఆ. 'చ. ముక్తికి, న్సుఖక వహింపఁగా వలయుం మోహాముఁ బాయఁగఁ ద్రోచి భక్తిమైన్.' లక్ష్మీ. ౪, ఆ. మొ.

వ్యా. 'కేచిత్ వైకృత శబ్దాస్య ర్వ్యధిక్త్వర్థాభిధాయకాః' యను కారికకు ఇది యించు మించు ననువాదమే యని చెప్పనగు. 'శబ్దాః' అనఁగా అవ్యయము లని యర్థము. చేతార్థమునం జేసియు, కొఱకర్థమునం 'బొంటె' 'కోసము'లును, తోడార్థంబున మెయి మైలును ప్రయోగంబులం గాన నగుచున్నవి. వీనం 'జేసి బొంటె'లని ప్రౌఢకారుఁడు కారక పరిచ్ఛేదమునం జెప్పియున్నాఁడు. మెయి మైలుల నిటం జెప్పినాఁడు. చెప్పక విడిచినది 'కోసము'ను. అది మహాజనవాద్యావచకములందు సహితము గన్పట్టెడి.

సూ. ౧౮. కు వర్ణకంబు పరంబగునప్పుడు కవిత్రయంబు వారి ప్రయోగంబులం దక్కఁ దక్కిన మహాకవి ప్రయోగములందునుం గొన్నియెడల నగాగమంబు చూపట్టెడు.

ఉ. సీ॥ సంగరమునకు నుత్సవము సేఁగడు ప్రియ సోలవక ఎవి యెడు శూరులార.' ఉ. హరి. ౬ ఆ. 'ఉ. లాలనఁ గ్రొత్తబొబ్బలి కళేనము వెట్టిరి యాసనంబుగాఁ, గోలయుం సాధువైన యొక కోమటికి నిమథేంద్రు బచ్చుకున్.' సై. ౬ ఆ. 'ఆ. వలఁది సోయగంబు వీక్షింప వినుతింపఁ, బోయి కన్నులమరవిభుని కిచ్చి, రెండువేల జిహ్వ లంగజాధీశ్వరు, కొసఁగఁ బోలుఁ బంకజోద్భవుండు.' విప్ర. ౪, ఆ. 'ఉ. బలవంతపుఁ బాపము దెచ్చుకొంటి వేలా నగుఁబాటు కోర్చి.' భో. ౩ ఆ. మొ. (ఇట్టి ప్రయోగములం బట్టి యాగమశాస్త్ర మనిత్య మగుట వలనఁ దక్కినచోట్ల నకారాగమము రాకుండినను దోషంబు లేద

నియు, కుత్సార్థదోష విస్ఫురణంబు కలుగక పువర్ణాంత శబ్దములమీఁద నకారాగమము వచ్చుట కేవల శ్రుత్యారంభ ప్రవృత్తియై యుండును గాన నచ్చోట్లమాత్రమయ్యది యత్యావశ్యకమనియుఁ దోఁచుచున్నయది.)

వ్యా. చిన్తామణికారుఁడు 'నఃకో' అని కువర్ణకము పరమగునపుడు ఉదన్తములకు నగాగమము వచ్చునని సూత్రించెను. ఇచటి యుదన్తము బుదన్తములకుఁ గూడ నుపలక్షకము. ఇంక నథర్వణులు 'సంజ్ఞాస్వేవ చోదన్త శబ్దానాం కొపరే భవేత్, నః ప్రాయస్స్యాదదం బుగాన్దాచ్చ సర్వపండిత సమ్మతేః'' అని నగాగమమును మధ్యమణి న్యాయంబున నుకారాన్త బుకారాన్తములకు రెంటింటికిని బ్రాయికముగ వచ్చునని చింతామణి సూత్రమును సవరించిరి. ఆ సవరణమునే ప్రౌఢవ్యాకర్త యిట ననువదించుచున్నాఁడు. అర్థస్ఫూర్తికి భంగము రాకుండునట్లు ఈ యాగమమును మానినను దోషము లేదని ఫలితార్థము.

సూ. ౨౦. కంటె వర్ణకము పరంబగునపుడును గొన్నియెడల నగాగమంబు చూపట్టెడి.

ఉ. 'తన్గ్రతు శతంబునకంటెను సుతుండు మేలు' భార. ఆది. ౪.

ఆ. 'క. మనయింటి చేటు మాంచితె, మనుజుల సత్తముఁడు తోఁటఁగు ప్రముఖినిటన్ ఘనా, జనవాదంబు మహాత్ముల, యనఘు చరిత్రమునకంటె నధికం బగుటన్.' నిర్వ. ౯ ఆ. పు.

వ్యా. ఉకారాన్త బుకారాన్తములకు 'కు' వర్ణకము పరమగునపుడు నగాగమము ప్రాయికముగఁ గల్గునని పూర్వసూత్రోక్తము. ఆ యుకార బుకారాన్తంబులకే కంటె వర్ణకము పరమైనపుడును ఈ నగాగమము కొన్నియెడలఁ జూపట్టుచున్నదని ఈ సూత్రమునఁ జెప్పుచున్నాఁడు. ప్రయోగ ప్రాచుర్యముం దలఁచించుచున్నాఁడు కొన్ని యెడలనని.

సూ. ౨౧ ఉదంతములగు సదుపాత్తుల కండు వర్ణకము పరంబగునపుడును నగాగమంబు కొన్నియెడలఁ గానంబడియెడి

ఉ. 'చ. దేవ నీ, వనిమిష నాయకత్వమునయుం దఖిలిత్తుఁడవై ముదంబుతో, ననుఁ బనిగొమ్ము.' భార. అర. ౫. ఆ. 'క. విను పిండదాన

సమయంబున యందును భక్తిపూర్వముగ దీనిఁ బఠించిన నయ్యన్నం బమృతము, వెనయుఁ దురగమేధఫలము నిచ్చుఁ గృతార్థుఁ' హరి. పూ. ౨ ఆ. 'సీ. సంతరించితి నిందు జవ్వనంబునయందు వార్ధ ప్రమాథ కావ్య మాంధ్రభాష.' కాశీ. ౧ ఆ. 'క. జననాథ నన్ను నడుగఁగఁ, జనుదెంచిన కార్య మేను సర్వంబు మనంబునయందు మున్న యెఱుఁగుదును, విను చెప్పెద నీకుఁ దగునె విడువంగ భార్యన్' మార్క. ౫ ఆ. 'ఉ. దక్కఁగ వ్రాసితిన్ మును పటమ్మునయందు సుశోభనాకృతిన్.' పాంచా. ౫ ఆ. మొ.

వ్యా. 'ఆగమ మువువర్ణంబుల కందువర్ణకము పరం బగునపుడు నుగాగమం బగు' నని బాల. తత్స. సూ. 30. మఱి యిట విశేష మేమనఁగా నుగాగమ మనక నగాగమ మనుటయం ఆగమ న వర్ణముతో 'అందు' వర్ణకము సంధి గలియుట యనునాగమము వచ్చెనని చూపుటయును. ఇట్టి రూపములకై ఇట్లు పేర్కొనుట ప్రయోజనము నక్కఱ లేదనియెంచి సూరిగారు 'సమాసంబునయందు ద్రుతంబునకు లోపంబగు' నను సంధి ౨౪ సూత్రమందలి 'సమాసంబునయం' దను ప్రయోగము నే మిని!! ఉదాహరణముగఁ గూర్చిరి. ఇట్లు చేయుటవలని లాభ మేమనఁగా 'జ్ఞాపక సిద్ధం న సర్వత్ర' అని యున్నది గాన నిట్టి ప్రయోగములు క్వాచిత్కములని గ్రహింపఁబడుచుండును.

సూ. ౨౨. తెనుఁగునం గొన్ని తత్సమదేశ్య శబ్దములకు నిందాబోధంబుగ నేకవచనంబున నీచత్వద్యోతకంబయి యిగా యను నొక్క శబ్దంబును దానిపై డు వర్ణకాదులునుం జూపట్టుఁ; సంబోధనంబున డువర్ణకంబు చూపట్టదు. తుది దీర్ఘంబునకు హ్రస్వంబు వైకల్పికము

ఉ. ప్ర. బాలిగాఁడు, చిట్టిగాఁడు; సం. ప్ర. బాలిగా, బాలిగ; చిట్టిగా, చిట్టిగ; బాలిగానిన్, బాలిగానిచేతన్, అని యిక్కడ విభక్త్యూహ్యంబులు. ఇట్లు గోపాలిగాఁడు మొ.

వ్యా. 'అర్థభేదే క్వచిచ్ఛబ్దాదిగా స్యాచ్చ తతోఽపి డుజ్, నామన్త్రణే డుజ్ హ్రస్వస్స్యాత్ బహులాత్వత్ర నేష్యతే' యను కారికసూత్ర మనువాదము.

సూ. ౨౩. ద్విత్వయుక్తలాంతంబుమీఁది లు ల నులకు రుర లాదేశంబు లగు.

ఉ. 'మ. అరరే యళ్లియ రామరాజు పెద తిమ్మాధీశు బాహా భయం, కర కౌక్షేయక ధారఁ బోరుసఁ గడంకం ద్రెళ్లి వీరారి మ్మల్లురకున్ మట్టియగుం దదీయ బలధూళుల్ సంగడాలై వియ, చ్చర కాంతా స్తనపాళి విన్ గరిడి నాశ్చర్యంబు చర్చింపఁగన్.' రామా. ౧ ఆ. మొ.

వ్యా. 'అదంతంబయి దీర్ఘ పూర్వ లోపధంబయిన మహత్తుమీఁది విభక్తి లకారంబునకు రేఫం బగు'నని బాల. తత్స. సూ. ౩౮. రేఫాదేశంబు విభక్తి లకారంబునకు దీర్ఘ పూర్వలోపధంబయిన మహత్తుమీఁది దానికే కాక ద్విత్వయుక్తలాంతంబు మీఁది దానికిని వచ్చునని ఇటం బూరింపఁబడినది. ఉ. మల్లురకున్.

సూ. ౨౪. విధా శబ్దంబు సంస్కృతంబునం బుంలింగంబు నగు.

ఉ. 'విధా విధానే హస్త్యన్నే ప్రకారే వేతనేఽపి చ.' అని పుంలింగంబులందు అజయుఁడు. దీనికిఁ దత్సమంబునం బుంలింగరూపము తోడనే ప్రయోగముగాని స్త్రీలింగరూపముతో లేదు. దంష్ట్రా శబ్దంబును బుంలింగముగాను గానంబడియెడి.

వ్యా. 'విధాశబ్దమునకుఁ గ్లీబతుల్యత్వంబు నిత్యంబు—విధము' అని బాల. తత్స. ౬౬ వ సూత్రవృత్తిలో సూరిగారు. కంధరాదులుగం బఠితములెల్ల సంస్కృతంబున స్త్రీలింగములే యని సూరిగారు తలంచియుందురని కావలయుం నిట ప్రౌఢకారుఁడు విధాదంష్ట్రా శబ్దంబులు నిఘంటువులం బుంలింగములుగాను పఠితములై యున్నవను చున్నారు. క్లీబతుల్యత్వం బనిదేశించుటం జేసి కంధరము మున్నగు మ్వంతరూపంబులును, బహుళగ్రహణముచేఁ బక్షంబున స్త్రీలింగంబులకు విహితమగు ప్రథమైకవచన లోపముగల్గి కందర నాసిక-ఇత్యాద్యదంత రూపంబులును సూరిసూత్రముచేఁబడి ఏర్పడ వలసియుండును. విధాదంష్ట్రాశబ్దములం బుంలింగములుగను గొనునెడల క్లీబతుల్యత్వంబు గల్గినప్పుడు స్త్రీలింగములకు విహితంబగు ప్రథమైకవచన లోపమునకు ప్రాప్తిలేక

పోవును. అట్లగుట ఆంధ్రమహాకవి ప్రయోగములకు విరుద్ధమగుటంగాన బాలవ్యాకర్త అజయాది నిఘంటువుల నీ విషయమున నుపేక్షించెనని యెంచనగును.

సూ. ౨౫ అర్ఘాదులకడ యచ్చున కుత్వంబును మీఁద వు వర్ణకంబును వైకల్పికంబుగా నగు.

ఉ. అర్ఘువు, అర్ఘము; ధర్మువు, ధర్మము; వర్గువు వర్గము. 'చ. అవని యరాజకం బయిన యప్పుడు భూప్రజలందు సర్వసంగ్రహములు దొలంగు దేవ ముని ముఖ్యులు వారలందు రోలి వృష్టిలే, దవు మఱి యర్ఘువుల్ దఱుఁగు నందురు, కావున గాలయాపనం, బవిశిధవాక్య చేయక రయంబున రాజ్యము నిల్పు మిత్తఱిన్.' భార. ఆది. ౮ ఆ. వర్గువునందలి వువర్ణకం బొండె లోపించు. ఉ. వర్గు.

వ్యా. పుంలింగ మహద్వాచకనామంబుల తుది యుత్వంబునకును హలంతముల కును ఉత్వము తత్స. సూ. ౨౧—౨౨ లచే బాలవ్యాకరణమున విహితము. అర్ఘాదులు హలంతంబులును మహద్వాచకములును కామిం జేసి బాలవ్యాకరణమున వీనికి ఉత్వ వువర్ణకముల ప్రాప్తిలేదు. కావున నిట అది చెప్పఁబడినది. వర్గశబ్దమునకు నీసూత్రము ఉత్వము గల్గియు వువర్ణకము వైకల్పికమని 'వర్గు' అని యుదాహరించినాఁడు. కడమ వానికి ఉత్వముగల్గునెడ వువర్ణకము నిత్యమని గ్రాహ్యము. [illegible] గాన నది గల్గినప్పుడు అమహదదంతముల కన్నిటికి [illegible] మువర్ణకము గల్గును. అర్ఘము మొ.

సూ. ౨౬ రాహుబాహు శబ్దముల కంతటను వువర్ణక లోపంబు వైకల్పికంబు.

ఉ. రాహువు, రాహు; రాహువులు, రాహులు; బాహువు, బాహు; బాహువులు, బాహులు - ఇత్యాదులు. 'సీ. [illegible] యున్న యంబరమున, విద్యుత్సహస్రముల్ విలసిల్లునట్టి రాహుసద్వయంబు గాకయుం భానుఁ గప్పె.' భార. సభా. ౨ ఆ. 'తే. అగ్గలించు గా యొదుర బాహాస్ఫాలించి, కదవఁజాలిన మల్లురఁ గాన మెందు' భార. విరా. ౨ ఆ. మొ.

వ్యా. బాలవ్యాకరణమున ఊకారాంతములకు వువర్ణకేతర విభక్తి పరమగుచో వుగాగమము బహుళముగ విహితము. అట్లు ద్వితీయాదులందు వచ్చు నాగమ వుకు బహుళమే కాని వానికి ప్రథమయందువచ్చు వు ప్రత్యయమే మో నిత్యమేయని 'ఊకారాంత గోశబ్దంబుల కంతట వువర్ణకంబు బగు' నని బాల. తత్స. సూ. ౪౫ చే స్పష్టము. రాహుబాహుశబ్దములకుమాత్రము వు ప్రత్యయాంతత ప్రయోగములందు నిత్యముగఁ గాక వైకల్పికముగఁ గానవచ్చుటంజేసి ప్రౌఢకారు డిట నిట్లు సూత్రించె.

సూ. ౧౭. విశ్వకర్మఁడనియు రూపంబు

ఉ. 'సీ. విశ్వకర్మని నొంతు విశదలావణ్య సముజ్జ్వలఁ జేకొని ముఱిఁబోయి.' పాఱి. ఉ. ౪ ఆ.

వ్యా. 'విశ్వకర్మాదులకు స్త్రీత్వం బగు' నని బాల. తత్స. సూ. ౭౫. 'స్త్రీలింగత్వాతిదేశంబుచేత నుత్వ డుజ్ఞులులేవని యెఱుంగున' దని సూరిగారిదే వ్యాఖ్య. డుజ్ఞు గల్గిన రూప మిట చూపఁబడుచున్నది.

సూ. ౧౮. దేశ్యములం దక్కడాదులు నిత్యైకవచనాంతములు.

ఉ. అక్కడ, ఇక్కడ, ఎక్కడ; అచ్చట, ఇచ్చట, ఎచ్చట -
సూ. అనిశబ్దముచేత ఇరులు, కేలు మొ — కొందఱు ఇరులు కేలు శబ్దములు బహువచనాంతము లందురు. అట్లు కాదు. 'ఇరులున నొంటిచేఁబోఁ బాసని సట్టుటు.' విజ్ఞా. ప్రా. 'కలభాషిణి వేనలి యొక కేలఁబట్టి పూ ... కేల నొఱ గిల్లి తెలిసి.' కళా. ౩ ఆ. 'సీ. ఉపధాన నిని ననుపం బొండొండ చూపుటఁ బెఱకేలు లటఁదవఁ బ్రిదలి బిగియ.' కవిక. ౪ ఆ.

వ్యా. ఈ సూత్రమునందలి 'నిత్యైకవచనాంతము' లనునది ౩౩ వ సూత్రము దనుక ప్రతిసూత్రమునను అనువర్తించును. ఈ యాఱుసూత్రంబులచే నిత్యైకవచనాంతములం జేర్చె నని తెలియవలెను. ల్వంతములగు నిరులు కేల్వాదులకు ప్రదర్శిత ప్రయోగముల నవర్ణక ద్వైకవచన కార్యంబులు గల్గియుంటచే నవ్వాని బహువచనాంతములుగ భ్రమయరాదని సూత్రకర్త హృదయము.

సూ. ౨౯. సస్యవాచక శబ్దములును.

ఉ. ఆరుగ, చోడి, వరి, కంది, పెసర, మినుము మొ.

వ్యా. సస్యవాచకములనం బైరులఁ దెల్పునవి. అరుగాదులును నిత్యైక వచనాంతములు.

సూ. ౩౦. కతిపయసంభారవాచక శబ్దములును.

ఉ. ఆముదము, ఇంగువ, ఉప్పు, చింతపండు, చమురు, పసుపు మొ॥

వ్యా. సంభారవాచకము లనం బదార్థసంచయముం దెల్పునవి, అవియు నిత్యైక వచనాంతములే.

సూ. ౩౧. లోహవాచక శబ్దములును.

ఉ. ఇత్తడి, ఇనుము, కంచు, బంగారు, వెండి. మొ॥

వ్యా. స్పష్టము—ఇవియు నిత్యైకవచనాంతములే.

సూ. ౩౨. సమానార్థకములయిన యీడు దీవ సరి సాటి లోనగు దేశ్య విశేషణ శబ్దములును.

ఉ. 'క. స్వరములు సురములు శిరములుఁ, గరములుఁ బెండ్లుడులు మెడలుఁ గన్నులు వెన్నుల్, సురుచిర పదములు రదములు, నిరుపమగుణ జాడ నొక్క యీడై యుండునికిన్.' రా. కిష్కిం. 'క. పతిఁ బడసి సుతులఁ బడయఁగ, సతిపలు గోరుదురు కోరినట్టులె తనకున్, బతిఁ బడసి సుతులఁ బడసెను, సుతు లీ భార్గవికి భాగ్యసంపద సనయే.' భార. ఆది 3 ఆ. 'క. సురపతి యమ వరుణ ధనేశ్వర కమలాసనుల దివ్య సభలెల్ల నరేశ్వర చూచితి నవి దీనికి, సరిగా వత్యంత విభవ సౌందర్యములన్.' భార. సభా. ౧ ఆ. 'ఉ. హేమ ధరాధరేంద్రమున కెంతయు బెట్ట ధృతిన్ భుజంగమ, స్వామికి మేలు చేయి పటు వాగ్విభవంబున బుద్ధి సంపదం, దామరచూలికిన్ సరి ప్రధానులు తక్కినవారు సాటియు,

మామిడి వీరభద్రుని సామంతశిఖామణికి వసుంధరకున్.’ వై. ౧ ఆ. మొ. ‘సరియుఁ జేని నృపః ఖంజన శాబకములు’ అని యొకచోఁ బ్రయోగము గానఁబడుచున్నది. అది శబ్దాలంకార తత్పరత్వమునఁ బ్రౌఢముగాఁ జేయఁబడినదని గ్రహింపవలయును.

వ్యా. ‘సరిదా, ఎన, సరి, సాటి’ లోనగువాని నొక్కొక్కదానికిని ‘సమాన’ మని యర్థము గాన వీనినెల్ల సమానార్థకము లన్నాఁడు. ఇవి యన్నియు నిత్యైకవచనాంతము లనుట సూత్రార్థము. వీని కివి విశేషణములో యివియు నవ్యాని క్రియలును బహుత్వయుతము లైనప్పుడును ఇవి బహువచనకముం బొరయవనుట. ‘సరి’ అను నొక్క ప్రయోగము యున్నను, దానిని ప్రౌఢప్రయోగముగ ననుసార్యముగ గొనవలె నను చున్నాఁడు.

సూ. ౩౩. గుణవాచకములైన దేశ్య విశేషణ శబ్దములును.

ఉ. గుఱ్ఱములు తెలుపు, ఆవులు నలుపు; ఈపండ్లు తీపు ఆపండ్లు పులుసు. మొ.

వ్యా. గుణ మనఁగా నిరూపకధర్మము, రంగు మొదలగునవి. దానికి వాచకము లనఁగా తీపు పులుసు మొ॥ గుణవాచకములు (దేశ్యములు) విశేషణములైనప్పుడు, విశేష్యములు గుఱ్ఱములు పండ్లు మొదలగునవి బహుత్వమం దున్నను, ఈ విశేషణములు బహువచన ప్రత్యయంబుం బొరయ నక్కఱలేకుండుట వివరింపఁబడినది.

సూ. ౩౪. కొన్ని యవ్యయంబులు బహువచనాంత తుల్యంబులు నగు.

ఉ. అట్టు, అట్లు, ఇట్టు, ఇట్లు. ఎట్టు, ఎట్లు, నిచ్చ, నిచ్చలు మొదలగునవి.

వ్యా. అట్లు, ఇట్లు మొదలగునవి బహువచనాంతములతోఁ దుల్యము లగు నను చున్నాఁడు. తుల్యత ఎట్లన్న లుప్తగయోగముం బొంది అట్లు ఇట్లు మున్నగు రూపము లేర్పడుటచేతనే బహువచనాంతము లగు ననక తత్తుల్యము లగుననుటచే అవ్యయత్వహాని పరిహరింపఁబడినది.

సూ. ౩౪. అందఱప్రభృతులు నిత్యబహువచనాంతములు.

ఉ. అందఱు, ఇందఱు, ఎందఱు, కొందఱు, పెక్కండ్రు, పలుగుండ్రు.

వ్యా. ఇఁక నాలుగు సూత్రములచే నిత్య బహువచనాంతములం జెప్పుచున్నాఁడు. ఉదాహృతముల విభజించిన అంత + వారు, ఇంత + వారు — ఇత్యాదిగాఁ జేర్పదును. కావున అందఱప్రభృతులయందలి రేఫము బహుత్వద్యోతక మని స్పష్టము. ప్రత్యేకమైకవచన ప్రత్యయయోగము తోడి రూపములు వీనికి లేవని సూత్రార్థము.

సూ. ౩౫. అదరులు లోనగు శబ్దములును

ఉ. అదరులు, అఱువుళ్లు, ఎండువులు, మిడుఁగురులు మొ. ఇవి వృత్తియం దేకవచనాంతంబుల యగు. ఉ. అడుగుటిగ్గు. మొ.

వ్యా. అదరులు మొదలైన శబ్దములును నిత్యబహువచనాంతములే. బహువచనాంత నిత్యత వీనికి వ్యస్తములుగ నున్నప్పుడే. వృత్తియందు=సమాసమునందు అన్నచో ఇవి ఏకవచనాంతములే యగునను టకుదాహరణము అడుగుటిగ్గు మొ.

సూ. ౩౬ తఱచుగ ధాన్యవాచక శబ్దములును.

ఉ. ఆళ్లు, చోళ్లు, వడ్లు, కందులు, పెసలు, మినుములు. మొ. తఱచుగ ననుటచే బియ్యము జీలకఱ్ఱ ఇవి ధాన్యవాచకము లయ్యు నిత్యైకవచనాంతములే యని గ్రహింపఁబడియెను.

వ్యా. ధాన్యవాచకశబ్దములు తఱచుగ నిత్య బహువచనాంతము లగును. 'తఱచుగ' ననుట ఏలయన 'బియ్యము జీలకఱ్ఱ మున్నగు నిత్యైకవచనాంతములు గొన్ని యుండుటచేత.

సూ. ౩౭. క్రీడావిశేష వాచకశబ్దములును.

ఉ. అచ్చనగాయలు, ఓమనగుంటలు, కనుమూసిగంతలు, గుజ్జనగూళ్లు, బొమ్మపెండ్లిండ్లు, ఉప్పునఁబట్టెలు, కప్పిగంతులు, గొబ్బిళ్లు, దాఁగిలిమ్రుచ్చులు, పుట్టుచెండ్లు, బిల్లగోళ్లు, సరిబేసులు మొ. ఓనామాలు

కవి యిందుఁ గొన్నిటి నేకవచనాంతములుగాఁ బఠించియున్నాఁడు. అది విచార్యము.

వ్యా. క్రీడావిశేషవాచకము లన నాటలం దెలుపు పదములు అచ్చనగాయలు మొ. అవియును నిత్యబహువచనాంతములే. దానం గొన్నిటి నేకవచనాంతములుగా ఎవఁడో ఒక్క కవి పఠించియున్నందున, అంతమాత్రమున నది గ్రాహ్యము కాదనుచున్నాఁడు:—'విచార్య' మని.

సూ. ౩౯. తఱచుగా స్త్రీసమంబులగు దేశ్యశబ్దంబులకుఁ గడపలఁ గొన్నింటికి నేకవచనంబుపైఁ బూజ్యతయందు గారు శబ్దం బగు.

ఉ. అయ్యగారు, అమ్మగారు, తల్లిగారు, తండ్రిగారు, రాజుగారు, రాణిగారు, సెట్టిగారు, నాయఁడుగారు, దేవిగారు. మొ. 'చ. సుముఖగ, రనుటయు కాని మా దశరథావనిభర్తను మీరు భేదనే.' ఉ.రా. ౫ ఆ. మొ. (నాయఁడుగారు దేవిగారు వీనికిఁ దఱచు శబ్దంబు శరణము.)

వ్యా. ఉదాహృతములలో 'రాజు' తత్సమంబును 'రాణి' తద్భవంబునుం గాన సూత్రమందలి 'దేశ్య' యను విశేషణమును దేశ్యేతరంబులకు నుపలక్షకంబుగాఁ గొనవలెను. 'గారు'ను స్త్రీసమములకుమాత్రము విధించి యుదాహరణములలో అస్త్రీసమములగు 'నాయఁ'డను పుంలింగమును దేవి యను స్త్రీవాచకమునుం జేర్చినాఁడు. వానికి శరణము 'తఱచు శబ్దం' బనుచున్నాఁడు. తఱచు శబ్దంబును 'బహుళ' మను నాద్యవ్యాకరణప్రసిద్ధ శబ్దార్థంబునం బ్రయోగించిరని యెఱుంగవలయును. అప్పుడు ప్రవృత్త్యప్రవృత్తులేకాక అన్యథాభావమును సావకాశము లగును.

సూ. ౪౦. ద్వితీయాదులందు రు రి యగు.

ద్వితీయాది విభక్తులయందు గారు శబ్దమందలి రువర్ణము రివర్ణ మగు నని యర్థము. ఉ. అయ్యగారిన్, అయ్యగారితోన్ అయ్యగారికిన్ మొ.

వ్యా. పూర్వసూత్రమునుండి 'గారుశబ్దము' అనున దిట ననువర్తించును. ద్వితీయాదులం దనఁగాఁ బ్రథమేతరవిభక్తు లేర్పడినపుడని యర్థము. అనఁగా నాప్రత్యయం

బులు పరంబులగునపుడు 'గారు' నందలి రకారోత్తరమగు నుత్వంబున కిత్వంబు వచ్చును. దానినే వివరించుచున్నాఁడు 'రువర్ణము రివర్ణమగు' నని. ఉదాహరించుచున్నాఁడు 'అయ్యగారి' న్నిత్యాదుల.

సూ. ౪౧ డుమంతంబులగు తత్సమాది శబ్దంబులకుం గొన్నింటికి ద్వితీయా బహువచనంబుమీఁదం బూజ్యతయందు గారునకు మాఱుగ వారగు

ఉ. శ్రీరాములవారు, వసిష్ఠులవారు, వ్యాసులవారు, స్వాములవారు మొ. శ్రీరాములవారికి, శ్రీరాములవారితోడ ఇత్యాదు లూహ్యంబులు.

వ్యా. ఇట నుదాహృతము లెల్ల నాభాస తత్సమతద్భవములు. 'స్వాములవారను నుదాహరణమును బట్టి సూత్రమందలి 'డుమంతంబులగు' అనుదానిని డుమంతేతరములకు నుపలక్షణముగాఁ గొనవలయును.

సూ. ౪౨. అర్థవిశేషంబునం దేకవచనంబునకు గొన్ని శబ్దంబులకుం గూడ వారు చూపట్టెడు.

ఉ. అయ్యవారు (ఉపాధ్యాయుఁడు, పూజ్యుఁడగు బ్రాహ్మణుఁడు, అట్టి వేలుపు). అమ్మవారు (స్త్రీదేవత, పూజ్యయగు బ్రాహ్మణస్త్రీ.) 'ఎ. గీ. చిత్ర మిది యయ్యవారి సంసేవపళ్ళ, నమ్మవా రిగ్గఁబంచిరి యనుచు నడిగె.' కళా. ౫ అ. దేవరవారు (పూజ్యులగు మీరు.)

వ్యా. అయ్య అమ్మ యను లేకవచనాంతము లయ్యును వానిపై బహువచనము వృత్తివిశేష సిద్ధికై=అసాధారణార్థము గల్గుటకై 'వారు' ప్రయుక్తమగును. అయ్యవారు అమ్మవారు అనుటలకు ఉపాధ్యాయుఁడు స్త్రీదేవత యనునవి యసాధారణార్థములు; పూజ్యయగు స్త్రీ పూజ్యుఁడగు బ్రాహ్మణు డిత్యాది పట్టుల నర్థవిశేషము పూజ్యత. పూజ్యులగు మీరనుచోటఁ 'బూజ్యులరగు' అని రామి. బా. క. సూ. 33 లోని ప్రయోగ ప్రమాణముచే రక్షితము.

సూ. ౫౪. ... యుష్మదస్మచ్ఛబ్దం బులు ... బహువచనంబగు ... అగుచో సంబోధ్య వాచకంబు బహువచనాంతంబు కాదు.

ఉ. 'సూచు గురువుల..............నడిగిన.' 'వారలు నన్ను నీ వంశ మింకను ... గల రనిరి.' కళా. ౫ ఆ. 'క. వీరెవ్వ రయ్య ... (ఇక్కడ నింద యందుఁ బూజ్యత.) భార. ఆను. ౬ ఆ. 'క. మీరలు నీరల విద్యా, సారము చను తెలుఁగ పలుకుము.' భార. ఆను. ౬ ఆ. 'శా. మా ... పెద్దరికంబున పెద్దఱికంబుండునది నీ ... సఫలంబు సేయుము.' కళా. ౧ ఆ.—సంబోధ్యవాచకంబు బహువచనాంతంబు గామికి. 'క. ఆతఁడు, ... యమిథ్యావచనా.' భార. ఆది. ౫ ఆ. 'మహా ... ' కళా. ౧ ఆ. ఒక్కచో ననుటచే 'ఆచా ర్యుఁడా ... శిష్యుఁడ.' భార. ఆది. ౫ ఆ. మొ.

వ్యాఖ్య. నామములయొక్కయు తత్ భవత్ యుష్మత్ అస్మత్—శబ్దముల యొక్కయు ... బూజ్యతయందు బహువచనం బగును. ఉదా. ఉపాధ్యాయులు, వారు, మీరు, మేము, ... మొ. 'మద్గురువుల,' 'వారలు' 'వీరు' 'మీరలు' ... మొ. ... బహువచనాదేశ 'మొకచో' నగునంటచే నది గాకయుండునని గ్రాహ్యము. ఉదా. 'ఆచార్యుఁడా ... శిష్యుఁడ.' మొ. సంబోధ్యవాచకము ... పూజ్యతయందును బహుత్వము రాదు. ఉదా. అమిథ్యా వచనా, మహా ... మొ.

సూ. ౫౫. సంబోధ్యవాచకంబు బహువచనాంతంబయ్యెఁ గ్రియల ... బహువచనాంతంబుల యగు.

ఉ. 'ఆ. ... చూచి వ ... ' భాగ. ౧౦. స్క. పూ. మొ.

వ్యాఖ్య. ... యనుట సంబోధ్యవాచకము, బహువచనాంతమై యున్నది. క్రియ—(...) ... అనుట ... ఈ క్రియయు

ప్రశ్నార్థము సిద్ధింప 'నన్ను' చేర్పఁబడినది. చూచితి నన్నుఁ జూచితివా. ఇట్టి అర్థ విశేషంబునను క్రియల కనుప్రయుక్తము అగు నన్నాదులకు (అది శబ్దముచే అయ్య అన్నాదులు గ్రాహ్యములు) బహుత్వంబు గల్గును.

సూ. ౪౫. పూజ్యతాతిశయంబున యుష్మదర్థబహువచనంబునకు మాఱుగా నాత్మార్థబహువచనంబు ప్రయుక్తంబగు.

ఉ. స్వామీ తాము దయ చేయవలెను. సు.

వ్యా. పూజ్యతయందు 'మీరు'. పూజ్యతాతిశయంబున 'తాము' సూ. ౭౪ చే. 'తమరు' 'తారు' అనియుం బ్రయోగింపనగు.

సూ. ౪౬. సంబంధంబున యుష్మదస్మచ్ఛబ్దంబులకుం గొన్నిగుఱుతుల బహుత్వంబగు.

ఉ. మీ యిల్లు, మా యిల్లు. ము. 'మా యత్త పృథ్వీ సమాన పృథాదేవి.' భార. ఆర. ౫ ఆ.

వ్యా. నీయిల్లు నాయిల్లు—అని ఏకవచనాంతములుగనే యున్నచో నింటికి సంబంధివి నీవే యని నేనే యని, నీతో నీయింటివారికిని నాతో నాయింటివారికిని సరి యను నమంగళార్థము గల్గును. దానిం దొలంప నీ బహుత్వంబని యూహ్యము.

సూ. ౪౭. కిమర్థకశబ్దంబులు క్రమంబున సజ్ఞాతేనస్త్రోద్దేశ్య ప్రశ్నము నందును, నిర్దిష్ట స్త్రీపురుషాన్యతర ప్రశ్నమునందును, నిర్దిష్ట స్త్రీపురుషాన్యతర గ్రహణము నందును, అనిర్దిష్ట స్త్రీపురుషోద్దేశ్య వ్యవహారమునందును తఱచుగ బహువచనాంతంబు లగు.

ఉ. ఎవరక్కడ; సీతారాము లిద్దఱిలో నెవరు మిక్కిలి కరుణ గలవారు; ఈ స్త్రీపురుషు లిద్దఱిలో దీని నొకరికిమ్ము; ఒకరుపోయిన త్రోవ నొకరు పోరు, వా రొక్కరే వచ్చిరి, ఇత్యాదులు గ్రాహ్యములు. తఱచుగ ననుటచే సీతారాము లిద్దఱిలో సీత మిక్కిలి కరుణ గలదా? రాముఁడు మిక్కిలి కరుణగలవాఁడా? అని ఇత్యాది రూప

ముగా వాక్యమును వ్యాసముచేసియుఁ జెప్పనగు నని తెలియవలయును. [నీ వెవ్వ రిత్యాదివి శేషప్రయోగంబులుం గలవు. 'క. నీ వెవ్వ రేమి పనికై, యీ వలనికిఁ బోవు చునికి యిది.' భార. విరా. ౧ ఆ. 'చ. నీవు మునిసత్తమ యెవ్వఁడవు వచ్చు లేను నీ, తనయుండ వైతి మ జ్జనని తా నని యెవ్వరు' సూర్య. ౫ ఆ. 'ఉ. వారలఁ జూచి పల్కె రఘువర్యుఁడు మీరల కేది కార్య సంస్కారము లెవ్వ రుక్తవిధిఁ జల్పి రొకో ధను రాది శాస్త్రవిద్యలు గురు లెవ్వరు కతంబున నీ గతి యుల్ధచాతురీ, శీరుచు గొంట లెవ్వ రవనిం బలిరించి పేరు నావుడున్." జై. ౬ ఆ. 'ఆ బ్రహ్మచారిఁ జూచి మునియయ్య మీ రెవ్వ రని యడిగి.' పర. 3 ఆ. 'నామము నీవెవర్ణుఁడవు' జై. ౧ ఆ. కొన్నియెడల నెవ్వ రనుపూర్వకంబులు గానంబడియెడి 'సీ. అది యెవ్వరని ప్రతీ హారు లెవ్వరు నన్నుఁ దన్నుఁగాఁ బిలచి చిత్తమున నలుకు.' వై. 3 ఆ. 'అది యెవ్వరో పిలుచుచు ను న్నది యేమొ యారసివచ్చెద నంచు నరిఁగె నొకతె.' గౌ. ౭ ఆ. మొ.]

వ్యా. ఎవఁడు ఎవతె మొ. విపర్గక శబ్దములు. ఒకఁడు ఒకతె మొ. విశేషార్థక శబ్దములు. ఎఱుఁగఁబడని వస్తువులంగూర్చిన ప్రశ్నమందును, నిర్దేశింపఁబడిన స్త్రీ పురుషులలో నొకరింగూర్చిన ప్రశ్నమందును విపర్గక శబ్దంబు తెలుపుగ బహువచనాంతమగును. ఉదా. ఎవ రక్కడ. సీతారాము లెవ్వరికి సవరు కొరు గలరు. మొ. నిర్దేశింపఁబడిన స్త్రీ పురుషులలో నొకరి గ్రహణము గల్గుటలేనిపచ్చినప్పుడును నిర్దేశింపఁబడని స్త్రీ పురుషులంగూర్చి చెప్పినప్పుడును విశేషార్థకశబ్దము తెలుపుగ బహువచనాంతమగును. ఉదా. ఆ స్త్రీపురుష వ్యక్తులలో నొకరు కిర్తు; ఒకరు పోయినతరువాత నొకరు పోరు. మొ. నీ వెవ్వ రిత్యాదులు విశేషప్రయోగంబు లనుచున్నాఁడు.

సూ. ౪౦. దేశ్యంబునం గొన్నియెడల నుపాస్యమాత్యర్థక బహువచనాంత నామంబులకు మీఁదల బహువచనప్రత్యయంబులు చూపట్టెడు. అచొచ్చె వారు నీరు మీరు శబ్దంబులు యంతో కారంబున కకారంబగు.

ఉ. వేడుకకాండ్రు, కోడండ్రు, వెలయాండ్రు, పెక్కండ్రు, చూపఱులు, ఒకరులు. మొ. వార్లలు, వీరలు, వారలు. 'సీ. ఆడెడు వారల కిచ్చును, బాడెడు వారలకు నిచ్చు బట్టలు నిచ్చు, బాడబవరులకు నిచ్చును, వేడుకకాండ్రకు నిచ్చు వివిధాగ్రహారముల్.' విక్ర. ౨. ఆ. 'శ. సుందరి నా కోడండ్రు, యెంచ బుద్ధిగ్ తోడు నీవు.' భార. సభా. ౨ ఆ. 'సీ. వెలయాండ్రు గొండెయములఁ బరివారి శ్రేణుల నొండొండ చెఱఁబట్టు.' ... 'సీ. పెక్కు తెఱంగులఁ బాడికిఁ, బెక్కండ్ర తోడ నొకేలు పెనఁగెదఁ గాక్షల్, తొక్కటియగు నేనియుఁ దాఁ, బెక్కండ్ర తోడ పెనఁగెదఁ జెల్లుఁగా' విజ్ఞా. వ్య. ౨, గీ. 'చూపఱుల మొత్తుకొనిన విరళి బోలు గొనర్చె.' కళా. ౭ ఆ. మొ,

వ్యా. 'ఒకానొకచో నామంబు సంశ్లిష్ట బహువచనాంతం బగుచు బహువచనంబు నెనయు' నని బాల. ఇచ్చట సంశ్లిష్ట బహువచనాంతములే కాక యసంశ్లిష్ట బహువచనాంతములును మఱల బహువచనము నెనయు నను విశేషమును దెల్పఁ బ్రకృతసూత్రారంభమని తెలియవలయును. ... యమహత్తులకే యీ కార్యమని సామాన్యముగ స్ఫురించుచున్నందున, 'వేడుకకాండ్రు' మున్నగు మహత్తులును 'కోడండ్రు' మున్నగు మహదితరములును ... బహువచనము నెనయునని స్పష్టపఱుపఁగూడ నీ ప్రారంభము ...

సూ. ౪౯. మాత్రిక శబ్దేతరంబుల ... ద్విత్వలోపంబు గానంబడియెడి.

ఉ. కన్నియ, కన్య, దివ్వియ, దివ్య, కల్లియము, కళ్యము; పళ్లియము, పళ్యము; పీడియము, పీడ్యము. 'సీ. సయ్యపుఁ గన్యకల నన వాలుఁ దూపుల జయించి.' రాఘ. ౧ ఆ. (చూ. శబ్దరత్నాకరము) 'తే. గువ్వ గ్రద్ద ది వ్యాయువుఁ బ్రహ్వగుంబ, యిట్టు సోఁకిన శాంతి సేయింపవలయు.' భార. అను. ౪. ఆ. 'సీ. కళ్యాలఁ బదిలంబు గాని గుఱ్ఱంబులఁ గొత్త ముట్టున కియ్య కొలుపు వరవు.' భార. విరా. ౧. ఆ. 'ఉ. అంబుజబాంధవాన్వయ నృపాగ్రణి బోనము సేఁసె సూర్యపా,

శబ్దపరిచ్ఛేదము

కంబున నాయితం బయిన శబ్దము భోజనశాలలోనఁ బ్రశ్యంబిడి నారు
పంక్తి బడశాలలు రెండుపదాము గంట ప్రియంబడె నారగింప సమయం
బరి పెచ్చెర విన్నవించినఁగా.' కాశీ. ౫ ఆ. 'ఎ, గీ. తరుణ ధావన ధగ
ధగ ద్దశన మణుల, హత్తు కొల్పిరి శేత పీద్యముల డాలు, పర్వదిన
ముల౯ బాహర ప్రమదలంచిత, నియమ సంభావ నారంభ నిభృత బుద్ధి.'
పాండు. 3 ఆ. ౧౦౦.

వ్యా. 'ఇయదు పుంబుగా నామాంతంబున కత్వంబు బహుళంబుగా నగు'
నను బాల. ఆచ్చి. సూ. ౨౩ క్రింది వృత్తిలో 'ఇయ శబ్దంబునం దికారలోపంబు
కొందఱు పఠించిరి—అయ్యది ప్రయోగంబులందు మృగ్యంబు—ముత్తియ
శబ్దంబునందు మాత్ర మిత్వలోపంబు గానంబడియెడి—ముత్తియము—ముత్తెము—
ముత్యము' అని సూరిగారు వ్రాసియున్నారు. ముత్తియ శబ్దమునకేకాక కన్నియ
దివ్వియ కళ్లియ పల్లియ వీడియ శబ్దములకును ఇత్వలోపంబును ప్రయోగములం జూపు
చున్నాఁడు ప్రౌఢవ్యాకర్త. కన్నియ శబ్దము కొన్నియర్థములఁ దత్సమము, మఱి
కొన్నిట నాచ్ఛికము. వీరే శబ్దరత్నాకరమున నిట్లు సెలవిచ్చియున్నారు "కన్య—
ఉభ. స్త్రీ. విశే. ప్రాప్త *'సెయ్యపుఁ గన్యకల ననవాలుఁ దూపుల జయించి' (రామా
యణార్థమందు 'సెయ్యపుఁ గన్యకల వన వాలుఁ దూపుల ననియుం, భారతార్థమందు
'సెయ్యపుఁ గన్యకలట నన వాలుఁ దూపుల ననియు నేదము) రాఘ ౧ ఆ. (ఇక్కడ
రామాయణార్థమునందు సహితము గన్య యను శబ్దమును తత్సమముగానే చెప్పి యర్థ
మును సరిపఱుపవచ్చునని కొందఱు చెప్పుదురు. కన్యాశబ్దము వికృతిని జెందినప్పుడే
ప్రాప్త యను నర్థము గలిగి తెనుఁగు ప్రయోగములందు సాధారణముగా వాడఁబడు
చున్నది. సంస్కృతమునం దాయర్థము గలిగి వాడఁబడునట్లు కానము. సంస్కృతము
నందు లేని యర్థములు వికృతియందుఁ గలుగుట సహజము" అని. ఈ ప్రపంచమందుఁ
గని తెలియుం డనిరో ఈసూత్రవృత్తియందు 'చూ. శబ్దరత్నాకర' మనుట.

సూ. ౫౦. ఎద్దు దేశ్యశబ్దములకు లుల-లు పరంబు లగునపుడు దకారంబు
నకు డకారంబును డకారంబు నుత్వంబునకు లోపంబును విక
ల్పముగాను, రేఫమునకు ళకారమును ళకారంబు నత్వంబునకు
లోపంబును నిత్యముగాను గ్రమంబుగ నగు.

ఉ. ఎద్దులు, ఎడ్డులు, ఎడ్లు; ఎద్దులన్, ఎడ్డులన్, ఎడ్లన్;
దేవళ్లు దేవళ్లన్. మొ.

వ్యా. ఎద్దు శబ్దమునకు 'లు' గాని 'ల' గాని పరమగునప్పుడు ఎద్దు+లు, ఎద్దు+లన్ అనియుండ, దకారమునకు డాదేశమును డకారోత్వ లోపంబున రాఁగా ఎడ్లు అనియు ఎడ్డులన్ అనియుం, వైకల్పిక ప్రమాణముచే ఎద్దులు ఎద్దులన్ననియుం రూపములు గల్గును. లు లన్లు పరము లగునపుడు దేవర శబ్దశేషమునకు ళాదేశంబును శకారాత్వలోపమును నిత్యమును గల్గుఁ గాన దేవళ్లు దేవళ్లన్ననియుంనే రూపములు.

సర్వనామ ప్రకరణము.

సూ. ౫౧. ఈ ఏ ఒకశబ్దముల కంతెం బరంబయిన యంత శబ్దము నకారమునకు లోపంబగు అగుచో నీ యేల దీర్ఘమునకు హ్రస్వమును ఒక కు వర్ణవ్యత్యయు సంహితలు నగు

ఈ, ఇంత, ఎంత, కొంత. (చూ. డెబ్బది) శబ్దశాసనుఁడు 'తచ్ఛబ్దాతః' అని సూత్రించిన సూత్రమునందలి తచ్ఛబ్ద మంతి ప్రభృతులకు నుపలక్షణ మని తెలియునది,

వ్యా. కొంత—ఒక+అంత అని యుండ నంతలోని యకారమునకు లోపము రాఁగా ఒక య ను దానికి వర్ణవ్యత్యయము చేయఁగా క+ఒ+ంత=అని యుండ సంహితచే కొంత యగునని ప్రక్రియను జూపుచున్నాఁడు. 'చూ. డెబ్బది' యనఁగా డెబ్బది యను రూపమున ఏడు+పది యని యుండునపుడు కలిగిన వర్ణవ్యత్యయమును జూడుఁడని యర్థము. 'నాయది' అను స్థలమున నున్న తచ్ఛబ్దాకారమునకు లోపము వచ్చునని చింతామణికర్త తచ్ఛబ్దాతః అని సూత్రించినాఁడు. ఆ యకారలోపము కేవల తచ్ఛబ్దాకారమునకే కాదు అంతలోని యకారమునకుఁగూడ నగునని యర్థము.

సూ. ౫౨. అమహదర్థంబున భిన్న వస్తు సముదాయం బర్థమగుచో నేకవచనంబున నంతాదుల తకారంబునకు ద్విరుక్త ని వర్ణంబగు.

ఉ. అన్ని, ఇన్ని, ఎన్ని, కొన్ని.

వ్యా. భిన్నవస్తు సముదాయ మనఁగ నుద్భూతావయవకంబులగు సజాతీయ విజాతీయ వస్తుసముదాయమని యర్థము. ఇట భిన్న యను విశేషణము లేనిచో పిండి యను చోటఁ గూడ నన్ని పిండి యని యనవలసియుండును. సిద్ధాంతములో అంత పిండి అని యుండును. పిండిలో నవయవభేద ముద్భూతమని చెప్పుటకు వలనుపడదుగదా! కాని అంత పప్పు అనుచోట అవయవభేదము నుద్భూత మగుచున్నను అన్ని పప్పు అని వ్యవహారములో లేమి సూత్రమునకు అవ్యాప్తి. అన్నిపాలు మున్నగుచోట్ల నద్దానికి అతివ్యాప్తి.

సూ. ౫౩. ఆ ఈ శబ్దములకును, ఏ శబ్దమునకును మహదర్థంబున నన్ని విభక్తులయందును వకారము నిత్యముగాను వైకల్పికముగాను, మహదర్థంబునం బ్రథమేతరవిభక్తులయందు వచనద్వయంబునం గ్రమంబున తకార వకారంబులు నిత్యముగాను బూర్వాగమంబులగు.

ఉ. వాఁడు, వారు; వీఁడు, వీరు; వానికి, వారికి; వీనికి, వీరికి; వానిచేతను, వారిచేతను; వీనిచేతను, వీరిచేతను; వేఁడు, ఏఁడు; వేరు, ఏరు; వేనికి, ఏనికి; వేరికి, ఏరికి, వేనిచేతను, ఏనిచేతను— మొ. 'తే. నిలిచి చారుల రావించి యిలయు దివియు, నుంచు నిపి వీరసేనల మించుఁగాంచి, వీరిలో మఱియు లెవ్వారు వేఁడు రాముఁ, డతని యనుజన్ముఁ డెట్టివాఁడనుచుఁ బలుక.' రామా. ౭ ఆ. మొ. దానికి, వానికి, దీనికి, వీనికి, దేనికి, వేనికి, దానిచేతను, వానిచేతను; దానియందును; వానియందును. మొ. అనుప్రయుక్తంబు లగు నవుడు సిరి కిరూపంబు లిట్టియగు. ఉ. (చూ. నీఁడు,)

వ్యా. ఆ ఈ శబ్దముల కనియును ఏ శబ్దమున కనియుఁ బృథక్కుగ నుచ్చరించుటంజేసి గ్రంథకర్త యాశయ మిట్టిదియై యున్నది. ఏమనఁగా మొదటి రెండు శబ్దములకును వకారము నిత్యముగాను ఏ శబ్దమునకుమాత్రము వికల్పముగాను వచ్చును రాఁగా వాఁడు, వీఁడు అను నేకరూపములును వేఁడు ఏఁడు అను ద్విరూప్యమును

గల్గును. అనుప్రయుక్తములైనప్పుడును వీనిరూపము లిట్లగుననిచెప్పి యుదాహరణములం జూచుకొనుమనుచున్నాఁడు తరువాతి సూత్రముక్రింద. 'చూ. వీఁడు' అని.

సూ. ౫౪. కొన్నియెడల మహాదర్థంబున నే శబ్దంబునకు వాఁడు వారును, అమహదర్థంబునం త్రికంబున కది యవులును స్వార్థంబున నేక బహువచనంబులం గ్రమంబుగ ననుప్రయుక్తంబులగు.

ఉ. ఏవాఁడు, ఎవ్వాఁడు; ఏవారు, ఎవ్వారు; ఆయది, అయ్యది, ఆయవి, అయ్యవి; ఈయది, ఇయ్యది; ఈయవి, ఇయ్యవి; ఏయది, ఎయ్యది; ఏయవి, ఎయ్యవి.

వ్యా. బాలవ్యాకరణము చెప్పిన ఎవ్వాఁడు మున్నగు రూపములు స్వార్థ యమునందే సాధువు లగుచున్నవి. ఇట సామర్థ్యమునందును సాధుత్వము నిరూపించుచున్నాఁడు.

సూ. ౫౫. ఇటనే హ్రస్వంబగు, అగుచో ఏ దీర్ఘంబునకు హ్రస్వంబును ద్విత్వంబునకు లోపంబును విభాష నగు.

ఉ. ఎవ్వాఁడు, ఎవఁడు; ఎవ్వరు, ఎవరు.

వ్యా. ఎవ్వఁడు ఎవ్వరు—అను రూపములు 'త్రికంబుమీఁది యసంయుతంబగు హల్లునకు ద్విత్వంబు బహుళంబుగా నగు; ద్విరుక్తంబగు హల్లు పరంబగునపు డాచ్ఛికంబగు దీర్ఘంబునకు హ్రస్వంబగు' నను బాల. సమా. సూత్రముల చేత సిద్ధించును. కాని యీ సూత్రోదాహృతములం బట్టి మీఁదహల్లు ద్విత్వ మొదలిన మునుపటి కృత హ్రస్వమునకు దీర్ఘముగల్గి 'అకన్య ఇకాలము' మున్నగురూపములు గల్గినట్లు 'ఎవఁడు ఎవరు' మున్నగు రూపములును సిద్ధింపవు. ఎవఁడు ఎవరు—అనురూపముల సిద్ధికై ప్రకృతసూత్రము.

సూ. ౫౬. ఆ ఈ ఏ శబ్దములకుఁ బూజ్యతయందు మహదేకవచనంబునఁ దవరాగమంబును వాని దీర్ఘంబునకు వికల్పముగా హ్రస్వంబును; మహత్త్యేకవచనంబున వానికంటెఁ బరంబయిన అక, అప, అమ శబ్దంబుల తొలి యకారమునకు లోపంబును, తొలి యకారంబున కెకారాదేశంబు నగు.

ఉ. అతఁడు, ఆతఁడు; ఇతఁడు, ఈతఁడు; ఎతఁడు, ఏతఁడు; ఆక (ఆ + అక + ఎ), ఆపె (ఆ + అప + ఎ), ఆమె (ఆ + అమ + ఎ), ఈక (ఈ + అక + ఎ), ఈపె (ఈ + అప + ఎ), ఈమె (ఈ + అమ + ఎ), ఏక (ఏ + అక + ఎ), ఏపె (ఏ + అప + ఎ), ఏమె (ఏ + అమ + ఎ.)

వ్యా. ఆ ఈ ఏ శబ్దములకుఁ బుంస్త్వయందు మహదేకవచనమునందు 'త' వర్ణము నిత్యముగ ఆగమము కాఁగా ఆతఁడు, ఈతఁడు, ఏతఁడు అను రూపములు గల్గినవి. వాని దీర్ఘమునకు వికల్పముగా హ్రస్వము రాఁగా అతఁడు, ఇతఁడు, ఎతఁడు అను రూపములు ఏర్పడును. మహత్యేక వచనంబున ఆ ఈ ఏ శబ్దములకు అక అప అమ శబ్దములు పరములు కాఁగా ఆ+అక, ఈ+అక, ఏ+అక, ఆ+అప, ఈ+అప, ఏ+అప, ఆ+అమ, ఈ+అమ, ఏ+అమ—అని యుండఁగా; అకారాదుల తొలి 'అ'కారము లోపింపఁగా ఆ+క, ఈ+క, ఏ+క, ఆ+ప, ఈ+ప, ఏ+ప, ఆ+మ, ఈ+మ, ఏ+మ అని నిలుచును. అపుడు అకాదుల తుదినున్న 'అ'కారము 'ఎ'కారముగ మాఱఁగా ఆకె ఈకె ఏకె ఆపె ఈపె ఏపె ఆమె ఈమె ఏమె యనురూపములు సిద్ధించినవి.

సూ. ౧౪౭. ఆ ఈ శబ్దములును ఏ శబ్దమును సమహదర్థంబునం బ్రథమా విభక్తి పరంబగునపుడు నిత్యముగాను వైకల్పికముగాను క్రమంబుగ హ్రస్వంబులగు. ఉ. (చూ. మీఁది సూత్రము.)

వ్యా. ఆ ఈ ఏ శబ్దములకు ప్రథమైకవచనమున దివర్ణకంబును తద్బహువచనంబున వి ప్రత్యయమును జేరునని తరువాతి సూత్రమునఁ జెప్పనున్నాఁడు. ఆ ప్రత్యయములు పరము లగునపుడు ఆ ఈ శబ్దములు నిత్యముగ హ్రస్వంబు లగును. అది, అవి; ఇది, ఇవి; అక ప్రత్యయములు చేరునప్పుడు ఏ శబ్దమునకు హ్రస్వత వైకల్పికముగ రాఁగా రూపద్వయము ఎది, ఏది; ఎవి, ఏవి—అని. ఈ యుదాహరణములం దరు వాతిసూత్రమున నిచ్చియున్నాఁడు కావున చెప్పుచున్నాఁడు 'చూ. మీఁది సూత్ర'మని.

సూ. ౫౮. త్రికంబున క హామదర్థంబునం బ్రథమైకవచన బహువచనం బులం గ్రమంబుగ దివి వర్ణకంబు లగు.

ఉ. అది, అవి; ఇది, ఇవి; ఎది, ఏది; ఎవి, ఏవి;

వ్యా. ఆ ఈ ఏ యను సర్వనామంబులు త్రికంబు నాఁబడు నని బా.ల. సమా. సూ. ౪. ఆ. సర్వనామములకుం బ్రథమైకవచన ప్రత్యయము ది, బహువచన వర్ణకము వి. ఉదాహరించుచున్నాఁడు 'అ' దిత్యాది. ఎది ఏది ఎవి ఏవి యను రూప ద్వయముల నిష్పత్తి పూర్వసూత్రమున సంపాదితమైయున్నది.

సూ. ౫౯. హ్రస్వ వ్యస్త త్రికంబుమీఁది దివులకు ద్విత్వంబు నగు.

ఉ. అద్ది అవ్వి; ఇద్ది, ఇవ్వి; ఎద్ది, ఎవ్వి, ఇట్లనుటచే అయ్య దిత్యాదులయందు ద్విత్వంబు కలుగదని యూహింపవలయును.

వ్యా. ఆ ఈ ఏ యను సర్వనామములకు పరంబులగు దివి వర్ణకంబులకు ద్విత్వంబును అగు ననుచున్నాఁడు. ఇచ్చటి సముచ్చయార్థకము గాఁ ద్విత్వము వైకల్పిక మని తెలుపుచున్నది. ఈ వైకల్పిక ద్విత్వము వ్యస్తములం దేకాని సమస్తపదంబులం గల్గదు. కావునఁ జెప్పుచున్నాఁడు 'అయ్య దిత్యాదులం' దిత్యాది. అయ్యది కర్మధారయము గాన ప్రకృతసూత్రోక్త ద్విత్వమున కట ప్రాప్తిలేదని భావము.

సూ. ౬౦. ద్వితీయైకవచన బహువచనంబుల రెంటను నివర్ణకం బగు.

ఉ. దానిన్, వానిన్; దీనిన్, వీనిన్; దేనిన్, వేనిన్;

వ్యా. చింతామణిలో బహువచనమున 'లను' అను ప్రత్యయ ముండవలయు నని సామాన్యముగాఁ జెప్పఁబడియున్నది. ఈ సర్వనామములలో నట్లుగాక బహువచనమునఁగూడ నివర్ణకమే యగు నని యీ సూత్రము చెప్పుచున్నది. ఉదా. దానిన్—ఇత్యాది.

సూ. ౬౧ అయ్యాది తృతీయాది విభక్తులు పరంబు లగుచో నాగమం బుగా నగు.

ఉ. దానిచేతన్, వానిచేతన్.

వ్యా. ప్రత్యయములపైఁ బ్రత్యయము గూడదు గానఁ దృతీయాది పరక నివర్ణంబు నీ సూత్రంబున నాగమంబు ననుచున్నాఁడు.

సూ. ౬౨. అది యిది యెది యనువానికిఁ దృతీయా సప్తమ్యేకవచనంబులయందు దాన దీన దేన యనియు, వాని బహువచనంబులయందు వాన వీన వేన యనియు రూపంబు లగు.

ఉదా. 'క. చనుసెడ శ్రీరాముండు పావన నవనిజరూప వైభవశ్రీ నుల్లంబున నిడి దాన విచిత్రుఁ, డను రాగ వార్ధి వచ్చి తనుఁ బైకొనఁగన్.' రాఘ. ౨ ఆ. 'క. నలుఁ గాన మిప్పనంబునఁ, గలవెప్పుడుఁ గాంతు ముగ్రకరులను సింహంబుల బుష్టంబుల సిది మర్త్యుల కవిమయ మాతపంబు దూఱదు దీనన్.' భార. అర. ౨ ఆ. 'క. కాననము గిరులు నదులును, నానా తీర్థములు పుణ్యవనంబుల కెల్లన్, భూనుత సాధారణములు, నానను ధర్మములు సేయవచ్చు విశేషన్.' భార. అను. ౨ ఆ. 'తే. అనిన నలుగాని వాస గోవును నశేష, శబ్దముల మంత్రమును లేకపోయినను గాంచనమునను మనుజుల విప్రుండు సమధికత్వ, భాజనములం దీన వేద ప్రశంసపడుదురు.' భార. శాంతి ౧ ఆ. 'తే. కలవు నాలుగు వేలు లక్షలును గాఁటు, లప్రమేయములై ఘనమాయ లధిప నారు, వానఁ దగులక పోరు నవజభవున, కైన నధిపున కైనను నవ్య లంశ.' లక్ష్మీ. ౪ ఆ. 'క. ధ్యానం బింద్రియ వృత్తులు, మానించు టహింస గురుసమర్చన విధి నిత్యానుష్ఠానము తపమును, వీనం బర సేవ్యమొ ద్దిననఁగా వలతుటన్.' భార. అను. ౪ ఆ. 'సీ. ఒక్కొఁడొక్కటి వీన నొక్కఁడుఁ దలఁగడు మఁ, త్రిగుణంబులను బ్రవర్తించు వీన, జనితంబులగు త్రితి కంఠ మోహాదులు.' భార. అను. ౫ ఆ. 'ఎ. గీ. అని యుటెంగించి మఱియు నిట్లను నజుండు, స్వేద బుద్బు దాండజములు జరాయుజములు.' భార. అశ్వ. ౨ ఆ. 'ఇం దేనన్, వేనన్. అను వానికిఁ బ్రయోగంబులు మృగ్యంబులు.

వ్యా. అది ఇది ఎది—అనువాని తృతీయా సప్తమ్యేకవచన రూపములు దాని చేతన్, దానియందున్; దీని చేతన్, దీనియందున్; దేని చేతన్, దేనియందున్—అని

యుండును. వీనికిం బ్రకృతసూత్రమున దానన్ దీనన్ దేనన్ — అను రూపాంతరములు నిపతింపఁబడినవి. వానిచేతన్, వానియందున్; వీనిచేతన్, వీనియందున్; వేనిచేతన్, వేనియందున్ అను బహువచనరూపములకుం గ్రమంబుగ రూపాంతరంబులు వానన్ వీనన్ వేనన్ అని యేర్పడును. ఈ రూపాంతరంబులం దృతీయా సప్తములం దేకరూపత నరయుండు. నామంబుల కేతాదృగ్రూపములు బాల. కారక. సూ. ౨౨ చే సిద్ధించును. ఉక్తసర్వనామముల కీ రూపాంతరసిద్ధికై ప్రకృతిసూత్రము.

సూ. ౬౩. పదాద్యంతగతం బా శబ్దం బనుపాదర్థకంబు సమస్తంబు వ్యస్తంబునయి కొన్నియెడల నర్థశూన్యం బగు.

ఉ. 'చ. తత్పురవప్రము పాదపీఠికా, శిరముల కొప్పు నర్చనలు చేసిన పువ్వుల యవ్విధంబునన్.' భార. ఆది. ౮ ఆ. 'పాదు గాపు నాగతి,' కళా. ౩ ఆ. 'మఱి బావులు నూఱిటికంటె కొక్క సత్క్రతు వది మేలు.' భార. ఆది. ౪ ఆ. మొ.

వ్యా. ఆ. 'పువ్వుల యవ్విధంబునన్' 'ఆగతి' యనుచోట్ల 'ఆ' శబ్దము పదాదిగతము సమాసగతము. 'సత్క్రతు వది' యనుచోట 'ఆ' శబ్దము వ్యస్తము. ఈ యుదాహృతులం దాశబ్ద మర్థశూన్య మనుచున్నాఁడు. 'పువ్వుల యవ్విధంబునన్' అన్నట్లే 'పీరుల యవ్విధంబునన్' అనియు నగఁగూడియుండఁగా సూత్రంబున 'అమహదర్థకం' బననేల యన్న తాదృక్ప్రయోగ ప్రాచుర్యముచే.

సూ. ౬౪. త వర్ణకంబు స్త్ర్యర్థకం బగు.

వ్యా. 'త' యను ప్రత్యయము 'స్త్రీ' యను నర్థము నిచ్చునదై సర్వనామంబులకుం గొన్నింటి కనుప్రయుక్త మగు.

సూ. ౬౫. అయ్యాది యేకత్వంబున సమాసగత షష్ఠ్యంతయు త్క్రొక్కర్థకా న్యైకార్థక శబ్దంబులపై నగు.

ఉ. ఎవ్వరిత, ఎవరిత; ఒక్కరిత, ఒకరిత; ఒక్కొరిత, ఒకొరిత. (వీనికి ఎవరియొక్క యాఁడుది యనియు, ఒకరియొక్క యాఁడుది యనియు, ఒక్క యాఁడు దనియు నర్థములు.)

వ్యా. 'ఎవ్వ' రను ప్రశ్నార్థము నిచ్చునది యత్క్రమర్థకము ఎవరో యొక రను నర్థమిచ్చునది యనిర్ధారణార్థకము. ఒక్కరని సంఖ్యచే నిరూపించునది ఏకార్థకము, ఎవరు ఒకరు అను శబ్దములే యత్క్రమర్థకానిర్ధారణార్థకములు. సమాసమున వీనిపైఁ 'ద'వర్ణకంబు కూడును. 'ఎవరియొక్క ఒకరియొక్క' అనువానిలో 'యొక్క'కు లోపము 'సమాసవిభక్తికి లోపంబగు'నను బాల. సమా. ౨౫. చేనని తెలియునది 'యొక్క' ముందున్న యికార సమాసవిభక్తికము.

సూ. ౬౬. వాని యత్వంబున కిత్వైత్వంబులు పర్యాయంబున నగు. ఆదేశాత్వంబు మీఁది దాని కెత్వంబు రాదు.

ఉ. ఎవ్వరితి, ఎవరితి; ఎవ్వరితె, ఎవరితె; ఒక్కరితి, ఒకరితి; ఒక్కరితె, ఒకరితె; ఒక్కొరితి, ఒకొరితి, ఒక్కొరితె, ఒకొరితె.

వ్యా. పూర్వసూత్రోక్త ప్రత్యయార్థక సవర్ణకముసకు ఇత్వముగాని ఎత్వముగాని కూడ రావచ్చును. ఉదా. ఎవరితి ఎవరితె మొ.

సూ. ౬౭. రేఫ సంయుక్తంబగుచో నొక్కొక్క శబ్దంబులమీఁది తకారంబున కుత్వంబు నగు. ఉ. (మా. మీఁదు.)

వ్యా. తవర్ణకము పరమగునపుడు రేఫంబుమీఁది యుత్తునకు వైకల్పికలోపము దరువాతి సూత్రమున చెప్పనున్నాఁడు. అట్లది లోపింప రేఫ తకార సంశ్లేషము ఏర్పడును. ఒక్క, ఒకశబ్దములమీఁది తకారము రేఫ సంశ్లిష్టం బయినపుడు దాని యత్వము పోయి ఉత్వము వచ్చునని సూత్రార్థము. ఒక్కొర్తు ఒకొర్తు ఒక్కర్తు ఒకర్తు అనురూపములను మీఁది సూత్రోదాహృతములం జేర్చియున్నాఁడు కావునఁ జెప్పుచున్నాఁడు 'ఉ. (మా. మీఁదు)' అని.

సూ. ౬౮. తవర్ణకంబు పరంబగుచో రేఫంబుమీఁది యుత్తునకు లోపంబు విభాషనగు.

ఉ. ఎవ్వర్త, ఎవర్త; ఎవ్వర్తి, ఎవర్తి; ఎవ్వర్తె, ఎవర్తె; ఒక్కర్త, ఒకర్త; ఒక్కర్తి, ఒకర్తి; ఒక్కర్తు, ఒకర్తు; ఒక్కర్తె, ఒకర్తె; ఒక్కొర్త, ఒకొర్త; ఒక్కొర్తి, ఒకొర్తి; ఒక్కొర్తు, ఒకొర్తు; ఒక్కొర్తె, ఒకొర్తె.

వ్యా. యత్కిమర్థకాన్యార్థకార్థక శబ్దంబులు బోపవిభక్తములు, ఊరాద్యాదులలోఁ జేరునవి, కావున 'ఊరా మొదలగువాని కిత్వం బగు' నను బాల. అచ్చి. సూ. 30 చే ద్వితీయాద్యేకవచనంబులు పరంబు లగునపుడు 'ఎవరి ఒకరి' యని యుండవలెనే సంధును. ఆ యిత్తునకు త్ర్యర్థక తవర్గకము పరమగునపో ప్రకల్పికలోపము గా సూత్రమునం జెప్పఁబడినది. లోపింప, రేఫ తకారసంశ్లేషము సిద్ధించును. ఉదాహరించుచున్నాఁడు 'ఎవ్వర్తు'—ఇత్యాది.

సూ. ౧౯. కొన్నియెడల రేఫసంయుక్త తవర్గకంబు మున్నదగు నొక్కా-
దుల కోత్వం బాదేశం బగు.

ఉ. ఓర్త, ఓర్తి, ఓర్తె.

వ్యా. రేఫసంయుక్త తవర్గకమునకు ముందున్న ఒక్క-, ఒక-ల స్థానమున ఓ యను నేకాక్షరము రాఁగా ఓర్తెత్యాదిరూపములు సిద్ధించును.

సూ. ౨౦. ఎవ్వారి తాదులందలి రి వర్ణకంబునకు లోపంబు విభాష నగు

ఉ. ఎవ్వత, ఎవత; ఎవ్వతి, ఎవతి; ఎవ్వతె, ఎవతె; ఒక్కత, ఒకత; ఒక్కతి, ఒకతి; ఒక్కతె, ఒకతె; ఒక్కొత, ఒకొత; ఒక్కొతి, ఒకొతి; ఒక్కొతె, ఒకొతె. [స్వార్థంబునం గ ప్రత్యయంబు రా ఎవ్వతుక, ఎవతుక; ఎవ్వర్తుక, ఎవర్తుక; ఒక్కతుక, ఒకతుక; ఒక్కొతుక, ఒకొతుక, ఒక్కర్తుక, ఒకర్తుక; ఒక్కొర్తుక, ఒకొర్తుక, ఓర్తుక అని రూపంబులు.]

వ్యా. ఎవ్వతుక—ఇట 'క' ప్రత్యయ మునినచో తకారము మీఁది యకారమునకు ఉకారాదేశము అగతిక మగును. ఈ యనుపపత్తిని గుర్తించియే బాలవ్యాకరణకారుఁడు 'ఉ' ప్రత్యయమును విధించిన ట్లున్నది.

సూ. ౨౧. నీ మీ నే-మే వాల్లులకు లోపంబు విభాష నగు.

ఉ. ఈవు, నీవు; ఈరు, మీరు; ఏను, నేను; ఏము, మేము.

వ్యా. 'దేశ్యాద్ అస్మ ద్యుష్మచ్ఛబ్దాల్ సుజసోర్ణ్నమా పురాచ స్తః' అను చింతామణిసూత్రముచే నా నీ శబ్దములకు ప్రథమైకవచన బహువచనములలో నేను

ఏము ఈవు ఈరు అను రూపములు సిద్ధించును. నీ మీ నే మే యనువానిలోని హల్లులకు అనఁగా నకార మకారములకు వైకల్పికముగ లోపము ఈ సూత్రమున విధింపఁబడుచున్నది. నేను నేము నీవు మీరను సర్వనామములు నాలుగు నిటం బ్రకృతములు కాన వాని నాలుగింటికిని హల్లు లోపించి యొకటియుం లోపింపక యొకటియుంగా రెండేసి రూపములు గల్గఁగా నుదాహరించుచున్నాఁడు 'ఈవు' ఇత్యాదుల కెనిమిదిటిని.

సూ. 22. బహుత్వంబునకు మేను నే విభాష నగు.

ఉ. నేము, మేము.

వ్యా. దేశ్యోత్తమపురుష బహువచనరూపము—మేము. 'మే' స్థానమున 'నే' వైకల్పికముగ రాఁగా నేము మేము అను రూపద్వయము సిద్ధి. బహుత్వంబున కనుటం జేసి సూత్రోద్దేశము బహువచనము లక్ష్యీభూతము గ్రాహ్యము.

సూ. 23. నిన్ను నన్ను దన్ను వీనియందలి ద్విత్వమున కేనియు, ద్విత్వాంతమగు నకారమున కేనియు, నిమ్ము మమ్ము తమ్ము వీని యందలి ద్విత్వమునకు లోపంబు వైకల్పికంబు.

ఉ. నినున్, నిన్; ననున్, నన్; తనున్, తన్; మిమున్, మమున్ తమున్. 'ఉ. నిన్, నన్నున్నాఁడును నాశము లేదు గదన్న యుధిష్ఠిరా.' 'నన్ సిలువం బెట్టెదరు.' భా. ౧౦ స్కం. 'సీ. పని యేమి వంచిన బనివడి చేయని నరగ తన్ బంచిన యాజ్ఞలంబ చేయుచు' భార. ఆట. 3 ఆ.

వ్యా. దేశ్యోత్తమాద్యర్థకంబుల ద్వితీయారూపంబులు నన్నును, నిన్నును, తన్నును, మమ్మును, మిమ్మును, తమ్మును; అవసానంబున ద్రుతస్వరలోపము గలుగఁగా నన్నున్ నిన్నున్ తన్నున్ మమ్మున్ మిమ్మున్ తమ్మున్—అని సిద్ధించును. వీనం దొలి మూఁడింట ద్విత్వమున కైనను ద్విత్వాంతమగు నకారమున కైనను వైకల్పికముగ లోపము గల్గును. ద్విత్వము లోపించిన ననున్ నినున్ తనున్ అనియును ద్విత్వయుక్తనువర్ణము లోపించిన నన్ నిన్ తన్ అనియును రూపములు తేలును. వీని బహువచనరూపము

లలో ద్విత్వమునకుమాత్రమే వైకల్పికలోపము. ద్విత్వము లోపించిన సూముక్-మిముక్ తమున్న నిరూపములు ఏర్పడును.

సూ. ౭౮. తాము తమరు తారు నగు (స్పష్టము)

వ్యా. ఇట తాము అనునది తమరు అనియుం తారు అనియు నగు నని చెప్పుచున్నాఁడు. కాని తమరు అనునదే తాము తమరులగునని సూత్రించిన బాగుండెడిది. తమరులోని రేఫమునకు లోపమును ఆద్యక్షరమునకు దీర్ఘముం జేయ, 'తాము' సిద్ధించును. అందే మలోపంబు సాద్యక్షర దీర్ఘంబుం గల్గ 'తారు' ఏర్పడును.

సూ. ౭౯. నామ పునర్గ్రహణంబున భిన్నంబు నభిన్నంబు నయి తచ్ఛబ్దార్థంబు తత్పర్యాయం బగు.

ఉ. 'వాఁడె సురాసురులెల్ల నడ్డపడ్డ వచ్చిన స్తన రాక్షస విదాహమునం గొనిపోవు నిన్ను.' భాగ. ౧౦ స్కం. పూ. (వాఁడె భిన్నరూపము, ఆ సుదర్శనాయుధుఁ డనుట అభిన్నరూపము, సుదర్శనాయుంధుఁడు నామపదము.) 'ఎ. గీ. వివిధ పుణ్యకథలు వినువేడ్క నతనిఁ బూజించిరి' భార. ఆది. ౧ ఆ. (అతనికి భిన్నరూపము, అకథకు ననుట అభిన్నరూపము, కథకుఁడు నామపదము.) సీ. కలహంస పలికిన పలుకులు గణియించు వడిదాని పోయిన వలన చూచు' భార. ఆర. ౨ఆ. (దాని భిన్నరూపము, ఆకలహంస యనుట యభిన్నరూపము, కలహంస నామపదము.) మొ.

వ్యా. ఒకపరి వచ్చిన పేరునే మఱలఁ గొనునెడం దత్పర్యాయంబుగ తచ్ఛబ్దార్థంబు ప్రయోగింపంబడును. రెండువిధముల నది ప్రయోగంబులం గాననగుచున్నది. భిన్నంబుగ ననఁగా వేఱుగఁ దన్నామస్థానమునం దానుమాత్రము వచ్చుట; అభిన్నంబుగ ననఁ దన్నామపూరకమై వచ్చుట. ఉదాహృతములలో ఆ సుదర్శనాయుధుఁడు అకథకుఁ ఆ కలహంస యనునవి యభిన్నరూపములు వాఁడె అతనికి దాని—అను నవి భిన్నరూపము లని యెఱయునది.

సూ. ౭౬. ఒక్కొకచో నామంబె యగు.

ఉ. 'సీ. సురవరు లర్థుల్ల చూచుచు నుండగ, నలుపరియించిన నాఁటి యొగ్గు, దలఁచి యుట్టి యూపడలు చేసిరో చెల్వ, లమర కోపము నన యయ్యె నాథ, నీ వియోగదుఃఖము' భార. అర ౨ ఆ మొ.

వ్యా. నామపునర్గ్రహణమునం దత్పర్యాయముగ పూర్వ సూత్రోక్త తచ్ఛబ్దార్థంబె కాక, నామమే వచ్చుటయుం గలదు. అట్టి యెడల క్వాచిత్కము లగుటం దలఁపించుచున్నాఁడు 'ఒక్కొకచో' నని. సురవరులు చెల్వ లమరులను నామంబులే ఈ సూత్రోదాహృతమునం బరస్పరము పర్యాయత నందియున్నవి.

సూ. ౭౭. నామ తదేక ద్వ్యత్ర్యమర్థంబులకుం బునర్గ్రహణంబునఁ బ్రథమాద్యంత మయి పూర్వ పదంబులుగ నాత్మార్థం బభిహితంబగు.

ఉ. 'తా వచ్చె సుదర్శనాయుధుఁడు.' భాగ. ౧౦ స్కం. పూ. 'క. విదురుఁడు దూరు విహాగ్నుల వలనన్, మానుగ నేమఱకుం డని, తాను బ్రబోధించె.' భార. ఆది. ౬ ఆ. (ఇటఁ దాశబ్దము పాదపూరణార్థకము. 'వచ్చె సుదర్శనాయుధుఁడు.' విదురుఁడు బోధించె' అని యాత్మార్థ వివరింతంబుగను జెప్పవలయు) 'ఆ. అడవిఁ దన్నుఁ బాసి యరిగిన నలిగి గా, కున్న యిట్లు నే యుఱువిడకడఁగ.' భార. అర. ౨ ఆ. 'వ. అదియును దన కష్టమును జేశ్వరుం డపాయంబు సేయునని కాఁ దలఁచి' భార. అర. ౨ ఆ. 'క. కర్మములు మేలు నిచ్చును, కర్మంబులు కీడు నిచ్చుఁ గర్తలుం దనకున్, గర్మములు బ్రహ్మగనను, కర్మముఁడై పరులఁ దడవఁగా నేమి కతన్.' భాగ. ౧౦. స్కం. పూ. మొ.

వ్యా. నామమునకును తదేక ద్వ్యత్ర్యమర్థంబులకుఁ బునర్గ్రహణము గల్గినప్పుడు వానికిం బర్యాయముగ బ్రథమాది విభక్త్యంతమై యుండెడి నామకమో ఆత్మార్థము ప్రయోగింపఁబడును. 'తా వచ్చె సుదర్శనాయుధుఁడు' 'అడవిఁ దన్నుఁ బాసి యరిగిన నలిగి గా, కున్న యిట్లు నేను నువిడకడఁగ' 'కర్తలుం దనకున్, గర్మములు బ్రహ్మకనను—అను

నుదాహరణంబులం దాత్మార్థము పూర్వంబుగను ఇతరములం బరముగను నభిహితమై యుండుట నరయునది.

సూ. ౨౭. ఆత్మార్థం బొకానొకచో నామాస్మదర్థంబులుం గూడ నగు.

ఉ. 'తే. తనకు మఱి తానె చుట్టంబు తాన తనకు, గలుగుఁ దన్నిచ్చుచోఁ దాన కర్త యనఁగా, ననఘ సేత్ర గాంధర్వవివాహ మతి రహస్యమును నమంత్రకమును నగుచు నొప్పు.' 'తనకు—స్త్రీగనుట) భార ఆది. ౪ ఆ. 'క. తనతోంటి కర్మరాశికి, ననుచర్యము బహువిధాం రమై మనము వడిక్, జను నింద్రియముల తెరువులఁ, దనువులు పెక్కైనఁ జెడవు తనకర్మంబుల్.' భాగ. ౧౦ స్కం. పూ. (తన = ప్రాణియొక్క) మొ. 'తన కిష్టుఁడుక్ సహాధ్యాయుండు ప్రస్తవాదుఁడు.' (తనకు=నాకు) భార. ఆది. ౧ ఆ. 'తన తనుచ్ఛాయ ముక్తగహీనవ్యక్తిఁ దోఁచె' (తన తనుచ్ఛాయ=నా తనుచ్ఛాయ) [illegible]. ౩ ఆ. 'సీ. నృ [illegible] నొడికంబుగఁ బూనిన యీప్రబంధముం దన [illegible] దంకితంబు ప్రమదంబుగఁ జేయుండు.' (తనకుక్=నాకు) రుక్మాం. ౧ ఆ. 'సీ. తమ [illegible] తమ కిచ్చె ధర్మరాజని మహీ, సురులు దానము సేయుఁగాంచి నగర.' (తమ సొమ్ము=మాసొమ్మె, తమకుక్=మాకు.) [illegible]. ౧ ఆ. [illegible].

వ్యా. ఒకానొకచో ననఁగా ప్రయోగములం గ్వాచిత్కముగ నని యర్థము. ఆత్మార్థం బనఁగా తాను శబ్దమును, దాని వివిధరూపములును. ఇది నామార్థంబునం గొన్నియెడలను అస్మచ్ఛబ్దార్థమునం గొన్నియెడలను గాననగుచున్నదని సూత్రార్థము. ఉదాహృతములం దొలిరెండును నామార్థంబున కనియుం దుది నాలుగు నస్మదర్థంబున కనియుఁ గ్రాహ్యము.

సూ. ౨౮. కర్తృబహుత్వంబునఁ దన తనకుఁ దమ తమకును నగు.

ఉ. 'క. తమతమ పుత్రుండుగాఁ జిత్తములం జేకొని దయను పృథగ్భావము లేక ముదంబునఁ బెంచిరి.' భార. అర. 3 ఆ. [illegible].

వ్యా. సూత్రమందలి సముచ్చయార్థకము చేఁ 'దన తన'యుం, 'తమ తమ'యు నుభయంబును గ్రాహ్యమే,

సూ. ౫౦. ఒక్కొకశబ్దంబుల యత్వంబున కోత్వంబు విభాష నగు.

ఉ. ఒక్కఁడు, ఒక్కోఁడు; ఒకఁడు, ఒకోఁడు.

వ్యా. ఒక్కశబ్దమునం దిత్వకకారము మీఁదిదియు ఒకశబ్దంబున కకారము మీఁదిదియు నగు 'అ'కారస్థానమున ఒకారము వైకల్పికముగ వచ్చును, కాఁగా 'నొక్కొక' శబ్దముల నొక్కొకాదులకు రెండేసిరూపములు. ఉదాహరించుచున్నాఁడు 'ఒక్కఁ' డిత్యాది.

సూ. ౫౧. ఒక్కొకాదులకు దువర్ణకంబు పరంబగునపుడు మహదర్థంబున రురువుగాగమంబులును, అవి పరంబగుచోఁ గకారమునకు లోపంబును, కకారలోపంబగుచో దువర్ణకమునకు ద్విత్వంబును క్త దువర్ణంబును, అమహదర్థంబునం గకారాదులకు లోప బిందుపూర్ణలును విభాష నగు.

ఉ. ఒక్కరుఁడు, ఒక్కొరుఁడు; ఒకరుఁడు, ఒకోరుఁడు; ఒక్కరువుఁడు, ఒక్కొరువుఁడు, ఒకరువుఁడు, ఒకోరువుఁడు, ఒరుఁడు, ఒరువుఁడు, ఒడ్డు, ఒండు.

వ్యా. ఒక్క — ఒక — మున్నగు శబ్దములకు ప్రథమైకవచన ప్రత్యయంబగు దువర్ణకంబు పరంబగునపుడు రురువుగాగమంబులు వైకల్పికముగ వచ్చును. కిత్త్వముచే సంయోగములగు నని తెలియవలయును. కాఁగా ఒక్కరుఁడు ఒక్కొరుఁడు; ఒకరుఁడు ఒకోరుఁడు, ఒక్కరువుఁడు ఒక్కొరువుఁడు, ఒకరువుఁడు ఒకోరువుఁడు నను రూపములు ఏర్పడును. రానిపక్షమున ఒకఁడు ఒకోఁడు ఒక్కఁడు ఒక్కొఁడు అనియే యుండును. ఈ నాలుగింటికి గ్రాహ్యకముగనే సూత్రమున ఒక్కొకాదుల కనుచోట నాదిశబ్దము గ్రహింపఁబడినది. రురువుగాగమములు వచ్చునప్పుడు కకారమునకు లోపము వైకల్పికము. లోపించిన ఒరుఁడు ఒరువుఁడు లోపింపకున్న ఒకరుఁడు ఒకరువుఁ డిత్యాదిగా నుండును. కకారాదులకు లోపము వచ్చిన దువర్ణకము స్థానమున ద్విత్వ దువర్ణకము వైకల్పికముగ వచ్చును. వచ్చిన ఒడ్డు అనియు రాకున్న ఒరు డిత్యాదిగను రూపసిద్ధి గ్రాహ్యము. ఇందనుక్తరూపము లన్నియు మహదర్థమున

నని తెలియవలయును. అమహదర్థమున కకారాదులకు లోపమును తత్స్థానమున బిందువును వైకల్పికముగ వచ్చును. వచ్చిన ఒండు అనియును రానప్పు డొకఁడు ఒక్కఁ డిత్యాదిగను రూపము లేర్పడును.

సూ. ౮౭. టివర్ణంబ మహదర్థంబున నొక్కఁడాదుల డువర్ణకంబునకు విభాషనగు.

ఒక్కటి ఒక్కొటి ఒకటి ఒకొటి.

వ్యా. అమహదర్థమున ఒకఁడు మున్నగువాని 'డు' స్థానమున టివర్ణంబు వైకల్పికముగ వచ్చును. టివర్ణంబుతో నొకటియుం డువర్ణకముతో నొకఁడుయుం గాన మహదర్థమునం ద్వైవిధ్యము గల్గును. మహదర్థంబున నన్ననో డువర్ణకంబుతోడి దొక్కటేరూపము. సూత్రమును డువర్ణకం బనుటకన్న డుఁజ్ వర్ణకంబున కని యుండుట మేలు.

సూ. ౮౮. ఎక్కటి యొక్కటి (స్పష్టము.)

వ్యా. ఎక్కటి యనియు నొక్కటికి రూపాంతరము గలదు. 'పేడిమి యెల్ల నెక్కటియై యొడలెత్తె ననఁగ.' లక్ష్మీ. ౨ ఆ.

సూ. ౮౯. ఒకశబ్దం బొక్కచో నల్పార్థకంబగు.

ఉ. 'ఒక మున్నాఱు గదల్చి తెచ్చిన లలాటోగ్రాక్షు చాపంబు' భాగ. ౯ స్కం. 'ఒక నూఱేఁడుల్' మార్క. ౫ ఆ. 'వి మొక కొండ అము.' విక్ర. ౫ ఆ. మొ.

వ్యా. ప్రయోగములం దటనట ఒకశబ్దము 'అల్ప' మను నర్థమునం గన్పట్టుచున్నది. ఉదాహరించుచున్నాఁడు: 'ఒక మున్నూ' టిత్యాదిని. రెండ్వాదులకు నీ యర్థము కలదు, 'రెండుమాటలు విని పొమ్ము' మొ.

సూ. ౯౦. ఒకానొకచో ననిర్దిష్టార్థమునందొక శబ్దమునకుం బూర్వాగమం బగు.

ఉ. ఒకానొకఁడు ఒకానొకతె ఒకానొకటి. ఒకానొకచో ననుటచే ఒకఁడు ఒకతె ఒకటి. ఒకశబ్ద మొక్కొడులకు నుపలక్షణము.

వ్యా. నిర్దేశింపఁబడని యర్థమందు ఒకశబ్దమునకు 'ఒకా' యను పూర్వాగమము వచ్చుట గలదు. వచ్చిన ఒకానొకఁ డిత్యాదిరూపములు ఏర్పడును. ఈ పూర్వాగమ విధి నిత్యము కాదని 'ఒకానొకచో' ననుట తెలిపెడి సూత్రమం 'దొకశబ్దమున' కని యున్నను సౌకర్యార్థ సుబోధార్థముగ నిట్లు గాఁ జెప్పుచున్నాఁడు 'ఒకశబ్ద మొక్కాదులకు నుపలక్షణము' అని.

సూ. ౮౬. సర్వనామంబులకు మహదర్థంబునం దఱచుగ లుల-లకు రుర-లగు.

ఉ. ఎల్లరు, ఎల్లరన్; వారు, మీరు, వీరు. మొ. తఱచుగ యను టచే తాము, మీము; తమ్ముఁన్, మమ్ము మిమ్ముఁన్ ఇత్యాదిరూపంబులు నగునని యెఱుంగునది.

వ్యా. సర్వనామములకు మహదర్థమున లుల-లకు బదులు రుర-లు తఱచుగ వచ్చును. తఱచుగ యనఁగా బహుళముగా యని కొనవలసి యున్నది. ఈ రేఫాదేశము కొన్నియెడల నిత్యముగను కొన్నియెడల వైకల్పికముగను కొన్నియెడల రానివిగను ఇట్లు పెక్కురీతుల నున్నది. ఎల్లరు ఎల్లరన్ ఇత్యాదులలో రేఫాదేశము నిత్యము, తాము మీము ఇత్యాదులలో నీయాదేశము రాదు. పెక్కుశబ్దమునకు మహదర్థంబున పెక్కురనియు అమహదర్థంబున పెక్కులనియు రూపములు.

సూ. ౮౭. ఏండ్లోరేదేని శబ్దంబు లర్థవిశేషంబునం దీకారాంతంబులగు.

ఉ. 'ఏండ్లీ వా బలుమానిసింగంబుల గొట్టెరు.' అప్ప. రా. ఆ. ౧౧౦. 'వారలేరీ పిడుగులు తగ్గులాగి పోవంజాలిరే.' భాగ. ౫ స్కం. 'ఏదీ యేదీ [illegible] [illegible].' [illegible]. ౧ ఆ. మొ. ప్రాస్యాంతంబులు నగు. ఉ. ఏండ్లీ, ఏదీ. మొ. (అర్థవిశేషము: ఎక్కడ, ఎక్కడ నున్నాఁడు. ఇత్యాది.)

వ్యా. ఏఁడు, ఏది, ఏవి, ఏవి శబ్దములకు 'ఎక్కడ ఎక్కడనున్నాఁ' డను నర్థ విశేషము ప్రయోగములం గానవచ్చుచున్నది. అట్టిస్థలంబునం దా రూపంబులకు నంత్య దీర్ఘము గొన్నిచోట్ల గన్పట్టుచును గొన్నిచోట్ల లేకయును నున్నదని సూత్రోదాహరణముల యర్థము.

సూ. ౮౮. అంతాదులకు వారు పరంబగుచో వాకు లోపంబును రుర్లకు ఱుఱ లాదేశంబునగు.

ఉ. అందఱుర్, అందఱర్.

వ్యా. అంత+వారు అనియుండ వాలోపంబును రేఫంబునకు శకటరేఫాదేశంబును గలుగ అంతఱు అనియు తరువాతి సూత్రముచే తకారమునకు దకారము రాఁగా అందఱు అనియు నేర్పడును. ఇట్లే అందఱర్ మొ.

సూ. ౮౯. వాలోపంబుతేటి వాని తకారంబునకు దకారంబగు.

ఉ. అందఱు, ఇందఱు, ఎందఱు, కొందఱు.

వ్యా. అంతాదులకు పరంబగు వారు లోని వాకు లోపము పూర్వసూత్రోక్తము. అది లోపించునప్పుడు అంతాదులయొక్క తకారస్థానమున దకారము తప్పకవచ్చును. అందఱ్వాదులు ఉదాహృతులు.

సూ. ౯౦. ద్వితీయాదులం దసంయుక్త రవర్ణకంబు నత్వంబున కిత్వంబు తెఱచుగనగు.

ఉ. వారిర్, వీరిర్, వేరిర్, ఒకరిర్, వాండ్రిర్, వీండ్రిర్, వేండ్రిర్, ఒక్కండ్రిర్. మొ. తెఱచుగ ననుటచే ఇరువుర నిత్యాదులయం దిత్వంబు గలుగదు.

వ్యా. ద్వితీయాది విభక్తులు పరములైనప్పుడు అసంయుక్త రవర్ణకముయొక్క యత్వము పోయి యిత్వమువచ్చును. 'అసంయుక్త' యనుటచే 'వాండ్రర్' ఇత్యాదులోను 'రవర్ణకం' బనుటచే ౮౮ సూత్ర విహిత ఱుఱ లందును ఇత్వప్రాప్తి లేదు. అందఱిర్ ఇత్యాదు లసాధువులు. ఇత్వంబు తెఱచుగ నగుననుటచే 'ఇరువుర' నిత్యాదులగు కొన్నిపట్ల రవర్ణంబు నత్వంబున కిత్వప్రాప్తిలేమి గ్రాహ్యమనుచున్నాడు.

సూ. ౯౧. రుర వర్ణకంబులు పరంబులగునప్పుడు సాధారణంబుగ సంఖ్యావాచకంబులకు గువర్ణంబు పూర్వాగమంబగు.

ఉ. ఇరుగురు, ముగ్గురు, నలుగురు, అయిదుగురు, ఏగురు, ఆఱుగురు, ఏడుగురు, ఎగురు, పదుగురు, ఇం. సాధారణంబుగ ననుటచే ఎనమండ్రు, తొమ్మండ్రు, ఇరువండ్రు, ముప్పండ్రు, ఇత్యాదులందు గాదని యెఱుంగునది.

వ్యా. మహాదాదేశ్యములగు సర్వనామములకు లుడు లు ల లను మాఱుగా రు ర లు వచ్చునని పూర్వసూత్రము. గురు లను నాగమము సాధారణముగ వచ్చును ఉదా. ఇరుగురు ఇం. సాధారణంబుగ ననుటచే గుర్వాగమము రానియెడలు కొండొకచో గలవని చెప్పుచున్నాడు.

సూ. ౯౨. సంఖ్యావాచకంబులకు విభక్తి పరంబగునప్పుడు కొన్నింటి యంత్యాక్షరంబులకు లోపంబగు.

ఉ. ఇరు గురు, ముగ్గురు, ఎనమండ్రు, తొమ్మండ్రు, ఇరువండ్రు, ముప్పండ్రు, ఇం. అక్షరములకనుటచే ఎనుబండ్రు లోనగు వానియందు ద్వితీయాక్షరమునకు లోపము. కొన్నిటియనుటచే అయిదుగురు, ఆఱుగురు ఇత్యాదులందు లోపంబులేదు.

వ్యా. సంఖ్యావాచకపదములకు రు ర లు పరంబులై యాగమంబగునెడ సంఖ్యాక్షరముల లోపంబు కొన్నింటికగు. 'అక్షరములు' అను బహువచనముచే కొన్నింటికి అంత్యాక్షరమును కొన్నింటికి కడపటి రెండక్షరములును లోపించును. 'కొన్నింటి' కనుటచే ఈ లోపము సార్వత్రికము కామి హేతువు. ఉదా. ఐదుగురు ఇం.

సూ. ౯౩. గుణార్థకంబులు పరంబులగునప్పుడు కొన్నిటికి నిత్యముగాను గొన్నిటికి వైకల్పికముగాను బిందుపూర్వక డకారంబు పూర్వాగమంబగు.

ఉ. ఎనమండ్రు, ఎనమండ్రక్; తొమ్మండ్రు, తొమ్మండ్రక్; ఇరువండ్రు, ఇరువండ్రక్, ముప్పండ్రు, ముప్పండ్రక్; నలువండ్రు, నలువండ్రక్, ఏబండ్రు, ఏబండ్రక్, అఱువండ్రు, అఱువండ్రక్; డెబ్బండ్రు, డెబ్బండ్రక్; ఎనుబండ్రు, ఎనుబండ్రక్; తొంబండ్రు,

తొంబండ్రర్. మొ. పెక్కండ్రు, పెక్కండ్రర్; పెక్కగు, పెక్కురర్; పదుండ్రు, పదుండ్రర్; పదురు, పదురర్; పదుగుండ్రు, పదుగుండ్రర్; పదుగురు, పదుగురర్; వాండ్రు, వాండ్రర్; వారు, వారిర్; మొ.

వ్యా. ఎనమండ్రిత్యాదుల నిత్యాగమంబు నిత్యమని పెక్కండ్రిత్యాదుల వైకల్పికమని అరసికొనవలెను.

సూ. ౯౪. బిందుపూర్వక డకారంబు పరంబగుచోఁ దుగియుంతోవ్వత్వం బుల కత్వంబగు.

వ్యా. పూర్వసూత్రోక్త బిందుపూర్వక డకారము పరమగునపుడు ఎనిమిద్యాదుల యిత్వంబునకును పెక్కుర్వాదుల యుత్వంబునకును అత్వము వచ్చును. ఉదాహరణములం బూర్వసూత్రముక్రింద నే చూచుకొనునదనుచున్నాఁడు 'ఉక్త' మనుటచే.

సూ. ౯౫. కొండొకయెడ ఉఱవర్ణకములు పరంబగునప్పుడును నత్వం బగు.

ఉ. చూపఱు, చూపఱర్, మొ.

వ్యా. రుర వర్ణకంబులు పరంబులగునప్పుడు సూ. ౯౩ లో విధింపఁబడిన యిత్వమీ సూత్రంబున ఱు ఱ లు పరములగునప్పుడును విధింపఁబడుచున్నది.

సూ. ౯౬. పలుశబ్దంబునకు రుర-లు పరంబు లగునప్పుడు గు వర్ణంబును, వలయుచో మీఁద బిందుపూర్వక డకారంబును విభాషనగు.

ఉ. పలుగురు, పలుగురర్; పలుగుండ్రు, పలుగుండ్రర్. మొ.

వ్యా. రు ర-లు పరములగునప్పుడు పలుశబ్దంబునకు గు వర్ణాగమము నిత్యముగ వచ్చును. పలుగురు పలుగురర్—ఇత్యాది. 'క్వచిట్ గకారోవః' అనుటచే పలువురు పలువురర్—ఇత్యాదులు రూపాంతరములు. గు వర్ణముమీఁద బిందుపూర్వక డకారంబు వైకల్పికముగ వచ్చును. వచ్చిన పలుగుండ్రిత్యాదిగను రాకున్న పలుగురిత్యాదిగను రూపము లేర్పడు.

సూ. ౯౭. ఇరు రెండున కాదేశంబగు. ఉ (ఉక్తము)

వ్యా. రు ర-లు పరములగునప్పుడు గ్వాగమము వచ్చుననుట పూర్వసూత్రముల నుండి యనువర్తింపఁగా రెండు + గు + రు అనియుండ నీ సూత్రముచే రెండునకు ఆదేశముగా 'ఇరు' రాఁగా ఇరుగురు ఇరుగురకు అనియుం 'క్వచిద్ గకారో వః' అనుటంబట్టి ఇరువురు ఇరువురకు—ఇత్యాదిగను రూపము లేర్పడును.

సూ. ౯౮. ఒకానొకచో నిరుగురున కిద్దఱా దేశంబగు.

వ్యా. ఇరుగురు ఇరువురు ననువాని కిట ఇద్దఱను రూపాంతరము చెప్పఁబడినది. ఒకానొకచో ననుట క్వాచిత్కత్వ ద్యోతనార్థము.

సూ. ౯౯. విభక్తి పరంబగుచో మూఁడు నాలుగుల దీర్ఘంబునకు హ్రస్వంబు బహుళంబుగ నగు.

ఉ. ముగురు (శేషముక్తము)

వ్యా. శేష మనఁగా గ్వాగమమును నలుగురు మున్నగు నుదాహరణాంతరములు.

సూ. ౧౦౦. ప్రాప్తహ్రస్వంబులగు మూఁడేల మీఁది వర్ణంబులకు ద్విత్వంబు బహుళంబుగ నగు. ఉ (ఉత్ప్రేక్ష్యము.)

వ్యా. మూఁడను శబ్దముమీఁదను ఏ శబ్దముమీఁదను ద్విత్వమువచ్చునని యర్థము. ముగ్గురు, ఎవ్వరు. బాహుళకముచే 'నలుగురు'లో ద్విత్వము రాదు.

సూ. ౧౦౧. ఎనిమిదిని స్థానంబున కత్వంబగు ఉ. (ఉక్తము.)

వ్యా. ఎనిమిది ని స్థానమున గత్వమువచ్చుట ఎనమండ్రులో గానగు. 'ఎనుబండ్రులో' ఉపాత్వము.

సూ. ౧౦౨. పది యిత్వంబున కుత్వంబగు. ఉ. (ఉక్తము)

వ్యా. పది యిత్వంబునకు ఉత్వ మాదేశమగును. ఎప్పుడనుటకు విభక్తిపరంబగు నపుడను జవాబును సూ. ౯౯ నుండి యనువర్తింపఁజేసికొనవలెను. పదుగు రను నుదాహరణమును సూ. ౯౧ క్రిందఁ జూచుకొనునది.

సూ. ౧౦౩. కొన్నియెడల నవగాగము కానంబడియెడి.

ఉ. 'క. వినవే డగు పర్వము లవి, అనఁగా బ్రాణాభిషేక మాదిగఁ గల యు, చ్యనిమిడి పర్వములను నా, ల్వనుపమముగ ప్రత్యుపర్వ మమరున్ సభలన్' భార. ఆది. ౧ ఆ. 'సీ. ఆవిమసమ బలులగు శల్య, ర్జున వీరుల శౌర్య మహిమను శోభిల్లంగా, నరిమిని యగు పర్వంబిది, యునఁ బరఁగుం గర్ణపర్వ మతిపుణ్యంబై.' భార. ఆది. ౧ ఆ. 'చ. సహితముగ వేయి నిండుటయుఁ బార్థముఖుండు సమానంబునన్ ముదిగం, బొలవఁగ నిర్వికారమున నున్న శిరంబును గోయుచుండినన్.' సర్వ. ౩ ఆ. (ఇట్టి యెడల అవ యనియే యుండవచ్చును. అయినను గ్రంథములయందుఁ బాఠ మిట్లగపడుచున్నది.)

వ్యా. పూరణార్థమున నవగాగమము రావచ్చుననియు అగు అనునది ప్రయోగింపవచ్చుననియుం నీ భారతప్రయోగములు చెప్పుచున్నవి. అగు ననునది యతిప్రాసస్థానములం దుండకుండుటచే "అవ" యని మార్చ వీలున్నను ప్రాచీనగ్రంథము లందలి పాఠము మార్చుట న్యాయము గాదని యిట్లు గ్రహించియున్నాఁడు. ఇట్టి వానిని మార్చ సాహసించి కొందరు సుగ. బా. ౧౮ సూ. 'సంఖ్యయం బూరణార్థంబునం దవగాగమం బగు' నని నిత్యముగా విధించిరి.

సూ. ౧౦౪. మహాద్విశేషణ సంఖ్యావాచకంబులకుం గొన్నియెడల న మహాత్వార్థంబు చూపట్టెడి.

ఉ. 'వ. ఇందుఁ బోలేమ కాలకేయులను నసురు లఱువదివే లుండురు.' భార. అర. ౪ ఆ. 'సీ. జనవంద్యుఁ డగు ధర్మతనయుని బంతి నిత్యంబు పసిఁడి, పళ్లెరంబులఁ గుడుచు బ్రాహ్మణు లతి పుణ్యు లెనిమిది వేలు సమిద్ధమతులు, యతులు పదివేలు వారల కనుదినంబు, నన్నపా నంబు లందు సహాయ నగుదు.' భార. అర. ౫ ఆ. 'ఎ. కనక భూషణాలంకృతు లయిన పరిచారకులు నూఱువేలు.' భార. అర. ౫ ఆ. 'సీ. వారాకరంబులో వటపత్రశయనుని లో సజ్జనాథులు నూఱు పదులు.' కాశి. ౬ ఆ 'సీ. మూఁడదుపదములు సముద్యద్భుజాటోప

విజయ భాగధేయులు విరథితులు.' జై. ౫ ఆ. పేఁడి వెలుంగు లోలిఁ బది వేల సహస్రము లున్న భంగి సూర్యుఁడు వెలుంగు నట్టి బుధవత్సలుఁ డేఁగ నపూర్వకృతము [illegible]' భా. జ. ౪ ఆ. (కొన్నియెడల ననుటచే పది వేవురు, నూఱుగు వేఁబడ్రు (లేక) నూఁటు యేఁబండ్రు అని యిట్లు మహత్ ప్రయోగ స్థితరూపంబులుం గలవని యెఱుంగవలయును. కడపటి యుదాహరణములయందలి సంఖ్యావాచకములు తత్సమములు గాన వాని కట్టిరూపములు మూఁడర్బుదముల సంఖ్యలవారు, పదివేల సహస్రముల సంఖ్యలవారు అని యర్థము మన్నది.

వ్యా. 'అనుగులు ...[illegible] వేలు' 'బ్రాహ్మణులు...ఎనిమిది వేలు' 'యతులు... పది వేలు.' 'పరిచారకులు... నూఱు వేలు' 'అబ్జనాభులు నూఱు సైదుపదులు.' 'వీర భటులు మూఁడర్బుదములు'—వీనిలో విశేష్యములు మహద్వాచకములయ్యు వాని విశే షణములు [illegible] యున్నవి. వేఁబండ్రు నూఁట యేఁబండ్రు అని యిట్లు మహత్ప్రయోగ స్థితరూపంబులుం గలవు గాన పూర్వంబుల విశేషరూపము లుగఁ గొనుట యుక్తము.

సూ. ౧౧౪. షష్ఠీవిభక్తికాంతంబులగు చేయి సేయి లోనగు శబ్దం బుల యేకారమ్మునకు హ్రస్వంబును మీఁది యాల్గునకు ద్విత్వం బును ప్రథమైకవచనంబునందు వైకల్పికంబుగ నగు.

ఉ. చేయి, చెయి, చెయ్యి; సేయి, సెయి, సెయ్యి; మొ. ఇతర స్థలంబులయందు, ఉ. చేతులు చేతికి చేతితోఁ, చేతికై మొ.

వ్యా. ఇందలి హ్రస్వద్విత్వములను సన్నియోగశిష్టములుగ విధించుటచే రెండు కార్యములను యుగపత్ప్రవృత్తి సూచించుట గాఁబట్టి "చేయి" అను శబ్దముయొక్క సాధుత్వము సందిగ్ధముగ నుండును. కాఁబట్టి హ్రస్వము వైకల్పికమనియును, దాని భావాభావపక్షములందు ద్విత్వము వైకల్పికమనియును సమన్వయించుకొనవలయును. ఈ సమన్వయమున కొఁగ్గ [illegible] ద్విగుణంబగు వాల్గు పరంబగునపుడు అచ్ఛికంబగు దీర్ఘం బునకు హ్రస్వంబగు' ననుబా. సం. సూ. 13 చే హ్రస్వము వచ్చును గాన 'చేయి చెయి చెయ్యి' యను రూపత్రయమును సరసముగా సిద్ధించును.

సూ. ౧౦౬. ఊరు చోటు మేన్వాదులు ష్ఠుగ్విషయంబులు.

ఊరు లోనగువానికిఁ దృతీయయుం దత్త్వము సంప్రాప్తించుచుండుగాన 'ఔపవిభక్తిక సామాన్యమత్వం స్యాత్ సప్తమీ తృతీయార్థే' అను సూత్రమున కవి విషయములుగాక 'కేషాంచి దుదంతానాం సప్తమీ విభక్తేః పునో లుక్ స్యాత్' అను సూత్రమునకు విషయంబు లగుచున్నవని యెఱుంగ వలయును.

వ్యా. చింతామణిలో 'ఔపవిభక్తిక సామాన్యమత్వం స్యాత్ సప్తమీ తృతీయార్థే' యను సూత్రముచే గొడ్డటన్ గోరన్ ఇత్యాది తృతీయా సప్తమ్యర్థములుగల యన్నంతములను సామాన్యముగ సాధించి ఊరన్ చోటన్ ఇత్యాదులకుఁ దృతీయార్థస్ఫురణము లేక ఊరియందు చోటునందు మున్నగురీతిని సప్తమ్యర్థస్ఫురణమే సుప్రసిద్ధమై యుండుటచే 'కేషాంచి దుదంతానాం సప్తమీ విభక్తేః పునో లుక్ స్యాత్' అను విశేషసూత్రమునకు లక్ష్యములుగా సాధించి తృతీయార్థకత నప్పుడు వారించి యున్నాఁడు. చిన్నయసూరి యన్నంతముల నన్నింటిని 'ఔపవిభక్తికముల తృతీయా సప్తముల కత్వం బాదేశంబు బహుళంబుగా నగు' నను అచ్చ. సం. సూ. ౩ లో లక్ష్యములుగఁ జేసినాఁడు. ఊరన్ — ఇత్యాదులకుఁ దృతీయార్థకతను సూరి వారింపకయున్నందున దోషమని యెంచి ప్రౌఢవ్యాకరణకారుఁడు ఈ విషయమునఁ జింతామణి మార్గమే సమంజస మని బోధించుచున్నాఁడు. కాని సూరి సూత్రమందలి 'బహుళంబుగా' ననుట వలననే ఊర నిత్యాదులకుం దృతీయార్థకత లేమి యెఱుకగాఁగల నానాప్రకారములకును ప్రమాణము గలదని ఎంచఁదగును.

సూ. ౧౦౭. సద్రుతం బంతశబ్దంబు తన తమ పూర్వకంబు స్వాయత్తార్థకంబగు.

ఉ. తనయంత, తనంత; తమయంత, తమంత; 'చ. వనిత దనంతఁ దా వలచివచ్చినఁ జుల్కనగాదె యేరికిన్.' స్వా. ౩ ఆ. ము.

వ్యా. తన తమ శబ్దముల నంటివచ్చు నంతశబ్దము సప్రత్యయకం బైనప్పుడు తనంతటతానే తమ తట తామే యను నర్థమువచ్చును. సప్రత్యయముగా నున్న పరిమాణాదులం దన లేక తమపాటి యను నర్థముగల్గును.

సూ. ౧౦౮. షష్ఠ్యంత తదేత ద్యుష్మదస్మదాత్మ శబ్దపూర్వకంబులగు ప్రథమాంత తదాది శబ్దంబు లవధారణార్థకాంతంబులు తెఱుఁగు స్వయమర్థకంబు లగు.

ఉ. వానికి వాఁడే, దీనికి దీఁడే, నీకు నీవ, నాకు నేనె; తనకుఁ దానె, వారికి వారె. ము. తెఱుఁగుగ ననుటచే తను దాన, తారు దారె ఇత్యాదులు ప్రయోగములు. "తే. పొరలఁ ద్రొక్కి ఘనసార తరువులఁ దనుదాన తోరగిన సమ్మోహ పరాగ రజము." సా. ౨. ఆ. 'తను దా నాపూర్ణ ప్రభల వెలుఁగు.' హరి. ౧ ఆ. ము.

వ్యా. ప్రథమాంత తదాదిశబ్దంబు లన్నిచోట్ల ఆదిశబ్దముచే నేత ద్యుష్మదస్మదాత్మశబ్దముల గ్రహింపఁబడును. ప్రథమాంతావధారణార్థకాంత తదాది శబ్దములు షష్ఠ్యంత తదాది శబ్దపూర్వకములైనపుడు తెఱుఁగుగ స్వయమర్థ మిచ్చును. అట్లు కాకయు నయ్యర్థమిచ్చు 'తను దాన తారు తారె' ఇత్యాదిరూపంబులుం గొండొక కలవు.

సూ. ౧౦౯. కొన్నిచోట్ల షష్ఠ్యంత తదాది శబ్దపూర్వకంబులు గాకయు నవి స్వయమర్థకంబు లగు.

ఉ. వాఁడే వచ్చెను—వాఁడు తనంత వచ్చెననుట—ఇత్యాదు లెఱుంగునది.

వ్యా. అవి యనఁగా ప్రథమావధారణార్థకాంతంబులగు తదాదిశబ్దములు, షష్ఠ్యంత తదాదిశబ్దములు లేకుండఁగనే 'తనంత' నను నర్థమిచ్చుననుట కుదాహరణము వాఁడే వచ్చెను. ము.

సూ. ౧౧౦. షష్ఠ్యంత తదేత ద్యుష్మదస్మదాత్మ శబ్దపూర్వకం బంతట శబ్దంబు పృథగర్థకం బగు.

ఉ. వానియంతట వాఁడున్నాఁడు. ము.

వ్యా. ఇటఁ బృథగర్థకత్వమేకాక స్వయమర్థకత్వముగూడ గనఁబడుచున్నది. 'ఇతర సాపేక్షత్వాభావ విశిష్టమునగునున్నాఁ' డనుట.

సూ. ౧౧౧. ఆదరార్థంబునం ద్విరుక్తి యగు.

ఉ. కృష్ణకృష్ణ, హరిహరి మొ.

వ్యా. ఏయే యర్థములందు శబ్దములు ద్విరుక్తములగునో నాలుగుసూత్రములచేఁ దెలుపువాఁడై ఇందు ఆదరార్థంబునందు శబ్దములకు ద్విరుక్తి గల్గునని చెప్పుచున్నాఁడు. కృష్ణ కృష్ణ హరిహరి యనుటచే కృష్ణహరులయందలి యాదరాతిశయము గ్రాహ్యమనుట.

సూ. ౧౧౨. అత్యంతార్థంబునందు నగు.

ఉ. ఔరౌర, కటకటా, మొ. కనికని, వినివిని మొ. 'తద్ఘోషముల్ వినివిని, కళా. ౭ ఆ. మొ.

వ్యా. ద్విరుక్తియనుట పూర్వసూత్రమునుండి యనువర్తించును—అత్యంతార్థంబునందును మిక్కిలి యను నర్థమందును ద్విరుక్తి వచ్చుననుట. ఔరౌర కటకటా యనుటలచే నాశ్చర్యసంతాపముల యత్యుత్కటత్వము గ్రాహ్యము. కనికని వినివిని యన్నప్పుడును మిక్కిలి కని మిక్కిలి విని యని యర్థము.

సూ. ౧౧౩. కొన్నియెడలం ద్వరితానాదరార్థంబుల రెంటను నగు

ఉ. లే లెమ్ము, పో పొమ్ము. మొ.

త్వరితార్థమనం ద్వరపెట్టు నర్థము. అనాదరార్థమనఁగా ననాదరించు నర్థము. లే లెమ్ము—ఇట ద్విరుక్తి త్వరితార్థకము. పో పొమ్ము—ఇట ద్విరుక్తి త్వరితార్థకమేని అనాదరార్థకమేని కావచ్చును.

సూ. ౧౧౪. కొన్నిశబ్దంబు లర్థవిశేషంబున ద్విరుక్తంబులగుచు యుదంతంబులు నగు.

ఉ. ఒండొండ, తరతరము. (ఇట నర్థవిశేషము క్రమముగా ననుట.

వ్యా. కొన్నిశబ్దములు ద్విరుక్తము లగుటయేకాక యుదంతములుగూడ నగును. అప్పుడు వానికి అద్విరుక్తములైయున్నప్పటి సామాన్యార్థమును గాక విశేషార్థము

వచ్చును. [illegible] యనియును నన్వయమనియును నర్థములు. తర శబ్దమునకు [illegible] లక్ష్యములు. ద్విరుక్తమంతై యదం తము [illegible] గల్గుచున్నది.

సూ. ౧౧౧. [illegible] వ్యతిరేకవ్యంజక [illegible].

ఉ. [illegible] బోసి [illegible] గుట్టి సనికిం [illegible] మొ.

[illegible] 'అర్థాముకా' దను వ్యతిరేక [illegible].

సూ. ౧౧౨. [illegible] గళలగు నన్వయంబులకును గడపల [illegible] పాదపూరణంబులయందును శబ్దంబు [illegible] గళలగు ననుదంతశబ్దంబులమీఁద [illegible] మఱియు నది శేష [illegible] గమాంత బహువచ నంబుమీఁదను [illegible] జూప ట్టెడు.

[illegible] గ్రహించునది.

ఉ. (౧) [illegible] అన్నయుం [illegible] చిన్నయును [illegible] మహా [illegible] (౨) [illegible]

'చ. [illegible] ని న్నని సిందు వింటి [illegible] భా. [illegible]

న, [illegible].'

భార. విరా. ౧ ఆ. 'క. తనపూర్వ తపస్స్థానం, బని యమునాగ్రమున
బదరినంతయుఁ జూడక్, మనమునఁ దలపోసి యుపేంద్రుఁడును నర్తో
రాత్రమునఁ గడుం గుతుకమునక్. వ. అచ్చోటి వసియించుం బని.'
హరి. ఉ. ౫ ఆ. 'క. ధీర మతు లిట్లు చేసిన, వా గర్వగుణ గలగ.'
భార. ఆది. ౭ ఆ. 'ఎంతయుం దనరుఁ బలుకు మునుపుగుడు.' భార.
ఆది. ౧ ఆ. 'అనుటయుఁ బిన్న నవ్వునగి.' భార. ద్రోణ. ౩ ఆ.
'మెఱుఁగల విలాస విభ్రమ లక్ష్మిత్, బెరుకుటయును ననిపి యుఱక్కుట,
నెక్కొన.' స్వా. ౪ ఆ. మొ. అవ్యయములకు:—సీ. అమృతాశనంబు
సేయకయును దేవ నాకజరామరత్వంబు నందుటయును.' భార. ఆది.
౬ ఆ. 'క. పంక్తికంధరు నెట్టుం, జుసంగఁ జాలక దోషము, వెంపునఁ
గారాగృహమునఁ బెట్టఁగఁ బంచెక్.' నిర్వ. ౭ ఆ. 'క. ఎట్టు వడి
మూర్ఛ వోయిం, బోటరి ప్రత్యుందు వలెస్.' ఉ. హరి. ౪ ఆ. మొ.
(౩) పాదపూరణమునందు నామపదములకు—'అందుఁగుఱుట వినశూలి.'
భార. ఆది. ౫ ఆ. 'రేయిపగలు నిద్రయు నెవ్వడేనిఁగాక.' భార. ఆది.
౧ ఆ. 'ఇ వ్వీరుల కగు నభీష్ట మిదియును మొదలుగాక.' భార. ఆది.
౭ ఆ. 'భాసిలుఁ దత్పురి కోట మిక్కిలిక్ మహిమను.' నిళా. ౧ ఆ.
'ఎ, గీ. మున్ను మచ్చిచ్చును విరాళి గొన్నచోటు' స్వా. ౬ ఆ.
'విపంచి నిన్న మొదలుక్ నీవంటమించేసి.' స్వా. ౩ ఆ. 'ఇ మ్మహీ గ
హర్మ్యమునం జరింతు మెపుడుక్.' స్వా. ౬ ఆ. ఇట్లు అంతయును,
పెద్దయుం, తద్దయుం. మొ. అవ్యయములకు—'ఆధారము లేదను.' (లేకను=
లేకయును) భార. ఆది. ౬ ఆ. 'గోఱుడకం గిగిచి.' (గోఱుడకగను =గోఱు
డకయును) భార. ఆది. ౪ ఆ. 'ఎ. గీ. [illegible]
తోడ్కొనియుఁ దెచ్చె' భార. ఆది. ౩ ఆ. 'సీ. కమలాప్తుఁ డుద
యుంపకయుం మున్న బుట్టుకున మునుఁగు సంగమతీర్థమునకు నేఁగి.'
పాండు. ౫ ఆ. 'క. ఏ నొకటి విన్నవించెద, దానవులమదన విష్ణు
తపమున నుండిం, బూని కనిపింపఁగల పని.' ఉ. హరి. ౫ ఆ. మొ.
తలఁచుగ ననుటచే, ను శబ్దము కొన్నిటి కొకప్పుడు వచ్చును, ఒకప్పుడు
రాదని యర్థము గ్రహింపవలెను. దీని కుదాహరణములు పాదపూరణము

సంపతిని. [illegible] ద్విగుడల [illegible]వర్ణపూర్వకము గా [illegible], [illegible]పూర్వకమయ్యును గాకయుం వచ్చునని [illegible]. [illegible]పూర్వకము గానే వచ్చుటకు—[illegible] పూర్వకమయ్యును గాకయుం వచ్చుటకు—[illegible]. 'సీ. [illegible] సహాదేవుఁ డధ్యక్ష విద్య [illegible].' భార. సభా. ౨ ఆ. 'ఎ, గీ. [illegible], విలసనము లంగ [illegible].' [illegible] ఆ. '[illegible] యుగుఁ [illegible] చేఁ గలుగు [illegible].' [illegible] 3 ఆ. '[illegible] ప్రియమున, [illegible] ముచున రా.' భోజ. ౪ ఆ. 'తే. [illegible].' [illegible] బాల. [illegible]. 'సీ. [illegible] వంభోనిధిఁ గదిసి [illegible].' భార. [illegible] ఆ. '[illegible] గొప్పం జేవగా నుండు నే.' ([illegible]) [illegible] 3 ఆ. '[illegible] జేరలేఁడు' (పురాతిక= పురాతనము.) [illegible] ఆ. '[illegible] మిట్టిపని గలదు.' (ఇట్టిదిక= ఇట్టిదియును) [illegible] ఆ. '[illegible].' (ఏమిని=ఏమియును) [illegible] ఆ. '[illegible] ప్రియమిచ్చి.' [illegible] ఆ. '[illegible] ప్రియగా నొక [illegible], [illegible] ప్రవర్తనయు.' గళ. ౨ ఆ. '[illegible] మునందు లేదు.' భార. [illegible] ౪ ఆ. '[illegible] నభిమతి [illegible].' భార. [illegible] ౨ ఆ. '[illegible] గుబ్బలు [illegible].' (మొదటి [illegible].' ప్రభా. [illegible] ఆ. '[illegible] నిపులఁ [illegible] దమని.' ([illegible]) [illegible] 3 ఆ. [illegible].

[illegible] నామములకును సర్వనామములకును గొలగు నవ్యయములకును కడపల నువర్ణమును బహుళముగ [illegible] సూత్రము చే విధించుచున్నాఁడు. ఏ యర్థములం దనఁగా— [illegible] సముచ్చయార్థమందును [illegible] [illegible]మునందును, ఏ యర్థము లేక పాదపూర

ణముకై యుం. 'మున్ను మచ్చిచ్చును' అనుచోట ను శబ్దమునకు అపశబ్దశంక యగపడుచున్నది. కావునం దాని పాదపూరణార్థ మువర్ణయుతముల నడిమినుండి యెడలించి అర్థవిశేషార్థ మువర్ణయుతములలోఁ జేర్చుట మేలు. శేషషష్ఠియందు ఱుక్కు లోపించినపుడు లాగమాంత బహువచనంబుమీఁద సముచ్చయార్థమున నువర్ణము చూపట్టెడు ననుటకు ఉదా. 'రెండు కడల సంభోనిధిఁ గదిసియుండు.' 'లాగమాంతమనుట మీమాది పర్యుదాసార్థ' మనుచున్నాఁడు మీమాఘటిత షష్ఠీసమాసములలో గా నువర్ణప్రాప్తి లేదని యర్థము.

ఇది బాలబోధసుధాపరనామ కుమారదేవపండితీయ మను

ప్రౌఢవ్యాకరణ వివరణమునందు

శబ్దపరిచ్ఛేదము.

కారకపరిచ్ఛేదము

సూ. ౧. కారకంబు లనం గర్త్రాదులు.

అవి యెవ్వి యన — కర్తృకారకము, కర్మకారకము, కరణకారకము, సంప్రదానకారకము, అపాదానకారకము, అధికరణకారకము. క్రియాన్వయమును [illegible]నది, అనఁగాఁ గ్రియాన్వయము కలదియని కారకశబ్దార్థము.

వ్యా. కారకశబ్దమును [illegible] 'క్రియాన్వయమును గలిగించునది,' అనియు 'క్రియాన్వయము [illegible]' అనియు [illegible] కారకముల వానిం టిని 'కర్తృకారక' [illegible] క్రియ[illegible]. ధాత్వర్థవ్యాపారా శ్రయంబు కర్త. [illegible] అపాయ[illegible]ద్దేశ్యంబు సంప్ర దానంబు [illegible] వ్యాపకంబులని త్రివిధంబులగు [illegible].

సూ. ౨. ఉక్తేతరంబునందు ద్వితీయకు గూర్చి యను నది యుక్తంబగు.

[illegible] మును గూర్చి [illegible], క్రమమున మీరర్చ [illegible].' [illegible] సముచ్చయ ప్రమాణము కూర్చి [illegible] [illegible]ము.

వ్యా. [illegible] 'గూర్చి' అను, [illegible] ద్వితీయాంత కర్మ ప్రవచ నీయ [illegible]. కాని దానికిఁ బూర్వము [illegible]. '[illegible]...గురించి' (శల్యపర్వము) ఇత్యాది భారత ప్రయోగములలో గురించి యనునది [illegible] ప్రత్యయముగా నగపడు చున్నది. [illegible] ప్రారంభింపఁబడినది. 'అడ విని...గురించి' (శల్యపర్వము) అను భారత [illegible] దాహరణమందును 'పటిగురించి పల్కు' 'కర్మమును గురించి [illegible]' ఇత్యాది పాండురంగమాహాత్మ్యాదులలోని ప్రయోగములందును గురించి యను ప్రత్యయాంతర మగపడుచున్నది. ఇవి కూర్చి

గుఱించు ధాతువుల క్త్వాంతరూపము లనుట స్పష్టమేకాన వీనిం బృథక్పదములుగ భావించి కాంబోలును సూరి ప్రత్యయములలో వీనిని స్మరింపలేదు.

సూ. 3. అయ్యది వ్యవహితంబు నగు.

ఉ. 'సీ. అబ్జాసనుఁడు తన్ను నర్థితో గుఱించి యాచించుటకుఁ
సృజించె సురల.' హరి. పూ. ౧ ఆ.

వ్యా. గుఱించి, ద్వితీయాంతమున కనుప్రయుక్తమగునని పూర్వసూత్రము. దానికి ముందటి ద్వితీయాంతముతో వ్యవధానంబును ప్రయోగములం గానవగు నని ఈ సూత్రము. ఉదాహృతమున తన్నను ద్వితీయాంతమునకును 'గుఱించి' కిని 'నర్థితో' యను పదమువలన వ్యవధానము నరసికొనవలెను.

సూ. ౪. కొన్నియెడలం జేత విభక్త్యర్థక వర్ణకంబులకును వానవర్ణకంబునకును దఱచుగఁ జేసి యనుప్రయుక్తం బగు.

ఉ. 'వికవిప్రసంబోధనఁ జేసి.' భార. ఆది. ౧ ఆ. 'అభీష్ట వరంబు లిచ్చుటం జేసి.' భార. అర. ౨ ఆ. 'అసహ్య నిదాఘ ధూమనిర్గమనవాంతిఁ జేసి.' ఆది. ౧ ఆ. 'బహు వేదఘోషములఁ జేసి.' భాగ. అగ. ౧ ఆ. 'సంప్రయోగమునఁ జేసి' 'దీవను జేసి' భార. సభా. ౧ ఆ. 'తే. ఇందఱును నిన్నిభంగుల నిడుమఁ బడుట, వలసె ధర్మతనూభవువలనఁ జేసి.' భార. విరా. ౨ ఆ. తఱచుగ ననుటచే నొకానొకచో నేకవచనంబున నుకారంబుమీఁది ద్వితీయయుఁ దృతీయావిభక్త్యర్థక మగునని తెలియవలయు. ఈ యర్థమునకు 'ఇతరత్ర చ ద్వితీయా.' అను సూత్రనియమశూన్యవిధియుం నవకాశమిచ్చుచున్నది. ఉ. 'ఎ, గీ. తంత్రిపనుపుఁ జేసి ముదిమిఁగొని జవ్వనంబిచ్చెఁ, బూరుఁ డను సుతుండు భూరియశుఁడు.' ఆది. 3 ఆ. 'సీ. వలిఁబెట్టి గాఢబులు పరాశరుఁ బట్టి దాశకన్యాకేళి తప్పుఁ జేసి' స్వా. ౨ ఆ. మొ. ఇట్లనుటచే 'ఇద్విధము నాననముల్ గలవార.' (నిర్వ. ౪ ఆ) అను నిట్టి ప్రయోగములును నిర్దుష్టము లగుచున్నవి.

వ్యా. చేతవిభక్త్యర్థక వర్తకంబులంగా 'జడంబు తృతీయాసప్తములకు ద్వితీయా బహుళంబుగా నగు' ననుబాల. వ్యా. సూ. ౨౨ చే తృతీయార్థమున వచ్చు ద్వితీయ- దీనికిని-పంచమి ప్రత్యయమగు వలనకును చేసి యను ప్రయుక్తమగును.

సూ ౫. అయ్యది యొక్కచోట బహుచోట్లకు నొక్కటియు చాలెడి.

ఉ. 'సీ. పలరాజు సచివుల పడుపున బెడంగగు కర్కశస్తనములం
గరము వాడి, మాడ్కుల వగిరాగ సురుచిరాధరముల మదవిలాసా
లస మందగతుల, వక్రాలకంబుల వలంచవిటుందుల దర్పగర్వద భాషిత
ములం జేసి.' భార. అను. ౮ ఆ. (ఇటం జేతవిభక్త్యర్థక లవర్తకము పై
నెల్లెడల నుండవలసిన చేసి యొక్కచోటనె యున్నది.)

వ్యా. స్తనములం జేసి......మాడ్కులం జేసి......సురుచిరాధరములం జేసి... గతులం జేసి......అలకంబులం జేసి......బిందులం జేసి......భాషితములం జేసి — ఇట్టేడు తావులను పూర్వసూత్రము ప్రకారము ఉండవలసిన చేసి 'భాషితములం జేసి' యను నొక్కచోట మాత్రమే యుండియు నర్థభంగము గల్గమికి 'చాలెడి' ననుచున్నాడు.

సూ ౬. ఒకానొకచోటం దోడకుం బ్రత్యయప్రయోగంబునుం జూపట్టెడి.

ఉ. 'తే. స్తంభగతరత్న పుత్రిక తనదుబోటి, యని విలోకించి
తోడ మాటాడకునికి, నలుగడలు చూచి తెలిసి యచ్చెలులు పకపక,
వెడల నుంకింపఁ జేవచ్చి యొడిసిపట్టె.' (తోడక = తనతోడ)
రామా. ౪ ఆ.

వ్యా. తృతీయా ప్రత్యయమగు 'తోడ' ప్రాతిపదికమునకుం గూర్పంబడక తనంత వేఱుగా ప్రయుక్తము చూపట్టుచున్నదనుచున్నాడు. ఇచ్చటితోడ తృతీయా ప్రత్యయము కాదనియు 'వెంటను' యను నర్థము గల పదమనియుం దలంపరాదా ?

సూ. ౭. కొన్నియెడల నుశబ్దప్రయోగమునం దోడకు లోపంబును వ్యవహితత్వంబును బహుత్వంబునం గానంబడియెడి.

ఉ. 'ఎ, గీ. అతనికిఁ బరలోక, విధుల శాస్త్రదృష్టి వెలయఁజేసె, ఆపగా తనూజుఁ డఖిల బాంధవులయు, బ్రాహ్మణులయుఁ దోడ భాను నిభుఁడు.' భార. ఆది. ౮ ఆ. 'క. నెమ్మిని ధర్మజు నలువురు, దమ్ములఁ దమ వస్త్రములయుఁ దమశస్త్ర వరూ, థమ్ములతోడను సకల హితమ్ముగఁ బాయంగ వలయు దాస్యమువలనన్.' భార. సభా. ౨ ఆ. మొ.

వ్యా. 'అఖిల బాంధవులయు' 'తమ వస్త్రములయుఁ' నన్నయెడలం దోడను లోపంబును, బ్రాహ్మణులయుఁ దోడనన్నచో యుంవర్ణ వ్యవధానముం గలదు. ఈ లోప వ్యవధానములు బహువచనముననే గల్గుననుట విశేషము. 'ను' శబ్ద విరహితముగను నిట్టి ప్రయోగము ఉన్నది. ఉదా 'అధికుల సేనల తోడ స్సైన్యఁ గోరఁగా దధిపా.' భార. ఉద్యో. ౨ ఆ.

సూ. ౮. ఒకానొకచోఁ దోడకుఁ దోడుత యని రూపాంతరంబును గలదు. అయినను దానికివలె దీని కితర కార్యంబు గలుగదు.

ఉ. 'చ. పగతుర చేతఁ జిక్కఁబడక ప్రాణముతోడుత నున్నవాఁడవే.' భాగ. ౧౦ స్కం. పూ. మొ.

వ్యా. ఒకానొకచో ననుట క్వాచిత్కత్వ ద్యోతనార్థము. ఇతరకార్యం బనగా లోపవ్యవహితత్వాది.

సూ. ౯. చతుర్థికిం బోలె వర్ణకంబు నగు.

ఉ. 'క. అనఘుల శాస్త్రవిధిజ్ఞుల, ననురక్తులఁ బితృ పితామహ క్రమమున వచ్చిన విప్రుల మంత్రులఁగా, నొనరించితె కార్యసంప్ర యోగము పొంటెన్.' భార. సభా. ౧ ఆ. పక్షమునఁ గార్యసంప్రయోగముకొఱకు. మొ.

వ్యా. ఈ ప్రత్యయము బాలవ్యాకరణమునం జెప్పఁబడదిని. సూత్రస్థ ను శబ్దము కొఱకిత్యాది సముచ్చయకరణార్థకము.

సూ. ౧౦. ఉండి పదంబు పరంబగుచో వలన కంను వర్ణకమట్లు నవర్ణకంబు నగు.

ఉ. 'క. సనత్కుమారుఁడు మహాత్మం, జనుదెంచె బ్రహ్మలోకం

బునసుండి.' భార. ఆది. 3 ఆ. మొ.

వ్యా. సూ. 'ఉండి శబ్దము పరంబగునపుడు పంచమికి ద్వితీయా సప్తములు ప్రాయికముగానగు' (కా. ౧౮. సూ. ౧౧) అని సామాన్యముగా సూత్రించినను నా వర్ణకమునకు ఉదాహరణము చూపకుండుటచే సవర్ణకోదాహరణములు అసాధువులని భ్రమింపఁదగదు అనుటయే ఈ సూత్ర ప్రయోజనము.

సూ. ౧౧. పంచమ్యాదేశంబగు ద్వితీయా సప్తములమీఁది యుండికి లోపంబు బహుళంబుగా నగు.

ఉ. ద్వితీయమీఁది యుండికి—'క. విచ్చేయు మవిలిగర్భముఁ, జెచ్చెర వెలువడుచు మహాత్మ.' భాగ. ౧ స్కం. మొ. సప్తమిమీఁది యుండికి—'ఆ. రక్తంబు, వదనగహ్వరమున వెలువడి.' భాగ. ౧౦ స్కం. పూ. 'గీ. కంఠంబున జాలు సురుచిర ప్రతతి భాతి మెడహారములవెలిని ప్రవేశించు దాఁక.' కుండు ౫ ఆ. 'నూతిలో వెలువడఁ గోమలిం దిగిచె.' భార. ఆది. 3 ఆ. 'క. సలుఁద దొట్ల యాక్రమించిన, కని కరిఁకిటగ విసంబు గ్రుక్కుచు నోడలక్, వెలువడి.' భార. అర. 3 ఆ. 'క. వచ్చిన సంభ్రమంబున నశేకులు బ్రద్దల వారలెక్కడక్, వచ్చిరియు మంచి రా కొలువు సరి.' కళా. ౫ ఆ. మొ (గర్భముక్ = గర్భమునుండి, ఎక్కడక్ = ఎక్కడనుండి. ఇట్టింతట సామాన్యంబులు.) బహుళగ్రహణముచే సందు మీఁది యుండికి లోపంబు గలుగదని యూహ్యంబగునది. ఈ సూత్రము నిట్లు చెప్పుటను సంస్కృతతర సప్తమ్యర్థక ప్రత్యయంబుల మీఁది యుండికి లోపంబు వచ్చుట ప్రయోజనంబు.

వ్యా. పంచమీ ప్రత్యయమగు పలన కాదేశముగ ద్వితీయా సప్తములు వచ్చుననియు నట్లు వచ్చునపుడు దానికంటె పరంబైన యుండికి లోపము వచ్చుననియు సూత్రించుచున్నాఁడు. ప్రదేశవాచకమగు పలన శబ్దము మెండుగగలదు. దానికి ద్వితీయార్థకము ఆదేశము గదను స్థానివద్భావముచే దిగర్థము నే చెప్పఁగలవు. అప్పుడు

ఉండి యనునది బుద్ధిస్థమైయే యుండును గాన నద్దానికి లోపము విధింప నవసరమే లేదు. ఎల్లి+ఉండి వచ్చెదను. ఎల్లి=రేపు. 'లగ్నంబెల్లి' భాగ. ౧౦ స్కం.

సూ. ౧౨. కొన్నియెడల హేతువునం దన్నంత క్రియామీఁదను బట్టి వర్ణకంబు విభాషనగు.

ఉ. 'తే. బ్రహ్మపుట్టించు మనుచు నారాయణుండు, హరుఁడు హరియించు భువనంబు లవసరమున, నెట్టు సమకూరు సిరికి నీ ప్రభావ, మీవు గలుగంగఁ బట్టిగా కిందువదన.' కాశీ. ౩ ఆ. పక్షంబునఁ గలుగుటంబట్టి. మొ.

వ్యా. బాల. కార. సూ. ౧౪ చే హేతువులగు గుణక్రియలకుఁ బట్టి వర్ణకము విహితమైయుండెను. క్రియలని సామాన్యముగఁ జెప్పినను ఉదాహరణములలో 'వచ్చుటంబట్టి' యని భావార్థకటాన్వితమును మాత్రమే ఇచ్చియుండుటను, అన్నంత క్రియలమీఁదఁగూడ హేత్వర్థమునం 'బట్టి' కానగుచున్నందువను ప్రౌఢకారుఁ డిట్లు సూత్రింపవలసివచ్చెను.

సూ. ౧౩. షష్ఠీ స్థానికంబగు కు వర్ణకం బొక్కొక్కచో ద్వితీయాది విభక్తులకుమాఱుగాఁ దత్తదర్థంబులం జూపట్టెడి.

ఉ. ద్వితీయకు—వేఁటకుఁబోయిరి, పొలమున కేఁగెను. పక్షంబున 'వేఁటఁబోయిరి.' భార. అర. ౬ ఆ. 'అవిభుండు పొలమేఁగెను.' వి. పు. ౭ ఆ. మొ. ఇట నొకానొకచోఁ గొఱకు కయి వర్ణకంబులు నయ్యెడి ఉ. 'చ. అతఁ డొకనాఁడు వేఁటకొఱకై తను నేలినవారు వేడ్కతోఁ, బొంతముగఁ బైన మాటఁగని.' భల్ల. ౭ ఆ. 'అడవికి వేఁటకై యరిగి,' పాండు. ౫ ఆ. 'చ. చిరముగ బ్రహ్మకుం దపము చేసి.' భార. ఆది. ౨ ఆ. పక్షంబున బ్రహ్మనుగూర్చి తపము చేసి మొ. తృతీయకు—'క. లోకోత్తర చరితుం డగు, నాకాచ్యుతనూజ నీకు నారాధ్యను.' భార. ఆది. ౩ ఆ. 'అసురులకును బూజనీయులు.' హరి. పూ. ౨ ఆ. మొ. పక్షమున నీచే నారాధ్యను మొ. 'చ. అరిమునిశ్రే... నీకు

విను మాకు ముఖ్యముగా మూర్ఖునంగ నోపగు నదు లెవ్వరుకా హరి కథలు మూర్ఖు మనయ్య.' భా. ౧౦. ౪ ఆ. 'అంగపతి కెదిరించుట.' కళా. ౧ ఆ. ము. పక్షమున సీతో మూర్ఖున నోపరు, వారితో మూర్ఖునునయ్య, అంగపతితో నెదిరించుట, (ఇట అర్థభేదము విశేషము.) పంచమి — 'కు. విలువిద్య నొరులు సీకగ్గలముగ లేరుండు.' భా. ఆ. ౨ ఆ. పక్షమున నీకంటె నగ్గలముగ. (అగ్గలము- ఇది అనర్థకార్థక గబ్బాబని యుండగవలయు.) షష్ఠి — 'శ్రీమతి సీకనురక్త.' భా. ఆ. ౭ ఆ. పక్షమున సీయందనురక్త. 'శా. ఈ పాండిత్యము సీకు దక్కె నటంచు నుండెదు గంటివే' స్వా. ౧ ఆ. పక్షమున సీయందు దక్కె. 'ఆ. ఆహా విషంబు చేత ననయుంబు దగ్గుండు, ప్రీతి సింగి నాకు ననఘా ప్రాప్తి' భా. ఆర. ౧ ఆ. ము. పక్షమున నా విషయమున ప్రీతి. పక్షాంతర ఉదాహరణంబులు పూర్వవ్యాకరణంబులం జూచునది.

వ్యా. 'సంబోధనాది విభక్త్యర్థమునకెల్ల విభక్తియు నగు' నని బాల. కార. సూ. ౧౨. అందే పదకొండు సూత్రముల క్రింద నీ సూత్రంపు టుదాహరణములు గలవు. ఇతర విభక్త్యర్థమునం గువర్ణకంబు వచ్చు నెడలు నందుఁ జూపఁబడియున్నవి. విషయ ప్రత్యేకము లేక యితర ప్రత్యయార్థములందు వచ్చునప్పటికిని, అటు వచ్చుట 'కు' వర్ణమున కే తెలుఁగుఁ ప్రయోగములం గానవచ్చుచుండుటచేఁ గాఁబోలు దానికి ప్రత్యేక సూత్రము నుండఁదగునని వైయాకరణులు తలంచి సూత్రించుచున్నారు. సంస్కృతభాషయందుఁ షష్ఠీవిభక్తి నానార్థము లున్నవి ఇందునుగూడ వచ్చునని తలంచిరి కాఁబోలు 'బాలవ్యాకరణ' కర్త నిరుపురును కువర్ణకమును నిరుపపదముగాఁ గాక షష్ఠ్యాదేశమని విశేషించినారు. చతుర్థ్యర్థమునం గువర్ణకము వచ్చు టుదాహరణంబులు — 'రాముఁడు గర్విని ప్పును; పురుషార్థంబునకు యత్నింపవలయుఁ' నని. బాల. కార. ౯ సూత్రవ్యాఖ్య. పక్షంబున రామునితో ఆకు పురుషార్థంబుకో ఆకు.

సూ. ౧౪. నిష్ప్రయోజనంబగు కాలవాచకంబుల యందును నామంబులకుఁ గువర్ణకంబగు.

ఉ. వీప్సయందు—'మ్రాని మ్రానికి నరిగి యరిగి యడుగు.' భార. ఆం. ౨ ఆ. 'ఇండ్లిండ్లకు.' కళా. ౩ ఆ. మొ. కాలపరిమితి యందు—'క. కొండొకసేపునకుఁ దెలిసి,' హరి. ఉ. ౧ ఆ. 'క. నేఁట నవర్షావధికిఁ, బెట్టెంగల యప్పనములు పెట్టియు.' వి. పు. ౭ ఆ. 'ఎ. గీ. అలిగి పార్థుని శిర మాఱునెలల కుర్విఁ ద్రెళ్ళ కసియించి దేవి యదృశ్య మయ్యె.' జై. ౮ ఆ. మొ.

వ్యా. బాలలోని 'ఆమ్రేడితంబు పరంబగునపుడు విభక్తిలోపంబు బహుళంబుగా నగు' నను సూత్రముచే మ్రానికి మ్రానికి అని యున్నప్పుడు విభక్తిలోపము రాఁగా మ్రాని మానికి అనురూపము సిద్ధించుచునేయున్నది. కావున నీసూత్రము పిష్టపేషణము. ఆమ్రేడితము వీప్సాదులందు సంభవించుచునే యుండునుగదా. కాల పరిమితియందలి కాగమమునకును బాల. యందలి బాహుళకముచే గ్రహణము గల్గును. ఐనను స్పష్టార్థ మీసూత్రమని యెంచఁదగును.

సూ. ౧౫. ధాతుజవిశేషణ భావార్థక పూర్వవ్యవహితావ్యవహిత కర్తృపద ప్రథమకుఁ డుఅచుగ యొక్క షష్ఠియగు.

ఉ. (౧ లో ౧) ధాతుజ విశేషణపూర్వ వ్యవహిత కర్తృపద ప్రథమకు—'బాహుకు రథంబు గడపు నేర్పున కచ్చెరు వడి.' భార. ఆర. ౨ ఆ. 'తన మునుపడ్డ బన్నములు.' ఉద్యో. ౩ ఆ. 'చ. కని తన మున్ను గన్నటులు గామికి విస్మయవారిరాశిలోఁ, మునుఁగుచు.' హరి. ఉ. ౯ ఆ. 'నా యొనర్పం బూనిన కళాపూర్ణోదయంబు.' కళా. ౧ ఆ. (౧ లో ౨) ధాతుజ విశేషణ పూర్వావ్యవహిత కర్తృపద ప్రథమకు—'అన్నలభూపాలకు పోయిన వలను.' భార. ఆర. ౨ ఆ. 'వ. వాని కన్నిన వృషభ గోమయ భక్షణంబు చేసి.' భార. ఆది. ౧ ఆ. 'తే. ఎఱుక గలఁడేని మఱి శక్తుఁడేని నన్య, లన్యులకు హింసగావించు నపుడు దానిఁ, బూని వారింప కున్న నప్పురుషుఁ డేఁగు, హింస చేసిన వారల యేగు గతికి.' భార. ఆది. ౭ ఆ. 'వ. అపార పారావార పర్యంత మహీమండలంబు నందు నాకాఁడనిరాజు లెవ్వరును లేరు.' భార. ఆర. ౨ ఆ. 'తే. ఆ జర

త్కారుఁ గని చెప్పు మయ్య వాని, నెఱుఁగుదేని మాం పడియెడు నీ యువస్థ.' 'క. నీ పేరును వేడిన నన్నుం జెప్పఁగ నోపదు.' భార. ఆది. ౨ ఆ. 'సీ. హంసచేఁ దన విని నంత నంతఁ దెను రూప విభవాతిశయముల వలఁగుదాని' భార. అర. ౨ ఆ. (౨ లో ౧) భావార్థక పూర్వ వ్యవహిత కర్తృపద ప్రథమకు—'వ. మన పుట్టు బుద్ధి యెఱుఁగుట మొదలు.' హరి. పూ. ౫ ఆ. (౨ లో ౨) భావార్థక పూర్వావ్యవహిత కర్తృపద ప్రథమకు—'క. సుగతీ, జననాలుఁడు వనుటఁ గృశుఁ డను, మునిసలన నెసఁగి.' భార. ఆది. ౨ ఆ. మొ. తలచుగ ననుట చే బాహుళ్యంబు గడపు సిద్ధ్యనకు ఇత్యాదు తెలియుంగునది. 'క. సోము వ్యతింపని శాస్త్రముల మాసతింపని శ్రుతులే.' ఆము. ౬ ఆ. మొ.

ఇట్లు నలుగెలంగుల కర్తృపదముల ప్రథమకు యొక్క వష్ఠి బహుళముగ వచ్చునని సూత్రార్థము. నలుగెలంగు లేవియనఁగా (౧) ధాతుజ విశేషణమునకు ముందుండి ఆవిశేషణముతోఁ గూడ వ్యవధానము నందియుండునది. (౨) తాదృగవ్యవధానంబు లేకయు ధాతుజవిశేషణమునకు ముందుండునది. (౩) భావార్థకమునకు ముందుండి యద్దానితోఁ గలిసియు శబ్దాంతరములవలన వ్యవధానము నందియుండునది. (౪) తాదృగ్వ్యవధానముఁ దొలఁగి భావార్థకమునకుఁ బూర్వమైయుండునది. 'వారల యొఁగుగలిక' నను భారత ద్రోణపర్వమున లేచ్ఛబ్దాంత్యప్రత్యయము అవధారణార్థకమును గ 'గలిక'నుచోట నన్వయించుటకు వలసినదానిం గా సైతము కొననగును. భారతమునందు అవధారణార్థకముల నన్వయ, మిప్పటి మన వ్యవహారమునకుఁ గొంచెము దూరమై ప్రస్తుతాపనరీతి నచ్చటచ్చట నగపడుచుండును.

సూ. ౧౬. యుక్కునకు లోపంబు బహుళంబు.

ఉ. 'ఉ. ఇమ్ముగ సర్వలోకజనులెవ్వనిరూపము ముఖామృతాంశు బింబమ్మున సుప్రసన్నమయిన భారత రాగమృతంబు కర్ణ రంధ్రమ్మున నంజలిం దవిలి త్రావుదురు.' భార. ఆది. ౧ ఆ. 'ధర్మజు నలువురు దమ్ములు' భార. సభా. ౨ ఆ 'తే. ఇరులు గెలిచిన యంతకుఁ బురేందు ముఖుల. తిరులు మరుఁ డను వేఁటకాఁ డురులు వేసి, మరులు గొలు

కంగ లేఁడయ్యె మనుజవిభుని, సరులు లేని దృక్షాంజన శాబకముల.' వై. 3 ఆ. 'సీ. వారివ ధమ్మిల్ల భా రావకలిత దివ్యామోద నవపుష్ప దామ ములయం.' భార. ఆది. 3 ఆ. (వారివ=వారి వేయైన. ఇక్కడ నిది షష్ఠ్యంతమునకు విశేషణముగనుక ప్రథమ.) 'ఏ, గీ. అపుడు సస్మేటి కోలల యంకుశముల, చేలు కోలల ప్రేటు'ల (సస్మేటికోలలయొక్కయు, అంకుశములయొక్కయు, చేలు కోలలయొక్కయు ప్రేటులచేత నని యర్థము. ఇట అంకుశముల ప్రేటులనఁగా లక్షణచేఁ బోటులనని యెఱుఁగ నగునది.) ద్రోణ. 3 ఆ. 'క. నర గో మృగ సింహంబుల, కరుణనములగు రోగ వేగ కలితాక్రోశ, స్వరములు పెక్కయ్యె.' హరి. పూ. ౬ ఆ. 'క. తాతల తండ్రుల తరమున నేతెంచిన వృత్తి దక్క.' నిఘ్న. వ్యా. బహుళ గ్రహణముచే ధాతుజ విశేషణ భావార్థకముల ముందటి కర్తృ పదంబులయొక్కకు నిత్యంబుగ లోపంబని యెఱుంగవలయును.

వ్యా. 'సమాస విభక్తికి లోపంబగు లట్టునకుఁగాదు.' అను బాల సమా. సూ. ౨౫ చే విభక్తుల కన్నింటికి సమాసములయందుమాత్రమే లోపము సిద్ధించుచున్నది. యొక్కకు మాత్రము వ్యస్తముగను లోపముండుటచే దానిని సాధింప నీ సూత్రారంభము.

సూ. ౧౭. ఒక్కచో నుదంతంబగు న జడంబు తృతీయకును సవర్ణకంబు గానంబడియెడి.

ఉ. 'ఉ. ఏపునఁ గిట్టియేనుఁగుస నేనుఁగు వైచుచు వాజివాజిచే, రూ పడఁగంగ మోఁదుచును.' రా. యు. కాం. (దీనికి బ్రయోగాంతరంబు మృగ్యంబు.)

వ్యా. ఉదంతజడము తృతీయకుమాత్రమే బాల. కార. సూ. ౨౩ చే సవర్ణకంబు విహితము. ఇట నుదాహృత ప్రయోగమునమాత్రమే న జడంబునకును ఆ కార్యము గల్గియున్నది. ప్రయోగవైరళ్యముంబట్టి సూరి దీని నుపేక్షించియుండును.

సూ. ౧౮. కొన్నియెడల నజడంబు తృతీయాసప్తములకును బహుత్వం

ఉ. తృతీయకు—ఎ. అతని బ్రహ్మహత్య సరసి నోలాడుచున్న, ఘన తర స్తన చక్రవాకముల నలగు, నంబ నజు రేంద్రు కూంతు రింపార గనియె.' హరి. ఉ. ౭ ఆ. సప్తమికి—'బలిమిఁ గొనిన ధనము పదివేల యుండెలఁ, జేతికి రాఁగ [illegible] కరుండు, వచ్చె నతఁడు.' భార. సభా. ౧ ఆ. 'మనుజుల మిత్రుండు' (చూ. శబ్ద. ౬౨ సూ.) భార. శాంతి. ౧ ఆ. ఇం.

వ్యా. 'జడంబు తృతీయా సప్తములకు ద్వితీయా బహుళంబుగా నగు' నని బాల. కార. సూ. ౨౭. 'చక్రవాకములకు' 'ఉండెలకు' ఇవి యజడంబులకును ఆకార్యము గల్గుట దెల్పుచున్నందున, ఈ సూత్రము రచింపఁబడినది. అజడంబు తృతీయా సప్తములకు ద్వితీయాదేశము బహుళముగాఁ గానవచ్చుచున్నదనుట విశేషము.

సూ. ౧౬. కొన్నియెడల నజడంబు ద్వితీయకును బ్రథమ కానంబడియెడి.

ఉ. 'క. అనిన [illegible] బలము [illegible] మెచ్చి కృష్ణ [illegible] తీర్థము [illegible] ప్రస్తుతిం, చుచు.' భార. [illegible] 'తన [illegible] నీరు [illegible] నన కొల్చెన.' భార. [illegible] 'నల క్రతు [illegible] మెుక్కుడిఁ గిట్టిఁ బంపు దురు.' [illegible] ఇం.

వ్యా. 'జడంబు ద్వితీయకుం బ్రథమ బహుళంబుగా నగు' నని బాల. కార. సూ. ౨౪. బహుళంబుగా ననుటచే నజడంబుల ద్వితీయకుం బ్రథమ గల్గిన పట్లకును ప్రమాణము గల్గుచున్నను స్పష్టార్థము నీ సూత్రము.

సూ. ౧౭. [illegible] జడంబు సప్తమికిం బ్రథమయు నగు.

ఉ. 'వాహినిమను నాఁగఁ బరఁగు తీర్థమాడి సుధా సమర్చితు లగుదురు.' ఉ. 'క్రతువులు లేనివారు మునివాస పదంబులు [illegible] వారు దుర్గతులు విపిన [illegible] క్రమంబునఁ దీర్థము లాడ నోపరు.' భార. అర. ౬ ఆ. '[illegible] గొల్చు తీర్థంబు తెల్లను నేనాడుదు.' హరి.

పూ. ౫ ఆ. 'ఆ. ఎఱుకు నన్ను నఱక యేసిన శరములు, సెఱుఁకు లాడి.' భార. అర. ౧ ఆ. 'చ. పొరిఁబొరి మోము బాష్పజలపూరము గ్రమ్మఁగ నూర్ధ్వబాహుఁడై.' భార. శల్య. ౧ ఆ. 'ఆవ మిడిసెఁ బగిలి పోవు టయు.' భార. స్త్రీ. ౧ ఆ. 'ఎ, గీ. మొత్తి కందమూల్ వడిఁ గత్తి పెట్టి పెట్టి.' హరి. పూ. ౬ ఆ. 'శా. భావంబుల్ భయ ముజ్జగించి చోరుఁ డీ భవ్యాద్రి చా టందఱున్.' హరి. పూ. ౭ ఆ. 'మ. కనుగొంటిం బర మేష్ఠిఁ దొట్టి సురసంఘం బేకతం బుండఁగన్.' హరి. పూ. ౫ ఆ. 'ఎ, గీ. లీలఁ బేరోలగంబున్న నీలవర్ణు.' ఉ. హరి. ౮ ఆ. 'శార్ఙ్గ గుణగాఢ రవంబు నభంబు నిండఁగాన్.' నిర్వ. ౩ ఆ. 'అదియున్ సనుచ్చి.' రా. అర. కాం. ౭ ఆ. 'జనయిత్రిఁ చిచ్చులెకేస.' ఉ. ౦ ఆ. 'తే. పంకము గొరిజ దిగఁబడ పఱవ లేవు, మున్ను లిప్త్వశ గెగటి మన్నులందు.' స్వా. ౮ ఆ. మొ. పక్షాంతరమునఁ దీర్ఘమం దాపి.' మొ. ఇట్టి ప్రయోగములచేత 'అన్యస్యాః క్వచిత్ భవే చ్చేన్యా' అను శబ్ద శాసనుల సూత్రము సార్థక మగుచున్నది.

వ్యా. 'అన్యస్యాః క్వచిద్ భావే చ్చైన్యా' (చింతామణి) 'ఒకానొకచో నొక విభక్తికి మఱియొక విభక్తియు నగు' (బాల. వ్యా)—ఇత్యాది సామాన్యశాస్త్ర మున్నను. 'జడంబు తృతీయా సప్తమూలకు ద్వితీయా బహుళంబుగా నగు' 'జడంబు ద్వితీయకుం బ్రథమ బహుళంబుగా నగు' 'సర్వనామసంఖ్యాభిధాన తద్విశేష్యంబులయం దెయ్యది ముందు ప్రయోగింపంబడు దాని ద్వితీయాదులకుం బ్రథమ బహుళంబుగా నగు.' 'ఒకానొకచో విశేషణంబుల షష్ఠికిం బ్రథమ విభావనగు' నిత్యాది ప్రత్యేక విధులు సప్తమ్యర్థమునం బ్రథమవచ్చుట బాల. లో లేనందున ప్రౌఢకారుఁ డిటం బూరించెనని గ్రహించునది.

సూ. ౨౧. ఒక్కచో సమాసాంతర్గత విశేష్యంబుల కగు విశేషణంబుల షష్ఠికిని బ్రథము చూపట్టెడి.

ఉ. 'పార్థివ ప్రాగ్ర సరుండు ధర్మసుతు ప న్నిది నీకు నలం ఘ్యము.' భార. అర. ౭ ఆ. 'లస దగణ్య గుణౌఘ విచిత్రుఁడ ప్రస్తవాస్తు చరితంబులు,' 'ఉత్ఫుల్లలోచనుఁ డా విష్ణుని మూర్తితో.' హరి. ఉ.

౫ ఆ. 'విష్ణుగ స్వపరాక్రమునఁ బ్రబల దేవుఁడు త్రివిక్రము స్వామ్ములు.' హర. ఉ. ౬ ఆ. ౯౦.

వ్యా. 'ఏకదేశాన్వయాచ్చ విశేషణంబులు షష్ఠికిం బ్రథమ విభావనగు' నను. బాల. కారక సూ. ౨౭ చేత నీ సూ. ప్రాప్తమగుచున్నను. కాని సమాసైకదేశముతో వ్యస్తపదము లన్వయింపవచ్చునను విశేష మిందు స్ఫురించుచున్నది. ఇందలి మొదటి యుదాహరణ మును మఱి కొన్నిటిని గ్రంథసంశయ విచ్ఛేదకారుఁడు చూపియున్నాఁడు.

సూ. ౨౨. కొన్నియెడల విశేషణంబు ద్వితీయాదులకును బ్రథమ చూపట్టెడి.

ఉ. 'అధీన బాహాబలసార ఘనుల్ మధుకైటభాది దైత్య పతుల నెల్లఁ ద్రుంచినాఁడు.' నిర్వ. ౫ ఆ. 'క. తండ్రీ ఘటోత్కచుఁడును నీకా, తండ్రి గలుగఁ గాడ తల్లి ద్రౌపదితోడన్, దండ్రుల హరి టిళ్వరు తన్మంత్రి వాగడఁ దెచ్చె గంధమాదనమునకున్.' జై. ౧ ఆ. ౯౦. 'షష్ఠీవిశేషణానాం.' అను బహువచన సారస్య మిట్టి ప్రయోగముల నుత్పాదకముగా నున్నయది. మఱియు నేతద్విశేషణంబు లనేకవిధంబులు గలవని ప్రామాణిక ప్రయోగములు దొరకమిం జేసి యవి యనావృతంబు లయ్యె.

వ్యా. 'భవత్యర్థక వ్యవహితంబులగు విశేషణంబులకుం బ్రథమ యగు'నని బాల. కార. సూ. ౨౦. భవత్యర్థక వ్యవధానము లేనప్పుడును ప్రథమ రావచ్చునని ప్రకృత సూత్రార్థము.

సూ. ౨౩. క్రియాన్వయంబున రెండుపదంబులకు స్వస్వామి సంబంధముగలచో సంబంధిపదంబు షష్ఠికి ద్వితీయ యగు.

ఉ. 'క. కొన్ని పడమంట లాడుచు, నన్నునతఁడు చెట్ట వట్టినన్.' భార. విరా. ౨ ఆ. 'ఉ. కట్టియపైచ నెన్నదురు గాఁడ భవత్తనయుండు మూర్ధ్నిఁ దెఁ. బట్టిని.' భార. శల్య. ౧ ఆ. 'రామ తమ్ముకు అవుం డకు మూఁడ జన్ముల నాటపుల దునుము.' జై. ౬ ఆ.

'క. నరసూను నపుడు కర్ణుఁడు, శిరమూఁడు శిలీముఖంబు లెదసించిన.'

జై. ౭ ఆ. మొ.

వ్యా. 'నాదు చెట్టవట్టినన్' 'లేఁబట్టియొక్క వెన్నుదుడు గాదన్.' 'రాముఁ తమ్మునియొక్క చాపమున్' 'నరసూనుని యొక్కయుద'—ఇత్యాదులగాఁ బష్ఠ్యంతరఁ బున రూపంబు లగునని యెఱుంగునది.

సూ. ౪౭. ఒక్కచో ద్వితీయాంత విధేయ విశేషణంబునకుం బ్రథమయు నగు.

ఉ. 'ఉ. ఎవ్వని, ప్రకట ధర్మతత్త్వవిదు బ్రాహ్మణ ముఖ్యుఁ బురోహితుండుగాఁ, జేకొనుపారము.' భా. ఆది. ౭ ఆ. 'క. రయమున మ్రింగుడుఁ గాలము, ప్రయి నెవ్వఁడు కంఠబిలము ప్రవిశించిన నా కగ్నియుఁ బోలెలో దహించును, భయరహితా వాని నెఱుఁగు బ్రాహ్మణకులుఁగాన్.'

వ్యా. 'ప్రథమయు నగు' ననుచోటి సముచ్చయార్థక మువర్ణముచే ద్వితీయయుం గ్రహింపఁబడుచున్నది. ద్వితీయాంతములు విధేయ విశేషణము ద్వితీయాంతములుగానేని ప్రథమాంతములుగానేని యుండఁదగును 'పురోహితుండుగా'—ఇది ప్రథమాంతమగును 'బ్రాహ్మణకులుఁగాన్'—ఇవి ద్వితీయాంతతను ఉదాహరణములు.

సూ. ౪౮. కొన్నియెడల విధేయ విశేషణ మొండె బహువచనాంతంబయి విశేష్యంబులు పెక్కిటి కన్వయము యోగ్యంబగు.

ఉ. 'క. ఇది దక్షిణాపథంబున, కిదియును విదర్భాపురమున కిది కోసల కిం, దిది యుజ్జయినికిఁ దెరువులు, మది నిన్నిటి నెఱిఁగ మన కెద్దియగున్.' భా. అర. ౪ ఆ. బహువచనాంతము కాక యేకవచనాంతమైనచోఁ దెరువు లై యుండవలెను.

వ్యా. ఉద్దేశ్య మిట ఇది. విధేయవిశేషణము తెరువులు. బహ్వంతతచేఁ బెక్కు విశేష్యముల కదియొక్కటే యుండఁజెల్లుననియు ఏకవచనాంతమైనచోఁ బ్రదుపర్యాయములు 'తెరు'వనునది ప్రయోగింపవలసియుండుననియు సూత్రవృత్త్యర్థము. 'ఈ

(1) 'తెరువు' ఉత్తమపురుషమునకు (2) 'తెరువు', ఇదియగు నిదర్శ్యపురమునకుఁ (3) 'దెరువు' ఇది కోసలమునకుఁ (4) 'దారువు', ఇంటిటి యాజ్ఞయునికిఁ (5) 'దెరువు' అని యుండుననుట.

సూ. ౧౬. కొన్నియెడలఁ విభక్తి పరిణామంబు గ్రాహ్యంబు.

ఉ. 'గుణవతితో సాటి యెవరుగ సేలన.' (సేలన=ఈతనికంటె సేలన. ఇచ్చట తృతీయకుఁ బంచమిగా మార్పు గలిగినని తెలియవలయు.) నిర్వ. 3 ఆ. ప.

వ్యా. 'సాటి' యనుపదమునందు 'గుణవతితో' నని తృతీయాంతముగ నుండు సర్వనామమును 'సేలన' యనుపదము పరిగ్రహించుకొనునపుడు 'ఈతనికంటె' నని పంచమ్యంతముగా మార్చుకొనవలయునని సూత్రార్థము.

సూ. ౧౭. తచ్ఛబ్దసంబంధములగు క్రియాతుల్య విశేషణంబులమీఁద నరు వర్ణాగమంబు.

ఉ. 'శా. పెనుసోరమూలం బెరిగినవారి గౌరయోగిరుల్ చూచినా, రేమి సేవములనుఁ బ్రవేశించిన గౌరవస్థానముల్ మెట్టినారు.' స్వా. ౧ ఆ. ప.

వ్యా. 'చూచినారు' 'మెట్టినారు' అని రూపము లేర్పడవలెననుట. కాని ఇట్టి ప్రయోగములు స్వీకార్యములు కావు. సూ. 3౮ గాని సాంయుక్త గ్రహణముచే రక్షితములని గ్రాహ్యం.

ఇది బాలబోధనాపరనామక కుమారదేవపండితీయంబగు

ప్రౌఢవ్యాకరణ వివరణమునందు

కారక పరిచ్ఛేదము.

స మా స ప రి చ్ఛే ద ము

సమాస మనఁగా సాంయోగదశయందుఁ గలిగెడు విభక్తి లోపాత్మక పదస్వరూపసంగ్రహము. (ఇది లుక్సమాస విషయము.)

వ్యా. సమాసమును వివరించుచున్నాఁడు. 'విభక్తి లోపాత్మక పదస్వరూప సంగ్రహ'మని. విభక్తి లోపింపని సమాసములుం గలవు గానఁ దానిట నిర్వచించినది విభక్తి లోపించువానినే అనుచున్నాఁడు. 'ఇది లుక్సమాసవిషయ' మని.

సూ. ౧ షష్ఠీతత్పురుషంబులందు నగాగమంబు విభాషనగు.

ఉ. 'లు ల జవ్వనంబున విలసనంబు' భార. ఆది. 3 ఆ. 'యోగక్షేమంబున తెఱఁగు.' భార. ఉద్యో. ౧ ఆ. 'అందంబున యురవడికిఁ.' నిర్వ. ౬ ఆ. మొ.

వ్యా. బాల. లో షష్ఠీసమాసమందు ఉకార ఋకారముల కచ్చు పరంబగు నపుడు నుగాగమము విధింపఁబడియున్నది. ఇందు నిఖిలశబ్దములకును షష్ఠీసమాసమున పరమున నచ్చున్నను హల్లున్నను నగాగమము వైకల్పికముగ వచ్చుననుచున్నాఁడు. ఇందలి లక్ష్యములను మీఁద ౩౭ వ సూత్రమగు 'కొన్నియెడల సప్తమీతత్పురుషంబులందు నవర్ణకంబు నగు'ననుదానిచే సాధింపవచ్చుం గాని వీనిలో సంబంధార్థవివక్ష యుంటచే వీని నిట్లు వేఱుపఱచి సాధించెనని తోఁచుచున్నది.

సూ. ౨. కర్మధారయంబు బిరుదాద్యుత్తరపదంబయ్యెనేని ద్వ్యక్షరాదంత స్త్రీపుంసంజ్ఞావాచకంబగు పూర్వపదంబు సంస్కృతేతరంబున కంతట దీర్ఘంబు బహుళంబుగా నగు. అంతట ననఁగా సాంస్కృతికాదులు మూఁటనని యర్థము.

ఉ. రామాశాస్త్రి, సుబ్బాశాస్త్రి, రామానాయఁడు, సుబ్బానాయఁడు, రామారెడ్డి, సుబ్బారెడ్డి, ఎల్లాసెట్టి, వీరాసెట్టి, కుప్పాసామి,

సీసారామి, రామారాయఁడు, సుబ్బారాయఁడు, రామారావు, సుబ్బారావు, ఎఱ్ఱాప్రెగ్గడ, చిన్నాదేవి. మొ. బహుళంబుగా ననుటచే రామరాయఁడు, సుబ్బరావు, ఎఱ్ఱప్రెగ్గడ యిత్యాదులందు దీర్ఘంబు వైకల్పికంబు. కృష్ణశాస్త్రీత్యాదులందు దీర్ఘంబు గలుగదు.

వ్యా. 'తత్పురుషాదులకు లక్షణంబు ప్రాయికంబుగ సంస్కృతోక్తంబ యగు' నని బా. సమా. 3 ప్రాయికంబుగా ననుటచే సంస్కృతలక్షణంబుఁ దొడరని సమాసంబులుం గలవని తెలియవలెను. ఈ సూత్రమునం జెప్పఁబడిన పూర్వపదాంత్యదీర్ఘము సంస్కృతలక్షణముచేఁ గుదరమి ఇట సూత్రింపవలసివచ్చెను. 'కృష్ణశాస్త్రీత్యాదులందు దీర్ఘంబు గలుగ' దనుచున్నాఁడు 'కృష్ణారెడ్డి' 'కృష్ణాపత్రిక' ఇత్యాది వ్యవహారములు గలవు.

సూ. 3. ఇటఁ బూర్వపదాంత్యంబున కత్వంబు బహుళంబుగ నగు.

ఉ. సుబ్బినాయఁడు, ఎఱ్ఱిసెట్టి. మొ. రామిసెట్టి, సుబ్బిసెట్టి యిత్యాదులం దిత్వంబు నిత్యంబు.

వ్యా. ఇట ననఁగా పూర్వ[illegible]క్త బిరుదాద్యుత్తరపద కర్మధారయంబునందు, పూర్వపదముయొక్క— [illegible] బహుళముగ వచ్చును. బహుళకము చేఁ బ్రవృత్తి [illegible] ప్రవృత్త్యాదులను [illegible] చున్నాఁడు. 'రామిసెట్టి' సుబ్బిసెట్టి— యిత్యాదులందు నిత్వంబు నిత్యంబని.

సూ. 4. కొన్నిచోట్ల [illegible] యాగమంబు లగు

ఉ. తిక్కన సోమయాజి, నన్నపార్యుఁడు, కృష్ణమనాయఁడు, నన్న[illegible]. ఇతి.

వ్యా. ఇచ[illegible] బూర్వోత్తర సూత్రోక్త బిరుదాద్యుత్తరపద కర్మధారయంబుల [illegible], కొన్నిచోట్ల న, య, ను, యు, అనునవి ఆగమంబు లగును. ఉదా. తిక్కన సోమయాజి, నన్న + య + ఆర్యుఁడు—నన్నపార్యుఁడు, కృష్ణమనాయఁడు, నన్న[illegible]. [illegible] సూత్రమునఁ గన్పట్టు దీర్ఘము '[illegible] దీర్ఘంబగు' ననుచో). సంజ్ఞా. సూ. 3 చే గల్గినట్టిది.

సూ. ౫. పై యాగమంబులు కొన్నియెడల ద్విత్వవైకల్పికంబు లగు.

ఉ. రామన్నసెట్టి, తిమ్మప్పనాయఁడు, కృష్ణమ్మపంతులు, మల్లయ్యశాస్త్రి. మొ. కృష్ణమ్మ యనుచో అమ్మ ప్రేమసూచకం బని యెఱుంగునది. 'ఉ. ఆ నరసింగ భూపతి ప్రియంబుం బెసఁగం దిన కొండమాంబయుం, దానమితాక్షి లోహిత సమాఖ్యఁ దనూజానిఁ గాంచె బంధుసం,ల్లోన సురావనీజు సముదంచిత భోగ విశేషు నాగ ప్రస్తుత్రి సవర్ణ భాను నిభతేజుని గృష్ణభూరాజు నన్నతిన్.' కళా. ౧ ఆ. మొ.

వ్యా. పూర్వసూత్రోక్తములగు నాంసామా యాగమంబులకుం గొన్నియెడల ద్విత్వము నీ సూత్రముచేఁ జెప్పుచున్నాఁడు. ద్విత్వయుక్తములుగ నీ యాగమంబులం దొలుత విధించి పిమ్మట ద్విత్వలోపమును వైకల్పికముగ విధించుట మేలని కొందఱు. ద్విత్వాద్విత్వములకుం దుల్యబాహుళ్యము ప్రయోగములం గానమి నట్లు గాదయ్యెనని గ్రహింపవలయును.

సూ. ౬. కర్మధారయం బిది మిశ్రంబు సిద్ధసమాసం బగు.

ఇట్టిచోటఁ బూర్వపదంబు లుప్తవిభక్తికంబయి యవికృతాంతం బగునని యెఱుంగవలయు. ఉ. కృష్ణరాయఁడు, రామరాజు. మొ.

వ్యా. కృష్ణరాయ రామరాయాది మిశ్రసమాసంబులందలి విభక్తిలోపంబును బూర్వపద మవికృతాంతమై యుండుటను సాధింప వానికి సిద్ధసమాసత్వము జెప్పుచున్నాఁడు.

సూ. ౭. క్రొత్తాదులు లుప్తశేషంబులు దేశ్యంబులతోడం బలెఁ దత్సమంబులతోడం గొన్నియెడలఁ గర్మధారయం బగు.

ఉ. క్రొంబులకలు, 'క్రొంబులకల్ జనించె సభకున్.' రా. ౬ ఆ. క్రొన్నారాచములు, 'క. క్రొన్నారాచములు మూఁడు గొని నుడు లేయన్.' రా. ఆర. కాం. ౧ ఆ. క్రొన్ననము, 'చ. అనుపమ యోగలీల నమృతాంబుధియందు జనించు దేవు క్రొన్ననమున గాహించి.' లక్ష్మీ. ౩ ఆ. పెన్నగము, 'ఏడు పెన్నగములు సంచలించ.

రా. అర. కాం. ౨ ఆ. ముంగోపము, 'ఆ. మొగమునఁ బొడువలేని ముంగోప మింక సెప్పుడు.' ఉ. రా. 3 ఆ. వింజామరము, 'ఎ, గీ. రమణ శ్రీదేవి వింజామరంబు వీవ.' శేష. ౫ ఆ. నగరాజ్యము, 'నానగ రాజ్యము.' రా. కిష్కిం. కాం. మొ.

వ్యా. బాలవ్యాకరణంబునఁ బ్రాఁతాది (సంధి, ౩౬, ౩౭, ౩౮, ౩౯) సూత్రముల సందర్భమునఁ గల యుదాహరణంబులంబట్టి ఆసంధి కేవల మాచ్ఛిక సమాసవిషయ మను భ్రాంతివాదమం దగియున్నందున, తదపనయనార్థము ఈ సూత్రము. 'నెమ్మన' మందలి మనము తత్సమమని భావించి వీరిద్దాని నీ సూత్రోదాహరణములం జేర్చిరి. ఇందుంగూర్చి ఆంధ్రలాక్షణిక గురువులు ఆదికవిప్రపూర్ణులు మహామహోపాధ్యాయ వేదము వేంకటరాయశాస్త్రులవారిట్లు సెలవిచ్చినారు. "ఇందలి 'మనము' తత్సమశబ్దము గాదు, 'మన' శబ్దమునకు ప్రాకృతమున 'మణ' శబ్దమగును, దానికి 'మనము' వికృతి, కావున ప్రాకృతభవము; అట్టి 'మనము' శబ్దముతో 'నెఱి' శబ్దమునకు సమాసమై మద్విత్వము వచ్చినది... ఇట 'మనము' తద్భవమేగాని తత్సమము గాదనుటకు 'నెమ్మనస్సు' 'నెమ్మనసు' అను ప్రయోగము లెటనుం గనఁబడమియుం తార్కాణము." అని. [చూ. శృం. నై. వ్యాఖ్య. ౧ ఆ. ప. 86, పు. 125.]

సూ. ౮. ధాతుజ విశేషణంబులు తాద్ధర్మ్యకావ్యయంబుతోడం గర్మధారయంబగు.

ఉ. 'ఘనాసురాభ్రములు వేసముతో సదువునట్లు.' భార. ఆది. ౫ ఆ. 'కడుం బెద్ద పిప్పవోయినయట్లు.' భార. ఆది. ౧ ఆ. మొ.

వ్యా. 'అట్లు' అనునది తాద్ధర్మ్యకావ్యయము. దీనితో ధాతుజవిశేషణములు కర్మధారయంబునం గూడును. 'సదువునట్లు' 'పోయినయట్లు'—ఇవి కర్మధారయము లనుట.

సూ. ౯. అట్టి యిట్టి యెట్టి విశేషణంబులమీఁది తచ్ఛబ్ద వకారంబునకు లోపంబు విభాషనగు.

ఉ. 'కి. విమల తపోవిభవంబునఁ, గమలజు నట్టిండు.' భార. ఆది. ౨ ఆ. 'ఆ. అట్లు గాన సెలుఁగ పే పేపురము వతం, డిట్టిఁ

దగుట.' భార. శాంతి. ౧ ఆ. 'ఎట్టిఁడు నా నిదేశుఁడు' (ఎట్టిఁడు నా హృదీశుఁడనుట యుక్తము.) రా. సుం. కాం. మొ. పద్యమున అట్టి వాఁడు. మొ. తెనుఁగున సాధారణంబుగ విశేషణంబు లవిభక్తికంబులు.

వ్యా. 'ఉన్న కల సవర్ణకంబులమీఁది తచ్ఛబ్ద వకారంబునకు లోపంబు విభాష నగు' నను బాల. క్రియా. సూ. ౧౧౨ చే వకార వ్యంజనమాత్ర లోపముగల్గి కలాఁడు—ఇత్యాదిరూపములు సిద్ధించును. అట్టి యుదాల మీఁదివనన్నను తచ్ఛబ్ద వకారంబునకు నజ్విశిష్టమునకే వైకల్పికలోప మిచట జెప్పఁచున్నాఁడు. అట్లు లోపముగల్గ నట్టిఁ డిత్యాదు లేర్పడును. ఈ యజ్విశిష్టవకారలోపము 'కల' మీఁదఁగూఁడ గల్గి 'ఎఱుఁకగలఁడు' ఇత్యాదిరూపములు సిద్ధించునని కవిసంశయ విచ్ఛేదకారుఁడును దెల్పి యున్నాఁడు' 'ఎఱుకగలరె మగువలెంద.' భార. ఆది.

సూ. ౧౦. ముయ్యేడ్వాదులందు హ్రస్వద్విత్వంబులు నిత్యంబులు.

ఉ. 'రామఁ దలఁకకే ముయ్యేడుమాఱులు రాజపుత్రితో ధరాతలేశ్వరులఁ జంపె బల్విరికే.' భార. ఆది. ౧ ఆ. 'ముయ్యేడు ముయ్యేలు మార్గణముల.' రా. యు. కాం. 'దీని ముప్పదుఁగగు గణము.' భార. ఆది. ౧ ఆ. మొ. ఆంధ్రశబ్ద చింతామణియందుఁ గల ఇద పద సిత్యాది సూత్రమందలి యాదిప్రభృతులు వ్యర్థములగుచు స్వేతరంబులకును స కార్యంబని తెలుపుచున్నవి.

వ్యా. 'సమానాధికరణం బగు నుత్తరపదంబు పరంబగునపుడు మూఁడుశబ్దము డువర్ణకంబునకు లోపంబును మీఁది హల్లునకు ద్విత్వంబునఁగు' 'ద్విరుక్తంబగు హల్లు పరం బగునపు డాచ్ఛికంబగు దీర్ఘంబునకు హ్రస్వంబగు' నను బాల. సమ. ౧౨—౧౩ సూత్రములచేత ముజ్జగము ఇత్యాదిరూపములు సిద్ధించును. 'మీఁదిహల్లున' కనియుండు టంజేసి హల్లు పరమగునప్పుడే బాల. సూత్రములు ప్రసక్తించుననియు, హ్రస్వద్విత్వములు నిత్యములే యున్నట్లు సూత్రరచన యగపడుచున్నను మూఁడుజగములు మూఁడు లోకములు అనికూడ నుదాహరించియుండుటచేఁ బూర్వసూత్రమునుండి విభాషానువృత్తి చిన్నయసూరి కభిప్రేతమనియుఁ దలంచి ఈతఁ డీసూత్రము రచించినట్లున్నది. అచ్చు పరమగునప్పుడు హ్రస్వద్విత్వములు నిత్యములని గ్రాహ్యము. 'ఇద మద పేతడ' యుక్త

చ్ఛన్తి" శబ్దాంతరాన్వయే బహుళేష, ప్రాస్వం ప్రపద్యదీర్ఘాద్విత్వ ముపర్యక్షరస్యాజ నయన్తి' అను చింతామణిసూత్రమున 'ఇదమ్ అదస్ ఏతద్' అను మూఁటికి నర్థభేదము లేకుండుటచే 'అదస్ ఏతత్' అనునవి రెండును వ్యర్థములగుచున్నవి. వానిం జెప్పనేల యన్న 'స్వేతరంబులకును నక్కార్యంబు' అని సూచింప ననుచున్నాఁడు.

సూ. ౧౧. సమాస ఘటితం బీశబ్దం బొక్కచో సూచనార్థకం బగు.

ఉ. 'క. ఈయున్న పాప్యపాలికిఁ, బోయి.' (ఈయున్న = ఇదిగో నున్న యని యర్థము) భాగ. ఆది. ౧ ఆ. మొ.

వ్యా. 'ఇదిగో నున్న' అని యర్థము ప్రయోగించుచున్నాఁడు. ద్రుతాంతత ఎట్లు? చింగళి సూరనాదులు ద్రుతాంతముగనే వాడియున్నారు. వరాహపురాణకారాదులు కళిగ వాడియున్నారట.

సూ. ౧౨. ధ్వన్యనుకరణ శబ్దంబులు కొన్నిటి కిందు నిగాగమం బగు.

(ఇందుట — నిర్ధారణయుమునందని యర్థము.)

ఉ. 'గణగణని నిప్పులు.' స్వా. ౪ ఆ. 'క. తళతళని తరణి మెఱుఁగులు.' [illegible] 'గజిబిజని తిరుగుచుఁ [illegible]' ౪ ఆ. మొ.

వ్యా. 'ధ్వన్యనుకరణశబ్దంబులు కొన్నిటికిని' అనుచోట 'సర్వనామసంఖ్యాభిధాన తద్విశేష్యంబులకును [illegible] ప్రయోగింపంబడదు దాని ద్వితీయాదులకుం బ్రథమ బహుళంబుగా నగు' ననుం బా. వ్యా. [illegible] చే ప్రథమ.

సూ. ౧౩. గుణవాచకంబులకు కొన్నింటికి నిగాగమంబునకు బరుషంబులు పరంబు లగునపుడు బిందువగు.

ఉ. [illegible] మొ. 'మిగుల [illegible] శరంబులం దొరఁగు [illegible]' [illegible] ఆ.

వ్యా. 'గుణవాచకంబులగు [illegible] ధారయంబునందు నిగాగమంబు బహుళంబుగా నగు' ననుం బా. [illegible] సూ. [illegible] చేత [illegible] ముగల్గును. ఇదంతయు చే [illegible] పరుషములకు గ స డ

దవాదేశము రావచ్చును. ఆ దేశ గ స డ ద వ పరకత కళత్వానుగుణము, అద్రుత నకారస్థానమున బిందువువిధించుశాస్త్ర మిం దనుక లేనందున నీసూత్రారంభమని యెఱుఁగ వలయును.

సూ. ౧౪. గుణవాచకంబు క్రియావిశేషణంబగుచో నొక్కెడ నవర్ణకంబునకు బిందువు గాసంబడియెడి.

ఉ. 'పసి చక్కఁగఁ బ్రియుండు వర్ధిలుటకై.' కాశీ. ౨ ఆ.

వ్యా. 'నవర్ణకంబు గుణవచనంబులగు నల్లాదులకగు' నను బాల. తద్ధి. సూ. ౯చే నవర్ణకము వచ్చుచున్నది. ఆ నవర్ణకముతోడి గుణవాచకము క్రియావిశేషణమైనప్పుడు ఆ 'న' స్థానమున బిందువు నీసూత్రము సాధించుచున్నది.

సూ. ౧౫. ఒకానొకచో గుణవాచక ధాతుజవిశేషణంబు లవయవ విశేష్యపూర్వకంబులై యవయవితో సమసించెడి.

ఉ. 'ఒడలు తెల్లని తురగోత్తము వాలంబు.' (ఒడలు తెల్లని = తెల్లనియొడలుగల యని యర్థము.) భార. ఆది. ౨ ఆ. 'తనువుమీనొ పొలవల్చు జాలరిదాన.' (తనువుమీనొప్పలవల్చు=మీనొప్పలవల్చు తనువు గల యని యర్థము.) భార ఆది. ౩ ఆ.

వ్యా. అవయవ వాచకములగు విశేష్యముల నంటివచ్చు (a) గుణప్రయుక్తవిశేషణములును (b) ధాతుజవిశేషణములును అవయవితో సమసించును. చూ. ఉదా. (a) తెల్లని—ఇది గుణప్రయుక్తవిశేషణము. ఇది 'ఒడలు' అను నవయవవిశేష్యము ముందుగల్గియున్నది. (b) 'మీనుపొలవల్చు'—ఇది ధాతుజవిశేషణము. దీనికిముందు తనువను నవయవవిశేష్య మున్నది. ఇట్టి వీనికి అవయవితో సమాసము ఘటిల్లినది. తురగోత్తముఁడును జాలరిదియుం నిట నవయవులు.

సూ. ౧౬. తమ్ముఁగుత్తులు చిలుకమొకరి యిత్యాదులు విశేష్యపూర్వపద కర్మధారయంబులు.

ఉ. 'తమ్ముఁగుఱ్ఱలుం దీవుఁ దగవిపినంబున కరిగితిరి.' భార. అర. ౭ ఆ. 'క. ప్రభావతి, మోదము వలిఁబలుకఁ జిలుక మొకరింబలికెన్.' శుక. ౨ ఆ. మొ.

వ్యా. సమాసంబులం బగుమహత్తరశబ్దంబులు పరంబులగునప్పుడు నుగాగమము పుంపు లకును ఉదంతంబులగు స్త్రీసమంబులకును నే బా. సంధి. సూ. ౨౫ చే విహితము. 'తమ్ముఁ గుఱ్ఱ'—ఇట్టి పూర్వపదము దుమహత్తు గాకున్నందున నుగాగమప్రాప్తి యగతికము.

సూ. ౧౭. ఆ యాత్యాది ఘటితంబులు విశేషణోభయపద కర్మధారయంబులు.

ఉ. ఆ యాతనీరములు, 'ఈ యాదేశంబన నేల?' స్వా. ౧ ఆ. 'ఎత్తిన పెంపినవారి.' విక్ర. ౬ ఆ. 'కలిగిన యొప్పని దోషములు.' విష్ణు. ఆచా. 'కొట్టినఁ గట్టిన యంతఁడు.' భోజ ౬ ఆ 'చలి తెలి మంచు తుంపరలు.' భా. ౩ ఆ. 'పడ చల్లని చల్లని గాడ్పు.' రామా. ౧ ఆ. 'తెయ్య బెట్టి మాటలు.' హేత్రయ. 'తోఁగలి తఱచు టెప్పల.' భార. విరా. ౨ ఆ. 'తోఁచి ప్రాంత కుప్పసంబు.' జై. ౬ ఆ. 'నిడు వాలిక గన్నులు.' (వాలిగ-వాఁడి) భోజ ౫ ఆ. 'పెను నిట్టతాడు.' జై. ౨ఆ. 'ముక్కు-పోయిన పచ్చిగాయములు.' హరి. ఉ. ౭ ఆ. 'విన్ననైకన్న యాగ్రహము,' కళా. ౦ ఆ. 'క్రొవ్విందు తేఁటికొక్కు టప్పంబు' జై. ౨ ఆ. 'తెలి నును పసిఁగ వన్నెలల.' రామా. ౨ ఆ. మొ.

వ్యా. ఆ యిత్యాది ఘటితంబులు=ఈ యా మున్నగువానితోఁ గూర్పఁబడినవి—ఇట్లనుట ఒక్కటికన్న నెక్కుడు విశేషణములు కూర్పఁబడిన వానికెల్ల నుపలక్షకము కావున నుదాహరించుచున్నాఁడు 'ఎత్తిన పెంచి' యిత్యాదులను.

సూ. ౧౮. కొన్నియెడల విశేషణోభయ పదంబులు త్రిక క్రియాజన విశేషణ ఘటితంబులు సందర్భయోగ్యపద వ్యవహితంబు లగు.

త్రిక క్రియాజన్యవిశేషణ ఘటితంబులు—త్రిక క్రియాజన్య విశేషణోభయ ఘటితంబులు కేవల క్రియాజన్యవిశేషణఘటితంబులు నని ద్వివిధములు.

ఉ. 'క. ఈ కన్నులు తెలియని శిశు,వే [illegible] డోనరించె నీవు.' భోజ. ౬ ఆ. 'ఎ, గీ. నెఱులుఁగల మరు నీలంపుటురుల సిగల, నగలుం గొనఁజాలి నరులను మరులుగొలుపు, నిరులు గెలిచిన తుస్తాద గళులఁ దెగడు, కురుల నులిదీర్చి విలులిడి కొప్పుపెట్టి.' భాగ. ౧౦ స్కం. ఉ. 'ఎ, గీ. గగన మను రుద్రభూమి నేకతమ తిరుగు, నసురు లుమినెడు కొఱవిదయ్యంబు వీఁడె' నై. ౨ ఆ. 'చ. నే, బలిమిఁ గుఱ్ఱగునిం గెలిచి బాగుగఁగొన్న రవిప్రకాశమై, యలరుచు నున్న పుష్పకమునందు రమింపుడు కోర్కులారఁగన్.' రా. అర. కాం. ౨ ఆ. 'ఎత్తడునట్టి యుల్లగాఁ గాచిన మజ్జు చందము.' ప్రభా. ౫ ఆ. 'సీ. అనక దుందుభి వినరాని వినరాని దుర్వాక్యసూచులఁ దూలఁబుచ్చె.' ని. పు. ౭ ఆ. 'క. చిక్కని చక్కని నున్నని, ప్రుక్కని తో లూచ్వఁబడని ఘుట్టసిగలచే, నొక్కఁబడని చండంబులు, తక్కక యుపనయనవేళఁ దాల్పఁగ వలయున్.' విజ్ఞా. ఆచా. మొ. (ఇట్టి ప్రయోగములు కవిత్రయము వారి గ్రంథములయందు దొరకినవి కావు.)

వ్యా. త్రికక్రియాజన్య విశేషణోభయఘటితంబులును కేవల క్రియాజన్యవిశేషణఘటితంబులు నగు కర్మధారయ సమాసంబులం గొన్నిచోటుల విశేషణంబులు అవ్యవహితములై రాక సందర్భయోగ్యంబులగు కొన్నిపదంబులవలని వ్యవధానంబు గల్గి యున్నవి. ఇట్టి ప్రయోగములు కవిత్రయేతరుల గ్రంథములందే కాననగు ననుచున్నాఁడు. ప్రథమోదాహరణమున 'ఈ' 'తెలియని' యను రెంటికి 'కన్ను'లవలన వ్యవధానము. రెండవయుదాహరణమునఁ 'జాలి' 'గొలుపు'లకు 'మరులు'వలనఁ 'గొలుపు' 'గెలిచిన' లకు 'నిరులు'వలన వ్యవధానము. ఇట్లే యన్నింటి నరసికొనునది.

సూ. ౧౯. అలరుఁ బోఁడీత్యాదు లుపమానపూర్వపద కర్మధారయంబులు.

ఇటఁ బోఁడి పరంబగు చో నెల్లెడల నుష్ణుగు. అది పదంబుచే తియ్యఁబోఁడి. ననఁబోఁడి, విరిఁబోఁడి, ఇగురుఁబోఁడి, చిగురుఁబోఁడి, తలిరుఁబోఁడి, పువ్వుబోఁడి, పూవుఁబోఁడి, పూఁబోఁడి యిత్యాదులు

గ్రాహ్యంబులు. (అలరు + బోఁడి) వీనికిఁ బువ్వువలె మనోజ్ఞురాలైనదని యర్థము. ఇట్లింతట చెప్పఁగవలయు.

ఉ. 'మ. చిగురుం బోఁడి యొయుంగుదే యదుపతి స్త్రీ లెవ్వరే నిందు లే,ర గదా.' కళా. 3 ఆ. 'శా. ప్రోవదక్, తీయంబోఁడి వరిం పఁగా వసుధ రేతేఁగాను నాదిత్యులోన్.' పాంచా. 3 ఆ. 'వేల్పుం బువ్వుంబోండ్లు.' యా. ౧ ఆ. 'క. యౌవనము కలిగినప్పుడ, పూవుం బోఁడులకుఁ బతుల భోగంబులు గాక.' కళా. ౪ ఆ. మొ.

వ్యా. 'బహువ్రీహిని స్త్రీవాచ్యం బగుచో సుపసూనంబుమీఁది మేనునకు బోఁడి యగు' నను బా. సమా. సూ. ౧౩ చే. సూరి 'అలరువంటి మేనుఁగల' దను నర్థము వచ్చునట్లు సాధించెను. అలరువలె సునోజ్ఞుపైనదని యింతనియర్థము. ఇందుకు నప్పగు నని 'సుమ చోతక' అను చింతామణిసూత్రముల ననుసరించి చెప్పుచున్నాఁడు. అంతా గములకు గిత్వము గుర్చుట సూరిగారి యాచారము, మిత్వముంచుట ప్రాకృతవైయా కరణానుసారి చింతామణిగ్రంథ సంప్రదాయము. సిద్ధసరళి దిగా 'బోఁడి' యని గ్రహిం చిన సూరిపూర్గమున అలరుఁబోఁడి ఇత్యాదులలో సమాసాబులలోఁ బహుసరళపరకోదంత స్త్రీసమాసంబులకు విభాజముగు నుగాగమ ప్రసక్తకార్యములుగల్గిన గల్గవచ్చుంగాని అను వంశంబులగు ననఁబోఁడీత్యాదులం దాకార్యమునకు ప్రాప్తిగల్గదు కావునఁ బహుపాదిగ 'బోడి' యని గొని సర్వత్ర నుమ్ము విధించిన పోడిధకారునిమార్గమే వరము.

సూ. ౨౦. ఒక్కచో ద్విగువు మిశ్రం బేకవచనాంతంబు నగు.

ఉ. 'క. తక్కనసైన్యము లనిలోఁ జిక్కి పరాఙ్ముఖతఁ దోలఁగ శివ్రుఁడును ఖితిక్, బొక్కుచు నలసత మెయిన, ద్రిక్కుదిరిగి నిలిచి యావులించుచు నుండెన్.' ఉ. హరి. ౬ ఆ. 'ఉ. అస్త్రౌఘ నిజప్రభావ ములు మూడెదు గట్టియమీఁద నెక్కు ముల్లోకము దాన యేలుగలె లోలవిభుఁ చవన యేమి చెప్పఁదున్.' పారి. ౧ ఆ. 'మూ న్నుహార్థము వకు.' భై. ౭ ఆ. మొ.

వ్యా. 'ద్విగువున నేకవచనంబు ప్రాయికంబుగ నగు మిశ్రంబునకుఁ గాదు' అని బాల. సమా. సూ. ౧౮. కాని మిశ్ర ద్విగువునకును ఏకవచనాంతత ప్రయోగములం గన్నట్టుచున్నదని చూపుచున్నాఁడు ప్రౌఢవ్యాకర్త. ఇది యథర్వణులకును సమ్మతమే.

సూ. ౨౧. వారార్థక శబ్దంబుల ద్విరుక్తంబులు తఱచుగ సంఖ్యాపూర్వకంబు లగు.

ఉ. ఒక తడవ, ఒక తూరి, ఒక తేప, ఒక మాటు, ఒక సారి; రెండు తడవలు. ఒక తడవకు, రెండుతడవలకు. మొ. అద్విరుక్తంబు లనుటచే తేప తేపకు; తఱచుగ ననుటచే తడవకు ఇత్యాదు లెఱుంగునది.

వ్యా. తడవ తూరి తేప మాటు సారి మున్నగునవి వారార్థక శబ్దంబులు. ఇవి ద్విరుక్తములుగ వచ్చినప్పుడు తేపతేపకు తడవతడవకు నిత్యాదిగా సరూపము లేర్పడును. అద్విరుక్తములుగా నున్నప్పు డివి తఱచుగా తమకుముందు సంఖ్యావాచకములు గల్గి యుండును. తఱచుగానను టచే సంఖ్యాపూర్వకములు కాని యద్విరుక్త వారార్థకశబ్ద ములు అరుదని తెలియవలెను. తడవకు నిత్యాదు లరుదైనవనుట.

సూ. ౨౨. ఒకండ్వాదులు పరంబులగుచోఁ దఱచుగ నుక్ బదికగు.

ఉ. పదునొకండు, పదునొకండ్రు; పదుమూఁడు, పదుమువ్వురు, పదునాలుగు, పదునలుగురు; పదునేను, పదునేగురు; పదునాఱు, పదు నాఱుగురు; పదునేడు, పదు నేడుగురు; పదు నెనిమిది, పదు నెనమండ్రు. తఱచుగ నను,టంజేసి పదియాఱు పదా ఱిత్యాదిరూపంబులును గ్రాహ్యంబులు. 'క. పోరులఁ గర్తుండు పదాఱవ, కళకు సమానుండు గాఁడు కవ్వడితోడన్.' భార. అర. ౨ ఆ. మొ.

వ్యా. ఒకండు + ఆదులు=ఒకండు మొదలైనవి, పరంబులు అగుచున్ = పరములైనప్పుడు, పదికిన్=పదియను శబ్దమునకు, తఱచుగన్=ప్రాయికముగా, బహుళముగా; ఉక్, అనుక్ వచ్చును, అంతాగమముగానని శేషము. ఉదా. పది + ఉక్ + ఒకండు= పదునొకం డిత్యాదులు. ఉక్కాగమము తఱచనుటచే ఆగమము రానియుదలుం గలవు వ్యాఖ్యానమున్. ఉదా. పదియా ఱిత్యాదులు.

సూ. ౨౭. పదికి రెండిరు దొమ్మిదులు పరంబులగునపుడు బిందుపూర్వక డకారంబును ద్విరుక్త నివర్ణంబును బిందువును క్రమంబుగ దివర్ణంబున కగు.

ఉ. పండ్రెండు, పన్నిరువురు, పన్నిద్దఱు, పందొమ్మిది, పందొమ్మండ్రు.

వ్యా. పదికి (a) రెండు పరము కాఁగా, దివర్ణస్థానమున బిందుపూర్వక డకారంబు వచ్చును. పండ్ + రెండు = పండ్రెండు. (b) ఇరుశబ్దము పరము కాఁగా దివర్ణస్థానమున ద్విరుక్త నివర్ణము వచ్చును. పన్ని + ఇరువురు, పన్ని + ఇద్దఱు = పన్నిరువురు, పన్నిద్దఱు (c) తొమ్మిది పరము కాఁగా దివర్ణస్థానంబున బిందువు వచ్చును. పందొమ్మిది — ఇది బాలవ్యాకరణము సంధి ౩౬ వ సూత్రము క్రింద సాధింపఁబడినది.

సూ. ౨౮. పది యుత్తరపదంబగుచో నేను దొమ్ములనుమ్ములకు బిందువును, ఎనికెనను, ఏడునకు వర్ణవ్యత్యయంబును, ఆ పరుషంబునకు సరళంబును క్రమంబుగ నగు.

ఏఁబది, ఏఁబండ్రు; తొంబది, తొంబండ్రు; ఎనుబది, ఎనుబండ్రు; డెబ్బది, డెబ్బండ్రు. మొ.

వ్యా. ఏను పూర్వపదమును పది యుత్తరపదమునుగా సమసించిన 'ను' స్థానమున బిందువును పరుషమునకు సరళాదేశమును వచ్చును. ఏను + పది = ఏఁ + బది = ఏఁబది. దీర్ఘముమీఁద సాధ్యపూర్ణము లేనందున ఏంబది అని కుదురదు. అట్లే తొమ్ము పూర్వపదముగను పది యుత్తరపదముగను ఒండొంటితో సమసించిన 'మ్ము' స్థానమున బిందువును పరుషమునకు సరళాదేశమును వచ్చును. తొమ్ము + పది, తొం + బది, తొంబది అంట ఇఁక ముందు శబ్దంబులందక్క నుడి తొలి హ్రస్వముపై ఖండబిందువు లేవి తొఁబది అని కుదురదు. ఎని — ఇది ఎనిమిది శబ్దలుప్తశేషము. ఎని పూర్వపదముగను పది యుత్తరపదముగను సమసించిన 'ఎని'కి సర్వాదేశముగా 'ఎను'ను పరుషస్థానమున సరళమును వచ్చి ఎనుబది అని యగును. ఏడు పూర్వపదముగను పది యుత్తరపదముగను సమసించిన, ఏడు + పది అనియుండఁగా ఏడు శబ్దమునకు (a) వర్ణవ్యత్యయము గల్గి

డు + ఏ=డే + పది (b) పరుషమునకు సరళమువచ్చును డే + బది (c) మీఁది (౨౫) సూత్రముచే దీర్ఘమునకు హ్రస్వముఁరాఁగా డెబది. శబ్దపరిచ్ఛేదము సూ. ౧౦౦ చే ద్విత్వమువచ్చిన డెబ్బదియగును.

సూ. ౨౫. పది యుత్తరపదం బగుచోఁ బూర్వపదంబు దీర్ఘంబునకు హ్రస్వంబగు. ఏను నేకు రాదు.

ఉ. ముప్పది, ముప్పండ్రు; నలువది, నలువండ్రు; అఱువది, అఱువండ్రు.

వ్యా. సమాసంబులం బది యుత్తరపదం బగునేని, పూర్వపదముల దీర్ఘమునకు హ్రస్వమువచ్చును. మూఁడు + పది; బాల. సమా. సూ. ౧౭ చే డులోపము. మూ + పది; ప్రకృతసూత్రముచే హ్రస్వము ము + పది. శబ్ద. సూ. ౧౦౦ చే ద్విత్వము: ముప్పది. ఇట్లే నాలు గు లకును హ్రస్వముఁరాఁగా నలువది అఱువ దీత్యాదులు. ఏను నకు హ్రస్వప్రాప్తిలేమి ఏఁబది యనియే రూపము.

సూ. ౨౬. కొన్నిచోట్లల నీ సమాసపదంబులు యువర్ణవ్యవహితంబులు నగు.

ఉ. 'అక్రూర పరమునఁ బదియు రెండేడు లప్పుడేతెంచె మోక్కుడు, జనపదంబున నుండి.' భార. అది. ౩ ఆ. 'తే. ప్రసూనలగు వేలుపులలోన దొరసియున్న, పదియు నొక్కండ్రు రుద్రులఁ బాలు విడిచె.' కాశీ. ౭ ఆ. మొ.

వ్యా. 'పదియు రెండేడులు' 'పదియు నొక్కండ్రు' ఇత్యాదులలోని యువర్ణ వ్యవధానము సరసికొనవలెను. వ్యవహితంబులును—ఇచ్చటి నుపర్ణనము సూత్రాంతర సాధితరూపాంతర సముచ్చాయకము.

సూ. ౨౭. కఱకంఠుఁడు బహువ్రీహి.

(చూ. సంజ్ఞా. సూ. ౯ ఉ.) దీని సహోబలపతి పండితుఁడు మిశ్రబహువ్రీహి యనెఁగాని యది యట్లగుట దుర్ఘటము.

వ్యా. సంస్కృతమున బహువ్రీహి సమాసమగు గరకంఠ శబ్దమే తద్భవమై 'కఱకంఠుఁ' డైనది. ఇద్దానిని మిశ్ర బహువ్రీహి యనినచో నాంధ్ర వ్యాకరణసంస్కారము లేకుండుటచే ననింద్యగ్రామ్య మనవలసియుండును. అనింద్యగ్రామ్యములలో దీని నుదాహరించి తద్భవములలో శకటరేఫ ముండదని చెప్పుటచే సూరిగూడ నహోబలపండితునే యనుసరించి సామాసిక గ్రామ్యత నంగీకరించినట్లు ఊహింపనగును.

సూ. ౨౮. కొన్నియెడల మహద్ద్వంద్వంబునం బూర్వపదాంత్య స్వర్ణంబునకు దీర్ఘంబునుం గాన్పించెడు.

ఉ. 'అన్నాదమ్ములు' ఉ. హరి. ౪ ఆ. 'అప్పా చెల్లెండ్రు.'
నిర్వ. 3 ఆ. 'తల్లీదండ్రులు.' భల్లా. ౪ ఆ.

వ్యా. 'అపి మాషం మషం కుర్యాచ్ఛన్దో భఙ్గం న కారయేత్' అను న్యాయయున ఛందోనిర్బంధమున వచ్చిన ఈద్వంద్వ పూర్వపదాంత్య దీర్ఘములు క్వాచిత్కములు ఉపేక్ష్యము లని సూరి యెంచియుండును.

సూ. ౨౯. ఒకానొకచో ద్వంద్వంబునం బూర్వపదంబు క్లీబసమం బగు. అగుచో నా నువర్ణకం బగు లోపంబగు.

ఉ. 'అండదండములు.' [illegible] ౫ ఆ. 'వచ్చనచ్చములు' వేం.
పంచ. ౧ ఆ. [illegible]

వ్యా. 'అప్పచెల్లెండ్రులోని' డ స్త్రీసమంబు ప్రాయికంబుగా ద్వంద్వంబగు'నని బాల. సమా. [illegible] ౭. [illegible] ద్వంద్వసమాసంబులం బూర్వపదములు ప్రాయికంబుగ స్త్రీసమములగు [illegible]. ప్రాయికంబుగ ననుటచే న స్త్రీసమంబులుం గ్వాచిత్కముగ నుండునని [illegible]. పూర్వపదము స్త్రీసమముగ నే కాక క్లీబసమముగను నుండనగునని స్పష్ట [illegible] సూత్రించె.

సూ. ౩౦. [illegible] కృదంతశబ్ద ఘటితం బేకవచనాంతం బగు.

[illegible] 'సూడుగుడ్డ' 'దూడగాడు' [illegible] ౪ ఆ. 'వరిదాపు.' భోజ.
౨ ఆ. 'రేవగలు,' రామా. ౨ ఆ. 'లోఁతుదగులు,' హరి. ఉ. ౫ ఆ.

ను శబ్దంబుచేఁ గూరగాయ లిత్యాదులు బహువచనాంతంబులు నగు నని యెఱుఁగవలయు.

వ్యా. బాల. లో ద్విగువునకుమాత్రమే ఏకవచనాన్తత విధింపఁబడిరియు. ఇందు అప్రాణివాచక ద్వంద్వమునకుఁగూడ కొన్నియెడల ఏకవచనాన్తతె గల్గునని చెప్పుచున్నాఁడు.

సూ. 3౧. భావద్వంద్వంబునం దొలిపదంబు టవర్ణకంబునకు లోపంబగు. టవర్ణకం బిటఁ గృత్ప్రత్యయంబున కుపలక్షణంబు.

ఉ. 'ఔొగాములు.' (అవుట+కామి) పర. 3 ఆ. 'చెల్లు చెల్లములు.' (చెల్లుట+చెల్లమి) వేం. పంచ. ౧ ఆ. 'వచ్చురాములు.' (వచ్చుట+రామి.) పాండు. ౪ ఆ. 'వినివినములు' (వినికి+వినమి.) సా. ౨ ఆ. మో. (వినికి=వినుట.)

వ్యా. 'టవర్ణకంబు భావంబునం దగు'నని బాల. క్రి. సూ. 3౫. టవర్ణయంత ముతో శబ్దాంతరము ద్వంద్వంబున సమసించిన భావద్వంద్వం బగు. దానం దొలి పదంబు టాంతంబై యుండుంగదా. ఆ టవర్ణకంబునకు సమాసంబుల లోపం బిట చెప్పఁబడుచున్నది. పూర్వపదంబు టప్రత్యయాంతమై ఆ ప్రత్యయము లోపించుటేకాక పూర్వపదంబు కృత్ప్రత్యయాంతమై ఆ ప్రత్యయము లోపంచుటయుం గలదు. కావునఁ జెప్పుచున్నాఁడు 'టవర్ణకం బిటఁ గృత్ప్రత్యయంబున కుపలక్షణంబు.' అని. 'వినికి' కృత్ప్రత్యయాంతోదాహరణము 'ఇకి కోర్యాదుల కగు' నని. బాల. కృ. సూ. ౧౬.

సూ. 3౨. ద్వంద్వంబునం బూర్వపదాంత్యావయవంబునకు లోపం బొండెనగు.

ఉ. 'పుట్టు గ్రుంకు గట్టు.' య. ౫ ఆ. 'తోవదమ్మి విందు.' రామా. 3 ఆ. 'విన్నకన్నది.' వి. పు. ౨ ఆ. పుట్టు గ్రుంకు గట్టనఁగా పుట్టుగట్టు క్రుంకుగట్టు. ఇట్టింతట నెఱుంగునది.

వ్యా. ఒండెక్ =వైకల్పికముగా, అగుక్ = వచ్చును ఏది వచ్చుననఁగా— 'లోపము.' దేనికనఁగా 'ద్వంద్వంబునం బూర్వపదాంత్యావయవంబునకు.' ఉ. పుట్టు

గట్టు+గ్రుంతగట్టు — ఇట పూర్వపదము 'పుట్టుగట్టు' దాని యంత్యావయవము 'గట్టు' దానికి వైకల్పికముగ లోపము రాఁగాఁ పుట్టు+గ్రుంతగట్టు. గట్టు రెండగుటం జేసి బహుత్వముగల్గి పుట్టుగ్రుంతగట్లని యైనది. ఇట్టివితరము లూహ్యములు.

సూ. 33. ఒకానొకచో ద్వంద్వంబు మిశ్రంబును అందలి పూర్వపదంబు క్లీబసమంబునుగఁ గానంబడియెడి.

ఉ. అపసర మక్కలలు, 'క. అవసర మక్కలలం గైదువు కర్జములందు వేట దోటలయందున్, దవులైన పాంతలెంకల, మవుటన్ మముఁజూడు మోపినపు డైనన్.' రామా. ౨ ఆ.

వ్యా. అవసర మక్కలలు=కాలపుపనులు. కైదువు కర్జము=ఖడ్గకార్యము — ఈ ప్రయోగములు రెండును మిశ్రద్వంద్వము లనక షష్ఠీతత్పురుషములని చెప్పరాదా? షష్ఠీసమాసమున నుగాగమ మితరనియతమున సార్వత్రికము గాదుగదా.

సూ. 34. ఒక్కొకచో సమాసగత పూర్వపదంబు వ్యవహితోత్తర పదం బొంటితోడను వాని పెక్కింటితోడను నన్వయించెడి.

ఉ. 'రాహుకంఠము తెగి దేహము ధరణిఁబడియె.' భార. ఆది. ౨ ఆ. 'క. ఒక్కొక [illegible] కన్నను జెరియలును, జెక్కును జనుదోయి మూఁపుఁ జెలువగు చేతుల్ ' ప్రక్కలును బిలుఁదును గాలును, నక్కజముగ [illegible] మెఱుఁ దనరించెన్.' సభా. ౧ ఆ. 'క. పరుల ధనమును నీ విద్యా, పరులలో [illegible] తేజమును నీ బలమును మనల, బెరియఁగ నసహ్యపడును, నన్నరుఁడు [illegible] నధిపా.' భార. ఉద్యో. ౨ ఆ. 'క. [illegible] బడిగడపల, నేయిఁ బెరుఁగుఁ బాలుఁ [illegible] నీ ప్రియ [illegible].' పాం. పూ. 3 ఆ.

వ్యా. 'రాహువుయొక్క కంఠము తెగి రాహువుయొక్క దేహము ధరణిఁబడియె' నని వాక్యము రూపాంతరము నొందవలెను. 'రాహుకంఠ' మనుచోట పూర్వావయవమగు రాహుశబ్దము 'కంఠము తెగి' యను పదములచేతని వ్యవధానమున్నను దేహశబ్దముతో సంబంధించుచున్నది. వ్యవహితోత్తరపదం బొంటితోడ నన్వయించుట కిది యుదా

హరణము, వ్యవహితోత్తరపదంబులు పెక్కింటితో నన్వయించుట కుదాహరణములు కడమవి.

సూ. 3౫. కొన్ని యెడల సిద్ధసమాసమధ్యగత పదంబులతోఁ దద్భిన్న పదంబుల కన్వయంబు చూపఁబడెడి.

ఉ. 'బహు వేదఘోషములఁ జేసి నిరస్త సమస్త కిల్బిషోత్కరు లగుచున్న ధన్యులు.' భార. అర. ౧ ఆ. 'వారి యస్మదీయోరు చమూ సమూహాములు.' హరి. ఉ. ౭ ఆ. 'అఖండితరూపవిలాస సంపదఁ గాంచిత పంచబాణుఁడగు వాని.' స్వా. 3 ఆ. 'అం దొకటిచే జని లోభప పీడయై.' కళా. ౫ ఆ. మొ.

వ్యా. 'నిరస్త సమస్త కిల్బిషోత్కరు'లను సిద్ధసమాసమున 'నిరస్త' యను నేకదేశముతో 'బహు వేదఘోషములఁ జేసి' యనుదాని కన్వయము. 'అస్మదీయోరు చమూ సమూహాములు' అను సిద్ధసమాసమున 'ఉరు చమూ సమూహాము'లను నేకదేశముతో భిన్నపదమగు 'వారి' కన్వయము దీని నేకదేశాన్వయమని పేరు.

సూ. 3౬. ఆచ్ఛికసమాసంబులం దఱచుగ వర్ణలోపాగమాదేశ వికారంబులు నిత్యవైకల్పికములుగాఁ బెక్కులు గానంబడియెడి.

ఉ. 'అందాఁక (అంత + దాఁక), ఇట్లు ఇందాఁక, ఎందాఁక. అచ్చతెల్పు (అచ్చము + తెల్పు), ఆఁబోఁతు (ఆవు + పోఁతు), ఆవల (ఆ + వలను), ఇట్లు ఈవల. ఇబ్బంది (ఇరు + బంది), ఇరుసవి (ఇరుగు + చెవి), ఉద్దరి (ఉద్ద + దరి), ఎడవంక (ఎడమ + వంక), ఇట్లు వలవంక. ఎగుదల (ఎగువ + తల), ఇట్లు దిగుదల. పీటపాలు (పీటము + పాలు), కప్పురవిడెము (కప్పురము + విడెము), కవ్వడి (కవ + వడి), కుఱుచమాఁపు (కుఱుచ + మాఁపు), గందవొడి (గందము + పొడి), గుండ్రకడుపు (గుండ్రము + కడుపు), గొబ్బండు (గొప్ప + పండు), చిత్తరుబొమ్మ (చిత్తరువు + బొమ్మ), చిమ్మనగ్రోవి (చిమ్మనము + గ్రోవి), చిఱుచప్పుడు (చిఱుత + చప్పుడు), చెంద్రకావి (చెంద్రము + కావి), ఇట్లు చందుర

౯౯. చనుమఱు (చను + మఱక), చప్పరమంచము (చప్పరము + మంచము), చొక్కసగతులు (చొక్కము + సగతులు), తెగుదారి (తెగువ + దారి), దట్టకెంపు (దట్టము + కెంపు), దొంతర (దొంతి + తరఁగ), నడురేయి (నడుము + రేయి), నాన్నాళ్లు (నాలుగు + నాళ్లు), నాటకసాల (నాటకము + సాల), నిక్కలు (నిక్కము + కల), నిడుమోము (నిడుద + మోము), నెత్తపలక (నెత్తము + పలక), పనిపట్టు (పసిమి + పట్టు), పెందుఱుము (పెనుపు + తుఱుము), పెత్తనము (పెద్ద + తనము), పొంగట్టు (పొన్ను + గట్టు), బాపురె (బాపు + పురె), బెబ్బులి (పెద్ద + పులి), బెల్లమండెఁగ (బెల్లము + మండెఁగ), బొందశిము (బొంతి + పశిము), బోనపుట్టిక (బోనము + పుట్టిక), మిండతపసి (మిండఁడు + తపసి), ముంగల (ముందు + కలను), ఇట్లు వెనుకల. మున్నేడు (మున్నుడు + ఏడు), ఇట్లు ముయ్యేడు మొ. మోసల (మోఁగ + సాల), సరసపన్నల (సరసము + పన్నెల), వలచెవి (వలను + చెవి), వాఁకిలి (వా + కిలుసు), వాలురమ్ము (వాలు + అమ్ము), వేగురుఁజుక్క (వేగు + చుక్క) సగపాలు (సగము + పాలు), సాఁబాలు (సాము + పాలు), సుంకిగరుసు (సుంకము + గరుసు), ఇత్యాదు లూహ్యంబులు. ఇందు చేటకోకిలత్యాదులు కొన్నిటియందు వర్ణాగమాదేశవికారములు నిత్యములనియు, కొండాకొత్యాదులయందు వైకల్పికములనియు, తెలియవలయును. వీని గొక్కొక్కటికిఁ బ్రయోగంబులు పెక్కులుగలవు గాని గ్రంథవిస్తరభీతిచే నవి యుదాహరింపఁ బడవయ్యెను.

౧౦౦. అచ్ఛిక సమాసములలో గొన్నిచోట్ల నిత్యములుగను గలుగు వర్ణలోపములు వర్ణాగమములు వర్ణాదేశములు వర్ణవికారములు పెక్కు తెలుఁగుల నుంటచే వాని నొక్క నియమమునకు గట్టుపరుప రాదని యుంచి వానినిట్ల నిపతించుచున్నారము. అందాఁ దేత్యాదులలో వర్ణలోపమును, ఇబ్బంగి గొబ్బండ్ల్యాదుల వర్ణాదేశమును, వాలురమ్ము వేగురుఁజుక్కాదుల వర్ణాగమమును, కప్పడీత్యాదుల హాల్లు పొల్లుగ మిగులుట మున్నగు వర్ణవికారములను గల్గినవని యెఱిఁగికొనవలెను.

అలుక్సమాసము.

వ్యా. లుక్కనఁగా లోపము. విభక్తి లోపించు సమాసము లుక్సమాసము. అలు క్కనఁగా లోపింపకుండుట. విభక్తి లోపింపని సమాసము అలుక్సమాసము.

సూ. ౩౭. కొన్నియెడల సప్తమీ తత్పురుషమునందు సవర్ణకంబునగు.

ఉ. 'కువలయంబున వారు.' భార. ఆను. ౨ ఆ. 'వారిజాంబకోమున వారెల్ల.' భార. ఆది. ౫ ఆ. 'క. ధరణీ, తలనాథ పురుషునకు నిప్పులు భార్యలకు పాచుఁజిత్తమున దుఃఖంబుల్.' భార. ఆర. ౭ ఆ. 'నిజకులం బున వారికెల్ల.' హరి. పూ. ౧ ఆ. 'క. అనఘు యయాతియు దేవలశర్మ, బునవాఁడు.' హరి. పూ. ౨ ఆ. మొ. ను శబ్దంబుచేఁ గువలయమునందలి వారు. మొ.

వ్యా. 'అందలి' యను నర్థమున సవర్ణకయోగము ప్రయోగములం గొండొక కన్పట్టుచున్నను, బాల. లో తత్సాధకవిధి న్యాగర్తమునందును అగోచరమగు నీసూత్ర ముచే నితఁడు తీర్చినాఁడు.

లుగలుక్సమాసములు.

వ్యా. ఇవార్థక శబ్దఘటిత సమాసంబులం గొన్నిచోట్ల విభక్తి లోపించుటయుఁ గొన్నిపట్ల నది లోపింపకుండుటయుంబట్టి అట్టివానిని లుగలుక్సమాసము లను చున్నాఁడు.

సూ. ౩౮. అట్లు పోలె బలె వలె శబ్దంబు లివార్థకంబులు ఉపమేయము ప్రథమాంత మగునపు 'డట్లు' పరంబగుచో నుపమానంబు లగు నామ తదస్మ దుష్మ దాత్మార్థములకు షష్ఠియు, పోలె బలె లు పరంబు లగుచో నామ తచ్ఛబ్దార్థములకుఁ బ్రథమయును నస్మ దర్థ ప్రభృతులకు ద్వితీయయు, వలె పరం బగుచో నామ తచ్ఛ బ్దార్థంబులకుఁ షష్ఠియు నస్మదర్థాదులకు షష్ఠీద్వితీయలందు యం దెదియే నొక్కటియుఁ గ్రమంబుగనగు. ఉపమేయము ద్వితీయా

ద్వ్యంత మగునపుడు పోలె ప్రభృతులు పరంబులగుచో నుపమానంబుల కుపమేయవిభక్తుల యగు. పోలినయెడఁ దచ్ఛబ్ద మేతదాదులకు నుపలక్షణముగా గ్రహించునది. అట్లు కరణ్యాదులకు గ్రాహకము.

ఉ. క్రమముగాఁ జూచునది. ఉపమేయము ప్రథమాంత మగునపుడు—నారాయణునట్లు, 'ఉ. పాయక పాకశాసనికి భారత ఘోర రణంబునందు నారాయణు నట్లు' భార. ఆది. ౧ ఆ. (ఉదాహరణములు కొన్ని కొంత కొంత ప్రాయంబగును గాన వానిని సందేహముదీఱ నాయా గ్రంథములం దక్కడక్కడఁ దడముట్టఁ జూచుకొనునది). బకుని యట్లు, 'తే. మనుజ భక్షణంబు చేసితివేని బకునియట్లు, చత్తురు.' భార. ఆది. ౭ ఆ. ఇట్లు నలునట్లు. మొ. 'జలధరసమితియట్లు' భార. అర. ౨ ఆ. 'గజమునట్లు' 'ఆ. పుత్త్ర దార బంధు మిత్త్ర సక్తుఁడు రొంపిఁ, బడిన గజమునట్ల యడరు నొందు.' భార. శాం. ౨ ఆ. ఇట్లు, వాని యట్లు, నాయట్లు, నీయట్లు, తనయట్లు.—'చంద్రికయుఁ జంద్రుండు వోలె.' కళా. ౪ ఆ. పేదవోలె, అగ్నివోలె, అమృతమువోలె. 'క. అని పలికెడు చెలిపలుకులు, తన కమ్రుకమువోలె హృదయతాపము నడఁపక.' కళా. ౬ ఆ. 'పరికోఁడువోలె.' భార. ఆది. ౮ ఆ. 'పాముల వాఁడుపోలె;' ౯ ఆ. ౨ ఆ. నన్నుఁబోలె, నిన్నుఁబోలె, 'శా. కానీరా యిటువంటి నీతము లనేకంబుల్ నినుంబోలె వి,న్నా నేనుర్.' శశాం. ౩ ఆ. ఇట్లు తన్నుఁబోలె. మొ.—రాముఁడుబలె, 'వేల్పు బలె,' కళా. ౧ ఆ. 'ఆమరసాంకుసిరుబలె.' హరి. ౩ ఆ. 'గోరుబలె.' కళా. ౭ ఆ. ఇట్లు వాఁడుబలె, నన్నుబలె, నిన్నుబలె, తన్నుబలె. మొ.—రాముని వలె, వానివలె; నావలెఁ నన్నువలె, నీవలె, నిన్నువలె, తనవలె తన్నువలె.—బహుత్వంబున.—బకులయట్లు, చంద్రులువోలె, రాములుఁబలె, రాములవలె. మొ. 'క. పూరు పురూరవులట్లు భ,గీరథరఘుపతులయట్లు.' భార. అర. ౨ ఆ. 'ఎ, గీ. పరిభవంబులఁ, బడిలి నిట్టి నన్నుఁ బొంద

వుల్ సూచుచు, నుండి రొరులువోలె నుక్కడఁగి.' భార. అర. ౧ ఆ. 'క. మాయ ట్లిడుమలఁబడిన నరులు గలరె యొరులు పరమమునీంద్రా.' భార. అర. ౨ ఆ. 'వ. మమ్ముంబోలె నొద్ద నావరాఘకత్వంబున భరంపడి సవిశేషంబుగా నధ్యయనంబు సేయింపకుండుట మాకు వరంబు.' భార. శాంతి. ౬ ఆ. ఇత్యాదు లెఱుంగునది. (ఇప్పటికిఁ దగినవి దొరకమిం జేసి యిందుఁ గొన్నింటికిం బ్రయోగంబులు వ్రాయఁబడవయ్యె.) ద్వితీయా ద్యంత మగునపుడు—ఉ. 'భీరులఁబోలె నేల వణఁకించెదు మాటల మమ్ము.' భార. అర. ౬ ఆ. 'క. జ్ఞానులచే మానులచే, దానులచే యోగి సంవిధానులచేతన్, బూనిన బద్ధం డగునే, శ్రీనాథుఁడు భక్తియుతుల చేతం బోలెన్.' భాగ. ౧౦ స్కం. పూ. 'సీ. ఏ మహాత్ములచేత నీఁగ త్రయము నాప్యాయితం బయ్యె నయ్యమృతకరుని, చేఁబోలె.' భోజ. ౧ ఆ. 'చ. వెనుకఁ గ్రమక్రమంబున నవీనముగా నుదయంబునొందెఁ బెం, పౌనర నృపాల యీతనికి నుత్తమ మధ్యమ వృద్ధ ధర్మ దర్శనమున ద్రవ్య కర్మ గుణ జాతివిశేష వివేచనంబు బాలురకును బోలె మానసములో నిఖిలవ్యవహార హేతువై.' కళా. ౧ ఆ. 'నీవు ననుంబోలె నార వీరలన్ వేడుకఁ జూతువో.' కళా. ౬ ఆ. 'దేవరయుంబోలె నవ్వధూటికిన్ దొత్తగుచుం బనుల్ సలుపుదున్.' కళా. ౪ ఆ. ఇట్టితరంబు లూహ్యంబులు.

వ్యా. ఇవార్థకంబులం జెప్పుచున్నాఁడు 'అట్లు పోలె బలె వలె శబ్దంబు'లని. కరణి కైవడి క్రియాదు లివార్థకశబ్దము లింకనుం గలవు. పైనిం గూర్చి చెప్పుచున్నాఁడు 'అట్లు కరణ్యాదులకు గ్రాహకము' అని. ఇవి పరమగునప్పుడు ఉపమేయమునకు గల్గు విభక్తిపరిణామములం జెప్పుచున్నాఁ డీసూత్రమున. ఉదాహృతములం గొన్నిట విభక్తికిలోపంబును (ఉదా. నారాయణునట్లు, నావలె, మొ) కొన్నిట విభక్త్యలోపమును (ఉదా. చంద్రుండువోలె పరికాఁడువోలె, మొ.) గల్గుటచే నివి లుగలుక్సమాసములన నెంతయుం దగియున్నవి. ఈ సూత్రమువలన నేర్పడు రూపములకన్నింటికిని ప్రయోగములు వ్రాయఁబడనందులకు హేతువుఁ జెప్పుచున్నాఁడు 'ఇప్పటికిఁ దగినవి దొరకమిం జేసి' అని, 'ఇట్టితరంబు లూహ్యంబులు.

సూ. ౩౯. ప్రథమాంతములమీఁద పోలె బలె పోనిశబ్దంబులు ద్రుత పూర్వకంబులు విభాషనగు.

ఉ. 'సముద్ధత హవ్యవాహుఁడుం బోలెన్.' హరి. ఉ. ౧౦ ఆ. 'సింహకిశోరమునుబోలె.' భార. స్త్రీ. ఆ. 'నిధిఁగన్న పేదయుంబోలె.' భార. అను. ౪ ఆ. 'అగ్నియుంబోలె.' భార. ఆది. ౨ ఆ. 'తగరును బోలె.' నిర్వ. ౪ ఆ. 'బూడిదపండునుబోలె.' పాండు. ౫ ఆ. 'అమృత ధారాపాతంబునుబోలె.' భార. అర. ౨ ఆ. 'తే. అనిన విని యేమి చెప్పఁగ నపుటనున్న, వారలెల్లఁ జిత్తరువున వ్రాసినట్టి, ప్రతిమలును బోలె నతి నిశ్చలత నొంది, సభవు గనుపట్టె రత్నఖచితంబునొంది.' కళా. ౫ ఆ. 'పసిడింపుఁ బుట్టలుఁగుఁ బందమునుంబలె.' యయా. ౫. ఆ. 'ఉ. మత్తత విభ్రమాగతమదద్విపరాజము ద్రవప్రసూనధన్వికం, గత్తులొసంగినట్టి జన ఘోషణ సుఘోషనాముఖయు నుత్యుత్తమ మేగతిం గలిగెనో కద। నీకు సుధాఖ్యగారపుటన్, పంక్తినలీల రక్కసుల కంచిత పుణ్యజనాఖ్యయుం బలెన్.' కళా. ౪ ఆ. 'ఘూర్ణిత విశేషములుం బలె.' కళా. ౩ ఆ. ఇత్యాదు లూహింపఁగునది.

వ్యా. పిస్తువులకు ప్రథమాంతపదము పట్టె యుక్కలు కళలని సూర్యుక్తము. పోలె బలె పోని—యను నిపాతశబ్దములు పరములగునప్పుడు ప్రథమాంతములపై ద్రుతము వైకల్పికముగఁ గల్గునని యిటఁ జెప్పఁబడినది. ద్రుతముగల్గు నుదాహరణము లిచ్చుచున్నాఁడు—'హవ్యవహుఁడుంబోలె'న్నిత్యాది. ద్రుతముగల్గని యుదాహరణములం 'బరిరాఁడుపోలె' 'చంద్రుండుపోలె' న్నిత్యాదులం బూర్వసూత్రముక్రిందఁ జూచుకొనునది.

సూ. ౪౦. కొన్నిగూడల సుసమాసంబులు పెక్కులగుచో నివి కడదాని కొక్కటికి సమాప్తి

ఉ. 'ఎ. గీ. కమలమండలంబు నాగలోకంబు దలిరుఁ, బాన్పు పెల్లుఁబ్రంతియున జము బానసంబునింటిలోపలపోలె.' నిర్వ. ౪ ఆ. 'సింద్రుఁడును చంద్రుఁడునుబలె' ప్రభా. ౧ ఆ. మొ.

వ్యా. ఇవి యనఁగా పూర్వ పూర్వతర సూత్రోదాహృతోపమావాచకములగు నివార్థకములు. ఉపమానములు పెక్కులుండుచోట నివార్థకము లొక్కొక్కదానికిని వేర్వేఱుగ ననుప్రయుక్తము గాఁదగియున్నను కొన్నియెడలం గడపటి యుపమానమునకు మాత్రమె యనుప్రయుక్తమై యున్నదని చూపుచున్నాఁడు.

సూ. ౪౧. పోలె ప్రభృతులు తఱచుగఁ బ్రథమాదివిభక్త్యంత నామంబులకంటెను తాదర్థ్యార్థక క్రియలకంటెను బరంబులయి యుత్ప్రేక్షాద్యోతకంబు లగు.

ఉ. 'ఏ. గీ. గచ్చు చమరిన దారు చక్రంపు బిళ్ల, వోలె.' స్వా. ౫ ఆ. (ప్రకారాంతరము—బిళ్ల యోయన. ఇట్లంతట నెఱుంగునది.) 'వ. 'శోకతప్తంబయిన తనహృదయంబు దడుపుచున్నదియుం బోలె.' భార. ఆర. ౨ ఆ. 'ధవుఁ గూర్మిఁ గొసరుచున్నవివోలె.' స్వా. ౫ ఆ. 'క. దినదినమునకుఁ గృశించెను, గనుకనియును ప్రపయు నిరప కారతఁ బోలెన్.' కళా. ౭ ఆ. 'సీ. తనుఁబాసి శశి దవ్వుచనిన నెవ్వగఁ బోలెఁ దొలిదిక్కు జవరాలు వెలుకఁ బాఱె.' స్వా. ౫ ఆ. 'గారయిచ్చు టకును బోలె.' స్వా. ౬ ఆ. 'తే. కలయ జగమునఁ గల యట్టి నలుపు లెల్లఁ, దెలుపులుగఁజేసి నీడలు తెలుపుసేయఁ,గా పళముగామిఁ బొడము దుఃఖమునఁబోలె, సాంద్రచంద్రిక తుహిన బాష్పములు గురిసె.' స్వా. ౩ ఆ. 'పయ్యంట కొంగది మాన్పఁగఁ బోలెఁ గాళ్లపైఁ బ్రబ్బి కొనెన్.' కళా. ౮ ఆ. 'సాహసపు టగ్గలికం బలె.' చంద్ర. ఇట్లితరంబు లెఱుంగునది.

వ్యా. పోలె ప్రభృతులనఁగా నివార్థక శబ్దంబులు. ఇవి యుపమావాచకము లగు నెడలం బూర్వసూత్రములం జూపఁబడినవి. ఇవే యుత్ప్రేక్షావాచకము లగు టెప్పుడో ఈ సూత్రమునం జెప్పుచున్నాఁడు. ఎప్పుడనఁగా—(a) ప్రథమాది విభక్త్యంతనామము లకు అనుప్రయుక్తములైన కొన్నిపట్టులగు ఉదా. బిళ్లవోలె (ప్రథమ) నిరవ కారతఁ

బోలెన్ (తృతీయార్థక ద్వితీయ) (b) తాదర్థ్యక క్రియలకు పరములైనప్పుడు తుమున్నర్థకములే తాదర్థ్యకములు ఉదా. ఇచ్చుటకునుబోలె, మాన్పఁగఁబోలెన్.' మొ.

సూ. ౪౨. మఱి యవి కొన్నియెడల నామంబుల ప్రథమాది విభక్తులు కొన్నింటికిఁ బరంబులై తథార్థకంబు లయ్యెడి.

ఉ. 'ఇపుడువోలె. కళా. ౭ ఆ. 'మున్నువోలె.' కళా. ౨ ఆ. ఎప్పుడు బలె.' కళా. ౭ ఆ. 'ఆ. మథనసమయఘూర్ణమానాబ్ధిఁబోలెఁ బెన్, ప్రోఁతలదర,' కళా. ౬ ఆ. 'వ. శరధి తరఁగలమీఁదనుంబోలె.' స్వా. ౩ ఆ. ఇత్యాదు లూహ్యంబులు.

వ్యా. పోల ప్రభృతిశబ్దములు కొన్నిచోట్ల 'తథా=ఆప్రకారముగా' నను నర్థము నిచ్చునని సూత్రార్థము. కొన్నియెడల నుపమావాచకంబులును కొన్నియెడల నుత్ప్రేక్షావాచకంబులు ననుటయేకాక, మఱికొన్నియెడల ప్రకార మాత్రార్థకము లగు ననుట.

సూ. ౪౩. అట్టి పోని బోఁటివంటి శబ్దంబులు వదర్థకంబులు. బోఁటి తనంతఁ బ్రత్యయార్హంబు నగు. అట్టి ప్రభృతులు పరంబు లగుచో నట్టు ప్రభృతి పరకనామాదులకుం బలెఁ బూర్వపదంబులగు విభక్తులు త్రివిధంబులం బరఁగు. అందు బోఁటి వంటులు సమానంబులు అవి పరంబు లగుచో నామార్థమునకు నామ తచ్ఛబ్దంబులకుం బోలెఁ గార్యంబు పోని పరం బగుచో డు వర్ణకంబు మీఁద ద్రుతంబు నిత్యంబు.

ఉ. రామునియట్టి, వానియట్టి, నాయట్టి, నీయట్టి, తనయట్టి, 'నీయట్టి పుణ్యాత్ముఁడు గలఁడే.' భాగ. ౧౦ స్కం. పూ.—'వ. గండభేరుండముంబోని పాని.' భార. అర. ౨ ఆ. సురకన్యవోని, సుకన్యయుంబోని, 'అనిమిషాంగనలు గనియును సురకన్యవోని కన్నియ"

భార. ఆది. ౪ ఆ. దేవివోని దెలియంబోని, 'ఎ, గీ. వరుణేంద్రుడు దేవియుం, బోనిదాని దేవయానిఁగనియె.' భార. ఆది. ౩ ఆ. నికుంజంబుఁ బోని, నికుంజంబునుబోని.' భార. ఆది. ౬ ఆ. పిడుగులువోని, పిడుగులుంబోని; 'ఘోరపుం బిడుగులువోని తూపులుం.' కళా. ౧ ఆ. నన్నుఁ బోని, నిన్నుఁబోని, తన్నుఁబోని. మొ. రామునిబోఁటి, వానిబోఁటి, తనబోఁటి, నాఁబోఁటి, నన్నుబోఁటి, నీబోఁటి, నిన్నుబోఁటి. మొ. 'క. ఏఁడెల్లబోఁటి బాలుఁడు, గాఁడు.' హరి. పూ. ౫ ఆ. ఇట్టి నాబోఁటి భీతుని నీకుఁ దోడనఁ బోలునే.' రా. అ. కాం. ౧ ఆ. 'నినుబోంట్లను నమ్మక యేనును బ్రతికెద' భార. శాంతి. ౩ ఆ. ఇట్లు మాబోంట్లు; మముబోంట్లు; మీబోట్లు, మిముబోంట్లు; మొ. 'ఉ. బోటుఁదనాలు చన్నె మిముబోంట్లకుఁ దక్కినవారికిన్ బలెన్.' కళా. ౭ ఆ. రామునివంటి, వానివంటి, తనవంటి, నావంటి, ననువంటి, నీవంటి, నినువంటి. మొ. 'దేవా దేవరవంటి నీకు కరుణాదృష్టిన్.' వి. పు. ౭ ఆ. 'కార్చిచ్చువంటి శాపంబు' భార. ఆది. ౧ ఆ. 'పెనునిట్ట తాటివంటి గుదియ.' జై. ౧ ఆ. 'నీవంటిఘనుఁడు.' వి పు. ౧ ఆ. 'నినువంటి నీతిపరులున్.' శకుం. ౩ ఆ. 'నిన్నువంటి పుణ్యనిరతుండు.' వి. పు. ౪ ఆ. ఇట్లు మావంటి, మమువంటి, మీవంటి, మిమువంటి యిత్యాదులు గ్రాహ్యంబులు. 'క. నావుడు ముని యిట్లను వత్సా వినుమావంటి తీర్థకావలికెల్లన్, మీవంటి గృహస్థుల సుఖజీవనమునఁ గాదె తీర్థసేవయుఁ దలఁపన్.' స్కా. ౧ ఆ 'ఎ, గీ. నాకు మిమ్మువంటి లోకోత్తరులకియ్యఁ, గలిగె నింతకంటె ఘనతగలదె.' వి. పు. ౭ ఆ. ఇతరంబులు ప్రయోగంబుల నెఱుంగునది.

వ్యా. అట్టి పోని బోఁటి వంటి శబ్దంబులు వదర్థకములు. 'వత్' ప్రత్యయార్థము నిచ్చునవనుట. వత్ ప్రత్యయార్థమనఁగా 'పోలిన' యనునర్థము. బోఁటి శబ్దమునకు ప్రత్యయములం గూర్పనగు ననుచున్నాఁడు. ఉదా. బోఁటిని బోఁటిచేత బోఁటికొఱకు నిత్యాది. అట్ట్యాదులకు స్వయము ప్రత్యయార్హత లేదు. వానికిం దదర్థకాదుల వ్యవధానముతో ప్రత్యయములఁ గూర్పఁజనును ఉదా. నాయట్టివానిని నీయట్టివానిచే

వె. 'అట్టు, మున్నగునవి పరములగునపుడు పూర్వపదములకుం బూర్వసూత్రములం జెప్పంబడిన విభక్తులే అట్టి మున్నగునవి పరములగునపుడును గల్గునని యీసూత్రము. పోలె బలె పోని శబ్దంబులు ప్రథమాంతములమీఁదివి ద్రుతపూర్వకంబులు విభాషనగునని ముందు సూత్రించియున్నాఁడు. ఇటం బోని శబ్దమునకుసూత్రము డుమంతముమీఁదిదానికి ద్రుతపూర్వకత నిత్యమనుచున్నాఁడు.

ఇది బాలబోధసుధాపరనామధేయ కుమారదేవపండితీయంబగు

ప్రౌఢవ్యాకరణ వివరణమందు

సమాసపరిచ్ఛేదము.

తద్ధితపరిచ్ఛేదము

తద్ధితము లనఁగా విశేష్యవిశేషణములగు శబ్దములమీఁద భావాద్యర్థములయందు రాఁదగిన ప్రత్యయవిశేషణములని యర్థము.

వ్యా. తద్ధితములను వివరించుచున్నాఁడు ‘ప్రత్యయవిశేషము’ లని. ఇవి దేనికిం గూడునన ‘విశేష్యములకు విశేషణములకు’ ననుచున్నాఁడు. ఏ యే యర్థములందన ‘భావాద్యర్థంబులం’ దనుచున్నాఁడు. భావార్థమునే సూరి త్వార్థ మన్నాఁడు. ఆదిశబ్దముచే అభావార్థము మతుబర్థము స్వార్థము మానార్థము దఘ్నార్థము మున్నగునవి గ్రాహ్యములు.

సూ. ౧. తద్ధిత ప్రత్యయములు పరంబు లగునపుడు పదంబుల డు వర్ణకాదులకు లోపంబగు.

వ్యా. చిన్నయసూరి సమాసవిభక్తికిమాత్రమే లోపము చెప్పియున్నను నది తద్ధితవృత్తికిని ఉపలక్షణము. కావున స్పష్టార్థ మాయర్థమును ప్రౌఢకారుఁ డిట సూత్రించుచున్నాఁడు.

సూ. ౨. తనవర్ణకంబు పరంబగునపుడు తచ్ఛబ్దార్థమునకు లోపంబు విభాషనగు.

ఉ. ఆఁకొన్నతనము, ఓర్వలేనితనము. మొ. పక్షమున ఆఁకొన్నవానితనము, ఆఁకొన్నదానితనము, ఓర్వలేనివానితనము, ఓర్వలేనిదానితనము. ‘పెల్లాఁకొన్నతనాన.’ భీమ. ౨ ఆ.

వ్యా. ఆఁకొన్నవానియొక్క తనము మొ. మొదటిరూపములు. ముందటిసూత్రముచే యొక్కకు నిత్యలోపము. ఈ సూత్రముచే ‘వాని’కి వైకల్పికలోపము. ఇట్లే అంతట నెఱుంగునది.

సూ. ౩. మతుబర్థంబునం దరి వర్ణకంబు పరంబగునపుడు పూజ సొన్నముల కడయచ్చునకు వైకల్పికముగాను నిత్యముగాను దీర్ఘంబగు.

ఉ. పూజారి, పూజరి; సొన్నారి.

వ్యా. అరవర్ణకము మతుబర్థంబున జాలామల కగునని బాల. తద్ధి. సూ. ౧౭. ఆ వర్ణకము పరమగునప్పుడు పూజశబ్దముయొక్క కడయచ్చునకు దీర్ఘము వైకల్పికముగ వచ్చును. కావునఁ బూజారి పూజరి యను రూపద్వయము, సొన్న శబ్దాంతాచ్చునకు దీర్ఘము నిత్యము, కావున సొన్నారి యని ఏకరూపము.

సూ. ౮. మతుబర్థంబునం జెంచునకుఁ త వర్ణకంబు పరంబగుచో నిత్వం బగు.

ఉ. చెంచిత 'క. చెంచితలఁ బింఛపత్త్ర చేలాంచితలన్' భాగ. ౧౦ స్కం. పూ. (గ్రామ్యజనుల పాటలయందును జెంచీత యని యికార దీర్ఘంబ వినంబడియెడి.)

వ్యా. కులవాచకంబునకు స్త్రీవాచ్యం బగునపుడు మతు బర్థంబునందు 'త' వర్ణకము వచ్చునని బాల. తద్ధి. సూ. ౧౯ త వర్ణకము వచ్చునప్పుడు చెంచు మాల శబ్దములకు సూరిగారు ఎత్వము సూత్రము చెప్పియున్నారు. చెంచెత, మాలెత. ఇచ్చట చెంచు శబ్దమునకు సూత్రము ఇత్వమును చెప్పఁబడుచున్నది.

సూ. ౯. చదుగు దుడుకు నిడుపుఁ కుం బుంస్త్వంబున మతు బర్థం బకారం బగు.

ఉ. చదుగాఁడు, దుడుకాఁడు, నిడుపాఁడు.

వ్యా. 'చదుగు' 'దుడుకు' 'నిడుపు' అను శబ్దములు మహద్వాచకములైనప్పుడు వానికి మతు బర్థంబున 'అ' కారము వచ్చును. ఆ ప్రత్యయాంతమునకు మగాది గణ గణనంబునం జేసి డున్ను వచ్చును.

సూ. ౧౦. వేలున కడవర్ణకంబు స్వార్థంబునం దగు.

ఉ. వేలడము.

వ్యా. 'వేలు' శబ్దమునకు 'అడ' అను ప్రత్యయము వచ్చును. 'స్వార్థంబునం' దనుటం జేసి ఆ ప్రత్యయము రానప్పుడు వేలుశబ్దార్థము కూడ నని గ్రాహ్యము. వేలు

+అడ—అనియుండ అమహన్నపుంసకముల కదంతములకు విహితమగు 'ము' ప్రత్యయము రాఁగా, వేఱడ మని రూపము.

సూ. ౭. వెల్ల కడి వర్ణకంబు స్వార్థంబునం దగు.

ఉ. వెల్లడి.

వ్యా. ఇట 'డి' వర్ణకమనినను చాలును.

సూ. ౮. తెలివి విరివి వినికి లేమి రాపులకుస్వార్థంబునం దిడి వర్ణకంబగు.

ఉ. తెలివిడి, విరివిడి, వినికిడి, లేమిడి, రాపిడి.

వ్యా. సూత్రపఠితశబ్దము లైదింటిలో నైదవది యుందంతమగుటచే నిట ప్రత్యయమును 'ఇడ' యనవలయుంనేగాని 'డ' యన్నంజాలదు.

సూ. ౯. ఇతవర్ణకంబింపు బిగు పోగులకు స్వార్థంబునం దగు.

ఉ. ఇంపితము; బిగితము, పోలితము.

వ్యా. ఇట బిగువు శబ్దమునకుం గడ వ్రాయి లోపించునని యుఁ జెప్పనగు. ము వర్ణకాగమము మీఁద నాలవసూత్రము క్రింద వ్యాఖ్యాతము.

సూ. ౧౦. ఇదవర్ణకం బొప్పు తప్పు పెల్లులకు స్వార్థంబునందును క్రొవ్వు బెట్టులకు మతు బర్థంబునందును నగు.

ఉ. ఒప్పిదము, తప్పిదము, పెల్లిదము; క్రొవ్విదము, బెట్టిదము.

వ్యా. 'ఇద' ప్రత్యయము వచ్చు తెలుఁగులం జెప్పుచున్నాఁడు—'ఒప్పు, తప్పు, పెల్లు' శబ్దములకు స్వార్థమందనియు, 'క్రొవ్వు బెట్టు' శబ్దములకు మతు బర్థమునందనియుం.

సూ. ౧౧. స్వార్థంబునం దిరి వర్ణకంబు వాఁపున కగు.

ఉ. వాఁపిరి.

వ్యా. వాఁపు—అనఁగా ఉబ్బురోగము. దానికి రూపాంతరమగు 'వాఁపిరి' లోని 'ఇరి' యనునది స్వార్థక తద్ధిత ప్రత్యయ మనుట.

సూ. ౧౨. కర వర్ణకంబు నాయఁక శబ్దమునకు భావంబునం దగు.

ఉ. నాయఁకరము.

వ్యా. కర ప్రత్యయము పరమగునపుడు నాయఁక శబ్దాంత్య కకారము లోపించును. కర ప్రత్యయము భావార్థమునందు వచ్చును. నాయఁకరము=అధిపత్యము.

సూ. ౧౩. కారవర్ణకంబు చెలి నయములకు భావంబునందును నుడి కొల తలకు స్వార్థంబునందు నగు. ఈ కకారమునకుఁ గొన్నియెడల గకారం బగు.

ఉ. చెలికారము, నయగారము; నుడికారము, కొలగారము.

వ్యా. 'కార' ప్రత్యయము రెండర్థములలోఁ గల్గుననుచున్నాఁడు—(౧) చెలి శబ్దమునకును నయము శబ్దమునకును భావార్థమునను (౨) నుడి శబ్దమునకును కొలఁతశబ్దమునకును స్వార్థమునను. నయము కొలతశబ్దములకు నంత్యవర్ణలోపమును వానిమీఁది కార ప్రత్యయమందలి పురుషంబునకు సరళాదేశమును అరసికొనవలెను.

సూ. ౧౪. చలికి మిరి వర్ణకంబు స్వార్థంబునం దగు.

ఉ. చలిమిరి.

వ్యా. మిరి ప్రత్యయము స్వార్థంబునం దనుటం జేసి చలి చలిమిరులు పర్యాయరూపములు.

సూ. ౧౫. టి వర్ణకంబొండు నంత్యవర్ణకంబునకు భావంబునం దగు.

ఉ. ఒంటి.

వ్యా. అంత్యవర్ణమున కను వృష్టిం జేసి తత్స్థానంబున నని యర్థము.

సూ. ౧౬. పరిమాణార్థంబునం బ్రథమైక వచనంబునందు యెడు వర్ణకం బగు.

వి. చేవ్యాంబు భిన్నవచన విధ త్రయం బయ్యు మానార్థక శబ్దములమీఁదఁ బరిమాణార్థంబునం బ్రథమైక వచనంబునందే యెడు వర్ణకంబు వచ్చునని యర్థము.

ఉ. మూరెఁడు తోఁక, తూమెఁడు బియ్యము, పుట్టెఁడు తవిఁదలు, పుట్టెఁడు తవిదలకు, రెండుపుట్లు గింజలు. మొ.

వ్యా. మానార్థంబున కేకత్వంబునం డెఁడు వర్ణకం బగునని బాల, తద్ధి. సూ. ౨౫. 'ఏకత్వమునం'దనుటకు ప్రథమైక వచనమం దనునర్థము సూర్యుదాహృతములం బట్టి తెలియుచున్నను స్పష్టార్థ మిట మఱల సూత్రింపఁబడినది. మానార్థక ఘటితిత విశేషణము దద్విశేష్యము ప్రథమేతర విభక్తికంబయినప్పుడును బహువచనయుతిం బైనప్పుడుంగూడఁ దాఁ బ్రథమైకవచనాంతబయ్యె యుండుననుట ఇట విశేషము.

సూ. ౧౭. దఘ్నార్థంబునం దత్సమపదంబులమీఁదను బంటి గానంబడి యెడి.

ఉ. 'కటిబంటి నెత్తురు కాలువల్' రామా. ౯, ఆ.

వ్యా. 'దఘ్నార్థంబున బంటి కోలఁదు లగు'నని బాల. తద్ధి. సూ. ౨౭. సూర్యు దాహృతములం బట్టి బంటికోలఁది ప్రత్యయములు అచ్చికంబులమీఁద నే గల్గునని ఏర్ప డును. క్వాచిత్కముగఁ దత్సమశబ్దములమీఁదను 'బంటి' చూపట్టుచున్నందున నీ సూత్రము.

సూ. ౧౮. ప్రాచుర్యార్థంబునం దెనుఁగు పదంబులమీఁదను మయట్ ప్రత్యయము చూపట్టెడు.

ఉ. తనమయము. 'వ. విచ్చల విడిని దనమయంబుగా గగనంబున నిగుడు నచ్చక్రంబుం గనుంగొని.' ఉ. హరి. 3 ఆ. తమమయము. 'ఎ. గీ. సమదవృత్తిఁ గేలి సలిపెఁ జకోర చయంబు చదలు దమ మయంబుగాఁగ.' నిర్వ. ౬ ఆ. మెదడు పోగులమయము. 'తే. ప్రథన భూమి, మెదడు పోగుల మయ మయ్యె మిక్కుటముగ' హరి. ఉ. ౧౦ ఆ. మొ.

వ్యా. సంస్కృత శబ్దములు ఆంధ్ర విభక్తి ఘటితములై తత్సమంబు లగుట కలదు కాని యాంధ్రశబ్దములు సంస్కృత ప్రత్యయఘటితము లగుట యెఱుఁదు. మయట్ ప్రత్యయఘటితార్థ శబ్దములకు గతిఁ గల్పింప నీ సూత్రము.

సూ. ౭౯. ఒకానొకచో మతుబర్థంబున నవర్ణంబు చూపట్టెడి.

ఉ. 'క. నిలిచిన నీదుస్థాని పక్కను జనునే తలంప లేడి కదా
ఘనుఁ డాలి పుట్టిన యట్టి దివ్యతేజంబునవాఁ డతఁ డన్వయమునఁ
బుట్టెనె చెపుమా?' (దివ్యతేజంబున వాఁడు = (దివ్యతేజము గల
వాఁడు). భీమ ఆది. ౬. ౫.

ఇతరంబులు ప్రయోగవిశిష్టంబులు గ్రాహ్యంబులు.

వ్యా. "దివ్యతేజంబు'న' వాఁడు" ఇట 'న' వర్ణము మతుబర్థకము. ఒకానొకచో యనుట ప్రయోగ విరళత్వ సూచనార్థము. ఇన్నింట నపూర్వవిశేషంబులం జెప్పి యుంగడపట వీరు "అర్థవిశేషంబుల వర్ణకాంతరంబులను మహత్ప్రయోగంబుల నెఱుంగవది." యనిన [బాల. తత్స. సూ. ౭౯.] సూరిగారి ననుసరించి 'ఇతరంబులు ప్రయోగవిశిష్టంబులు గ్రాహ్యంబు' లనుచున్నారు.

ఇది బాలబోధసుధాపరనామధేయ కుమారదేవపండితీయం బను
బాలవ్యాకరణ వివరణంబున
తత్సమపరిచ్ఛేదము.

క్రియాపరిచ్ఛేదము.

సూ. ౧. తద్ధర్మార్థక విశేషణం బసహాయతం త్రైకాలవాచి యగు.

ఉ. 'వారి యనువయించు సితకృష్ణతంతురాజితతంత్రమది' (అనువయించు = అనువయించుచున్న) 'స. నా నేర్చువిధంబున' (నేర్చు = నేర్చిన) భార. ఆది. ౧ ఆ. 'నా పడుప్రయాసము లూరకపోక యుండ' (పడు = పడిన) కళా. ౪ ఆ. 'ద్రుపదు వీటిలోన దొట్టి కయ్యము రేఁచెఁ బసులఁ బట్టి విరటు పట్టణమున, మఱి నేఁడు నెన్ని లేవు మాన్పు నుండ తనయుండు, తోడరి మనకుఁ జేయు చుండగములు.' (చేయు = చేసిన) జై. ౧ ఆ. 'ఆ. జనమేజయుఁడు చేయు సర్పయాగమున' (చేయు = చేయఁగల) భార. ఆది. ౧ ఆ. మొ.

వ్యా. ఇట నసహాయత యనఁగాఁ బ్రత్యేకకాలబోధక ప్రత్యయము లేవియుం లేకుండుట.

సూ. ౨. ఒకానొకచోఁ దద్ధర్మార్థకంబులగు నుండు చను చేరుకొనులు ప్రశ్నార్థ కైకారపదకంబు లగునపుడు వాని కడ యుచ్చులకు లోపంబు విభాష నగు. అగుచో నుండు డకారంబునకు నకారం బగు.

చేరుకొను అనఁగా ననుప్రయుక్త మనుకొను ధాతు వని యర్థము.

ఉ. 'క. ఆమ్మరియాద దప్ప మెలఁగినఁ, బురుషార్థంబునకు హాని పుట్టక యున్నే?' భార. విరా. ౧ ఆ 'మునీంద్ర నీకుఁ జన్నె నలినాక్షులందు మది నిల్పఁగ' భార. ఆది. ౭ ఆ. 'అహితముల్ భయముల్ దొరకొన్నె నాకు నా పుత్రులకున్' భార. సభా. ౨ ఆ. పక్షమున ఉండు నే. మొ.

వ్యా. వైకల్పికలోపముఁ జెప్పుచున్నాఁడు, దేనికనఁగా 'కడయచ్చులకు. వేని కడయచ్చుల కనఁగా తద్ధర్మార్థకములగు 'ఉండు' 'చను' 'కొను' ధాతువుల కడయచ్చులకు. 'కొను' ధాతువునుమాత్రము విశేషించుచున్నాఁడు 'చేరు', వివరించుచున్నాఁడు 'అనుప్రయుక్తములగు' అని. వాని కడయచ్చులకు లోప మెప్పుడనఁగా చెప్పుచున్నాఁడు 'ప్రశ్నార్థమున ఏకారము పరమైనప్పుడు చను+ఏ, కొను+ఏ—అని యుండఁ గడయచ్చులకు లోపమును అచ్పరకద్రుత ద్విత్వమునురాఁగా చన్నే కొన్నే—అగును. ఉండు ధాతువునకు 'ఉ' స్థానము నాదేశము గల్గును. ఉండు+ఏ—అని యుండఁగా 'న' కారాదేశము రాఁగా ఉన్+ఏ=ఉన్నే. ఆదేశ నకారమునకుఁ జోటిచ్చి మఱిగిపోవు డకారమును బిందుపూర్వమరి విశేషించుట మెఱుఁగు.

సూ. 3. తద్ధర్మభూతక్రియ లార్యాద్యర్థపరకంబు లయి ప్రశ్నార్థకంబు లగు.

ఉ. 'సీ. మీవంశమున నరదేవోత్తములైన సద్ధర్మమార్గంబు నలుపు నయ్య.' 'క. పన్నినిగ లయి వర్తింతురయ్య నీ వైపక్షుల్.' 'పంచితియ్య.' భార. సభా. ౧ ఆ.

వ్యా. అయ్య అమ్మ మొదలగునవి యార్యాద్యర్థకములు. తద్ధర్మక్రియలకును భూతక్రియలకును ఆర్యాద్యర్థములు పరములైన ప్రశ్నార్థ మిచ్చును. ఉదాహృతములలో నడుపుదురు+అయ్య, వర్తింతురు+అయ్య—ఇవి తద్ధర్మకాలక్రియలు, పంచితి—ఇది భూతక్రియ.

సూ. 4. ఒక్కొకచోఁ దద్ధర్మక్రియ యార్యాద్యర్థపరకం బయి వ్యతిరేకవ్యంజక ప్రశ్నార్థకం బగు.

ఉ. 'చ. తనయుఁడు మంత్రి యగ్రజుఁడు తమ్ముఁడనం జనునయ్య రాజ్యముం గొను నడ.' నిర్వ. 3 ఆ. 'సురాంగనలెల్ల నిట్టి నీ పంటలకు మెచ్చురమ్మ.' స్వా. 3 ఆ. మొ.

వ్యా. ఆర్యాద్యర్థపరకతచేఁ బూర్వసూత్రమున ప్రశ్నార్థముమాత్రమే చెప్పఁ

బడినది. ఈసూత్రమున వ్యతిరేక వ్యంజక ప్రశ్నార్థము చెప్పఁబడుచున్నది. చను నయ్యె=చనదు; మెత్తురమ్మ=మెచ్చరు—అని యర్థము.

సూ. ౫. ఆర్యాద్యర్థ మొక్కచో నటుశబ్దపూర్వకంబు నగు.

ఉ. చెల్లునటయ్య, చెల్లునటమ్మ, 'ఉ. దయసేయుమ తిన్నని మేను వెన్నెలన్, చేతు రటమ్మ యింతె కను చేదురు సేఁగు నటమ్మ యింతిరో.' స్వా. 3 ఆ. మొ.

వ్యా. తద్ధర్మక్రియకును అర్థాంతరంబు ప్రశ్నార్థ మగుటను ప్రయుక్తమగు నార్యాద్యర్థములకును 'అటు' శబ్దము వలన వ్యవధానము కొన్నియెడలఁ గలుగుననుట ఈసూత్రమందలి విశేషము.

సూ. ౬. బహుద్ బహుకర్తృక క్రియకు నేకవచనంబు విభాష నగు.

ఉ. 'క. తన యెఱిఁగిన యర్థం బొరుఁ, డనఘా యిది యెట్లు చెప్పుమని యడిగినఁ జెప్పనివాఁడును సత్యము చెప్పనివాఁడును ఘోర నరక పంకమునఁ బడున్' భార. ఆది. ౧ ఆ. మఱియును 'గ. బలవంతుఁడు పయి నెత్తిన బలహీనుఁడు ఘనము గొలుచుచున్న యనుఁడు (తు)చ్చిలి ప్రేఁగునతఁడుఁ గామా, కులచిత్తుఁడు విప్రలేని గుణమును దర్పము.' భార. ఉద్యో. ౨ ఆ. మొ.

వ్యా. ఒకటే క్రియకు మహావాచకంబులగు కర్తృపదంబులు పెక్కు లుండినప్పుడు ఆ క్రియకు ఏకవచనముగాని బహువచనముగాని గల్గవచ్చును.

సూ. ౭. కొన్నియెడలం ద్వరితార్థ సూచకం బగు భావిని భూతంబు చూపట్టెడి.

ఉ. 'తావచ్చె సుదర్శనాఁడను ధుండు.' భాగ. ౧౦ స్కం. పూ. మొ.

వ్యా. వచ్చు నను నర్థమున నిట వచ్చె నని ప్రయుక్తము. అట్లు భావికిబదులు భూతమును వాడుట త్వరితమును సూచించును. 'త్వరగా వచ్చు' నని యర్థము.

సూ. ౮. వ్యతిరేక క్రియ యర్థత్రయ బోధకం బగు.

అర్థత్రయము=వర్తమాన భూత భవిష్యదర్థములు.

ఉ. వర్తమానమునకు—'పొలఁడు లేచి దిక్కులకు.' (పొలఁడు=పొలయుచున్నవాఁడు కాఁడు.) భాగ. ౮ స్కం. 'పలుకదు సఖులతో నలిగి' (పలుకదు=పలుకుచున్నది కాదు. భార. ఆర. ౨ ఆ. భూతమునకు— 'క. వలఁగాన మిప్పనంబున.' (కానము=కనినవారము కాము) భార. అర. ౨ ఆ. 'లెక్కలు రావు సిల్లలకు.' (రావు=వచ్చినవి కావు) భాగ. ౭, స్కం. భవిష్యత్తునకు—'వాసుదేవుఁడుఁ రాఁడను.' (రాఁడు=రాఁగలవాఁడు కాఁడు) భాగ. ౧౦. స్కం. పూ. 'ఆ. నలిన కాని నళినదళనేత్ర వరియింప, దట్టె.' (వరియింపదు=వరియించునది కాదు) భార. అర. ౩ ఆ. ఇత్యాదు లెఱుంగునది.

వ్యా. వర్తమాన భూత భవిష్యత్సూచనార్థము వ్యతిరేక క్రియలు రూపభేదము చెందవని యీసూత్ర తాత్పర్యము.

సూ. ౯. ప్రార్థనంబునం బన్ప్రత్యయాంత క్రియలమీఁదఁ గద కదవు పూర్వకంబు లన్నాదు లనుప్రయుక్తంబు లగు.

ఉ. పోవఁగదన్న, పోవఁగదవన్న; పోవఁగదయ్య, పోవఁగదవయ్య, పోవఁగదమ్మ, పోవఁగదవమ్మ, పోవఁగదె; పోవఁగదవె, పోవఁగదవే. 'సుకీర్తి మునఁగదన్న.' భాగ. ౧౦ స్కం. పూ. 'చెప్పఁగదయ్య.' భాస్కరశతకము. 'తుది యెప్పుడు మద్విరహాంబురాశికిన్ జెప్పఁగదమ్మ.' భాగ. ౧౦ స్కం. పూ. 'శా. తంత్రీ నాకు ననుగ్రహింపఁగదె ప్రత్యక్షంబు నంచుఁ బ్రార్థించినన్.' స్వా. ౫ ఆ. 'క. నీపాద కమల సేవయు, నీపాదార్చకులతోడి నెయ్యమును నితాంతాపార భూతదయయును, దాపసమందార నాకు దయసేయఁగదే.' భా. ౧౦ స్కం. పూ. 'పురంబుఁ జేరఁగనిం జెవ్విధి గాంచుఁ జెల్పఁగదవే తెరువేది.' స్వా. ౪ ఆ. మొ.

వ్యా. సంస్కృతమున నేయర్థమున ధాతువులకుం దుమున్ ప్రత్యయము గూడునో, అదే యర్థమునం దెలుఁగున క్రియలకు 'అన్' ప్రత్యయము వచ్చును.

తత్పరక క్రియలు అన్ ప్రత్యయాంత క్రియలు. వానికిం 'గద' 'కదవు' శబ్దములలో నేదే నొకటియుం దానికిం బరముగ అన్నాదులును కూడి ప్రార్థనార్థ మిచ్చునని సూత్రార్థము.

సూ. ౧౦. ప్రార్థనాదులం దన్ప్రత్యయాంత క్రియలమీఁది యిమ్ము కీకారంబు విభాష నగు.

ఉ. 'సీ. ఓర్వమె నుప్పిండి యుపవాస ముండనీ, మగనాలి సరిఁ బోల్పఁ దగదు విధవ.' (ఉప్పిండి=ఉప్పిండిగ) కాశీ. ౨ ఆ. 'మ. ముని ధర్మంబుల కెల్ల దవ్వని జనంబుల్ నవ్వినన్ నవ్వనీ.' కళా. 3, ఆ. 'స్రగ్ధర—కననీ గొడ్రాలు బిడ్డన్, గగన కుసుమముం గల్ల నీలాయి మాటల్, విననీ ముక్తుండు వెండిన్ విపులఁబోడమనీ.' పాండు. 3 ఆ. మెు.

వ్యా. ఇందలి లక్ష్యములలో మధ్యమపురుష మువర్ణకమునకు లోపము జేసిన పిమ్మట నిమిత్తాపాయ పరిభాష నాశ్రయించినచో నివి యన్నియుం సరిపడును.

సూ. ౧౧. ఒకానొకచో రెండు పొండులకు రాపొండని రూపంబు గానంబడియెడి.

ఉ. 'క. నిండు దలంపునఁ దగ రా, పొండను గౌరవము లేని పోరపొచ్చెమునం, గొండంత పసిఁడియిచ్చిన, నుండంగాఁ జనునె వారి యొద్దను చంద్రీ.' య. 3 ఆ.

వ్యా. రండు+రండు = రారండు, పొండు+పొండు=పోపొండు—అనురూపము లామ్రేడిత శాస్త్రముచేఁ గుదురవచ్చునుగాని, రండు+పొండు=రాపొండు అను రూపమున కిందనుక శాస్త్రములేదు. కావునం దానిని నిపతించినాఁడని యెుఱుంగునది.

సూ. ౧౨. కొన్నియెడల భావార్థకరూపమును శబ్దపరకం బయ్యెనం తర్థార్థకం బయ్యెడి.

ఉ. 'అనుటయుం లుబ్ధకుం డిట్లనియె' భార. అర. ౫ ఆ. మెు.

వ్యా. 'ట వర్ణకంబు భావంబునం దగు' నను బాల. క్రి. సూ. 3౫ చే టపరక ధాతురూపములు భావార్థకము లగుచున్నవి. భావార్థకరూపమునకు 'ను' శబ్దము, కళ

మీఁదిది గాన గుణవర్జపూర్వకము, పరస్థమైన ఆనంతర్యార్థము గల్గునని సూత్రార్థము. 'ఆనంతర్యంబున దుగు వర్ణకంబు ప్రయుక్తంబగు' నను బాల. క్రి. సూ. ౪౧ న కిది పూరకము.

సూ. ౧౩. భావంబునం దను ప్రయుక్తంబగు కొనుటకుం గోలు విభాష నగు.

ఉ. ఇచ్చుకోలు, పుచ్చుకోలు. ఇవి. పక్షమున ఇచ్చుకొనుట, పుచ్చుకొనుట. ఇవి.

వ్యా. క్రియాఫలంబు కర్తృగామి యగుచోఁ గొనుధాతు వనుప్రయుక్తమగు. అద్దానికి భావార్థంబున 'ట' వర్ణముం గూడి 'కొనుట' అని యగును. ఆ'కొనుట'కు వైకల్పికము కోలాదేశ మీ సూత్రవిషయము.

సూ. ౧౪. కొలుదు కంటె పొంటెలు పరంబు లగునపుడు భావార్థక 'ట' వర్ణకంబునకు లోపంబు విభాష నగు.

ఉ. క. దానిఁజూపుకొలుదునె కాదే,యిట్లయ్యెఁబట్టి తెచ్చుట. కళా. ౩, ఆ. 'తే. భూమిపాలించుకొలుదు నైన పుట్టినాఁడ.' వి. పు. ౧, ఆ. 'క. పతి కలుగు కంటె సౌఖ్యము, సతులకు నొండొకటి కలదె పర్బింపంగా, పతిలేమి సర్వశూన్యము, పతి గలిగిన సతికి నింద్ర పదవది యుల్లా.' వి. క్రి. ౬ ఆ. 'క ఏ పగిదని బ్రదుక రాదె యిటు చెడు [illegible].' హరి. పూ. ౭ ఆ. 'అన్యుల విక్రమముం బ్రకటించు కంటె.' విగ్ర. ౭. ఆ. 'ఎ. గీ. [illegible] తరు నిచయంబు జీడ, సట్ట నిట్టలంబుగ [illegible] పొంటె.' హరి. పూ. ౭ ఆ. ఇవి. పక్షమున చూపుట కొలుదు, కలుగుట కంటె, పట్టుట పొంటె. ఇవి.

వ్యా. చూపుకొలుదు ఇత్యాదులలో భావార్థక 'ట' వర్ణ ముండి లోపించినట్లు చెప్పనేల యనిన [illegible] క్రియలకు సుబంత ప్రత్యయార్థత కావున.

సూ. ౧౫. [illegible] క్రియ [illegible]కంబు నగు.

ఉ. 'రాహుకంఠము ద్రెగి దేహము ధరణిం బడెను.' భార. అర. ౨. ఆ. 'బిట్టడలు మనంబునం గదిరి పోయెడువారును.' భార. విరా. ౫ఆ. 'ఏడ్తెఱ వేసిన మోము ద్రాఁకి తిరిగి గరుడి. నిర్వ. 3 ఆ. 'అడిచియుం జేసి నుచ్చి పో లక్ష్మణా యంచుం గూలె.' రా. అర. కాం. ౨ ఆ. 'సీ. ఘోర ప్రత్తి ఘనసార తరువులఁ దనుదాన దొరఁగిన పచ్చ కప్పురపు రజము.' స్వా. ౨ ఆ. మొ.

వ్యా. 'భూతంబునం బగాగమంబగును.' అని. బా. క్రి. సూ. ౧౭ చే, తెగి, కదిరి మున్నగు నెడల నున్నట్టి యిక్కు భూతార్థకమని మాత్ర మేర్పడుటం జేసి, వానికిం గల హేత్వర్థంబునుంగూడఁ జూప నీ సూత్రము.

సూ. ౧౮. కవిత్రయేతర ప్రయోగంబులం గొన్నియెడల నిన్ ప్రత్యయాదులు పరంబు లగునపుడు పకారం బించుక్ష్పకారంబున కేనిఁ గానఁబడదు.

ఉ. 'క. ఎవ్వారికిఁ జొరఁరించని ఘణముక్కోటియుఁ దరింపఁగ వశమే.' కళా. ౨ఆ. 'క. ఊహించు నొక నాల్గు గడియల, సంచారము వలయుం.' కళా. 3 ఆ. అపి శబ్దార్థము చే 'అంగన భీతుల రెల్ల భిణి టి, ర్చము వెసఁ బొమ్ము నమ్ము మనుచుం గదలెన్.' కళా. ౬. ఆ. మొ.

వ్యా. బాల. క్రి. సూ. ౧౭, ౧౧, ౧౯. ౯౦ లలో పత్వశాస్త్ర మిమిడి యున్నది. 'ఇంచుక్ష్పకారంబున కేని' యనుట నించుక్ష్పకారమునకుం బత్వమును సూరిగారు నిత్యముగ విధించి యుంటచే పత్వశాస్త్రమున కవ్యాప్తిం జూపుట యీ సూత్రోద్దేశము.

సూ. ౧౯. పకారంబు కొన్నియెడల శత్రర్థక చు వర్ణంబునకుం గానం బడెడి.

ఉ. 'మోవి జేరుపుచును' కళా. ౬. ఆ. 'గర్జింపుచు' జై. ౨. ఆ. మొ.

వ్యా. బాలవ్యాకరణమున ఆగమాన్య పకారంబులకు మత్పూర్వకంబులలో 'పవ'లు వచ్చునని సూత్రితము. శత్రర్థ చు వర్ణపరకంబగు చు వర్ణంబునకును పత్వము ఇట

జూచుచున్నాఁడు. సూత్రమున 'శత్రర్థక చువర్ణంబున' కను కువచ్చేదమునకు 'శత్రర్థ చువర్ణము పరమగునప్పుడు' అను నిమిత్తము సర్థముగాఁ గొనవలెను.

సూ. ౧౦. అన్నంతక్రియ చేయు యోగంబులం బ్రేరణార్థకం బగు.

ఉ. 'చొక్కుచుం జొక్కఁజేయుచుక్.' కళా. ౭. ఆ. 'ఉ. కేశవుఁ డవ్విరాడ్తనువుఁ గృష్ణసమాఖ్య వహింపఁజేసెనో' కళా. ౮. ఆ. మొ. (చొక్కఁజేయు=చొక్కించు. ఇట్లంతట నెఱుంగునది).

వ్యా. 'సర్వంబునకుం బ్రేరణంబునం దించుక్కగు' 'చుగాగమం బాచ్ఛికంబున కసంయుక్త నలదరాంతంబునకుం బ్రేరణంబున బహుళంబుగా నగు' 'అట్లు పుగాగమం బును మూన్యాదుల కగు' అనునివి బాలవ్యాకరణమున క్రియల ప్రేరణార్థక రూపములం దెలుపు సూత్రము ప్రేరణార్థము ఇంచుక్చుక్పుగంతములకే కాక, అన్నంతములకును 'చేయు' యోగంబునం గల్గుట ఈసూత్రవిషయము.

సూ. ౧౧. వ్యాపారోన్ముఖత్వంబున నన్నంత క్రియలకుఁ బోవు ధాతు వనుప్రయుక్తం బగు.

ఉ. 'సీ. పయిఁ బరమరిక చొప్పడమిఁ బాకముతప్పి పండఁ బోయిన పోల మెండఁ బాలె? స్వా. 3 ఆ. మొ.

వ్యా. వ్యాపారోన్ముఖత్వముం దెలుప నన్నంత క్రియలకుం 'బోవు' ధాతువను ప్రయుక్తమగుట సూత్రమందు చెప్పినాఁడు. ఆయర్థమున నితర ధాతువులు కొన్ని యును ననుప్రయుక్తంబు లగు. ఉదా. చెప్పఁబోవు మొ. తావుల 'పోవు;' 'పిరువీఁకుగ నున్నది' మొ. తావుల 'అగు'; 'రానున్నది' మొ. తావుల 'ఉండు'.

సూ. ౨౧. తిగుచు ధాతువు నన్నంత రూపములు తివ్వఁ దివ్వ ననియు.

ఉ. 'క. ఎవ్వాఁడని మూపెట్టను, దివ్వను శక్యంబుగాని దృఢ కార్ముకమును.' భా. ఆది. ౭ ఆ. 'కొప్పు పట్టి తివం బోవ.' కళా. 3 ఆ.

వ్యా. బాల. క్రి. సూ. ౦౮ చే 'తిగువక' అనురూపము మాత్రమే సిద్ధించుం గాన దానికిఁ సూత్రము పూరకము.

సూ. ౨౧. కంటె వర్ణకంబు పరంబగునప్పుడు విశేషణాన వర్ణకంబు మీఁది యమహత్తచ్ఛబ్దార్థమునకు లోపంబు విభాష నగు.

ఉ. 'క. లో, శత్రుయరాజ్యము మును నిర, మిత్రముగాఁ గనిన కంటె.' లక్ష్మీ. 3, ఆ. 'విభుని వంచినకంటె.' హరి. ఉ. ౪, ఆ. 'తే. శరణు చొచ్చిన రక్షింపఁ జాలియుండి, మనుపకుండిన కంటెఁ గల్మషము కలదె!' విక్ర. 3 ఆ. 'క. కుడిచినకంటెను క్షేత్రము, పడసిన తెలి వధిక మండ్రు పాడికి జనుచో౯.' విజ్ఞా. వ్య. పక్షమున కనిన దాని కంటె. మొ.

వ్యా. 'ఉన్న కలదైన వర్ణకంబులు భవద్భావిశతృక్తవ ర్థంబులగు' నని బాల. క్రి. సూ. ౪౬ చే క్తవదర్థంబున నవర్ణము విధింపఁబడినది. అదే ఇట విశేషణ నవర్ణకంబు నాఁబడినది. దానికిం బరమందు మహత్తచ్ఛబ్దార్థ ముండిన దానికి లోపము లేదు. అమహత్తచ్ఛబ్దార్థముండిన దానికి వైకల్పికముగ లోపము గల్గునని ఈసూత్రము. ఉండి లోపించు నన నేల యన్న తచ్ఛబ్దార్థయోగములేనిదే క్తవదర్థక నాంతరూపంబునకు కంటె మున్నగు ప్రత్యయాగ్మత లేదు.

సూ. ౨౨. క్రియావిధేయ విశేషణంబుల మీఁది యగు ధాతువున కన్నంతమునకు లోపంబు విభాషనగు.

ఉ. క్రియా విశేషణములకు—'క. వెల్లు దొరఁగు నెత్తురుప్ప.' భార. భీష్మ. ౧. ఆ. 'క. సౌందర్యవిలాసాదుల, యందును తగులు వడి యితర మరయుని మగవా, రుం దలఁచ గలర.' కళా. ఆ. 'క. తెల్లము నా కెఱిఁగింపుము.' వి. పు. ౨ ఆ. విధేయ విశేషణములకు. 'క. లవ ణంబు కప్ప మడుగుము.' ఉ. హరి. ౮ ఆ. 'తగు సస్తువు లప్పన మంపు వారు' కళా. ౮ ఆ. 'వరుని ప్రేమ సడుమఁ దెరవాటు గొట్టె.' కళా. ౭ ఆ. 'చ. భవ, జ్జనకుఁ బరీక్షితు౯ భుజగజాల్ముఁ డసహ్య విషోగ్ర ధూమాగ్నిఁ, తనహాలిఁ జేసి చేసె నతిదాంతుఁ గృతాంత నికేత నాతిథి౯.' భార. ఆది. ౧ ఆ. పక్షమున వెల్లుగఁ దొరఁగు, కప్పముగ నడుగుము. కృతాంత నికేత నాతిథిగఁ మొ. 'మాత్రులఁగా నొనరించితె.' భార. సభా. ౧ ఆ. మొ.

వ్యా. 'నుబంతం బగు నగు ధాతువు క్రియాపి శేషణంబుల కను ప్రయుక్తం బగునని బాల. క్రి. సూ. ౧౦౫. నిత్యంబు విశేషణంబులకును నయ్యది యను ప్రయుక్త మగునని బాల. లోఁ జెప్పబడున్నను అగును ఆ నుబ్యంతమునే ఇచట డిట అన్నంత మనుచున్నాఁడు. నాను, నాట్టి, నను, నౌ — అనునివి నుబ్యంతంబగు నగు ధాతువు రూపములు. బాల. సూత్ర సరణింబడి విశేషణంబులకు దీని యనుప్రయోగము నిత్య మని చెప్పఁబడియుంటం జేసి ప్రయోగింబుల నట్టి నిత్యత యుండుటకై లేమిం జేసియుం వైకల్పిక లోపము నిట సాధించినాఁడు.

సూ. ౨౩. ఒకానొకచో నన్నంత మగు నగు ధాతువు దీర్ఘంబునకు భావ్యర్థంబున నున్న పరం బగు నప్పుడు హ్రస్వమును గానంబడి యెడి.

ఉ. 'క. తరుణీ యేరికిఁ జెల్లును, యరయఁగ నే మింత వారమన కాన నిది గో బిరుసీఁడుగ నున్నది తాఁ, గర మద్భుతమైన సవతి కయ్యము చేతన్.' (కనున్నది కానున్నది యని యర్థము. పిరుసీఁడు కర్త.) కళా. ౧ ఆ. నీకు నాథుఁడుగ నున్న-మహామహు నా నృపాలు నెప్పుడు చూడఁగాఁ గలుగు.' (నాథుఁడుగ నున్న=నాథుఁడు కా నున్న యని యర్థము.) కళా. ౫ ఆ. మొ.

వ్యా. అన్నంత మగు నగుధాతువునకుం గ్రియావిశేషణ పూర్వకమున కే సూరి వైభాషిక హ్రస్వతం జెప్పినాఁడు. భావ్యర్థమందును హ్రస్వత నెనయుట గలదని పాఠక కారుఁడు. 'ఒకానొకచో' ననుట ప్రయోగ వైరళ్య సూచనార్థము.

సూ. ౨౪. శబ్దపల్లవ క్రియలు కొన్ని ద్విరుక్తంబు లగుచో నుత్తర పదంబు పూర్వావయవంబునకు లోపంబు విభాష నగు.

ఉ. 'సీ. చటులఖు రోద్ధత టాశ్వశ్రేణిఁ బోదివి రయంబునఁ దునిమి తూఁటాడి యాడి.' భార. విరా. ౫ ఆ. 'సీ. ఇందు రా రావయ్య విందులు విందు లం చుగ్గఁ బిల్వఁగ నడయాడి యాడి.' హరి. పూ. ౫ ఆ. 'పోరాడి యాడి చెనొదవి చేసెని.' హరి. పూ. ౭ ఆ. 'వ. పరస్పర

జయార్థు లగుచు వా దడిచి యడిచి.' కాశీ. ౫ ఆ. 'సీ. ఎడ నెడను గవల్లఁ బడఁబడ కుండంగ గుబ్బలులు మదిఁ బాదు కొలిపి కొలిపి.' కళా. ౪ ఆ. 'తదీయ రూపముల్ మదిఁ దలపోసి పోసి' పర. ౨ ఆ. మొ. పక్షమున తూఁటాడి తూఁటాడి మొ.

వ్యా. పూర్వోక్తమైన యామ్రేడిత శాస్త్రమున పరరూప పూర్వరూపవ లోపంబునకు గ్రహణము గల్గి యుండనందున నిట బృహత్సూత్ర కరణ మని గ్రాహ్యము.

సూ. ౨౫. శబ్దపల్లవ క్రియలును ద్వ్యర్థవయవ క్రియలును సమాస్తంబు లయి పునర్గ్రృహీతంబు లగుచోఁ దత్పూర్వావయవంబులకు లోపంబు విభాష నగు.

ఉ. 'అలలితాంగిఁ దోడ్కొని చనుచున్న తే నను గూడరి పక్షమునందు.' భోజ. 3 ఆ. 'ఇలకుల దివికం బను నిచ్చు నిచ్చి యే పని వెస నార్చు.' రా. అర. కాం. ౨, ఆ. మొ. పక్షమున చనుదే, చన నిచ్చి. మొ.

వ్యా. అసమాస్తం బునర్గ్రహణము పూర్వసూత్ర విషయము. సమాస్తంబు లయి పునర్గృహీతము లగుట ఈసూత్ర విషయము. ధాతువులు రెండు (a) స్వార్థనాశ పూర్వకముగ నేక క్రియంగఁ గూడు నేని యట్టి క్రియ శబ్దపల్లవము; (b) స్వార్థాత్యాగపూర్వకముగ నేక క్రియంగఁ గూడు నేని యట్టి క్రియ ద్వ్యర్థవయవము.

సూ. ౨౬. ఒకానొకచో సహార్థంబున యుష్మ దస్మ దర్థంబు లభిహితంబు లగు నపుడు క్రియలు తత్ కర్తృకంబులు విభాష నగు.

ఉ. 'ఉ. విప్రకులుండ వల్వడుము వేగము నీవును నీ నిషాది యుఁక్,' భార. ఆది. ౭ ఆ. 'క. మన కాప్తుఁడు సంజయుఁడు శ్రీ,తని యుపదేశంబు పట్టి ధర్మమున ముకుందుని నాశ్రయింప వయ్య య, తనిఁ బొందిన బ్రదుకు దీవుఁ దమ్ములు సుతులున్' భార. ఉ. ౨ ఆ. 'నేను నా సేనయుం దాడి పెట్టెద విశృంఖలతన్.' హరి. ఉ. 3 ఆ. 'ఆ. ఎలుఁగు రాలు పడఁగ నిట్లనుఁ బను నాలు, గేండ్లు రాఘవుండు

నీవు నన్నరణ్యభూములందు డిగ్గించి నేఁడు కటా, ఉదధి కట్టు లోఁటి విడిచెదవని.' ఆ. ౨. ఆ. మొ. పద్యమున 'మోహాంధుండు భీష్ముండుఁ గాక నీవుం గదా యుండును.' భాగ. దశ. ౧ ఆ. మొ.

వ్యా. ఇట బాలవ్యాకరణమున నీ సమాసార్థమునకు తోడ వర్తకము రావలసియున్నది. ఇచ్చట నిపాతింపఁబడమునకుం బరమునను సముచ్చయము సమాసార్థవ్యంజకము. తదనుగుణముగ నేకవచనాంత క్రియ నుపయోగింపవచ్చునని తెలుపుచున్నాఁడు. సముచ్చయ స్థలములందు సాహిత్య మైచ్ఛికము.

సూ. ౨౭. కర్తృభూతక్రియతోడం దత్కర్తకన్వయం బగు.

ఉ. నీవు రావచ్చును బోవచ్చును. మొ. ఇందు రాఁబో నను 'కర్తృభూతకర్తృభూతక్రియలతో' వానికిఁ గర్తయగు నీవనుదాని కన్వయంబరయుంగవలయుం.

వ్యా. వలయున్వాది పరకమైనప్పుడు ధాతువునకుం గర్తృభావము బాల. క్రి. సూ. ౧౨ లో చెప్పఁబడినది. వలయును, వలదు, కూడును, కూడదు, చెల్లును, చెల్లదు, తగును, తగదు—ఇత్యాదులు వలయున్వాదులు. నీవు రావచ్చును నీవు పోవలయును—మన్నగువాక్యములలో 'నీవు' మొదలగు కర్తృపదముల కన్వయము వలయున్వాదితోనా లేక కర్తృభూత రాఁబో నాదిక్రియలతోనా యన్నం దొలిది కాదనియుం రెండవది యగుననియు నీ సూత్రార్థము.

సూ. ౨౮. ఒ ఓ లకు సందేహార్థకంబులకు వలయుచోఁ గొన్నియెడలఁ గదా కదే లనుప్రయుక్తంబులగు. ఉద్దేశంబు ద్వ్యవయవం బేని విధానం బందొక్కటి కడదానికగు.

ఉ. 'ఎంత కృతార్థులమో కదా.' వి. పు. ౭ ఆ. 'శాంతంబు కాదో కదే.' భోజ. 3 ఆ. 'అవునో కాదో కదా.' రామా. ౬ ఆ. మొ.

వ్యా. 'వలయుచోఁ గొన్నియెడల' ననుటచే విధానం బసార్వత్రిక మనియుం 'సందేహార్థముల' ననుటచే ప్రశ్నాద్యర్థకంబు లగునప్పుడు 'ఒ ఓ' లకి య్యాను

ప్రయోగ ముండదనియు గ్రాహ్యము. ద్వ్యర్థపదయుతం బనఁగా వికల్పార్థయుతము వచ్చినపు డని యర్థము.

సూ. ౨౯. తలఁచుగం గ్రియల మీఁది కద కదవుల కిన్నిగాలు పర్యాయంబున నను ప్రయుక్తంబు లగు.

ఉ. 'ఆ. అలసితివి గదన్న యాఁకొంటివి గదన్న,' భాగ. ౧౦. స్కం. పూ. 'పీయపురాల పైతిగ ప వేయిపుడు' విజ. 3 ఆ. తలఁచుగ ననుటచే, 'ఉ. పూఁతపసిండి పంట వలపుం బచరించు కులంబు నీతికిన్, లేఁతగదమ్మ యిత్తెఱఁగు లేమ' స్వా. 3 ఆ. 'దయాంబురాశివి గదమ్మ,' భాగ. ౧౦ స్కం. పూ. ఇత్యాదు లూహ్యంబులు.

వ్యా. తలఁచుగనంట బహుళార్థకము గావున అన్నాదుల యనుప్రయోగము క్రియేతరంబులమీఁది కద కదవులకున్నను వానికి విటనే గ్రహణము గల్గునని తెలియు నది. ఉదా. లేతగదమ్మ, దయాంబురాశివి గదమ్మ.

సూ. 30. అన్ ప్రత్యయాంత మగు నగు ధాతువు కొన్నియెడలఁ బెక్కు చోట్ల కొక్కటియు నగు.

ఉ. 'తే. ధర్మజుఁడు తూర్పు భీముఁడు దక్షిణంబు, నర్జునుఁడు పడమరఁ గవ లర్థి నుత్తరంబుఁగా పేటఁబోయిరి రాజముఖ్యు, లనఘు లింతకువత్తురు వినుత బలులు.' భార. అర. ౬ ఆ. పక్షమునఁ దూర్పుగ, దక్షిణంబుగ, పడమరగ ననియు నుండవచ్చును.

వ్యా. పెక్కుచోట్ల కొక్కటి గలుగునపుడెల్లఁ గడపటనే గల్గుచుండును.

సూ. 3౧. కాదె కదార్థకం బగు.

ఉ. 'ఏ, గీ. శౌరి కృపగాదె నాకు నక్షయబలంబు.' బై. ౨ ఆ.

వ్యా. కదా ఖల్వర్థకము, ప్రసిద్ధిం దెలుపు నవ్యయము. ఈ యవ్యయంపు నర్థమునవే 'కాదె'కు ప్రయోగము జూపుచున్నాఁడు. కాదె—ఇది యగు ధాతువు

యొక్క ముత్పరిణామము, ఎకారాగమముతో వ్యతిరేక వ్యంజక ప్రకాశార్థకముతో ఘటితము.

సూ. 32. అయి కా నవ్యయంబులు స్వయ మర్థకంబు లగు.

ఉ. వాఁడయి వచ్చెను, వాఁడుగా వచ్చెను—వాఁడు తనంత వచ్చె ననుట, 'ఉ. కలంపరు నీకుఁ జెల్ప నీవ పరికింపవంచు దురహంకృతి నాయమఁ గన్నదంపతుల్.' కళా. 2 ఆ. 'అక్షీణప్రభావుండు సర్వకళాసంజనకుండు నారదుఁడుగా రాఁజూచి.' నిర్వ. 9 ఆ. మొం.

వ్యా. అగు ధాతువుయొక్క క్త్వార్థరూపము - అయి; నుజ్యంతరూపము - కాఁగ; ఈ యవ్యయంబులను రెంటికిని 'తనంత' యను నర్థమును లక్ష్యములలోఁ జూపుచున్నాఁడు. సర్వత్ర నదే యర్థ మని తలంపరాదు. 'ఆద్యుఁ డయి యప్రమేయుఁడై యఖిలసేవ్యుఁడై యుదంచెడు దేవుని నభినుతింతు.' 'పిరుబీరుఁ (గ) కానున్నది' ఇత్యాదులలో నాయర్థము లేదు.

సూ. 33. అకా నిత్యర్థకం బగు.

ఉ. 'అపజయము కా లక్షించి.' భార. అర. 2 ఆ. మొం.

వ్యా. ఇతి+అర్థకము='అని' అను నర్థ మిచ్చునది. అగుధాతువుయొక్క నుజ్యంతరూపంబగు 'కా' ననునది అవధారణార్థకావ్యయంబగు 'అ' మీఁద ప్రయుక్తమైనప్పుడు 'అని' యను నర్థమిచ్చును.

సూ. 34. కరఁగు తలఁగు మెఱయ్యాదు లంతర్భావిత ప్రేరణంబులు.

వ్యా. ప్రేరణంచు ప్రత్యయాద్యాగమములు లేకయే ప్రేరణార్థ మిచ్చును. ఉ. 'ఎ, గీ. కుసుమబాణుని బాణముల్ గూడ సైదఁ, గరఁగి నేరిమి వాటించి కరువు గట్టి, ప్రోవు చేసె ప్రతస్య సంపుటము తగ ఘటించి రోకాక యిట్టి చేడియలుగలరె.' భార. విరా. 2 ఆ. 'సీ. ఉత్తమక్షత్రియుం డొరుల దుఃఖంబులు తలఁగంగ బుట్టిన ధర్మశీలుఁడు.' భార. అర. 2 ఆ. 'అపారబలంబుల్ మెఱయించెడ భీమునకు నం, దొలుఁ

గీద్వాడఁ దొడఁగి రుద్ధతులు రాజసుతుల్" భార. ఆది. ౫ ఆ. ౯౦. పద్యము, అఁగు నిత్యాదు లాదిపద గ్రామ్యములు.

సూ. 3౫. అడుగ్వాదులు ద్వికర్మకంబులు.

వ్యా. అడుగు=ప్రశ్నముచేయు, అడుగు యాచించు మున్నగునవి యడుగ్వాదులు. ద్వికర్మకంబులు=రెండుకర్మలు గలవి. 'ఇ వ్విషయమును రాము నడిగితి.' విషయమును రాముఁ—రెండుకర్మలు.

ఇది బాలబోధసుధాపరనామధేయ కుమారదేవపండితీయం బను

ప్రౌఢవ్యాకరణ వివరణంబునందుఁ

క్రియాపరిచ్ఛేదము.

కృదంతపరిచ్ఛేదము.

వ్యా. ధాతువునకు భావార్థ క్రియార్థాద్యర్థంబుల విహితంబగు దు ఇత్యాది ప్రత్యయంబు కృత్ప్రత్యయంబనబడును.

సూ. ౧ దయ్యు దయ్యు నోచ్చు ప్రుచ్చులకి వర్ణకంబగు అగుచో వాని చడ వొల్లులు పకారంబు లగు.

ఉ. దప్పి, దప్పి, నొప్పి, ప్రుప్పి.

వ్యా. 'దక్కు లోనగు వాని దాడ డకారంబు విభాష నగు' నను బాల. ప్ర. సూ. ౧౪ చే దయ్యు దయ్యులు ఒండొంటికి రూపాంతరములు. వీనికిం గృదంతరూపం బులు బాల. లో లేదు. నొచ్చునకు నోవనియుం, ప్రుచ్చునకుం బ్రువ్వనియుం గృదంత రూపంబులు 'పువర్ణకంబు మన్వాదుల కగు' నను ౧౭ వ సూ. క్రింద సూరిగా రొసంగియున్నారు. ప్రుచ్చుయొక్క రూపాంతరము పుచ్చు. కాని ఈ యిదాగమ పాదేశయుత రూపములు బాల. లో సాధింపంబడనివి.

సూ. ౨ రాచున కీడి వర్ణకంబు నగు.

ఉ. రాయిడి, రాపు.

వ్యా. 'ఇడి వర్ణకంబును'—ఇట సముచ్చయార్థక 'ను' వర్ణము. బాల [కృ. సూ. ౧౧] ప్రోక్త పువర్ణకమునుం గలుపుకొనుటకు. ఉదాహరించుచున్నాండు 'రాపు' అనియును. బాల. కృ. సూ. ౨౦ క్రింద రాపుడు అనియు రూపముగలదు.

సూ. ౩. ఈర్చు బుబ్బు కందు దువ్వు వర్ధించుల కైన వర్ణకం బగు. అగుచో ఈర్చు ఉబ్బుల చకార బకారంబులు పకారంబు లగు; వర్ధించు నించు లుప్తం బగు.

ఉ. ఈర్పన, ఉప్పన, కందన, దువ్వన, వర్ధన.

వ్యా. ఈర్చు=గీచు; ఉబ్బు=పొంగు; కందు=నలుపగు; దువ్వు=చిక్కుదీర్చు; వర్ధించు=అభివృద్ధ్యర్థము సంస్కృతమునుండి వచ్చినది. వీనికి ఐన వర్ణకంబును విధించి ఈర్పె నీయాద్యుదిరూపముల నిట సాధించెను. కాని ఈర్పుడు అని. బాల. కృ. సూ. ౨౦

చేతను, ఉబ్బుకొంచు అని. బాల. కృ. సూ. చేతను రూపాంతరము లేర్పడునని తోఁచు చున్నది.

సూ. ౪. పురవర్ణకంబు కాఁచు దాఁచు దాయ్యాదుల కగు.

ఉ. కాఁపురము, దాఁపురము. దాపురము మొ.

వ్యా. పురవర్ణకాంతము క్లీబనామంబుగాన మ్వాగమ మరి తెలియవలెను. దాఁపురము=దాఁగఁజేత. దాపురము=చేరుపు—అని సబిందు నిర్బిందురూపముల కర్థభేదము.

సూ. ౫. ఎక్కు దిగులకుం బ్రేషణార్థంబున మతి వర్ణకం బగు. అగుచో నెగు ఎక్కున కాదేశం బగు.

ఉ. ఎగుమతి, దిగుమతి. ఇట్లు ఎగువ.

వ్యా. మతివర్ణకముకూడుట చేనికన్న ప్రైకి (=పరదేశములకు) పంపఁబడిన దగు నను నర్థముగల 'ఎక్కు'నకును, క్రిందికి (=మనదేశమునకు) పంపఁబడినదగు నను నర్థముగల 'దిగు'నకును, 'మతి'కి ముందు 'ఎక్కు'నకు 'ఎ' గ్వాదేశమును—వీనికే 'మతి' వర్ణకమేకాక 'వ' వర్ణకమును అర్థాంతరమునం గూడును. ఉదా. ఎగువ, దిగువ.

సూ. ౬. వు వర్ణం బులియ్యాదుల కగు

ఉ. ఉలివు. మొ.

వ్యా. వు వర్ణకంబని యుండవలసినది. వు వర్ణంబని లుప్తకమగుట లేఖక ముద్రాపకుల ప్రమాదహేతుకమై యుండనోపును. 'ఉలివు' బాల. కృ. సూ. ౧౭ చేతనే కుదురఁగలదు. ఈసూత్ర మక్కఱయుండదు.

సూ. ౭ కాచు వీచులకు వలి వర్ణకం బగు.

ఉ. కావలి వీవలి.

వ్యా. కాచు=కాపాడు. వీచు=విసరు—వలి వర్ణకపరకము లైనప్పుడు వీవలి = గాలి, [వీచునతఁడు] కావలి=రక్షణము [రక్షకుండని కాదు]—అను నీవ దర్థభేదము గలదు. కావలికి కాపను రూపాంతరముం గలదు.

ఇది బాలబోధసుధాపరనామధేయ కుమారదేవపండితీయం బను
ప్రౌఢవ్యాకరణ వివరణమందు
... దంత పరిచ్ఛేదము.

సాహిత్యము - వ్యాకరణము
6-3

వాక్య పరిచ్ఛేదము.

సూ. ౧. వాక్యము నాఁ యోగ్యతాకాంక్షాసహితం బగు నర్థము గల యాసత్తియుక్త పదసముదాయంబు

యోగ్యత యనఁగాఁ బదార్థములకుఁ బరస్పరసంబంధమునందు బాధ కలుగ కుండుట. ఆకాంక్ష యనఁగా నిలుపుదల లేక పయిఁ బయిఁ బోయెడి పదార్థముల మీఁది యాదరము, అది వినువారికిఁ దెలిసికొనవలయు ననెడి యపేక్షారూప మయినది. ఆసత్తి యనఁగాఁ బదముల చేరిక. యోగ్యతయు, ఆకాంక్షయు, ఆసత్తియు లేక 'నిప్పుచేఁ దడుపుచున్నాఁడు', 'గోవు, గుఱ్ఱము' అని యిట్లు చెప్పుట చేతను, బుద్ధి మఱపు లేక 'నేఁడు దేవదత్తుఁ డని చెప్పి మఱియొకనాఁడు పోవుచున్నాఁడని చెప్పుట చేతను బదసముదాయము వాక్యముగా నేర్పడినను నది వాక్య మని చెప్పఁదగినది కాదని తాత్పర్యము. వాక్యములందు గొన్ని క్రియాన్వయము గలవి, కొన్ని తదితరాన్వయము కలవి. వాని యుదాహరణములు మీఁద స్పష్టములు గాఁగలవు. క్రియ లనఁగా వర్తమానాద్యర్థకము లయిన సమాపక క్రియలు. క్త్వాతద్వ్యతిరేక శతృ తుమున్ చేదానంతర్యార్థకము లసమాపక క్రియలు. ఇందు మొదటివి మూఁడు క్రియావిభిన్న కర్తృకంబులు, వెనుకటివి మూఁడు క్రియాభిన్నకర్తృకంబులు.

వ్యా. వాక్యమనఁగా నేమి యనిన 'పదసముదాయం' బనుచున్నాఁడు. 'ఈ వాక్యము' తరువాత సూ. 5 చేతను మఱల నిర్వచింపనున్నాఁడు. వాక్య మనిపించుకొను పదసముదాయము పెట్టి దనం దానికి రెండు లక్షణములఁ జెప్పినాఁడు. (a) యోగ్యతతోను ఆకాంక్షతోను గూడుకొన్న యర్థము. (b) ఆసత్తి—ఈ రెండు లక్షణములు లేని పదసముదాయము వాక్యము కానేరదు. యోగ్యతాకాంక్షాసత్తు లను మూలకారుఁడే వివరించియున్నాఁడు. క్రియాన్వయయుతములు తదితరాన్వయయుతములు—అను ద్వైవిధ్యమును వాక్యమునకును, సమాపకములు అసమాపకములు—అను ద్వైవిధ్యము క్రియలకును, క్రియావిభిన్నకర్తృకములు క్రియాభిన్నకర్తృకములు నను ద్వైవిధ్య మసమాపక క్రియలకును అరసికొనవలెను. అసమాపక క్రియలలో 'తద్వ్యతిరేక'— అనఁగా

తద్ (తేషు) = ఆ క్త్వాంతములలో, వ్యతిరేక = వ్యతిరేకార్థకములు—వ్యతిరేక క్త్వార్థకములు. వీనికి వీరు సంజ్ఞ. సూ. ౧లో అకప్రత్యయాంతము లని యున్నారు. క్రియావిభిన్న కర్తృకము లనఁగా తాముండు వాక్యములందలి సమాపక క్రియల కేవి అవి తమకును కర్తలుగాఁగలవి—క్త్వార్థకములు, వ్యతిరేక క్త్వార్థకములు, శత్రర్థకములు. క్రియాభిన్నకర్తృకము లనఁగా తాముండు వాక్యములందలి సమాపక క్రియల కేవి అవి కాక వేఱైనట్టి కర్తలు గలవి—తుమున్ చే దానంతర్యార్థకములు. వీ రిట్టివన్నియు తుమున్నంతములకుం క్రియాసమానకర్తృకత ప్రయోగంబులఁ గాన నగు.

సూ. ౨. పద మనఁగాఁ బ్రయోగార్హంబు ననన్వితంబు నేకంబు నర్థ బోధకంబు నైన వర్ణము, లేక వర్ణ సముదాయము.

ఉ. ఖంబు, లేక ఘటంబు. మొ. ప్రయోగార్హవర్ణము—ఖ, ఘట. మొ. అన్వితము-ఖంబుఘటంబునం దోఁచెడి. మొ. అనేకము—ఖంబును ఘటంబును, మొ. అనర్థబోధకము—క్, చ, ట, త, ప, మొ.

వ్యా. వాక్యమొకవిధంపుఁ బదసముదాయం బని పూర్వోక్తము. పద మనునేమో ఇటఁ జెప్పుచున్నాఁడు—'వర్ణము, లేక వర్ణసముదాయము' అని. పద మనిపించుకొను వర్ణమునకుఁ గాని వర్ణసముదాయమునకుఁగాని లక్షణములం జెప్పుచున్నాఁడు. వాటిం టిని (i) ప్రయోగార్హత (ii) అనన్వితత్వము (iii) ఏకత్వము (iv) అర్థబోధకత్వము. ప్రయోగార్హత యనఁగా ప్రత్యయ ఘటితత్వము. ఒండొంటిం గూడక ప్రాతిపదికములు, ప్రత్యయంబులును వెవ్వేఱుగాఁ ప్రయోగింప వర్ణములు గావు. అనన్వితత్వ మనఁగా అన్వితత్వము లేమి. అన్వితత్వ మనఁగా అన్వయము గలిమి అన్వయమును నాల్గవసూత్రంబున మూలకారుఁడే వివరింప నున్నాఁడు. 'పదములకుఁ బరస్పరము గల సంబంధ' మని. పరస్పరసంబంధముచేఁ బదముల పదత్వము వాక్యత్వమునం బర్యవసించును. ఏకత్వ మనఁగా నవిభాజ్యత. పదమును విభజించినం బ్రాతిపదికమును ప్రత్యయమును వెవ్వేఱై పదత్వమే నశించును. 'ఖంబును ఘటంబు' ననునక్షరసముదాయమున నవిభాజ్యత లేదు. ఖంబును ఘటంబును వేఱు చేయఁదగియున్నవి. వేఱుచేయఁ దగకుండుటే పదలక్షణము గావున వేఱుచేయఁ దగియుండుట అపదలక్షణ మగును.

సూ. 3. పదము లవి నామములు క్రియ లవ్యయంబు లని త్రివిధంబులు.

నామములు నా వస్తువాచకశబ్దములు. సందర్భవశంబున నవి కొన్ని కర్తలనియుఁ గర్మములనియుఁ జెప్పబడును. ధాత్వర్థ వ్యాపారాశ్రయము కర్త. ధాత్వర్థఫలాశ్రయము కర్మము. క్రియలనఁగా వ్యాపారావబోధకము లయినవి. అవి సకర్మకములు అకర్మకము లని ద్వివిధములు. కర్మముగలది సకర్మకము, కర్మము లేనిది యకర్మకము. కర్తృకర్మ క్రియలుగూడఁ బ్రయోగ మనంబడు. అది కర్తరిప్రయోగము, కర్మణి ప్రయోగము నని ద్వివిధము. క్రియచేఁ గర్త చెప్పఁబడు నేని యది కర్తరిప్రయోగము, కర్మము చెప్పఁబడు నేని కర్మణిప్రయోగము. కర్తరి ప్రయోగము సకర్మకక్రియగలచో సకర్మక కర్తరిప్రయోగమనియు, అకర్మకక్రియగలచో నకర్మక కర్తరిప్రయోగమనియుఁ జెప్పఁబడును. అవ్యయము లనఁగా విభక్తివచనశూన్యములు, అవి ప్రతిపదోక్తములు లాక్షణికములని ద్వివిధములు. ప్రకృతిసిద్ధములు ప్రతిపదోక్తములు, లక్షణసిద్ధములు లాక్షణికములు.

వ్యా. అకర్మక కర్తరిప్రయోగమునం గర్మముండదుగదా, ఇఁక 'కర్తృకర్మ క్రియలుగూడఁ బ్రయోగ మనంబడు'నను లక్షణమునకు సామగ్ర్యమెట్లో! సంస్కృతంబునఁ 'గర్తరిప్రయోగః' 'కర్మణిప్రయోగః' అనునవి వ్యస్తములు, అలుక్సమాసములు గావు. వానిని సమాసములుగ నైకక ప్రాతిపదికములుగఁ గొని ము ప్రత్యయముం గూర్చి కర్తరిప్రయోగము కర్మణిప్రయోగము—అనురూపము లేర్పఱచుటకు మహాజనుల వ్యవహారమే యాధారము. ఇట్టివి—భావేప్రయోగము, శుచిర్భూతుఁడు మొ.

సూ. ౪ పదములకుఁ బరస్పరముగల సంబంధ మన్వయ మనంబడు.

వ్యా. పదలక్షణములలో ననన్వితత్వ మొక్కటిగఁ బూర్వతర సూత్రోక్తము. అనన్వితత్వ మన నన్వయము లేమిగదా! అన్వయమున్న నేమో ఇట వివరించుచున్నాఁడు.

సూ. ౫. విషయబోధకము వాక్యము.

[విషయము=తెలియఁదగిన యంశము.]

వ్యా. తెలియఁదగిన యంశమును బోధించునట్టిది వాక్యమనుట.

సూ. ౬. ఉద్దేశ్యవిధేయభిన్నంబు విషయంబు.

విషయ ముద్దేశ్యవిధేయములతోఁ గూడినది, అనఁగా విషయమునం దుద్దేశ్యము, విధేయము నని రెండుగలవని యర్థము. ఉద్దేశించి చెప్పఁదగినది యుద్దేశ్యము, మీఁదఁ దెలియఁదగినది విధేయము. ఉద్దేశ్యము వక్తృశ్రోతల కుభయులకుఁ దెలియును, విధేయము వక్తకు మాత్రము తెలియును. విశేష్యాదిక ముద్దేశ్యము, క్రియాదికము విధేయము. విశేష్యాదికము—విశేష్యము, విశేషణము, సర్వనామము. క్రియాదికము—క్రియ, విశేష్యము, విశేషణము, సర్వనామము. ఆది పదద్వయముచే అసమాప్తక్రియలును నేలాద్యవ్యయములును గ్రాహ్యములు. విశేష్యాదు లుద్దేశ్యవిధేయములు రెండునగు. క్రియ లుద్దేశ్యములు గా నేరవు.

ఉద్దేశ్యవిధేయములకుఁ గ్రమముగా ఉదాహరణములు—'శౌ హాయంబులు పవనగతిం బఱచు.' భార. అర. ౨ ఆ. ఇందు హాయంబులు విశేష్యము. ఉద్దేశ్యము, పఱచుట క్రియ విధేయము. 'వాగ్భూషణమే సుభూషణము.' భర్తృ. విద్వత్పద్ధతి. ఇందు వాగ్భూషణము విశేష్యము ఉద్దేశ్యము, సుభూషణము విశేష్యము విధేయము. 'వీరభోజ్యముసుమ్ము రాజ్యము.' భార. అర. ౨ ఆ ఇందు రాజ్యము విశేష్యము ఉద్దేశ్యము, వీరభోజ్యము విశేషణము విధేయము. 'బాహుకుం డనువాఁ డెవ్వండో' భార. అర. ౨ ఆ. ఇందు బాహుకుండు విశేష్యము ఉద్దేశ్యము, ఎవ్వండో సర్వనామము విధేయము 'అవివేకి చెడుఁ.' స్వా. 3 ఆ. ఇందు అవివేకి విశేషణము ఉద్దేశ్యము, చెడుట క్రియ విధేయము. 'వచ్చినవాఁడు ఫల్గునుఁడు.' భార. ఉద్యో. 3 ఆ. ఇందు వచ్చినవాఁడు విశేషణము ఉద్దేశ్యము, ఫల్గునుఁడు విశేష్యము విధే

యము. 'అప్రతిమానుఁడు గిరిజ బ్రాహ్మణుఁడు.' భా. ఆది. 3 ఆ. ఇందు అప్రతిమానుఁడు విశేషణము ఉద్దేశ్యము, బ్రాహ్మణుఁడు విశేషణము విధేయము. 'మూఁడవవాఁ డెవ్వండు' భా. అర. ౧ ఆ. ఇందు మూఁడవవాఁడు విశేషణము ఉద్దేశ్యము, ఎవ్వండు సర్వనామము విధేయము. 'కొందఱు కౌరవులని పలికిరి.' భా. అర. ౧ ఆ. ఇందు కొందఱు సర్వనామము ఉద్దేశ్యము, పలికిరి క్రియ విధేయము. 'ఇది నలురథఘోషము.' భా. అర. ౧ ఆ. ఇందు ఇది సర్వనామము ఉద్దేశ్యము, ఘోషము విశేష్యము విధేయము. 'ఇది మద్భృత్యులకు నియమము.' భా. అర. ౧ ఆ. ఇందు ఇది సర్వనామము ఉద్దేశ్యము. అనియమము విశేషణము విధేయము. 'వీరెవ్వ రయ్య.' భా. అశ్వ. ౬ ఆ. ఇందు వీరు సర్వనామము ఉద్దేశ్యము, ఎవ్వరు సర్వనామము విధేయము. 'మృగయోగ్రవనంబుల కరుగనేల.' భా. అర. ౧ ఆ. 'ఏలా వాలాయము సేయ.' స్వా. 3 ఆ. ఇందు అరుగన్, చేయన్ ఇవి అన్నంతక్రియలు ఉద్దేశ్యములు. ఏల, ఏలా ఇవి యవ్యయములు విధేయములు. మఱియును 'నీ వితరులఁ గొలువ నేటికి.' భా. ఉద్యో. ౪ ఆ. ఇత్యాదు లూహ్యంబులు.

వ్యా. దేనినిగుఱించి ఏవిషయముచెప్పఁబడునో అది యుద్దేశ్యము, ఆ యుద్దేశ్యమునుగూర్చి చెప్పఁబడు విషయము విధేయము. విశేష్య విశేషణ సర్వనామములు మూఁడును ఉద్దేశ్యవిధేయములు రెండు నగుచును. క్రియలు విధేయములుమాత్ర మగుచునుండ నట్లు చెప్పియుండరాదా? విశేష్యాదిక ముద్దేశ్యము క్రియాదికము విధేయమునని యుభయత్ర అవ్యాప్తిఘటన పాలయ్యెన్న దత్ప్రయోజనముం జెప్పుచున్నాఁడు—విశేష్య విశేషణ సర్వనామములు మూఁడు నేగాక అన్నంతక్రియలును ఉద్దేశ్యములు గానోపు. క్రియలును విశేష్య విశేషణ సర్వనామములు నేగాక ఏలాద్యవ్యయంబులును విధేయంబు లగు—నని.

సూ. ౭. సంపూర్ణ మసంపూర్ణమని వాక్యంబు ద్వివిధంబు.

సమాపకక్రియలుగల వాక్యము సంపూర్ణవాక్యము, అసమాపకక్రియలు గల వాక్యము అసంపూర్ణవాక్యము.

ఉ. 'ఆ. దాని విడిచిపోవఁగా నోపక యలుచుచు, నంతరిక్షమునను హంసలెల్లఁ, బిండుగట్టి తిరుగుచుండె.' 'క. నలుఁడును ధరణీరాజ్యము, దలఁగఁగ సర్వంబు నపహృతంబైన గడుం,దలరి దమయంతిఁ దోడ్కొని, వెలువడియె నశేష రాజ్య విభవచ్యుతుఁడై.' 'మధ్యాక్క. ర. నన్ను, నా రాజునకు నెఱిఁగించి కరుణ నాయందుఁ గావింపు, మారంగ నను నిషధ విషయమున కరిగి యాహంస, వీరసేనజునకు దాని గుణరూప విభవముల్ సెప్పె.' భార. అర. ౧ ఆ. మొ. ఇందు విడిచి, ఓపక, అలుచుచు నిత్యాది క్రియావిభిన్న కర్తృకంబులగు నసమాపక క్రియలు గల ఉండెన్, వెలువడియెన్, చెప్పె నిత్యాది సమాపక క్రియలతోడి వాక్యము సంపూర్ణవాక్యము. తలఁగగన్, ఐనన్, అనుడున్ ఇత్యాది క్రియాభిన్న కర్తృకంబులగు నసమాపక క్రియలతోడి వాక్య మసంపూర్ణ వాక్యము నని యెఱుంగవలయు.

వ్యా. క్రియలు సమాపక క్రియలు అసమాపక క్రియలు నని రెండువిధములు. కార్యము కొఱంతలేక ముగియునట్లు చెప్పునది సమాపక క్రియ, కార్యము పూర్ణముగ ముగియనట్లు చెప్పునది యసమాపక క్రియ. వాక్యమందు సమాపక క్రియయున్న నది సంపూర్ణవాక్య మగును, అసమాపక క్రియయుండి సమాపక క్రియ లేకున్న నది యసంపూర్ణ వాక్యమగును.

సూ. ౮. వాక్యసముదాయము మహావాక్యమునాఁబడు నయ్యది రామాయణాదికము.

వ్యా. వాక్యముల, సముదాయమున కనఁగా సమూహమునకు, మహావాక్యమని పేరు. రామాయణాదిక గ్రంథంబులం బర్యాయంబున మహావాక్యంబులనియుని వాక్యకళులనియుని వ్యవహరింప జనుసనుట.

సూ. ౯. క్రియాన్వయ వాక్యంబులు కొన్ని వ్యంగ్యార్థ ద్యోతకంబులగు

భావక్రియలుగల వాక్యము వ్యతిరేక క్రియలుగల వాక్యమున కును వ్యతిరేక క్రియలుగల వాక్యము భావక్రియలుగల వాక్యమునకును, ఉభయము లుభయములకును వ్యంజకము లగునని యర్థము. అప్పుడు

[illegible] కారకములు గాను [illegible] గాను [illegible] గాను [illegible] గాను [illegible].

ఉ. వాఁడు వచ్చునేని (లేక) వచ్చినట్లయిన నీవును వచ్చెదవు. వాఁడు వచ్చునేని (లేక) వచ్చినట్లయిన నీవును రాఁదగును. (దీనికి వ్యంగ్యార్థములు — వాఁడు రానేని నీవు రావు, వాఁడు రాఁడేని నీవు రావు.) నీ విచ్చెదవేని నే నిచ్చెదను, నీ విచ్చకున్న నే నియ్యను. ఇట్టివేని నే నియ్యను.) అని పదముచే నితరంబు లూహ్యంబులు.

ఇది యేతద్వ్యాఖ్యానమూలసూత్రము. ఇట్లు దీని నింక ననేక ప్రకారంబులఁ జెప్పనువచ్చును.


వ్యా. ఏని — ఇది పరాంతపదము ఏలుపు దేశ్యావ్యయము వచ్చునేని వచ్చు పక్షమున నని యర్థము. 'భూతంబునం దిగాగమం బగు'నను బాల. క్రి. సూ. ౧౭ చేతను, 'చేదర్థంబునందు వృత్తంబగు భావలక్షణంబునందు నవర్ణకంబు ద్రుతాంతంబగు' నను బాల. క్రి. సూ. ౪౧ చేతను ఇవన్నంతములు సిద్ధించును.

సూ. ౧౦. ఇట్లనియె, అనిన నని భావ్యర్థకథన ప్రారంభ పరిసమాప్తులం గ్రమంబు నగు.

భావ్యర్థకథన ప్రారంభంబునఁ బూర్వ వాక్యాంతమునందు 'ఇట్లనియె' అనియుఁను, ప్రారబ్ధవాక్య పరిసమాప్తియందు 'అనిన' అనియును బదంబులు క్రమంబుగఁ బ్రయుక్తంబు లగునని యర్థము.

ఉ. 'వ. అ య్యింద్రునకుఁ గలి యిట్లనియె. తే. గీ. అవనిలో దమయంతీ స్వయంవరంబు, విస్తరిల్లుట విని కడు వేడ్కతోడ, నేను దమయంతిచే వరియింపఁబడుదు, నని తదర్థమై యరిగెద నాసఁజేసి. వ. అనిన నందఱు నగి.' భార. అర. ౨ అ. ౯౦.

వ్యా. 'భావి'ని 'అర్థము'తోఁగాక 'కథనము'తో నన్వయించుకోవలయును. 'ప్రారంభపరిసమాప్తులం గ్రమంబుగ' ననుటంజేసి, ప్రారంభమున 'నిట్లనియె' ననునదియుఁ బరిసమాప్తియందు 'అనిన' అనునదియును వచ్చునని తెలియవలెను.



సూ. ౧౧. కొన్నియెడలం దదాదులు విశేషణంబు లధ్యాహార్యంబు లగు.

ఉ. 'క. కలకంఠ కంఠి కన్నీ, రొలికిన సిరి యింట నుండ నొల్లదు సుమతీ.' (ఇంటన్=ఆయింట) 'క. పురుషుండు రెండు దెఱఁగుల, ధర నుత్తముఁ డనఁగఁ బరఁగుఁ దా నెయ్యెడలన్, బరుసము లాడక యిచ్చిన, దురితంబులు వొరయం బనులఁ, దొడంగుటవలనన్.' (రెండు దెఱఁగులన్=ఈ రెండు తెఱఁగుల చేత.) భార. ఉద్యో. ౨ ఆ. మొ.

వ్యా. తదాదులనఁగా 'ఆ, ఈ' మున్నగునవి. అధ్యాహార్యంబు లనఁగా వాక్యమున లేకున్నను అర్థవివరణసందర్భమునం జెప్పుకొనవలసినవి. మొదటి యుదాహరణంపు మకుటమగు 'సుమతి' తదాకరగ్రంథముం దలఁపించుచున్నను, తద్గ్రంథనామమును సైతము గ్రహింపవలెను. దాని జాడుపాటు లేఖనముద్రణములం గల్గియుండును.

సూ. ౧౨. కొన్నియెడల సంబంధంబునం బూర్వవాక్యంబునందలి పదం బధ్యాహార్యం బగు.

ఉ. 'గొంతి సంకటపాటుఁ గోడలి బన్నంబు.' భార. భీష్మ. ౨ ఆ. 'పంక్తిముఖు నాతని తమ్ముని గుంభకర్ణునిం దనయుని మేఘనాదుని.' 'దానవేశ్వరునకుఁ దమ్ములకును.' నిర్వ. ౭ ఆ. ఆ. మొ.

వ్యా. సంబంధంబునం దనఁగా చుట్టఱికముగలచోట నని యర్థము. 'కోడలి' యనుటకుం బూర్వము 'గొంతియొక్క' అనునదియును, 'తనయుని'కి ముందు 'పంక్తిముఖుని' అనునది 'ఆతని' యనునదియు, 'తమ్ములకుం' బూర్వము 'దానవేశ్వరుని' యనునదియు నధ్యాహార్యంబులు.

సూ. ౧౩. న్యూనవచో వాక్యంబునఁ దద్వచనంబు లధ్యాహార్యంబు లగు. (న్యూన వచనంబులు ఐన, ఏని, ఎ, ఓ మొ.)

ఉ. 'ఎత్తెఱఁగున ధర్మక్రియఁ, జిత్తంబునఁ జేర్పవలయు జీవించుతతిన్.' భార. అను. ౪ ఆ. (ఎత్తెఱఁగునన్ = ఎత్తెఱఁగున నైనను, లేక ఎత్తెఱఁగునఁ నేని అని యిక్కడ ఐన ఏని యవ్యయంబు లధ్యా

హార్యములు. ఇట్లు మీఁదను జెలుంగునది) 'అక్కట మందభాగ్యనకు వట్టి తనూభవ రత్న మెవ్విధిఁ దక్కెనె.' భార. ద్రో. ౨ ఆ. 'తరుణీ యేరికిఁ జెల్లునె, యరయఁగనే మింతవారమనుకొన.' కళా. ౧ ఆ. 'వీని నెమ్మెయిఁ బట్టి వధింతు,' వి. పు. ౭ ఆ. 'అన్నం బొండొకలేదు.' పాండు. ౪ ఆ 'వైన మకటా యిటఁ దెచ్చునె యేమి వచ్చెనే.' చంద్ర.—'కర్మములు మేలు నిచ్చును' భాగ. ౧౦ స్కం. పూ. (కర్మములు=కర్మము లేయని యిక్కడ నేవార్థక మధ్యాహార్యము) 'దప్పిఁ జెందును.' (చూ. మీఁదు.) దప్పిఁ జెందునో యని యిక్కడనో యధ్యాహార్యము. మొ.

వ్యా. ప్రయోగవశమునం దక్కువబడిన మాటలను అర్థవివరణ సందర్భమునం బూరించుకొనవచ్చును. అర్థవివరణసందర్భమునం బూరించుకొన నన్నపై స్ఫుటముగ స్ఫురించునట్టి వానిం బ్రయోగవశంబున మానినను వాక్యత్వహాని గల్గదనుట. ఊహాసందేహములను దెలుపు 'ఓ' అధ్యాహార్యమనుటకు 'దప్పిఁ జెందును'—ఇటఁ గర్తయుం నధ్యాహార్యము కావున నిది మీఁదిసూత్రంబునకును లక్ష్యము కాఁదగినది. కావునం జెప్పుచున్నాఁడు 'చూ. మీఁదు' అని.

సూ. ౧౪. కొన్నియెడలం గర్తృకర్మక్రియ లధ్యాహార్యంబు లగు.

ఉ. కర్తకు—'నన్నుఁ జూచి నగరె.' (జనులు కర్త అధ్యాహార్యము.) భార. అర. ౫ ఆ. 'క. సరకు గొనరు సురవరులను, గురుశక్తిని భీష్మ బాహ్లికులఁ గైకొన రుద్ధురత జరాసంధుని వెర, వరిగా మెచ్చరు మహేశ వర గర్వమునన్.' (హంస డింభకులు కర్త అధ్యాహార్యము.) ఉ. హరి. ౪ ఆ. మొ. కర్మమునకు—'దవదహనం బుదగ్రతను దాహము సేయుచు నున్నఁ జూచి.' (దాహము చేయుటను కర్మము అధ్యాహార్యము.) భార. అర. ౨ ఆ. మొ. క్రియకు—ప్ర. అక్కడ నెవఁడున్నాఁడు? ఉ. రాముఁడు. (ఉన్నాఁడు క్రియ అధ్యాహార్యము.) మొ.

వ్యా. కర్తృకర్మక్రియలుగూడఁ బ్రయోగ మనంబడునని పూర్వోక్తము. కాన తదన్యతమాభావముచే వాక్యత్వహాని ప్రాప్తమగుడు, దేని కెచ్చట అర్థవివరణసంద

ర్థమున సవ్యః స్ఫూర్తిగల్గునో దాని నచ్చట మానినను వాక్యత్వహాని గల్గదనుట ఈ సూత్రభావము.

సూ. ౧౫ అనేక కర్తృక క్రియకు సమీప కర్తయొక్క లింగవచనంబు లగు.

ఉ. 'ఏవాని బంధుమిత్రులు, జీవఘనంబులును దప్పిఁజెందును గృశునిం గావాని నెన్నఁగాఁదగు.' భార. శాం. ౧ ఆ. 'క. సురగంధర్వ ప్రభృతులు, ధరణీపాలాపగాధ్ధ ధాత్రీజాదుల్, నరవర నీకే యుపకృతి, నరయఁగఁ గావించె.' రా. అర. కాం. ౨ ఆ. 'శమసేనలు వారిని విశ్రమించిరి.' ఉ. హరి. ౪ ఆ. 'వ. భూతంబులు దేవాసురులు వినాశగతులు కారె.' రా. అర. కాం. ౨ ఆ. మొ.

వ్యా. క్రియా. సూ. ౨౬ క్రిందఁ జూపఁబడిన ''నేను నాసేనయును దాడివెట్టెద విశృంఖలతన్' [హరి. ఉ. 3 ఆ] మున్నగు లక్ష్యములు ఈ సూత్రమునకు బాధకములు. కావునఁ బ్రథమపురుషమందే యీసూత్రము వర్తించునని వ్యవస్థ చేసికొన వచ్చును.

సూ. ౧౬ భూతార్థకాసమాపక క్రియ వలయుచో వాక్యాంతర జనిస్థానం బగు నగుచో, గర్త తత్కర్తలందలిదియు యొద్దియే నొండగు.

వలసినప్పుడు కొన్నియెడల భూతార్థకాసమాపక క్రియనుండి వాక్యాంతరము పొడమును. అప్పుడు దానికిఁ గర్త యా యసమాపక క్రియా కర్తృసముదాయంబునం దుండునదియే యేదైన నొక్కటి యగునని యర్థము.

ఉ. 'మ. ధవళాక్షుల్ చని కాంచి రంత నెదురన్ దక్షిణ దేశంబునం, దవదాతాంబుజ ఫేనపుంజ నిభున య్యశ్వోత్తమున్ దవ్వులన్. వ. కని కద్రువ వినతంజూచి.' (ఇక్కడ 'కని' 'కనఁగా నందు' ననునర్థము నిచ్చుచున్నది.) భార. ఆది. ౨ ఆ. 'వ. దేవలోకంబున కరుగు

నా 'గదుర ద్వాకరంబులో' వచ్చు కలింగని శుక్రుం డిది యేమి యెందు లకుం బోయెదవని యడిగిన నయ్యింద్రునకుం గలి యిట్లనియె.” (ఇక్కడ ‘కని’ ‘కనిరి అందు’ నను నర్థము నిచ్చుచున్నది.) భార. అర. ౧ ఆ. ఇట్టింతర సాన్వయంబులు. ‘వ. శుంభ నిశుంభు లుగ్రకోపను లగుచుఁ జూసి శుంభుం డతి త్వరిత సైన్యసమేతుండై రయంబున నడిచెన్.’ మార్క. ౬ ఆ. మఱి, పితల్లక్షణానుక్త విశేష ప్రయోగంబులుం గలవు. ఉ. ‘వ. నలుండు...దమయంతీ ద్వితీయుండై యుండి బుభుక్షాపీడ సహింప నోపక హిరణ్యపక్షంబులతోఁ దమముందటఁ దిరుగుచున్న పక్షులం గని యవి భక్ష్యంబగు నని యప్పక్షులం బట్టికొన సమకట్టి కట్టిన పుట్టంబు వానిపైవైచిన నవి పుట్టంబుతోన గగనంబున కెగసి నవ్వుచు విగతవస్త్రుండైన నలున కిట్లనియె.’ (ఇందు ఉండి అనునంత వఱకుఁగల యసమాపక క్రియలకుఁ గర్తలు నలదమయంతులు, ఓపక అనునది మొదలు వైచినన్ అనునంతవఱకుఁ గల యసమాపక క్రియలకుఁ గర్తనలుఁ డధ్యాహార్యము.) భార. అర. ౨ ఆ. ‘సీ. ఆహవ సన్నద్ధులై భీమ కర్ణనందన మేఘవర్ణులు ధర్మతనయుం, పాదంబులకు మ్రొక్కి పంక జాక్షునకు దండము పెట్టి యంతఃపురమున కరిగి, కుంతికి నెఱఁగి వీడ్కొనివచ్చి వివ్వచ్చుఁ గ్రుచ్చి కౌఁగిటఁ జేర్చి కుస్తరించి, యనఘు శౌఁ దురగంబు గొనివచ్చు నందాఁక నంగరక్షకుఁడవై యధిపుఁగాచి, యుండుమని మాద్రిపుత్రుల నుపచరించి, ద్రౌపదికిఁ జెప్పి మఱియును దానవారి, యదుగులకు వ్రాలి యద్దేవు ననుమతమున, నరిగె ననుమోద మున యౌవనాశ్వపురికి.’ (ఇందు వచ్చి అనునంతవఱకుఁ గల యసమా పక క్రియలకుఁ గర్తలు భీమ కర్ణనందన మేఘవర్ణులు. గ్రుచ్చి యను నది మొదలు అరిగె ననునంతవఱకుఁ గల యసమాపక క్రియలకుఁ గర్త భీముఁ డధ్యాహార్యము.) జై. ౧ ఆ. ఇట్టివి ప్రయోగంబులవలన తెలియంగునది.

వ్యా. మూఁడవలక్ష్యమున ‘డాసి’ ‘డాసిరి అందు’ ననునర్థ మిచ్చునది పితల్లక్ష ణానుక్త విశేష ప్రయోగములుగాఁ జూపఁబడినవానిలో విశేష మేమనఁగా—పరం

పరగనుండు క్రియలలోఁ గొన్ని యనేక కర్తృకములుగనుండ గొన్ని పూర్వోక్త క్రియల కర్తలలో నొక్కటి కర్తగాఁ గలిగియుండుటే గాక యప్పదయము నభ్యావర్త్యమై యుండుట.

సూ. ౧౨. కొన్నిచోట్ల నవయవ కర్తృక క్రియాపదము లవయవి కర్తృకం బగు.

ఉ. 'తల వడఁకుచునుండు తన పితృవరుల.' (తల వడఁకుచు నుండు=తలవడఁకుట గలవారగుచు నుండునని యర్థము.) భార. ఆది. ౧ ఆ. 'తేఁకువ చెడియె నీ పాటుఁడు.' (చెడియెఁ=చెడుట గలవాఁ డాయెనని యర్థము.) భార. అర. ౪ ఆ. ఇట్లంతట నెఱుంగునది. 'చెలు వేదెఁ జందురుండు.' భార. ఉద్యో. ౧ ఆ. 'ఎ, గీ. సుభట వర్గంబు లొక్కట సొబగుమాలె.' రా. యుద్ధ. కాం. 'అక్కట యిం లతాంగి హృదయంబున సీదెసఁగూర్మి యెంతయుఁ, జెక్కొని యున్నది.' మార్క. ౧ ఆ. 'తే. బడలికలు వాసి చనుము.' స్వా. ౧ ఆ. మొ.

వ్యా. వడఁకుచు, చెడియెఁ, వేదెఁ, మాలెఁ, చెక్కొని, వాసి—వీనికి వరుసగా తల, తేఁకువ, చెలువు, సొబగు, కూర్మి, బడలికలు అనునవి కర్తలు. ఐనను ఈ ప్రకరణంబులలో 'ఎవ్వరేను నాకాంక్షవోడమి తల, తేఁకువ మున్నగునవి గలవారు ఉపస్థితు లగుదురుగావున నర్థవివరణసందర్భమున తలవడఁకుట గలవారగుచునుం డిత్యాది విపరిణామములు గల్గును.

సూ. ౧౩. వాక్యసంగ్రహంబునం దినన్నంతే క్రియాపూర్వకంబులగు కాక కాన్యవ్యయంబు లనుక్త వాక్యపదగ్రాహకంబు లగు.

ఉ. కాకకు—'తే. నీవు నలునకుఁ జేర్మితో దేవివైనఁ, గాక నీ సముజ్జ్వల రూపకాంతి విభవ, నిత్యసౌభాగ్య భాగ్యాభిజాత్య భద్ర, లక్షణావళు లవి సఫలంబులగునె.' (వాక్య వ్యాసమునందు—నీవు నలునకుఁ జేర్మితో దేవివైన నీ సముజ్జ్వల రూపకాంతి విభవ నిత్యసౌభాగ్య

భాగ్యాభిజాత్య భద్రలక్షణావళు లవి సఫలంబులగును, కాకున్న నీ సము న్నతసౌభాగ్యాంచిత విభవ దివ్యసౌభాగ్య భాగ్యాభిజాత్య భద్రలక్షణావళు లవి సఫలంబులు గావు.) కానిచో—'ఆ. నలుఁగ కాని నళినదళనేత్ర వరియింపఁ డట్టి.' (వాక్యవ్యాసమునందు నలునే వరియించును గాని వేఱొకని నళినదళనేత్ర వరియింపదట్టి.) భార. అర. ౧ ఆ. మొ.

వ్యా. భూతంబున వచ్చు నిక్కుతుమర్థభావ లక్షణంబులంగాదు ప్రకృత పదార్థముం జేర్చి క్రియలకు నిదన్నంతత గల్గును, దానికిం బరముగ కాక కాన్యవ్యయంబులున్న నవి యనుక్తవాక్యములకు పదములకును గ్రాహకములగు. చూపంబడిన లక్ష్యములలో ఇదన్నంత క్రియాపూర్వకత 'కాక'కు మాత్రమే గలదు. 'కాని'కి అవధారణార్థకాంత నామవాచకపూర్వకతం జూపినాఁడు. ఇదన్నంతక్రియకుఁ బరమందున్న 'కాక' వట్టి 'కాని'కని అవధారణార్థకాంత నామంబునకుఁ బరమందున్న 'కాని' వట్టి 'కాకు'కును ఉపలక్షణముగఁ గొనవలయును.

సూ. ౧౬౯. కొన్నియెడలం గాని క్రియాపూర్వకంబు పూర్వవిరుద్ధార్థకంబగు.

వాక్యంబులందు పూర్వార్థమునఁ గ్రియమీఁద వచ్చిన 'కాని' యవ్యయము ముత్తరార్థవాక్యముయొక్క యర్థము పూర్వార్థవాక్యముయొక్క యర్థమునకు విరుద్ధముగా నుండుననుటను దెలుపుచున్నది యని యర్థము.

ఉ. వాఁడు వచ్చునుగాని కార్యవ్యాసంగముచే రాఁడాయెను. వాఁడు రాఁడుగాని నీ నిర్బంధముచేత వచ్చినాఁడు. మొ.

వ్యా. ఈ లక్ష్యములంబట్టి పూర్వాపరార్థములందలి క్రియ లేకకర్తృకములైయున్నప్పుడే ఈ సూత్రము ప్రవర్తించునని భ్రమయరాదు. 'వాఁడు వచ్చుంగాని వీఁడు రాఁడు'—ఇత్యాదిగను ఉండవచ్చును.

సూ. ౧౭౦. కొన్నిచోట్ల వ్యాస వాక్యమునకు ముందు సంగ్రహావాక్యంబు నుండగు

ఉ. 'వ. అయ్యా యేను నీకుం బ్రియంబుసేసెద, నీ హృదయేశ్వరి యైన దమయంతిపాలికిం బోయి నీ గుణంబులు దానికి వర్ణించి చెప్పి యక్కన్య యన్యుల నపేక్షింపక నీయందు బద్ధానురాగ యగునట్లు చేసెద.' 'వ. ఇది యెట్లు ధర్మపరిపాలన పరులై వీరులై రణహతు లయిన రాజు లక్షయ లోకసుఖంబు లనుభవింప నతిథులై యిందుల కెంతకాలం బయ్యె రాని కారణం బేమి.' 'వ. శక్రుం డిదియేమి యెందు లకుం బోయెదవని యడిగిన.' భార. ఆర. ౨ ఆ. మొ

వ్యా. 'అయ్యా యేను నీకుం బ్రియంబుసేసెద' 'ఇది యెట్లు' 'ఇది యేమి' అను నివి సంగ్రహవాక్యములు మీఁదివివ్యాస (=విస్తృత) వాక్యములు.

సూ. ౨౧. కొన్నియెడల వాక్యంబు వాక్యాంతరగర్భంబు నగు.

ఉ. 'వ. ఇందుల కెంతకాలంబయ్యె రాని కారణంబేమి?' మొ.

(చూ. క్రిందు)

వ్యా. ఒక వాక్యమధ్యమున వేఱొక వాక్య ముండుటయుం గలదు. 'ఇందులకు రాని కారణం బేమి' అను వాక్యమధ్యమున 'ఎంతకాలం బయ్యె' నను వాక్యాంతరముం గనుఁడు. ఈలక్ష్యము పూర్వసూత్రోదాహరణ భాగముంగాఁడ, కావునఁ జెప్పచున్నాఁడు 'చూ. క్రిందు' అని.

సూ. ౨౨. పొమ్ము నిశ్చయార్థంబునం దగు.

ఉ. 'అల్లునిఁ గల్యాణ గుణోత్తరుం బడయ కెట్టుండు పోవఁ బొమ్మంచు' నిర్వ. 3 ఆ. మొ.

వ్యా. పోవునకు ముజ్జు పరంబుగా వు లోపంబును దీర్ఘంబునకు హ్రస్వంబును ముువర్ణకంబునకు మాముడియును గలుగ 'పొమ్ము' అనురూప మేర్పడును. 'పో' అను నేకాక్షరము దీనికి రూపాంతరము. వీనికి నిశ్చయార్థముం జెప్పుచున్నాఁడు. ఇది యనాదరముం దెలుపుటయుఁ గలదు—ఉ. 'సీ. పట్టెఁబో దొంగఁ జేట్టినట్టివి దాఁచి కొంచుఁ బోవక మెఱయించు టెట్లు.' కళా. ౨ ఆ. [శ. ర.]

సూ. ౧౫. పద్యంబులకుఁ గులకంబగు.

గులకం బనఁ బద్యమునకుఁ బద్యాంతరముతో నన్వయము.

ఉ. 'తాపసు లందు సెప్పరటె కాని ప్రచ్ఛదుఁ.' భార. ఆది.

౨ అ. మొ.

వ్యా. ఒక్క వాక్య మొక్క పద్యముతో ముగియక మీఁదిమీఁది పద్యములలోనికి అన్వయించియున్న నట్టి పద్యసమూహమునకుఁ గులకమని పేరు. లక్ష్యమున 'ప్రచ్ఛదుఁడు' అనునది యానంతర్యార్థకాంతాసమాపకక్రియ. ఈపద్యంపు ముగియుటతో వాక్యమునకు ముగియుట గల్గలేదు.

ఇది బాలబోధసుధాపరనామధేయ కుమారదేవపండితీయం బను
ప్రౌఢవ్యాకరణ వివరణంబునందు
వాక్యపరిచ్ఛేదము.

ముక్తలక్షణవివేచనము.

వ్యా. ముక్త=(అటనట) విడువఁబడిన, లక్షణ = శాస్త్రాంశముల, వివేచనము= తెలివిడి.

సంజ్ఞ.

సూ. ౧. దీర్ఘపూర్వకంబగు లఘురేఫము హ్రస్వపూర్వకమగుచో నలఘురేఫం బగు.

ఉ. 'క. వెఱపక కలఁగోఁ జేసిన, కొఱగామికి వగచుచోట గుణరత్నము చేఁకుఱె నీకు నలిగి తన్నినఁ, బఱపుసయిం బడినయట్లు పద్మదళాక్షీ.' ఉ. హరి. ౫ ఆ. మొ.

వ్యా. 'చేకూరు' అనునది తొలురూపము. హస్తగత మగునని యర్థము. ఇందలి రేఫము లఘువు. దానికిముందున్నది దీర్ఘము. ఆ దీర్ఘము హ్రస్వమైన నీరీతి లఘురేఫమునకు నలఘురేఫ మాదేశమగును—'చేకుఱు'. లక్ష్యమున హ్రస్వపూర్వకరేఫము అలఘువనుటకుం బ్రమాణమేమనఁగా ప్రాసయేయని క్రింది సూత్రవృత్తియందు మూలకారుఁడే చెప్పనున్నాఁడు.

సూ. ౨. అలఘురేఫము లఘుప్రాచ్యమగుచో లఘురేఫం బగు.

ఉ. 'ఎ, గీ. నీవును నాపదఁ గోర్చి భంగపాటు తీర్చికొనుము' భార. విరా. ౧ ఆ. మొ. 'లఘుర్ భవేద్ గురుః క్వచిద్ గురుశ్చ లఘుస్తథా, ఉచ్చారణస్య కల్పత్వాన్నిదానం తత్ర సద్వచః' । అని యథర్వణాచార్యులు. మఱియు 'నాన్యేషాం ప్రథమత్వం లఘ్వలఘూనాం రయోస్తునిత్యం స్యాత్.' 'అనయోస్సంగతిం యస్తు కరోతి కవితాకృతౌ, అస్యా అత్యంత దోషత్వాద్దుష్కవి స్సనిగద్యతే.' అని ప్రథమాచార్యులును ద్వితీయాచార్యులును నియమించియుండుటం జేసి యవి పూర్వరేఫంబులే యనుటకు వల్లకాదు. (చేకూరు—లఘురేఫము, తీఱు—అలఘురేఫము.)

వ్యా. ఉత్వాంతము లోపించిన యచ్చుగలది. ‘తీలు’ ధాతువునకు ‘చుగాగమం బాత్మార్థంబున క్రియలకుఁ గృదంతంబునకుం బ్రేరణంబున బహుళంబుగా నగు’ నను బాల. క్రి. సూ. ౭౦ చేత చుకొను, ‘క్రియాఫలంబు కర్తృగామి యగుచోఁ గొను ధాతువు సమప్రయుక్తంబగు’ నను బాల. క్రి. సూ. ౧౨౨ చే కొనును, రాఁగా ‘తీలుచుకొను’ అను రూప మేర్పడును. రేఫగతాచ్చు లోపించిన తీల్ + చుకొను అనియు, అలఘు రేఫమునకు లఘురేఫము రాఁగా తీర్చుకొను అనియుం సిద్ధించును. ‘కొను ధాతువు పరంబగునపు డిగాగమంబు బహుళంబుగా నగు’ నను బాల. క్రి. సూ. ౧౨౩ చే ‘తీర్చికొను’ అని యగును. లఘ్వలఘురేఫము లొండొకదాని కగుచుండు నంటకు ప్రమాణము ‘లఘుర్భవే’ దిత్యాది కారిక. ర ఱ ప్రాసనిషేధమునకు ప్రమాణము. ‘సాన్నేషాం’ ‘అనయో’ రిత్యాది.

సంధి.

సూ. ద్విత్వరహితంబగు ద్వితీయావిభక్తి యుకారమునకచ్చు పరంబగుచో సంధి రాదు.

ఉ. నను నెఱిఁగె, నిను నెఱిఁగె. మొ.

వ్యా. ‘ఇఁకాదులకుఁ దప్ప ద్రుతప్రకృతికములకు సంధిలేకున్నను [బా. సంధి. సూ. ౯] ప్రథమేతరవిభాన [బా. సంధి. సూ. ౨] సామర్థ్యమున నన్నుక్ + అడిగె, నిన్నుక్ + అర్చించె నిత్యాదులకు వైకల్పికసంధి ప్రాప్తించునని బాలవ్యాకరణము. ద్వితీయావిభక్త్యుత్తునకు ద్విత్వములలేనిదానికే ఆసంధి ప్రాప్తిగాని అంతటను గల్గదని ఇచ్చట సవరణ. కావున రామున్ + అడిగె = రామడిగె, ననుక్ + ఎఱిఁగె ననెఱిఁగె నిత్యాద్యనిష్టరూపములు తొలంపఁబడినవి.

సమాసము.

సూ. ౧. తెలుఁగు సర్వనామంబుతోడం గర్మధారయంబు చూపట్టదు.

వ్యా. సర్వనామంబుతోడ ననఁగా త్రికేతరమైన దానితోననుట.

సూ. ౨. ద్విగువు సమాహారఘటితంబు బహుస్పష్టంబు.

వ్యా. సంఖ్యావాచకంబగు విశేషణంబునకు విశేష్యంబుతోడ సమాసంబు ద్విగువు నాఁబడు. ఉ. ముజ్జగములు, ముల్లోకములు. మహదర్థక మనఁగా పురుషబోధకములగు డుజాది ప్రత్యయములు. వీనితోఁగూడిన ద్విగుసమాసము కానఁబడదనుచున్నాఁడు.

ఇది బాలబోధసుధాపరనామధేయ కుమారదేవపండితీయంబను

ప్రౌఢవ్యాకరణ వివరణంబునందు

ముక్తలక్షణ వివేచనము.

కుమారదేవపండితీయము సంపూర్ణము.

కల్యాణాద్భుత గాత్రాయ కామితార్థ ప్రదాయినే,
శ్రీవేఙ్కటనివాసాయ శ్రీనివాసాయ మఙ్గళమ్.

Printed at Chandrika Press, Madras.—2-4-47
Publisher's Quota P. I. C. O. H. No. M. S. 114. P. 500

వావిళ్ల వేంకటేశ్వర శాస్త్రులు అండు బ్రదర్సు,

4, మల్లికేశ్వరగుడిసందు, లింగిసెట్టివీథి, జి. టి. మదరాసు.

సంస్కృత గ్రంథములు. (ఆంధ్రలిపి)

ప్రతి 1-కి రూ. అ.

	రూ.	అ.
మేఘసందేశము, మల్లినాథవ్యాఖ్య - తెనుఁగు ప్రతిపద టీకా తాత్పర్య పదప్రయోజనచర్చ - ఆక్షేపసమాధానములు. సంస్కృత మారంభించువారు ఈ తెనుఁగు సంపూర్ణటీక చేత దీనిని చదివి సులువుగా రసము గ్రహించి సాహిత్యము పొందవచ్చును.	2	8
రఘువంశము, మల్లినాథవ్యాఖ్య తెనుఁగు ప్రతిపదటీకాతాత్పర్యములు. ఎల్లవారును స్వయముగా పఠించి సంస్కృతమందు సాహిత్య మలవరుచుకొనుటకు ఉత్తమసాధనము.	3	0
కుమారసంభవము, పైదానివలెనే టీక	3	0
అమరుకావ్యము, శృంగారలక్ష్యము, వేమభూపాల సంస్కృత వ్యాఖ్య సంపూర్ణాంధ్రటీకయు అచ్చగుచున్నది.	1	8
పుష్పబాణవిలాసము, సంస్కృతవ్యాఖ్య, తెనుఁగుపూర్ణటీక	0	12
భర్తృహరి శతకత్రయము, త్వరలో వెలువడును.		
హితోపదేశము, మూలము మాత్రము 1-0-0 పాతప్రతి	0	8
పంచతంత్రము ,, 1-8-0 పాతప్రతి	0	12
దశకుమారచరిత్రము ,, 1 0.0 పాతప్రతి	0	8
విక్రమార్కచరిత్రము, వరరుచికృతము, తెనుఁగు టిప్పణము, సులువైనశైలి, సంస్కృతమారంభించువారు చదువవచ్చును(అచ్చు)		
భోజచరిత్రము, సులువైనశైలి, పైదానివలెనే టీక	,,	
బిల్హణచరిత్రము, తెనుఁగు పూర్ణటీక, ఈనరసప్రబంధము విభక్తిజ్ఞానమున్నవారికెల్ల సరమగును.	,,	
రసమంజరి, భానుసూరికృతి, తెనుఁగు పూర్ణటీక, శృంగారరస ...	1	[illegible]